సాహితీ గత వారం తెలుగుల పై వెలుగు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం

మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

2-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 301 పేజీలు: 16 వెల: 6.50



# తొలిరోజే రగడ..రగడ

### 'సర్'పై చర్చకు విపక్షాలు పట్టు, ఉభయ సభలు పలుమార్లు వాయిదా

### గందరగోళం మధ్యే బిల్లులు ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి

### మణిపూర్ జిఎస్‌టి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలిరోజే ఉభయ సభల్లో రభస చోటు చేసుకుంది. ఎస్ఐఆర్‌పై చర్చ చేపట్టాలని విపక్షాలు పట్టుబట్టాయి. లఘు చర్చకు అవకాశమిస్తామని ప్రభుత్వం హామీఇచ్చినా ప్రతిపక్ష సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో ఉభయ సభలు పలుమార్లు వాయిదా పడ్డాయి.లోక్‌సభ ప్రారంభమైన వెంటనే ప్రతిపక్ష కాంగ్రెస్ నేతృత్వంలో >>2



సోమవారం దిత్వా ప్రభావంతో నెల్లూరులో నీట మునిగిన ఇళ్లు

# బలహీనపడిన 'దిత్వా'

### కోస్తా, రాయలసీమలో అక్కడక్కడ వర్షాలు

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** తమిళనాడు,పుదుచ్చేరి తీరం వెంట ఉత్తరం దిశగా కదులుగూ రెండు రోజులుగా తీరప్రాంత జిల్లాల ప్రజల్ని వణికిస్తున్న దిత్వా తుఫానున ఆదివారం సాయంత్రం తీవ్ర వాయుగుండంగా బలహీనపడింది. సోమవారం ఉదయానికి ఇది మరింత బలహీనపడి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఫలితంగా రాష్ట్రంపై వర్షాల ప్రభావమూ తగ్గనుంది. తుఫాను ప్రభావంతో ఆదివారం ఉదయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ముసురు వాతావరణం నెలకొంది. చిరుజల్లులు కురిశాయి. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి.తీవ్ర వాయుగుండం ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. తీరం వెంట గంటకు 45 నుంచి 65 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని,సముద్రం అలజడిగా ఉంటుందని,విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.సోమవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ >>2

# విజన్‌తోనే అభివృద్ధి

### కోకాపేట భూముల ధరలే ఉదాహరణ

### పుష్కరాలకు ముందే 'పోలవరం' పూర్తి

### కూటమికి ప్రజాసంక్షేమమే పరమావధి

### పెన్షన్ల కోసం 18నెలల్లో రూ.50,763 కోట్లు ఖర్చుచేశాం

### తలపూడి లిఫ్ట్ పూర్తి చేసి రైతులకు అందిస్తాం

### ఉంగుటూరులో 'ఎన్టీఆర్ భరోసా' లో సిఎం చంద్రబాబు



సోమవారం ఉంగుటూరులో ప్రజావేదిక సభలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**ఏలూరు జిల్లా, డిసెంబరు 1 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 18 నెలల్లో పెన్షన్ల పంపిణీ కోసమే రూ. 50,763 కోట్లు ఖర్చు చేశామని, దేశంలో ఎక్కడా ఈ స్థాయిలో సంక్షేమం కోసం వ్యయం చేస్తున్న రాష్ట్రం మరొకటి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించే అవకాశం ప్రజలు తమకు ఇచ్చారని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం గోపీనాథపట్నంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తురాలు నాగలక్ష్మి ఇంటికి వెళ్లి పింఛను అందజేశారు. ఆమె ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన >>2

# సిఎం చంద్రబాబుపై కేసు క్లోజ్

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ జగన్ హయాంలో చంద్రబాబుపై పెట్టిన లిక్కర్ పాలసీ అక్రమాల కేసులో దర్యాప్తు పూర్తయినట్లుగా సీఐడీ కోర్టుకు తెలిపింది. అక్రమాలు జరిగినట్లుగా ఆధారాలేమీ లేకపోవడంతో కేసును క్లోజ్ చేస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో 2023 అక్టోబర్ 30న ఎక్సైజ్ పాలసీలో అక్రమాలు జరిగాయని సీఐడీ కేసు నమోదు చేసింది. 2014-19 మధ్య ఎక్సైజ్ పాలసీలో అక్రమాలు, డిస్టిలరీలకు అర్హత లేకపోయినా లైసెన్సులు ఇవ్వడం, కొంతమంది సప్లయర్లకు ప్రయోజనాలు కల్పించారని కేసులు నమోదు చేశారు. సీఎంగా ఉన్న సమయంలో మద్యం తయారీ కంపెనీలకు అనుమతుల విషయంలో చంద్రబాబు అక్రమాలకు పాల్పడ్డారని సీఐడీ అభియోగాలు మోపింది. పీసీ యాక్ట్ తో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసింది. కొన్ని మద్యం తయారీ సంస్థలకు ప్రయోజనం చేకూరేలా చంద్రబాబు సర్కార్ వ్యవహరించిందని ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ మేరకు ఏపీ బేవరేజేస్ ఎండీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఏ1 గా సుధాకర్, ఏ2 కొల్లు రవీంద్, ఏ3 చంద్రబాబు పేర్లను ఏపీ సీఐడీ నమోదు చేసింది. గత ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చినప్పటికీ 2023లో రెండు బేవరేజీలు, మూడు డిస్టిలరీలకు >>2

## వల్లభనేని అనుచరులు కోర్టులో లొంగుబాటు

**విజయవాడ, డిసెంబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో మాజీ ఎంఎల్ఏ వంశీతో పాటు ఆయన అనుచరులు నిందితులుగా ఉన్నారు.వారంతా విజయవాడ కోర్టులో సోమవారం లొంగిపోయారు. వారంతా కొంత కాలం నుంచి అజ్ఞాతంలో ఉన్నారు. >>2

## జోగి బ్రదర్స్ నెల్లూరు తరలింపు

### ముగిసిన కస్టడీ

**విజయవాడ, డిసెంబరు1, ప్రభాత వార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో నిందితునిగా ఉన్న మాజీ మంత్రి జోగి రమేష్,అతని సోదరుడు రాము మరో పర్యాయం పోలీసు కస్టడీకి అడిగేందుకు ఎక్సైజ్ పోలీసులు కోర్టును ఆశ్రయించనున్నారు.ఇప్పటికే నాలుగురోజులు వారిని కస్టడీలోకి తీసుకుని ఎక్సైజ్ పోలీసులు విచారణ జరిపారు. నిన్నటితో ఈ విచారణ ముగిసింది.ఈ విచారణలో కీలక ఆధారాలను ముందుంచి ప్రశ్నించినా ఏమాత్రం నోరు విప్పలేదు. నోరు తెరిచినా 'మాకు తెలీదు. సంబంధం లేదు. గుర్తు లేదు'అని మొక్కుబడి సమాధానాలతోనే జోగి సోదరులు సరిపుచ్చారు. మాజీ మంత్రి జోగి రమేష్ (ఏ18),అతని సోదరుడు రాము(ఏ19) కస్టడీలో విచారణకు సహకరించలేదని తెలిసింది. నాలుగు రోజుల పాటు నకిలీ మద్యం కేసులో సిట్ అధికారులు వీరిని కస్టడీకి తీసుకున్నారు. ప్రశ్నించేందుకు మొదటి రోజు 30 నిముషాలే దొరికింది. ఇంకోరోజు కస్టడీ కావాలని కోర్టులో వేసిన పిటీషన్‌కు అనుమతి లభించడంతో ఆదివారం కూడా విచారించారు. ఐదు రోజుల విచారణ అనంతరం సాయంత్రం వైద్య పరీక్షలు చేయించి ఎక్సైజ్ కోర్టులో >>2

## అనిల్ చోక్రాకు 3 రోజుల కస్టడీ

### ఎపి లిక్కర్ స్కాం కేసు

**విజయవాడ, డిసెంబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ లిక్కర్ స్కాం కేసులో అనిల్ చోక్రాను 3 రోజుల కస్టడీకి ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. ఏ49 నిందితుడిగా ఉండి విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా అనిల్ చోక్రా ఉన్నాడు. అతడిని పోలీసులు గత నెలల్లో ముంబాయిలో అరెస్ట్ >>2

# కలవర పెడుతున్న కొత్త జ్వరాలు!

### రాష్ట్రంలో 1317 స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు

### కీటకం కుట్టడంతో అనారోగ్యానికి గురై విజయనగరం ప్రాంతం మహిళ మృతి

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వింత జ్వరం ప్రజలను వణికిస్తుంది.కొత్త మట్టిపురుగు స్క్రబ్ టైఫస్ ద్వారా వ్యాపిస్తున్న ఈ జ్వరంతో ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఏపీలో 1317 స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం మిట్టపల్లి గ్రామంలో గత కొంతకాలంగా జ్వరంతో బాధపడుతున్న రాజేశ్వరి(36) అనే మహిళ, ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లగా, స్క్రబ్ టైఫస్ సోకిందని నిర్ధారించిన వైద్యులు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. ఈ స్క్రబ్ టైఫస్ వ్యాధి రాష్ట్రంలో అన్ని జిల్లాలో వ్యాపిస్తుండటంతో భయాందోళనకు గురవుతున్న ప్రజలు చిత్తూరులో 379, కాకినాడలో 141, విశాఖపట్నంలో 123, వైఎస్సార్ కడపలో 94, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరులో 86, అనంతపురంలో 68, తిరుపతిలో 64, విజయనగరంలో 59, కర్నూలులో 42, అనకాపల్లిలో 41, శ్రీకాకుళంలో 34, అన్నమయ్యలో 32, గుంటూరులో 31, నంద్యాలలో 30 కేసులు నమోదైనట్లు తెలిపిన వైద్య శాఖ వ్యాధి నిర్ధారణ జరిగితే సాధారణ యాంటిబయాటిక్స్ తో ఈ వ్యాధి నయం అవుతుందని, అస్వస్థతకు గురవ్వగానే నిరక్ష్య్మం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

మూడేళ్ల క్రితం ఢిల్లీ, తమిళనాడులో కనిపించిన స్క్రబ్ టైఫస్ అనే జ్వరాలు ఇప్పుడు కృష్ణా జిల్లాలో ముఖ్యంగా మచిలీపట్నం నుంచి వచ్చే రోగుల్లో నమోదు అవుతున్నాయని అంటున్నారు కొందరు డాక్టర్లు. చాలా కాలం హై ఫివర్, ప్లేట్ లెట్స్ పడిపోవడం వంటివి దీని లక్షణాలుగా వారు చెబుతున్నారు. ఈ వ్యాధి వచ్చిన వాళ్ళు వెంటనే సరైన వైద్యం తీసుకోకుంటే కొన్నిసార్లు ప్రాణాంతకమయ్యే ప్రమాదం ఉందని కృష్ణా జిల్లా నుంచి వస్తున్న కేసుల్లో ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయని విజయవాడకు చెందిన ఊపిరి హాస్పిటల్స్‌లో ఎండీగా పని చేస్తున్న డ్రా. రఘు రామ్ ఒక వీడియోలో తెలిపారు. అయితే విజయవాడ నుంచి జ్వరంతో వచ్చిన వాళ్లలో ఈ వ్యాధి ఇంత వరకూ కనిపించలేదని ఆయన అన్నారు .మట్టిలో ఉండే చిన్న నల్లిలాంటి క్రిమి కాటుతో ఈ వ్యాధి వస్తుంది. చాలా కాలం జ్వరం ఉండడం ప్లేట్లు లెట్స్ పడిపోవడంతో ఇది "డెంగీ " అని భ్రమ పడతారు. కానీ నిర్ణీత పరీక్షలతో ఈ వ్యాధిని నిర్ధారించవచ్చని డాక్టర్స్ చెబుతున్నారు. అందుకే సాధారణ జ్వరం అని ఆలస్యం చేయకుండా లక్షణాలు కనిపించగానే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిందిగా వారు ప్రజలకు సూచిస్తున్నారు.

ఎక్కువ కాలం జ్వరం ఉండటం,విపరీతమైన ఒంటి నొప్పులు, తలనొప్పి, కొన్ని సార్లు తలనొప్పి,ప్లేట్ లెట్స్ పడిపోవడం, క్రియాటిన్ పెరగడం సాధారణంగా శీతాకాలంలో అక్కడక్కడా ఈ వ్యాధి కనిపిస్తుందని ఎక్కువగా కొండ ప్రాంతాల్లో కనిపించే ఈ పురుగు ఇప్పుడు సిటీల్లో సైతం కనిపించడం ఆందోళన కలిగిస్తుందని వైద్యులు అంటున్నారు. మట్టిలో కలిసిపోయే ఈ పురుగు కాటు వల్ల ప్లేట్ లెట్స్ పడిపోతాయని నిరక్ష్య్మం చేస్తే బాడీలో మల్టీపుల్ ఆర్గాన్స్ దెబ్బ తినే ప్రమాదం ఉందని డాక్టర్స్ అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా ఊపిరితిత్తులకు ఈ వ్యాధి సోకితే అలాంటివారు రికవర్ కావడం కాస్త కష్టం అని డాక్టర్ రఘురామ్ అభిప్రాయపడ్డారు. ఇది అంతా ప్రజల్లో అవగాహన పెంచడం కోసమేననీ అయన అన్నారు.

# ఆ 5గురు ఎమ్మెల్సీలు విచారణకు హాజరు

### రాజీనామాలు ఆమోదించాలని కౌన్సిల్ ఛైర్మన్‌కు వినతి

**సచివాలయం,డిసెంబరు 1,ప్రభాతవార్త :** శాసన మండల సభ్యులుగా వైకాపాకు రాజీనామా చేసిన ఐదుగురు ఎమ్మెల్సీలు మా రాజీనామాలు ఆమోదించాల్సిందిగా శాసనమండలి ఛైర్మన్ మోషన్ రాజుకు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.గతంలోనే రాజీనామా చెసినప్పటికీ ఆమోదించకపోవడంతో ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణ కోర్టు ను ఆశ్రయించారు.ఈ విషయంపై న్యాయస్థానం ఎమ్మెల్సీల రాజీనామాలపై విచారణ చేయాల్సిందిగా న్యాయస్థానం ఉత్తరువుల్లో సూచించింది.ఈ కారణంగా కర్రి పద్మశ్రీ పోతుల సునీత,బల్లి కళ్యాణ్ చక్రవర్తి మర్రి రాజశేఖర్,జయ మంగళ వెంకటరమణ ఐదుగురు ఎమ్మెల్సీలను శాసనమండలి వద్ద రాజీనామాలు గల కారణాలను ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు.పార్టీలు మారినందున వైకాపా ఎమ్మెల్సీలుగా కొనసాగలేమని ఛైర్మన్‌కు వివరించారు.సభ్యుల నుంచి కారణాలు తెలుసుకోకుండా రాజీనామాలు ఆమోదించక పోవడం జరిగిందని తెలిపారు.అందువలన వారి వ్యక్తిగత అభిప్రాయాలను తెలుసుకునేందుకు పిలిపించి విచారించామని దీనిపై పరిశీలించి త్వరలో రాజీనామా విషయాలపై స్పందిస్తానని మండల ఛైర్మన్ వివరించారు.పోతుల సునీత విచారణకు హాజరు కాలేదు. శాసనమండలిలో వైకాపా ఎమ్మెల్సీగా కొనసాగలేమని రాజీనామాలు దయతో ఆమోదించాలని మర్రి రాజశేఖర్ ఛైర్మన్ కోరినట్లు విలేకరులకు తెలిపారు.సోమవారం ఛైర్మన్ విచారణ అనంతరం శాసనమండలి బయట లేఖలతో మాట్లాడుతూ గతంలోనే టిడిపిలో చేరినందున ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు.వైకాపాలో గౌరవం లేనందునే అవమానాలు భరించలేక టిడిపిలో చేరినట్లు వివరించారు.ఆ పార్టీలో వ్యక్తిగతంగా ఒక కులాన్ని టార్గెట్‌గా చేసి అవమానిస్తున్నారని వివరించారు.పార్టీకి 10సంవత్సరాలు సేవ చేసినప్పటికీ మంత్రి పదవి ఇస్తామని చివరి సంవత్సరం ఎమ్మెల్సీగా ఇచ్చి అవమానించారని తెలిపారు. అందువలన గౌరవం లేని పార్టీలో ఇమడలేక టిడిపిలో గౌరవంతో కొనసాగాలని పార్టీ మారినట్లు అభిప్రాయాన్ని తెలిపారు. **అధికార పార్టీలో చేరి ప్రతిపక్ష ఎమ్మెల్సీగా కొనసాగనున్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ:** ఎన్నికల అనంతరం టిడిపికి ప్రజల పట్టకం కట్టడంతో ఎమ్మెల్సీగా ఉన్న నేను ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ అధికారపక్షంలో చేరినట్లు వైకాపా ఎమ్మెల్సీ తెలిపారు. >>2

# సిఐడి నివేదికే కీలకం



### 35మందికిపైగా విచారణ,150 పేజీలు పైగా సమాచారం సేకరణ

### పరకామణి చోరీ కేసులో హైకోర్టు తీర్పు కోసం నిరీక్షణ

### నిందితుడిని కాపాడిన సూత్రధారుల అరెస్ట్ తప్పదా!?

**తిరుమల,డిసెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో చోరీ కేసు విచారణ చేపట్టిన సిఐడి అధికారులు పూర్తినివేదికలను ఈరోజు (మంగళవారం) హైకోర్టుకు సమర్పించనున్నారు. ఈనేపథ్యంలో గతనెల 6వతేదీ నుండి డిసెంబర్ 1వరకుదాదాపు 26రోజులు వరుసగా సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్, ఆయన నేతృత్వంలోని అధికారుల బృందం హైకోర్టు ఆదేశాలతో సమగ్రంగా దర్యాప్తు చేసింది. 2023లో పరకామణిలో చోరీ జరిగిన ఘటనపై నమోదైన కేసుపై తిరుమల వన్‌టౌన్ పోలీసుస్టేషన్ నుండి సిడి రికార్డులు, ఎఫ్ఐఆర్‌ను, సిసిటివి పుటేజీలను కూడా స్వాధీనం చేసు కున్నారు. స్వయంగా సిఐడి డిజి పరకామణి భవనంలోకి చేరుకుని కానుకల లెక్కింపు,నోట్లు,నాణేలు వేరు చేయడం, లెక్కించడం, భద్రతాపరమైన అంశాలను స్వయంగా పరిశీలించారు .అక్కడ సిసికెమెరా ఆపరేటర్ చంద్రనుండి కూడా వివరాలు రాబట్టారు. కొన్ని సిసిపుటేజీలు >>2

# ప్రజల కంట్లో గుంటూరు 'కల్తీ' కారం



### మిరపకాయలు లేకుండానే కారం తయారు చేస్తున్న కేటుగాళ్లు?

### ప్రజల ఆరోగ్యంతో మిల్లర్ల యజమానులు, ఏజెంట్ల చెలగాటం

### రూ.కోట్లకు పడగలెత్తిన బడాబాబులు

### మొద్దు నిద్రలో అధికార యంత్రాంగం

**గుంటూరు మిర్చి యార్డు, డిసెంబరు 1, ప్రభాతవార్త :** గుంటూరు మిర్చి యార్డును అడ్డాగా చేసుకొని చుట్టుపక్కల కొంతమంది మిల్లుల యజమానులు, ఏజెంట్లు కేంద్రాలను ఏర్పాటు చేసి కల్తీ కారంను అడ్డగోలుగా సరఫరా చేస్తున్నారు... గుంటూరు మిర్చి మార్కెట్ ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్‌గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఇంత పెద్దస్థాయిలో గుర్తింపు పొందిన గుంటూరు మార్కెట్ యార్డు చుట్టు పక్కల కొన్ని మిల్లులను ఏర్పాటు చేసి నాణ్యమైన కారం అంటూ ప్రజలు గుర్తించలేని విధంగా కొంతమంది కారం విక్రయ ఏజెంట్లు మిల్లుల యజమానులు కలిసి కల్తీ కారాన్ని తయారుచేసి వారి కళ్ళల్లో కొడుతున్నారు. వాస్తవానికి మంచి నాణ్యమైన మిరపకాయలను కొనుగోలు చేసి కారం తయారు చేసుకునేందుకు ప్రతి ఇంట్లో గృహిణిలు ఇష్టపడతారు. అయితే గుంటూరు కేంద్రంగా ఇక్కడ తయారుచేస్తున్న కల్తీ కారంలో అసలు మిరపకాయలే లేకుండా తయారు చేస్తున్నారంటే ప్రతి ఒక్కరూ ఆశ్చర్యానికి గురికాక తప్పని పరిస్థితి దాపురించింది. మిరపకాయల నుంచి తీసి పడేసిన కేవలం తొడిమెలతో కారం తయారు చేయడం ఒక పద్ధతైతే, గర్భాలు పోయిన కాయలను, ఫంగస్ వచ్చి చెడిపోయిన కాయలతో పూర్తిగా పాడైపోయిన తాలుకాయలు సేకరించి కల్తీ కారం తయారు చేసి మార్కెటింగ్ చేయటంలో సిద్ధహస్తులుగా మారారు. ఇలా తయారుచేసిన పొడిలో పామాయిల్‌ని మిక్స్ చేసి, రంగులు కలిపి నాణ్యమైన కారంగా తక్కువ ధరకే అమ్ముతున్నాం అంటూ మార్కెటింగ్ వ్యాపారం చేసే కల్తీ కేటుగాళ్లు కోట్ల సంపాదనకు పడగలెత్తారు. ఇటువంటి కారాన్ని ఏపీలోని అన్ని జిల్లాలతో పాటు ఇతరరాష్ట్రాలకు కూడా ఎగుమతి చేస్తున్నారంటే ఈ కల్తీకారం వ్యాపారం ఎంత పెద్ద స్థాయిలో జరుగుతుందో ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవచ్చు. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇది కల్తీ కారం అని తెలియక తినటం వల్ల అనేకమంది పెద్దల నుంచి చిన్నపిల్లల వరకు అనారోగ్యాలకు గురవుతున్నారు. దీనివల్ల అనారోగ్యాలకు గురై ఆసుపత్రిచుట్టూ తిరుగుతూ >>2

2-12pg2exHNWMJQE.qxd:2-12pg2exHNWMJQE.qxd 1/1/02 7:19 AM Page 1



# విజన్‌తోనే అభివృద్ధి

>> వైద్యం అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రజా వేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఏటా రూ.32,143 కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.1 లక్షా 65 వేల కోట్లు పింఛన్ల కోసమే ఖర్చు చేస్తున్నాం. పొరుగు రాష్ట్రాలు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, అతిపెద్ద రాష్ట్రం యూపీలోనూ ఈ స్థాయిలో అక్కడి ప్రభుత్వాలు వ్యయం చేయటం లేదు. 63 లక్షల పైచిలుకు మందికి రూ.2,739 కోట్లు పెన్షన్ల రూపంలో అందిస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ వంద మందిలో 13మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతినెలా పింఛన్లు అందు కుంటున్న వారిలో 59 శాతంమంది మహిళలే. అంటే ఇప్పటి వరకు ఇచ్చిన రూ.50వేల కోట్లలో రూ.30 వేల కోట్లు ఒక్క మహిళలకే ఇచ్చాం. గత ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు పింఛన్ అందలేదు. కూటమి ప్రభుత్వంలో ఆ ఇబ్బందుల లేవు. ఈ నెలలో కొత్తగా 7,533మందికి రూ.3కోట్లతో వితంతు పింఛన్లు ఇస్తున్నాం. గడిచిన ఐదేళ్లలో ఒక్క నెల పింఛను తీసుకోకపోయినా ఎగ్గొట్టేవారు. ప్రభుత్వంలో 2నెలలుగా పెన్షన్ తీసుకోని 1,39,677 మందికి రూ.114 కోట్లు, 3 నెలలుగా పెన్షన్ తీసుకోని 13,325 మందికి రూ.16 కోట్లు విడుదల చేశాం. 1984లో ఎన్టీఆర్ పింఛన్లకు శ్రీకారం చుట్టారు. దాన్ని క్రమంగా పెంచుతూ ప్రస్తుతం రూ.4000 ఇస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా బాధ్యతగా ప్రతి నెలా ఒకటో తేదీన ఠంచనుగా పింఛను అందిస్తుంటే...గత ప్రభుత్వంలో ఐదేళ్ల ముక్కుతూ,మూలుగుతూ రూ.250 మాత్రమే పెంచారు. అని సీఎం చంద్రబాబు అన్నారు. ఓ వైపు సంక్షేమం అమలు చేస్తూనే మరో వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే వారందరికీ తల్లికి వందనం కింద రూ.15వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. జనాభా సమతౌల్యం కోసం ఆలోచన చేయాలి. అప్పుడే దేశం, రాష్ట్రం అగ్రస్థానంలో నిలుస్తాయి. కానీ కాలక్రమంలో జనాభా తగ్గుదల ఆందోళన కలిగి స్తోంది. దీపం2 కింద ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటి వరకు 2.85 కోట్ల సిలిండర్లు ఉచితంగా అందించాం. ఇందుకోసం రూ. 2,104 కోట్లు ఖర్చు చేశాం. స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సులో నేటి వరకు మహిళలు 25 కోట్ల ప్రయాణాలు చేశారు. గత ఐదేళ్లలో స్కూళ్లలో కనీసం సరిపడా టీచర్లు కూడా లేరు. కూటమి ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. వ్యవసాయం చేసే రైతు నష్టపోకుండా ఉండేందుకు పంచ సూత్రాలు అమలు చేస్తున్నాం. డిసెంబర్ 3వ తేదీన రైతన్నా మీకోసం పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. సమాజంలో ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. వాటికి తగ్గనట్లు మనం కూడా సాగు విధానం మార్చుకోవాలి. రైతులు డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలి. ఆరోగ్య సమస్యల భయంతో ప్రపంచవ్యాప్తంగా అన్నం తినే వారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నాం. ఆక్వా కల్చర్ అభివృద్ధి చెందేందుకు రూ.850 కోట్ల వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తుంది. ధాన్యం కొనుగోలు చేసిన 24 నుంచి 48 గంటల్లోనే డబ్బులు రైతుల అకౌంట్లలో వేస్తున్నాం. జిల్లాలో వ్యవసాయరంగానికి ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తున్నాం. కొబ్బరి, కోకో, కాఫీ లాంటి పంటలకు ఈ ప్రాంతం అనువైనది. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు కూడా రావాలి. దశాబ్దాలుగా నెలకొన్న కొల్లేరు సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తాం. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తాం. అన్ని చెరువులకు నీరందిస్తాం అని సీఎం చంద్రబాబు అన్నారు. మరో 15 ఏళ్లు కూటమి అధికారంలో ఉండాలని మిత్రులు పవన్ కల్యాణ్ ఎప్పుడూ అంటుంటారు. ఇటీవల విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. 2027 నాటికి గోదావరి పుష్కరాలకంటే ముందే పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం.

పోలవరం పూర్తయితే నీటి ఎద్దడి ఉండదు. పొలాలకు రేట్లు పెరుగుతాయి. హైదరాబాద్‌లో చేసిన అభివృద్ధి ఫలాలు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు కోకాపేటలో ఎకరా రూ.10 వేలు ఉంటే నేడు రూ.160 కోట్ల వరకూ వెళ్లింది. అభివృద్ధి జరిగితే భూముల ధరలు పెరుగుతాయి. కియా కార్ల పరిశ్రమ రాకతో అనంతపురం పెనుగొండ ప్రాంతంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అక్కడ ఎకరం రూ.10 లక్షలు ఉండే భూమి ఇప్పుడు కోట్లలో పలుకుతోంది. ఏపీ అభివృద్ధి లక్ష ్యంగా మూడు ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తున్నాం. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి. 2028 నాటికి అమరావతి ఫేజ్ 1 పనులు పూర్తవుతాయి. ప్రపంచంలోనే సుందర నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతాం. తిరుపతిని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారధి ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.



సోమవారం గోపీనాథపట్నంలో కిడ్నీ వ్యాధిగ్రస్తురాలు నాగలక్ష్మి కుటుంబంతో సిఎం చంద్రబాబు

## ప్రజల కంట్లో గుంటూరు 'కల్తీ' కారం

>> తమ జేబులకు చిల్లులు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. అసలు ఎందువల్ల ఇటువంటి కొత్త రోగాలు వస్తున్నాయి అని గుర్తించలేని స్థితిలో వైద్య అధికారులు అప్పటికప్పుడు వాళ్లకు తోచిన వైద్యం అందించటం జరుగుతుంది. ప్రజలు ప్రాణభయంతో వైద్యులు అడిగినంత కట్టాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. చివరకు ఇటువంటి కల్తీల వల్ల అనారోగ్యాలకుగురవుతున్నామని అనేకమంది గుర్తించలేకపోవడం హాస్యాస్పదం. ఈ కల్తీ కారం గుట్టు గమనించి అనేకమంది నివ్వెర పోవాల్సిన పరిస్థితి ఎదురైందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గుంటూరు కేంద్రంగా జరుగుతున్న ఈ కల్తీ కారం దందా, యదేచ్ఛగా జరుగుతున్నా ప్రభుత్వ అధికార యంత్రాంగం మొ ద్దు నిద్ర వీడటం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భారీ స్థాయిలో రంగులు కలిపిన కల్తీ కారం వ్యాపారం జరుగుతున్న ఎటువంటి దాడులు జరగకపోవడమే ఇందుకు నిదర్శనం అనే అనుమానాలు స్పష్టం చేస్తున్నాయి. రాజకీయ నాయకుల పలుకుబడి కలిగిన వ్యక్తులు కావడం వల్లే అధికారులకు తెలిసి కూడా ఇదంతా జరుగుతుందా అని కూడా అనేకమంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల జేబులు నింపటం వల్లే రంగు కలిపిన కల్తీ కారం తయారుచేసే ఏజెంట్లు, మిల్లుల యజమానుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని స్థానికంగా గుంటూరు మిర్చి యార్డులో, ఆ చుట్టు పరిసర ప్రాంతాలకు చెందిన అనేకమంది వ్యాపారులు ప్రజల మధ్య చర్చనీయాంశమైంది. ఇక్కడ ఇంత ఘోరం జరుగుతున్నా ఫుడ్ సేఫ్టీ కంట్రోల్ ఆఫీసర్లు, విజిలెన్స్ విభాగం అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ఇటువంటి అక్రమాలకు చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## సిఎం చంద్రబాబుపై కేసు క్లోజ్

>> లబ్ది చేకూర్చేందుకు మద్యం పాలసీని మార్చారని అప్పటి ఏబీ బేవరేజెస్ ఎండీ ఫిర్యాదు చేశారు. కొన్ని మద్యం తయారీ సంస్థలకు ప్రయోజనం కలిగేలా 2012 ఎక్సైజ్ పాలసీని మార్చారని .. 2015లో కొత్త ఎక్సైజ్ పాలసీ తీసుకు వచ్చిన ప్రభుత్వానికి పన్నులు రాకుండా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సంస్థ ఫిర్యాదు మేరకు ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. అయితే అప్పటి , ఇప్పటికి బేవరేజెస్ ఎండీలు ఎలాంటి అవకతవకలు జరగలేదని ఆధారాల్లేవని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఆధారాలు లేని విషయాన్ని సీఐడీ కోర్టుకు తెలిపింది. దాంతో కోర్టు మూసివేసింది. ఇటీవలే చంద్రబాబుపై గత ప్రభుత్వం పెట్టిన ఫైబర్‌నెట్ కేసును కూడా కోర్టు మూసివేసింది. ఈ కేసులో ఎలాంటి అక్రమాలు జరగలేదని, సంస్థకు ఎటువంటి ఆర్థిక నష్టం వాటిల్లలేదని సీఐడీ దర్యాప్తులో తేలింది. ఈ కేసుకు సంబంధించి ఫైబర్‌నెట్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. మధుసూదన రెడ్డి, ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ ఏసీబీ కోర్టుకు హాజరయ్యి సీఐడీ సమర్పించిన తుది నివేదికతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని, కేసు మూసివేతకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు లిఖితపూర్వకంగా, మౌఖికంగా కోర్టుకు తెలిపారు. దాంతో కేసును కోర్టు మూసివేసింది.

## బలహీనపడిన 'దిత్వా'

>> నుంచి అతి భారీ వర్షాలు అంబేద్కర్ కోనసీమ,పశ్చిమగోదావరి, కృష్ణా,గుంటూరు, బాపట్ల,పల్నాడు,ప్రకాశం,వైఎస్సార్ కడప,అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాకినాడ,తూర్పుగోదావరి, ఏలూరు,ఎన్టీఆర్, కర్నూలు, నంద్యాల,అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు కురవచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది.దిత్వా తుఫాను దృష్ట్యా రైతులు ఆందోళన చెందుతున్నారు. మారిన వాతావరణ పరిస్థితుల్లో ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఎక్కడ నేలపాలవుతుందనే భయం వారిని వెంటాడుతోంది. దాంతో వరి పంట పూర్తి స్థాయిలో కోతకు రాకపోయినా ముందస్తుగానే కోసేస్తున్నారు. ఒక్కసారిగా అన్నదాతలు పంట కోత పనులు చేపట్టడంతో కూలీలు, యంత్రాలకు డిమాండ్ ఏర్పడింది. గతంలో యంత్రంతో ఎకరా పంట కోయడానికి రూ.2500 ఉండగా, ప్రస్తుతం రూ.4 వేలకు పైనే తీసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. యంత్రాలు,కూలీల కొరత ఉండడంతో కృష్ణాజిల్లా కంకిపాడు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన కౌలు రైతు కొలుగుమట్టి నాగేశ్వరరావు రాత్రివేళ హార్వెస్టర్‌తో పంటను కోయించారు. తుఫాను నేపథ్యంలో రాష్ట్రంలో పరిస్థితిని హోంమంత్రి అనిత ఆర్టీజీఎస్ కార్యాలయం నుంచి సమీక్షించారు. తదనుగుణంగా అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేసారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు,తిరుపతి,వైఎస్సార్ కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ప్రజల్ని అప్రమత్తం చేయాలని,ప్రాణనష్టంలేకుండా చూడాలని చెప్పారు. దిత్వా తుఫాను దృష్ట్యా దక్షిణ కోస్తా,రాయలసీమ, జిల్లాల విద్యుత్‌శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. తుఫాను సన్నద్ధతపై టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో ఆయన సమీక్షించారు.

## దిత్వా ప్రభావంతో నీట మునిగిన ఇళ్లు

### భారీ వర్షాల సమయంలో వరద నీటిలోనే ఇరగాళమ్మ సంఘం

**నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** ప్రభుత్వాలు ఎన్ని మారినా అభివృద్ధి పథకాలు పేదల దరి చేరకపోవడంతో వారి బ్రతుకుల్లో మార్పు రాని దయనీయ పరిస్థితులు నెలకొంటున్నాయి. నెల్లూరులోని ఇరుగాళమ్మ సంఘం ఇందుకు ఓ ఉదాహరణ. అక్కడ నివసించే వారంతా రెక్కాడితే గాని డొక్కాడని ప్రజానీకమే. తుఫాన్లు, భారీ వర్షాలు, వరదలు సంభవించిన సమయాల్లో వీరి ఇళ్లు నీట మునిగి, వీరంతా దయనీయ పరిస్థితుల్లో బతుకుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా వీరి ధరిచేరేది ఏ కొన్ని మాత్రమే. భారీ వర్షాల సమయాల్లో ఇరుగాలమ్మ సంఘం ఒడ్డు మార్జిన్ పక్కన నివాసం ఉంటున్న పేదల ఇళ్లన్నీ వరద నీటిలోనే ఉంటున్నాయి. ఇది పాలకులకు తెలిసి గత కొన్నేళ్లుగా జరుగుతున్నదే. ఇటీవల ఈ ఇళ్లన్నీ వరద ముంపుకు గురికాగా ప్రభుత్వం ఆక్రమణలను తొలగించి యంత్రాల సాయంతో ఓ సైడ్ కాలువను తవ్వింది. తాత్కాలికంగా చేపట్టే ఇలాంటి పనుల వల్ల వరద నీరు ఏ మాత్రం తగ్గకపోగా మరో మారు వీరి ఇళ్లన్నీ వర్షపు నీటిలో చిక్కుకున్నాయి. దీంతో ఇక్కడ నివాసం ఉంటున్న ప్రజలు ఎటు వెళ్లలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. పాలకులు పునరాలోచించి ఈ ప్రాంతంలో ఇళ్లు వరద ముంపుకు గురికాకుండా శాశ్వత ప్రాతిపదికన సమస్యకు పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ప్రజలంతా కోరుతున్నారు.

## క్వాంటమ్ కంప్యూటింగ్ విధానం అమలుకు మార్గదర్శకాలు

**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:**ఎపీక్వాంటమ్ కంప్యూటింగ్ విధానం అమలుకు మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది.ఈ మేరకు సోమవారం అధికారికంగా సంబంధిత యంత్రాంగం ద్వారా ఒకఉత్తర్వును అందుబాటులోకి తీసుకుని వచ్చింది.ఈ పాలసీ 2025-30 మధ్య అయిదేళ్ళ పాటు అమలులో ఉంటుంది. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో ఏర్పాటు చేసే సంస్థలకు మాత్రమే ఈ పాలసీ వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. సంస్థలకు చెల్లించే ప్రోత్సాహకాలు సంస్థను గుర్తించేందుకు అనుసరించే నిబంధనలను ప్రభుత్వం ఉత్తర్వుల్లో కీలకంగా ప్రస్తావించింది. అందుకు అనుగుణంగా టైలర్ మేడ్ విధానంలో ప్రోత్సాహకాలు చెల్లించేందుకు అనుమతించనుంది.

## ఢిల్లీ భూగర్భ జలాల్లో యురేనియం

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** దేశ రాజధాని ఢిల్లీలో ప్రజల ఆరోగ్యానికి సంబంధించి తీవ్ర ఆందోళన కలిగించే విషయం వెలుగులోకి వచ్చింది. చాలా ఏళ్లుగా బోర్‌వెల్స్, ట్యూబ్‌వెల్స్ నీటిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మందికి తాజా నివేదిక దిగ్భ్రాంతి కలిగిస్తోంది. కేంద్ర భూగర్భ జల మండలి 2025 తాజాగా విడుదల చేసిన సర్వే నివేదిక ప్రకారం, ఢిల్లీలోని భూగర్భ జలాల్లో ప్రమాదకర స్థాయిలో యురేనియం ఉన్నట్లు తేలింది. సేకరించిన నమూనాలలో దాదాపు 13 నుంచి 15 శాతం నీటిలో యురేనియం పరిమితికి మించి ఉందని నివేదిక స్పష్టం చేసింది.



సోమవారం ఢిల్లీ చేరుకున్న మంత్రులకు స్వాగతం పలికిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు

## ఢిల్లీలో మంత్రులు లోకేష్, అనిత

### కేంద్ర మంత్రులు అమిత్ షా, శివరాజ్ సింగ్‌తో నేడు భేటీ

**విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత ఢిల్లీకి చేరుకున్నారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రిగా నారా లోకేశ్, హోంమంత్రిగా వంగలపూడి అనిత సోమవారం హస్తినకు వెళ్లారు. ఢిల్లీ విమానాశ్రయంలో వారికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలువురు ఎంపీలు, టీడీపీ నేతలు ఘనస్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సానా సతీష్, కేశినేని శివనాథ్, లావు కృష్ణదేవరాయలు, దగ్గుమళ్ల ప్రసాద్ రావు, పార్థసారథి, అప్పలనాయుడు, బస్తిపాటి నాగరాజు, భరత్, అంబికా లక్ష్మీ ్మనారాయణ ఉన్నారు. వీరితో పాటు టీడీపీ సీనియర్ నేతలు కంభంపాటి రామ్మోహన్ రావు, కనకమేడల రవీంద్ర కుమార్ కూడా మంత్రులకు స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రులు లోకేశ్, అనిత మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో వేర్వేరుగా భేటీ కానున్నారు. ఇటీవల రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన ఖిమొంథాఖి తుఫాను వల్ల జరిగిన నష్టంపై రూపొందించిన సమగ్ర నివేదికను కేంద్ర మంత్రులకు అందించి, సహాయం కోరనున్నారు. తుపాను ప్రభావం, పంట నష్టం, పునరావాస చర్యలకు అవసరమైన నిధులపై వారు చర్చించనున్నారు.

## తొలిరోజే రగడ..రగడ

>> విపక్ష సభ్యులు ఓట్ చోర్, గడ్డి చోర్ అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు చేతబూని వెల్‌లోకి దూసుకెళ్లి సభా కార్యక్రమాలను అడ్డుకున్నారు. విపక్ష సభ్యుల ఆందోళనలపై స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తం చేశారు. అన్ని అంశాలపై చర్చకు సిద్ధమేనని స్పష్టం చేశారు. "ప్రజలు మిమ్మల్ని పార్లమెంట్‌కు పంపింది.. నినాదాలు, ఆందోళనలు చేయడానికి కాదు. ప్రశ్నోత్తరాలకు విపక్షాలు సహకరించాలి" అని స్పీకర్ ఓం బిర్లా సూచించారు. ఈ మేరకు సభను 12 గంటలకు వాయిదా వేశారు. అనంతరం 12గంటలకు సభ ప్రారంభం కాగానే, విపక్ష సభ్యులు మళ్లీ ఆందోళనకు దిగారు. ఈ గందరగోళం మధ్యే కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, అర్జున్ రామ్ మేఘ్వాల్, పంకజ్ చౌదరి, కీర్తివర్ధన్ సఇంగ్ తమతమ మంత్రిత్వ శాఖల తరఫున పత్రాలు సమర్పించారు. అలాగే, రసాయనాలు, ఎరువులపై స్టాండింగ్ కమిటీ రెండు నివేదికలను లోక్‌సభకు సమర్పించింది. కేంద్ర మానవవనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బెంగళూరు ఐఐఎస్సికు ఇద్దరు లోక్‌సభ సభ్యులను ఎన్నుకోవాలని కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అలాగే, దివాలా మరియు దివాలా కోడ్ (సవరణ) బిల్లు, జాన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లును పరిశీలించే సెలెక్ట్ కమిటీలకు గడువు పొడిగించాలని మరో తీర్మానం ప్రవేశపెట్టగా, మూజువాణి ఓటుతో ఆమోదం పొందాయి. ఇదే సమయంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పలు బిల్లులను ప్రవేశపెట్టారు. 2025 సెంట్రల్ ఎక్సైజ్ సవరణ బిల్లు, మణిపూర్‌కు చెందిన జీఎస్టీ సవరణ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. హెల్త్ సెక్యూర్టీ, నేషనల్ సెక్యూర్టీ సెస్ బిల్లును కూడా మంత్రి ప్రవేశపెట్టారు. సభ్యుల గందరగోళం మధ్యే ఆయా బిల్లులు మూజువాణి ఓటుతో ఆమోదం పొందినట్లు స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా ప్రకటించారు. మరో వైపు సిర్‌పై చర్చ చేపట్టాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. సభ జరుగుతున్న సమయంలో విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. విపక్ష సభ్యుల ఆందోళన నేపథ్యంలో లోక్‌సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మళ్లీ సభ ప్రారంభమైనప్పటికి విపక్షాల ఆందోళనతో మంగళవారానికి ఉభయ సభలు వాయిదాపడ్డాయి. ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ రాజ్యసభ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి రాధాకృష్ణన్ రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే అభినందించారు. అదే సమయంలో మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామా తర్వాత ఆయనకు వీడ్కోలు పలకలేకపోవడం పట్ల ప్రతిపక్షాల నిరాశను వ్యక్తం చేశారు.

## ఆ 5గురు ఎమ్మెల్సీలు విచారణకు హాజరు

>>సోమవారం శాసనమండలి చైర్మన్ వద్ద విచారణకు హాజరైన అనంతరం బయట విలేకరులతో మాట్లాడారు.నా వ్యాపారాలు రాజకీయ భవిష్యత్తు స్థానిక ప్రజల ఇబ్బందులు అవసరాలను తీర్చేందుకే పార్టీ మారినట్లు తెలిపారు.అందువలన నా రాజీనామా ఆమోదించాల్సిందిగా చైర్మన్‌కు వివరించినట్లు తెలిపారు.ప్రజల్లో విశ్వాసంలేని పార్టీలో కొనసాగలేనందున వైకాపాకురాజీనామా చేసినట్లు వివరించారు.

## నిన్న సిఎం ఇంటికి డికే.. నేడు డికే ఇంటికి సిఎం

**బెంగళూరు, డిసెంబరు 1:** కర్నాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ రెండు వర్గాలు విడిపోయారు. అయితే, నేతలను మళ్లీ ఒకేతాటిపైకి తీసుకవచ్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇటీవల డీకే శివకుమార్ సీఎం నివాసానికి అల్పాహారం కోసం వెళ్లి ఈ అంశంపై చర్చించారు. తాజాగా డీకే ఇంటికి సీఎం సిద్ధరామయ్య నివాసానికి వెళ్లబోతున్నారు. మంగళవారం శివకుమార్ ఇంటికి వెళ్లనున్నారు. అయితే, తనకు ఇంకా అధికారిక ఆహ్వానం అందలేదని సీఎం తెలిపారు. శనివారం అల్పాహారం సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎం ఇద్దరూ భేటీ అయ్యారు. అనంతరం ఇద్దరు నేతలు కలిసి పార్టీ శ్రేణులకు ఐక్యతా సందేశం ఇచ్చారు. పార్టీ హైకమాండ్ నిర్ణయమే శిరోధ్యామని స్పష్టం చేశారు. సమాచారం మేరకు పార్టీ హైకమాండ్ సిద్ధరామయ్యను ప్రస్తుతానికి రాబోయే అసెంబ్లీ సమావేశాల వరకు సీఎంగా కొనసాగాలని సూచించింది. ఈ క్రమంలో సిద్ధరామయ్య మాట్లాడుతూ డీకే శివకుమార్ తనను మంగళవారం అల్పాహారానికి తన ఇంటికి రావాలని కోరారని ఇంకా అధికారిక ఆహ్వానం అందలేదన్నారు. ఆహ్వానిస్తే తాను ఖచ్చితంగా వెళ్తానని ఆయన నుంచి ఆహ్వానం వస్తుందని అనుకుంటున్నానన్నారు. సీఎం వ్యాఖ్యలపై డీకే శివకుమార్ స్పందిస్తూ ఇది తనకు సీఎంకు మధ్య ఉన్న విషయమని తాము అన్నదమ్ముల్లా కలిసి పని చేస్తామన్నారు. ఈ సందర్భంగా సీఎంకు తన ఇంటికి అల్పాహారానికి ఆహ్వానించారు. వాస్తవానికి కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావొస్తుంది. ఇద్దరు నేతలు చెరో రెండున్నరేళ్లు సీఎంగా పని చేసేందుకు ఒప్పందం జరిగిందని ప్రచారం జరుగుతున్నది. ప్రస్తుతం సిద్ధరామయ్య ప్రభుత్వం ఏర్పాటై రెండున్నరేళ్లు అవుతున్న సందర్భంలో నాయకత్వ మార్పు తథ్యమని ప్రచారం జరుగుతున్నది. ఇద్దరు నేతల భేటీ మధ్య సయోధ్య కుదిరిందని వివాదానికి తెర పడినట్లేనని భావిస్తున్నారు.

## సిఐడి నివేదికే కీలకం

>> స్వాధీనం చేసుకున్నారు. 35మందివరకు సాక్షులను, నిందితుడ్ని, కీలక అధికారులను విచారణ చేసి 150పేజీలుపైగా సమాచారం సేకరించి రికార్డుచేశారు. నిందితుడు సివి రవికుమార్ ఆయన సతీమణి రమ్యను విచారణ చేసి పలు ఆధారాలు రాబట్టారు.ఇంకా ఈ కేసులో వైసిపి ప్రభుత్వ హయాంలోని టిటిడి బోర్డు మాజీ ఛైర్మన్లు వైవిసుబ్బారెడ్డిని, భూమన కరుణాకర్‌రెడ్డిని, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డితోబాటు మాజీ సివిఎస్ఒ నరసింహకిశోర్, మాజీ విజిఒ గిరిధర్, ఏవిఎస్ఒ పద్మనాభంను, అప్పటి తిరుమల సిఐలు జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, ఎస్ఐ లక్ష్మీరెడ్డిలను అప్పటి పరకామణి విధుల్లో ఉన్న టిటిడి అధికారులను వరుసగా 35మందిని విచారణ చేశారు. నిందితుడు రవికుమార్ భక్తులు సమర్పించిన కానుకల్లో అమెరికన్‌డాలర్లు 920 డాలర్లు విలువైనవి చోరీ చేస్తూ 2023 ఏప్రిల్‌లో పట్టుబడిన విషయం విదితమే. తదుపరి అతనిపై పోలీసు కేసు నమోదు చేయడం, పోలీసులు చట్టప్రకారం వ్యవహరించకుండా లోక్‌అదాలత్‌లో మధ్యవర్తిత్వంతో రాజీకుదుర్చుకోవడం చేశారు.అదే సంవత్సరమేనెల 20వతేదీ ఛార్జిషీట్ ఫైల్ చేశారు. అంతేగాక ఈ చోరీకేసులో నిందితుడు రవికుమార్ నుండి 2023 జూన్‌లోనే అప్పటి టిటిడి బోర్డు పెద్దలు 14.43కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను 07 గిఫ్ట్‌డీడ్‌లుగా శ్రీవేంకటేశ్వరస్వామికి స్వీకరించడం జరిగింది. ఈ వ్యవహారంలో చోరీ సొత్తు విలువ లక్షల్లో ఉంటే శ్రీవారికి కానుకగా 14కోట్ల రూపాయలు ఆస్తులు ఎందుకు స్వీకరించారనేది సిఐడి రాబట్టిన కీలక సమాచారం. అయితే ఈ కేసును అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, కొందరు పోలీస్ అధికారులు మధ్యవర్తిత్వం జరిపి అదే సంవత్సరం సెప్టెంబర్ 9వతేదీ లోక్‌అదాలత్‌లో 582 కేసుగా విచారణ సాగింది.దీనివెనుక ఎంత మొత్తంలో ఎవరెవరు లబ్దిపొందారనేది ప్రధాన ఆరోపణలపై హైకోర్టు ఆదేశాలతో క్షేత్రస్థాయిలో దర్యాప్తు జరిగింది. నిందితుడుకు సంబంధించిన ఆస్తులు చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, తిరుపతి,విశాఖల్లో ఉన్నట్లు డాక్యుమెంట్లను, వాటిల్లో కొన్ని విక్రయించినట్లు విక్రయ రికార్డులను సిఐడి సేకరించింది. మరో కీలకంగా తిరుపతిలో రెండో అదనపు న్యాయస్థానం సిబ్బందిని సిఐడి అధికారులు ప్రశ్నించి కొంత కీలక విషయాలను సేకరించారు. సమగ్ర సమాచారంతో పరకామణిలో చోరీ కేసుపై సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్ బృందం నేడు హైకోర్టు ధర్మాసనం ప్రధాన న్యాయమూర్తికి సమర్పించనున్నారు. తదనంతరం న్యాయస్థానం ఎలాంటితీర్పు వెలువడిస్తుందనేది మాత్రం రాజకీయ వర్గాల్లో, టిటిడి వర్గాల్లో ఎడతెగని ఉత్కంఠ కలిగిస్తోంది.

## జోనల్ వ్యవస్థ ఏర్పాటు, అధికారుల నియామకం

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పరిపాలనను విశాఖ,అమరావతి,రాయలసీమ పేరిట మూడు జోన్‌లుగా విభజించాలని నిర్ణయించిన విశాఖ జోన్‌లో 9,అమరావతి జోన్‌లో 8,రాయలసీమ జోన్‌లో 9 జిల్లాలు ఉండగా, ఈ ప్రణాళికలను నీతి ఆయోగ్,సింగపూర్ సంస్థల సూచనల ఆధారంగా రూపొందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో స్టీరింగ్ కమిటీ వ్యవహారాలను పర్యవేక్షించనుంది. ప్రతి జోన్‌కు సీనియర్ ఐఎఎస్ అధికారిని సీఈవోగా నియమించగా,విశాఖ జోన్‌కు యువరాజ్,అమరావతి జోన్‌కు ముఖేష కుమార్ మీనా, రాయలసీమ జోన్‌కు కృష్ణబాబు నియమితులయ్యారు. ఈ నిర్ణయాలకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఒకటి రెండు రోజుల్లో వెలువడనున్నాయి.

## నెల్లూరు తరలింపు

>> న్యాయాధికారి ఎదుట హాజరుపర్చారు. కస్టడీలో అడిగిన ప్రశ్నలు,నిందితుల సమాధానాలను పోలీసులు కోర్టులో సమర్పించారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించాలని న్యాయాధికారి లెనిన్‌బాబు ఆదేశించారు. దీంతో వీరిని నెల్లూరు కేంద్ర కారాగారానికి తరలించారు. కస్టడీలో పోలీసులు జనార్ధనరావు, జగన్మోహనరావులతో ఆర్థిక,వ్యాపార,వ్యక్తిగత సంబంధాలపై ప్రశ్నలు అడిగారు. గతంలో వీరు కలిసున్న ఫొటోలను చూపించి వివరాలడిగినా జనార్ధన్‌రావు ఎవరో తెలియదని సమాధానమిచ్చారు. జోగి రాము,జనార్ధన్‌రావు మధ్య 18 కాల్స్ ఉన్నాయి. వీటి గురించి అడిగినా సరైన సమాధానం చెప్పలేదు. 2020లో జరిగిన యూపిఐ లావాదేవీలపై ప్రశ్నించినా తనకు గుర్తులేదని రాము జవాబిచ్చినట్లు సమాచారం. జోగి సోదరుల బ్యాంకు స్టేట్‌మెంట్లను వారి ముందు ఉంచి పెద్ద మొత్తంలో నగదు ఎవరు, ఎందుకు జమ చేశారని ప్రశ్నించినా తెలియదనే చెప్పారు. మీకు ఎందుకు ఇందత ఆదాయం వచ్చిందని అడిగినా సమాధానం లేదు.

**విజయవాడ జైలుకు మార్చండి: జోగి రమేష్ వినతి**

నెల్లూరునుంచి విజయవాడ జిల్లా జైలుకు మార్చాలని న్యాయాధికారిని జోగి రమేష్ కోరారు. స్టడీ అనంతరం న్యాయాధికారి ఎదుట హాజరుపర్చినప్పుడు జైలు మార్పు గురించి అడిగారు. దూరమైనందున బెజవాడకు మార్చాలని కోరారు. ఇక్కడ ఖాళీలు లేవని చెప్పి,నెల్లూరు కారాగారానికి తరలించాలని జడ్జి ఆదేశించారు.

## 3 రోజుల కస్టడీ

>> చేసి విజయవాడ తీసుకుని వచ్చారు. విజయవాడ కోర్టు అతని పక్షం రోజుల పాటు రిమాండ్‌కు ఆదేశించింది. ఈ కేసులో అతడిని పోలీసులు కస్టడీకి కోరారగా విజయవాడ కోర్టు అనుమతిని ఇచ్చింది.

## కోర్టులో లొంగుబాటు

>> న్యాయస్థానాల ద్వారా బెయిల్ ప్రయత్నించారు.ఆ దిశలో ఫలితం దక్కకపోవడంతో చివరకు కోర్టుకు లొంగిపోయారు.ఈ కేసులో కొంతకాలం వల్లభనేని వంశీ విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగాఉన్నారు.ఆయన అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ క్రమంలో ఆయన అనుచరులు కోర్టులో లొంగిపోయారు.

## వారం - వర్జ్యం

02-12-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి మ.3.53
అశ్వని రా.8.47, అనూరాధ కార్తె
వర్జ్యం : తె.5.15-6.40
దు.ఉ.8.36-9.21,
2) రా.10.30-10.46
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన కార్యక్రమాలు నెమ్మదిగా పూర్తికాగలవు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**వృషభం:** స్థిరాస్తి వివాదాలు, కోర్టుకేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం:** ఓర్పు, నేర్పులతో ముఖ్య వ్యవహారాలు సానుకూల పరచుకునే యత్నాలు చేస్తారు. ఉద్యోగులకు బదిలీలు. బంధువుల కలయిక.

**కర్కాటకం :** వ్యాపారాలలో స్వల్ప మార్పులు ఉంటాయి. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి. వాహన సౌఖ్యం.

**సింహం:** మీ మనస్సులోని మాటను ఇతరులకు తెలియనివ్వకుండా జాగ్రత్త పడతారు. నూతన పరిచయాలు కల్గుతాయి.

**కన్య :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితులకు మీ వంతు సహాయాన్ని అందిస్తారు. అనుకున్న మొండి పనులలో చలనం ఏర్పడుతుంది.

**తుల:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంబంధ బాంధవ్యాలు మెరుగు పడతాయి. విలువైన వస్తువులు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వివాహ యత్నాలు ముమ్మరం చేస్తారు.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

**మకరం:** పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుసుకుంటారు. షేర్లు, భూముల క్రయ విక్రయాలు ప్రోత్సాహకరంగా వుంటాయి.

**కుంభం:** ప్రజా సంబంధాలు అధికంగా కలిగినటువంటి వ్యాపారస్థులకు అనుకూలంగా వుంటుంది.ధనలాభం కల్గుతుంది.

**మీనం:** మీ ఆత్మగౌరవానికి మచ్చ తేవడానికి ప్రత్యర్థులు చేసే ప్రయత్నాలు ఫలించవు. దూర ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## విధుల్లోకి ఎఆర్ కానిస్టేబుల్ ప్రకాశం ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతి నిధి:** గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగం కోల్పోయిన ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాశ్‌ను ప్రభుత్వం తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆదేశించింది. ఈ మేరకు సోమవారం డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేసారు. గతంలో రాష్ట్ర పోలీసులకు రావాల్సిన బకాయిలపై ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాశ్ ధర్నా చేసారు. దీంతో ఆయన క్రమశిక్షణను ఉల్లంఘించారనే అభియోగంపై ప్రభుత్వం ఉద్యోగం నుంచి తొలిగించింది. ఆయన సంజాయిషీని సైతం అప్పటి ప్రభుత్వం స్పందించలేదనే అభియోగా లున్నాయి,. ఈ క్రమంలో తనకు తిరిగి విధుల్లో చేరేందుకు వీలు కల్పించాలని కూటమి ప్రభుత్వాన్ని అభ్యర్థిం చారు. దాంతో సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు డీజీపీ విచారణ జరిపి, ఆయనకు ఉద్యోగ విధుల్లో చేరాలని ఆదేశించింది. తనకు తిరిగి విధుల్లో చేరేందుకు అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు, డీజీపీలకు ప్రకాశ్ ధన్యవాదాలు తెలిపారు.




## తిరుపతిలో హోటల్‌కు మళ్లీ బాంబు బెదరింపు

**తిరుపతి,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి కపిలతీర్థం కూడలికి సమీపంలోని ఓ హోటల్‌కు ఆర్‌డిఎక్స్‌తో పేల్చేస్తామంటూ బాంబుబెదిరింపు ఈ మెయిల్ రావడంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ మెయిల్‌ద్వారా గుర్తు తెలియని వ్యక్తులు హోటల్‌రాజ్‌పార్క్‌లో బాంబు పెట్టామనే బెదిరింపు రావడంతో సోమవారం ఉదయం తీవ్ర కలకలం సృష్టించింది. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపు ఎస్పీలు రవిమనోహరాచారి ఆదేశాలతో సిఐ, ఎస్‌ఐలు, బాంబునిర్వీర్యం తనిఖీ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగారు. ఆ హోటల్‌ను నిశితంగా తనిఖీ చేశారు. బాంబుస్క్వాడ్ బృం దాలతో విస్తృతంగా తనిఖీలు చేసి ఉత్తుత్తేగా తేల్చారు. తిరుపతిలో పోలీసులు అన్ని రకాల ముందు జాగ్రత్తచర్యలు తీసుకుంటున్నా ఈ బాంబు బెదిరింపులతో మరింతగా అప్రమత్త మయ్యారు.

## క్వాంటమ్ విప్లవంలో రాష్ట్రంలో 50 వేల మందికి అద్భుత అవకాశం!

**విజయవాడ,డిసెంబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని క్వాంటమ్ టాలెంట్ హబ్‌గా తీర్చి దిద్దాలనే బృహత్తర లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకంగా 50వేల మందికి కంప్యూటింగ్ టెక్నాలజీపై శిక్షణ ఇవ్వడానికి సిద్ధమైంది. 'అమరావతి క్వాంటమ్ మిషన్‌లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం డిసెంబరు 8న ప్రారంభం కానుంది. ఈ శిక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అమెరికాకు చెందిన వైజర్ మరియు హైదరాబాద్ లోని కూ ్యబిటెక్ స్మార్ట్ సొల్యూషన్స్ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కోర్సులు రాబోయే నాలుగేళ్ళపాటు కొనసాగుతాయి. ఈ కార్యక్రమం ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులు, డిగ్రీలో గణితం, భౌతికశాస్త్రం, కంప్యూటర్ సైన్స్ చదువుతున్నారు. అలాగే ఉద్యోగులు అధ్యాపకులను లక్ష్యంగా చేసుకుంది. కోర్సు పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా జరుగుతుంది. ఈ శిక్షణ కార్యక్రమం రెండు ప్రధాన దశల్లో (ఫేజ్-1, ఫేజ్-2) నిర్వహించబడు తుంది. 'ఫేజ్-1(ఫౌండేషన్ కోర్సు) ఇది నాలుగు వారాల ప్రాథమిక శిక్షణ,ఏపీ విద్యార్థులకు ఫీజు కేవలంరూ.500 మాత్రమే. ఇతర రాష్ట్రాల వారికి ఉద్యోగులకు వేర్వేరు ఫీజులు నిర్ణ యించారు. ఇందులో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రాథమిక అంశాలు,వివిధ రంగాలలో దాని అను వర్తనాలపై అవగాహన కల్పిస్తారు. 'ఫేజ్-2(అడ్వాన్స్‌డ్ కోర్సు) ఫేజ్-1లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 3,000 మందికి ఈ ఆరు వారాల అడ్వాన్స్‌డ్ కోర్సులో పూర్తిగా ఉచితంగా శిక్షణ ఇస్తారు. ఈ దశలో అడ్వాన్స్‌డ్ అల్గారిథమ్స్ రూపొందిచడంపై దృష్టి సారిస్తారు.

# తాళ్ల వలసలో డయేరియా కేసుల నమోదుపై సిఎం చంద్రబాబు ఆరా



### వృద్ధుని మరణానికి కిడ్నీ సమస్యతో పాటు మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణమని తెలిపిన వైద్యారోగ్య శాఖ

**విజయవాడ, డిసెంబర్ 1, ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం తాళ్లవలస గ్రామంలో డయేరియా కేసులు నమోదు కావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ మేరకు గ్రామంలోని పరిస్థితిని సీఎంకు వైద్యారోగ్య శాఖ అధికారులు వివరించారు. తాళ్లవలస గ్రామంలో శనివారం రాత్రి, ఆదివారం ఉదయం వరకు ఆరుగురు వ్యక్తులు అస్వస్థతకు గురవగా వారిని టెక్కలి ఆసుపత్రికి తరలించామని చెప్పారు. సోమవారం నాడు మరో ముగ్గురు ఆసుపత్రిలో చేరారని అధికారులు సీఎంకు వివరించారు. బాధితులంతా వేర్వేరు కుటుంబాలకు చెందినవారని, ప్రస్తుతం ఆసుపత్రిలో ఐదుగురు చికిత్స పొందుతూ కోలు కుంటున్నారని, ముగ్గురు డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. అయితే చిన్నారావు (70) అనే వృద్ధుడు చికిత్స పొందుతూ ఆదివారం మరణించారని తెలిపారు. చిన్నారావు మృతికి డయేరియా కారణం కాదని వైద్యారోగ్య శాఖ అధికారులు చెప్పారు. చిన్నారావు మూత్రపిండాల వ్యాధితో బాధపడేవారని... మల్టీ ఆర్గాన్ డిస్ ఫంక్షన్ వల్ల గుండెపోటు వచ్చి మృతి చెందారని వైద్యులు నిర్ధారించినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. గ్రామంలో ఉన్న ఒక బావి ద్వారా 5 పబ్లిక్ కుళాయిలకు నీటి సరఫరా అవుతోందని... అలాగే మరో 2 చేతి పంపుల నీరు సరఫరా అవుతోందని వివరించారు. ఈ నీటిని ళిజూళీ ద్వారా పరీక్షి ంచగా, ఎక్కడా కలుషితం లేదని, నీరు తాగడానికి సురక్షి తమేనని తేలిందని అధికారులు చెప్పారు. అయినా ముందు జాగ్రత్త చర్యగా బావి నుంచి నీటి సరఫరాను నిలిపి వేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లా పంచాయతీ ఆఫీసర్, ళీని (ళిజూళీ) క్షేత్రస్థాయిలోనే ఉండి పారిశుధ్యం, నీటి సరఫరాను పర్యవేక్షి స్తున్నారని తెలిపారు. డయేరియా ప్రబలడానికి గల అసలు కారణాన్ని కనుగొనేందుకు డిప్యూటీ దీలీబీవీ, ఎపిడెమియా లజిస్ట్ గ్రామంలోనే ఉండి పరిశీలిస్తున్నారని అధికారులు తెలిపారు. వైద్య బృందాలు ఇంటింటికీ వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నాయని అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. తాళ్లవలస గ్రామస్థులు ఎందుకు అనారోగ్యం పాలవుతున్నారో గుర్తించాలని సీఎం ఆదే శించారు. గ్రామస్థులకు సరఫరా అయ్యే నీటిలో ఎక్కడైనా మలినాలు కలుస్తున్నాయా...? లేక ఇతర కారణాలా? అనేది విశ్లేషించాలని సూచిం చారు. గ్రామస్థులందరికీ సురక్షి తమైన మంచి నీరు అందించేలా చర్యలు తీసుకోవడంతో పాటు సమీప గ్రామాలపైనా దృష్టి సారించాలన్నారు.

# టిడిపి కేంద్ర కార్యాలయంలో మంత్రి లోకేష్ 76వ రోజు ప్రజాదర్బార్

### ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి, సమస్యలు పరిష్కరించి అండగా ఉంటామని భరోసా



**విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 76వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్‌ను స్వయంగా కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినతులు స్వీకరించారు .వాయిద్య కళాకారుల పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టండిదేవాదాయ శాఖ కింద రాష్ట్రవ్యాప్తంగా వివిధ దేవాలయాల్లో ఖాళీగా ఉన్న నాదస్వరం, డోలు, శృతి, తాళం వాయిద్య కళాకారుల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని అఖిల భారత నాయిబ్రాహ్మణ హక్కుల పరిరక్షణ సేవ, సంక్షేమ, జాతి ప్రక్షాళన సమితి ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. వివిధ దేవాలయాల్లో సంప్రదాయ నిత్య కైంకర్య సేవలు, పూజల కోసం.. నాదస్వరం, డోలు, శృతి, తాళం నేర్చుకుని, వివిధ కోర్సుల్లో ఉత్తీర్ణులై, డిప్లమో అర్హత కలిగిన పూర్వ విద్యార్థులకు ఆయా పోస్టుల్లో అవకాశం కల్పించడంతో పాటు వయస్సు సడలింపు ఇవ్వాలని కోరారు. గత 70 ఏళ్లుగా బంజరు భూముల్లో నివాసం ఉంటున్న తమకు ఇంటి పట్టాలు మంజూరు చేసి అండగా నిలవాలని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేటకు చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. అన్నమయ్య జిల్లా ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన కోటావూరులో 60 కుటుంబాలు భూములు, ఇళ్లు కోల్పో యాయని.. బాధితుల సమస్యలు పరిష్కరించ డంతో పాటు త్వరతగతిన నష్టపరిహార నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని ముంపు గ్రామ రైతులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. గత టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో వైసీపీ పాలనలో తనపైన, తన కుటుంబంపైన 42 అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం గోవిందపల్లికి చెందిన మహాదేవి జయశంకర్ మంత్రి నారా లోకేష్‌ను కలిసి కోరారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసాఇచ్చారు.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో 48 లక్షలు దోచుకున్న ముగ్గురు అరెస్ట్

### రూ. 39 లక్షలు, 25 ఎటిఎం కార్డులు స్వాధీనం

**మదనపల్లె క్రైమ్, డిసెంబర్ 1 ప్రభాతవార్త.** మదనపల్లి కేంద్రంగా "డిజిటల్ అరెస్ట్" పేరుతో మోసాలకు పాల్పడుతున్న అంతర్జాతీయ సైబర్ నేర ముఠాను మదనపల్లి 1టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన పఠాన్ ఇంతియాజ్ ఖాన్, షేక్ అమీన్, షేక్ హర్షద్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సోమవారం రాయచోటిలో మీడియాకు వెల్లడించారు. పి కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. మదనపల్లెకు చెందిన 75 ఏళ్ల రిటైర్డ్ మేల్ నర్సు రేపురి బెంజిమెన్‌ను లక్ష ్యంగా చేసుకున్న నిందితులు, సీబీఐ, ఈడీ అధికారుల మంటూ బెదిరించారు, మీ మీద కేసు ఉంది అంటూ బెంజిమెన్‌ను ఫోన్ ద్వారా భయపెట్టారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో వీడి యో కాల్‌లో ఉంచి మీ పాన్ కార్డు ద్వారా అకౌంట్ ఓపెన్ చేసిన ఓ ముఠా 48 లక్షల రూపాయలు మోసం చేశారని దీనికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందంటూ బెది రించారు. వెంటనే అమోంటు పంపకపోతే పక్కనే ఉన్న మా పోలీసులు నిన్ను అరెస్ట్ చేస్తారంటూ భయపెట్టి రూ.48 లక్షలు బదిలీ చేయించుకున్నారు. అనంతరం మోసపోయానని తెలుసుకున్న బెంజిమెన్ మదనపల్లె ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన వన్ టౌన్ పోలీసులు దర్యాప్తులో భాగంగా రాయచోటిలో జరిగిన ప్రత్యేక ఆపరేషన్‌లో నిందితులు పటాన్ ఇంథియాజ్ ఖాన్, షేక్ అమీన్, షేక్ అర్షాద్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.32 లక్షల నగదు, 25 ఏటీఎం కార్డులు, మొబైళ్లు, సిమ్ కార్డులు స్వాధీనం చేసుకోగా, ఖాతాల్లో ఉన్న రూ.7.65 లక్షలను ఫ్రీజ్ చేశారు. ఈ ముఠా కాంబోడియా కువైట్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సాంకేతిక ఆధారాలతో ఈ ఆపరేషన్‌ను విజయవంతం చేసిన డీఎస్పీ మహేంద్ర, సీఐ మహమ్మద్ రఫీ, సైబర్ సెల్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ప్రజలకు ఎస్పీ హెచ్చరిడిజిటల్ అరెస్ట్ అంటూ చట్టంలో ఇక్కడ లేదని జిల్లా ఎస్పీ సూచించారు. ఎవరూ వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయటం, ఆన్‌లైన్‌లో డబ్బులు అడగటం ఉండదన్నారు. ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానం వచ్చిన వెంటనే 1930 కు కాల్ చేయాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచించారు.



## కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జి ప్రారంభోత్సవం

**భారత్‌లో అతిపెద్ద క్యాంటీ లివర్ గ్లాస్ బ్రిడ్జి**

**విశాఖపట్నం, డిసెంబర్ 1 ప్రభాతవా వార్త:** వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరానికి సందర్శకులు రాక మరింత పెరగడంతో సరికొత్త హంగులతో నగర స్వాగతం పలుకుతుంది. దీనిలో భాగంగా కైలాసగిరి కొండపై నూత నంగా ఏర్పాటు చేసిన 50 మీటర్లు పొడవు కలిగిన క్యాంటీ లివర్ గ్లాస్ బ్రిడ్జ్ ను వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ తో పాటు విశాఖ ఎంపీ శ్రీ భరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు తదితరుల చేతుల మీదుగా సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ విశాఖను పర్యాటక రాజధానిగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందమైన విశాఖలో కైలాసగిరి ప్రాంతం సందర్శకులకు ఎంతో కనువిందు చేసే ముఖ్యమైన ప్రదేశమని, ఈ కైలాసగిరి అందాలను రెట్టింపు చేసేలా సుమారు ఏడు కోట్ల రూపాయలతో సముద్రమట్టానికి సుమారు 1020 అడుగుల ఎత్తులో గ్లాస్ బ్రిడ్జ్ నిర్మించడం జరిగిందన్నారు. గాలిలో తేలియాడే అనుభూతినిచ్చే ఈ గ్లాస్ బ్రిడ్జి నుంచి చూస్తే విశాఖ సాగర తీర అందాలు అందరినీ మైమరిపిస్తాయని వ్యాఖ్యానించారు.

# తిరుమల సమాచారం

## శ్రీరంగనాథస్వామికి టిటిడి పట్టువస్త్రాలు



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాత వార్తప్రతినిధి:** తమిళనాడు లోని ప్రముఖ వైష్ణవక్షేత్రం శ్రీరంగం రంగనాథస్వామికి సోమవారం టిటిడి తరపున ఛైర్మన్ బిఆర్ నాయుడు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం ముందుకు ఆలయం వద్దకు చేరు కున్న ఛైర్మన్ నాయుడు దంపతు లకు శ్రీరంగం ఆలయ సంయుక్త కమిషనర్ పి.శివరామన్, ప్రధానార్చకుడు సుందరభట్టర్ సంప్రదాయంగా స్వాగతం పలికారు. స్వామివారి పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్ళి స్వామివారికి సమర్పించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. 2006వ సంవత్సరం నుండి శ్రీరంగం ఆలయానికి కైశిక ఏకాదశిని పురస్కరించుకుని టిటిడి పట్టువస్త్రాలు స మర్పిస్తోంది. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు నరేశ్‌కుమార్, తిరుమల ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆశీస్సులతో తెలుగు ప్రజలు సంతోషంగా ఉండాలి



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. సోమవారం ఉదయం తెలంగాణ ఎంఎల్‌సి పి.మహేందర్‌రెడ్డి, సినీ హాస్యనటుడు గౌతంరాజు, సినీనటుడు కౌశల్‌మండా కుటుంబంతో కలసి ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎడతెరిపిలేని జడివాన..



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** దిత్వా తుఫాన్ ప్రభావంతో కలియుగ వైకుంఠం తిరుమలలో సోమవారం వేకువజామున నుండి జడివాన బలంగా కురుస్తోంది. వరుణదేవుడు తిరుమలపై కరుణిస్తున్నాడు. గత రెండురోజులుగా బలమైన తుంపరజల్లులతో పలకరిస్తు న్నాడు. ఉదయం కొంతసమయం జోరువానకురిసింది. మళ్ళీ ఎడతెరపి లేకుండా జడివాన కురుస్తోంది. జల్లుల జడివానతో తిరుమల ఆలయం ముందు, మాఢవీధులు వర్షపునీరు చేరింది. కురుస్తున్న వర్షాలతో తిరుమల పూర్తిగా వాతావరణం మారిపోయింది. ఆలయంలోనికి వెళ్ళే భక్తులు వర్షానికి తడుస్తూ స్వామివారి దర్శనానికి చేరుకోవాల్సి వస్తోంది. ఆలయం నుండి వెలుపలకు వచ్చిన భక్తులు తడిసి ముద్దయ్యారు. గదులకు చేరుకోవడానికి ఇబ్బందులు పడ్డారు. కురుస్తున్న వర్షాలతో వాతావరణం పూర్తిగా మారిపోయి చల్లటిగాలులు వీస్తున్నాయి. భక్తులు ఉదయం నుండేగదుల నుండి బయటకు రావాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తోంది. కురుస్తున్న వర్షాలకుతిరుమలలోని ఐదు జలాశయాలు పూర్తిగా నిండిపోయాయి. వర్షపునీటితో మరో ఏడాదివరకు తాగునీటి సమస్య లేదని టిటిడి అధికారులు సమాచారం.

## టిటిడి పరిధిలోని ప్రతి ఆలయంపై ప్రామాణిక ఆపరేటింగ్ విధానం

**- పట్టణాభివృద్ధి విభాగాన్ని పటిష్టం చేయాలి : టిటిడి ఇఒ ఎకెసింఘాల్**



**తిరుమల, డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి పరిధిలో చేరిన ప్రతి ఆలయంపై ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని (ఎస్‌ఒపి)రూపొందించాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ సూచించారు. వచ్చే సమావేశానికి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. టిటిడిలోని పట్టణాభివృద్ధి విభాగాన్ని పటిష్టం చేసేందుకు వీలుగా తగినంతమంది సిబ్బందితో కార్యాచరణ సిద్ధంచేయాలని సిఇ సత్యనారాయణను ఆదేశించారు. అమరావతి వెంకటపాళెంలోని టిటిడి శ్రీవారి ఆలయ విస్తరణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, 25 ఎకరాలలో ఇదివరకే ఉన్న ఆలయంతోబాటు ఇకపై నిర్మించనున్న కల్యాణకట్ట, అర్చకులు, సిబ్బంది నివాసగృహాలు,ప్రాకారం, గోపురాలు, పుష్కరిణి తదితర నిర్మాణాలపై కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి,డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడుతో ఇఒ సింఘాల్ సమీక్షించారు. తిరుమల తరహాలో టిటిడిలోని అన్ని ఆలయాల్లో భక్తులకు అన్నప్రసాదాలను రుచికరంగా, శుచిగా నాణ్యతతో అందించాలని ఇఒ ఆదేశించారు. అన్ని ఆలయాల్లో అన్నప్రసాదాల పంపిణీకీ, అన్నప్రసాదాల తయారీకి పోటు సిబ్బందికి శిక్షణనివ్వాలన్నారు. ఈ విధానం పటిష్టంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. టిటిడిలో ఇంకా అన్యమతస్తులు ఉంటే వారిని గుర్తించి తదుపరి చర్యకు నివేదిక తయారుచేయాలన్నారు. దేశవ్యాప్తంగా టిటిడి పరిధిలో చేరిన చారిత్రక ఆలయాలకు,ఇతర ఆలయాలకు ఏఏ ఆలయాలకు వేదపారాయణదారులను నియమించాలి, ఎంతమంది అర్చకులను నియమించాలనే అంశంపై సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు. పోటువర్కర్ల స్థానంలో ముఖ్యపాచిక,పాచిక పేర్లను మార్చాలని టిటిడి బోర్డులో నిర్ణయించిన మేరకు దేవాదాయశాఖ అధికారులతో మాట్లాడి వేగంగా పోటువర్కర్ల పేర్లు మార్చే ప్రక్రియను పూర్తి చేయాలని ఇఒ సింఘాల్ స్పష్టం చేశారు. శ్రీనివాసకల్యాణాలను క్రమంగా నిర్వహించేందుకు వీలుగా ముందస్తుగా క్యాలండర్ ఆఫ్ ఈవెంట్స్ ప్రణాళికలు రూపొందించాలన్నారు. తద్వారా భక్తులకు ముందుగానే కల్యాణం సమాచారం అందడం వల్ల ఎక్కువమంది పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతారని ఇఒ చెప్పారు.

# ఆంధ్రలో ప్రపంచంలోనే మెరుగైన పెన్షన్ పథకం

### - తిరుపతిలో పింఛన్‌ల పంపిణీలో మంత్రి అనగాని



**తిరుపతి,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పలురకాలుగా లబ్ధిదారులకు అమలుచేస్తున్న ఫెన్షన్ పథకం ప్రపంచంలోనే మెరుగైన సంక్షేమంగా రాష్ట్రరెవెన్యూ,రిజిస్ట్రేషన్ శాఖల,తిరుపతి జిల్లా ఇన్‌చార్జిమంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ప్రతి పేదకుటుంబానికి నేరుగా వారి ఇంటికివెళ్ళి స్వయంగా ఫెన్షన్ అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్అని ,దేశంలోనే ఆదర్శప్రాయమైన పథకంగా కూటమిప్రభుత్వం నిలిచిందన్నారు. మొదటితేదీన సోమవారం తిరుపతిలో పలురకాల లబ్ధిదారులకు ఫెన్షన్‌లను అందించేందుకు తిరుపతికి వచ్చిన మంత్రి అనగాని సత్యప్రసాద్ రాష్ట్ర పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సుగుణమ్మ, ఎమ్మెల్యే శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్లు, నగరపాలక కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్‌రఘువాన్షీ, టిడిపి రాష్ట్రకార్యదర్శి వి.పుష్పావతియాదవ్, కూటమిపార్టీల నేతలతోకలసి కార్పొరేషన్ పరిధిలోని 48,49వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా భద్రత పెన్షన్ల పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు నిబద్ధతతో ఫెన్షన్ అందించడం పనితీరుకు నిదర్శనమన్నారు. దివ్యాంగులకు ఆరువేలరూపాయలు, డలయాసిస్ రోగులకు 10వేల రూపాయలు , పూర్తిగా మంచానికి పరిమితమైనవారికి 15వేల రూపాయలు ఫెన్షన్ అందించడం ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయమన్నారు. తిరుపతిజిల్లాలో ఒకనెలకు 2.62లక్షలమంది లబ్ధిదారులకు 113 కోట్ల రూపాయలు ఫెన్షన్ అందిస్తున్నామని తెలిపారు.

## టిటిడిలో సర్వర్లు డౌన్! పనిచేయని ఆన్‌లైన్ టిక్కెట్ల లావాదేవీల కౌంటర్లు

**- ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు జారీ**

**తిరుమల, డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిలో ఒక్కసారిగా సర్వర్లు డౌన్ కావడంతో సేవాటిక్కెట్లు జారీ కౌంటర్ల వద్ద సేవలూ ఆగిపోయాయి. దీంతో తిరుమలలోనిఎంబిసి ప్రాంతంలోని కౌంటర్‌ల వద్ద భక్తులుబారులుతీరారు. సోమవారం సాయంత్రం నుండి ఈ సమస్య తలెత్తింది, సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు,ఆర్జితసేవల టిక్కెట్లను ఎంబిసి ప్రాంతంలోని కౌంటర్ల వద్దనుండి భక్తులు పొందాల్సి ఉంటుంది. ఇక్కడ ఆన్‌లైన్‌లో లావాదేవీలు భక్తులు చేసి టిక్కెట్లు అందుకోవాలి. అయితే సోమవారం రాత్రి సర్వర్లు మొరాయించడంతో సేవాటిక్కెట్లకు లావాదేవీలు చేయడానికి ఆటంకం కలిగింది, రాత్రి 10గంటల వరకు సమస్య అలాగే ఎదురైంది. దీంతో పై అధికారుల ఆదేశాల మేరకు ఎంబిసి సిబ్బంది ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు జారీచేయాల్సి వచ్చింది. దీంతో కొంతసమయం భక్తులు అసహనానికి గురయ్యారు.

## నాదనీరాజనంపై 700శ్లోకాలు గీతా పారాయణం



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** గీతా జయంతిసందర్భంగా తిరుమలలోని శ్రీవారి ఆలయం ఎదురుగా సోమవారం గీతా పారాయణం చేశారు. ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం ఆధ్వర్యంలో 50మంది వేదపండితులు భగవద్గీతలోని 18 అధ్యయాలలో 700శ్లోకాలను పారా యణం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కుప్పా శివసుబ్రమణ్యఅవధాని ఆధ్వర్యంలో జరిగింది.


**Andhra Pradesh Capital Region Development Authority (APCRDA)**
Rayapudi(V), Thullur (M), Amaravati - 522237, Andhra Pradesh

**E-Procurement Tender Notice**

APCRDA invites tenders for the following works.

| S.No. | NIT Number | Name of the Work |
|---|---|---|
| 1 | 40/MAU61-USIOHB (OTH)/341/2025-HB Dt:26.11.2025 | "Comprehensive Annual Maintenance Contract for DAIKIN VRV Air Conditioners installed in Buildings: 1, 3, 4 & 5 of AP Secretariat, IGC, Velagapudi"-Estimate Cost Rs.1,20,00,000/- |
| 2 | 41/MAU61-USIOHB (OTH)/341/2025-HB Dt:26.11.2025 | "Comprehensive Annual Maintenance Contract for the VOLTAS VRF Air Conditioners installed in Buildings: 2 & 6 of AP Secretariat, IGC, Velagapudi"-Estimate Cost Rs.50,00,000/- |

The bids can be downloaded on AP e-procurement portal from 03.12.2025 to 18.12.2025 up to 14.00 Hrs. Due date for submission of Bids 18.12.2025 up to 15.00 Hrs, Technical bid opening 18.12.2025 @16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

**E-Procurement Short Tender Notice**

| S.No. | NIT Number | Name of the Work |
|---|---|---|
| 3 | MAU61-USIOHB (OTH)/13/2025-HB Dt:01.12.2025. | "APCRDA-Replacement of the existing street light poles with decorative poles and smart LED luminaire with independent control system along Karakatta road from Kondaveeti vaagu to honble CM Residence and then along the road leading to Seed access road (E3 road). Providing new octagonal poles in the extent portion of seed access road and replacement of existing Luminaire with smart Luminaire upto E3-N9 junction"Estimate amount: Rs.5,32,00,000/- |

The bid can be downloaded on AP e-procurement portal from 02.12.2025 to 09.12.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 09.12.2025 up to 15.00 Hrs, Technical bid opening 09.12.2025 @16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

Sd/- Commissioner, APCRDA

వార్త

మంచిగా ఉండాలనుకొని చెడును సమర్థించేకన్నా దాన్ని ఎదిరించి చెడ్డ కావడమే మేలు.

-టంగ్‌స్టన్

# ఊబకాయానికి ఉలుకెక్కువ!

దేశంలో ఊబకాయుల సంఖ్య ఆందోళనకరంగా పెరిగిపోతోంది. ఏదో కనపడిందల్లా ఆబగా తినడం వల్ల, ఆకలికి ఓర్చుకోలేకుండా పరిమిత భోజనానికి అలవాటుపడకపోవడమూ, వారి జీవన శైలి ఇందుకు కారణాలన్న విషయం తెలిసిందే. ఈమధ్యనే ప్రధాని నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఉబకాయంపై ప్రస్తావించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, 2022లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 250 కోట్ల మంది అధిక బరువుతో బాధ పడుతున్నారు. భారతదేశంలో కూడా ఎనిమిది మందిలో ఒకరు అధిక బరువుతో బాధపడుతున్నారు. ఈ సమస్యను ఎదుర్కోవడానికి, 10 శాతం నూనె వాడకాన్ని తగ్గించాలని ప్రధాని సందేశం చర్చనీయాంశంగా మారింది. ఊబకాయ వ్యతిరేకోద్యమాన్ని ఆయనే సూచించారు. ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి, ప్రధాని మోదీ 10 మంది ప్రముఖులను నామినేట్ చేసి వారు మరో 10 మందిని సూచిస్తే మంచిదని సూచించారు. ఈవిధంగా ప్రతి పదిమంది మరో పది మందిని, అలానే వారు మరో పది మందిని, నామినేట్ చేస్తూ ఊబకాయం ఎంత అనర్థమో అవగాహన కల్పించే ఉద్యమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినా ఒక్క అడుగు ముందుకు కదిలిన దాఖలాలు లేవు. అధిక క్యాలరీలతో కూడిన ప్రాసెస్ చేయబడిన ఆహారం, చాక్లెట్, ఫాస్ట్‌ఫుడ్ తదితరాలు ఊబకాయానికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. మానవ శరీరాన్ని సరైన పద్ధతిలో క్రియాశీలకంగా ఉంచుకోలేకపోవడమూ ఇందుకు కారణమే! బ్లూటూత్, ఇంటర్నెట్, కంప్యూటర్లు, టీవీలను తదేక దీక్షగా,క్షణం విరామం ఇవ్వకుండా నిరంతరం వినియోగిస్తుండడం వలన పరిస్థితి శారీరక శ్రమను తగ్గిస్తుంది.మూలకశక్తిని తక్కువగా శరీర బరువునుపెంచుతుంది. అలా వచ్చిన ఒళ్ళును తగ్గించుకోవాలన్నా కఠోర శ్రమ, పరిమిత ఆహారం, నియమానుసారం ఆహార స్వీకరణ చాలాముఖ్యం. కొంతమంది వ్యక్తులలో వంశపారంపర్యంగా లేదా హార్మోన్లలో మార్పులు, మానసిక ఒత్తిడి లేదా ఆందోళన అనేది ఎక్కువ ఆహారం తినడానికి కారణమవుతుంది. మధుమేహమేకాదు, గుండె జబ్బులు,క్యాన్సర్‌లతో పాటు ఊబకాయం కూడా భారతీయులకు పెనుముప్పుగా పరిణమిస్తోంది. స్థూలకాయులకు ముందుగా చర్చించుకున్న మూడు జబ్బులతో పాటు హృద్రోగంకూడా కలవరపెడుతోంది. ఒక్కొక్కప్పుడు వైద్యానికి కాలాతీతమై కాయం కడతేరుతుంది. భారతదేశంలోనూ స్థూలకాయుల సంఖ్య తక్కువేం కాదని ఎన్నో సర్వేలు చెప్పచూశాయి. దేశంలో ఊబకాయం వలన రోగాలబారిన పడుతున్న 54శాతం మందిలో ఆహారపుటలవాట్లే వాళ్ళను పొట్టన బెట్టుకున్నాయని వైద్యులు తేల్చిపారేశారు. అయినా ఆదిలో కొందరు భయపడకపోయినా ఇప్పుడెందరో లావు తగ్గించుకునేందుకు ఆపసోపాలు పడుతున్నారు.దేశంలో టైప్ 2మధుమేహం, గర్భాశయ,కాలేయ, వక్షోజ క్యాన్సర్లు, గుండెజబ్బుల పీడితులే అధికంగా ఉన్నారు. ప్రముఖ వైద్య విజ్ఞాన పత్రిక 'లాన్సెట్ గత ఏడాది ప్రచురించిన 2022 నాటి సర్వేవిశేషాలు పరిశీలిస్తే ఐదు నుంచి 19 ఏళ్లలోపువారు 12మిలియన్ల మంది ఊబకాయంతో బాధపడుతున్నారని అంచనా వేసింది. స్థూలకాయానికి తారతమ్యాలు, వయోభేదం వంటి మొహమాటాలు ఏమీ ఉండవు. అన్ని వయసులవారినైనా ఇట్టే ఆకట్టుకుంటుంది. గంటల కొద్దీ కూర్చుని పనిచేసే ఉద్యోగులు ఊబకాయం బారిన పడతారని వింటున్నాం. వారి జీవనశైలి గురించి కూడా చెప్పుకుంటున్నాం. ఎక్కువగా ఐటి ఉద్యోగులు ఒబేసిటీకి లోనవుతున్నట్లు అర్థం చేసుకోవచ్చు. శరీరంలోకి చేరుతున్న క్యాలరీలకు, ఖర్చయ్యే క్యాలరీలకుమధ్య సమతుల్యత లేకపోవడం వల్లనే కొవ్వుశరీరంలో పేరుకుపోయి స్థూలకాయానికి దారితీస్తోందని శాస్త్రజ్ఞులు ఏనాడో చెప్పినా జనం పెడచెవిన పెట్టారు.ఇప్పుడు లబోదిబోమంటున్నారు. కేవలం ఆహారపుటలవాట్లే కాదు. ఒత్తిడి, నిద్రలేమి, ఆందోళన, హార్మోన్ల అసమతుల్యత కూడా స్థూలకాయానికి హేతువులే! ప్రత్యేక విషయమేమిటంటే ఊబకాయులు సాధారణంగా ఆత్మన్యూనతకు, కుంగుబాటుకూలోనై బాహ్య ప్రపంచంలోకి రావడానికి సిగ్గరులుగా మారుతుంటారు. కొంతమంది ఇంతకు ముందు ఉన్న ఆరోగ్య కరమైన జీవనశైలిని విస్మరించి పీకల మీదకు తెచ్చుకుంటున్నారు. శరీరంలో ఒకసారి పేరుకుపోయిన కొవ్వు కరగడమంటే మాటలు కాదు. వ్యాయామంపైదృష్టి పెట్టడం ద్వారా కొంత బరువును తగ్గించుకోవచ్చు. ఈ మధ్య కొంతమంది సెలబ్రిటీలు సన్నబడి ఊబకాయానికి సవాళ్లు విసిరారు. అదే మంచిదే. కానీ వారు అవలంబించిన వ్యాయామమేదో, వారు అంత సన్నగా ఎలా మారారో వారే స్వయంగా చెబితే వినాలని ఉంది.మనం అప్రయత్నంగా స్వీకరించే అధికక్యాలరీలతో కూడిన ఆహారం, ప్రాసెస్ చేయబడిన ఫుడ్,నూనె, చక్కెరలను ఆహార మెనూ నుండి దూరంపెట్టాలి. నూనెవాడకాన్ని తగ్గించేందుకు ప్రధాని మానవాళిని ప్రేరేపిస్తున్నారంటే దాని వల్ల ఉభయ తారకంగా ఉండే ప్రయోజనాలున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, తక్కువ నూనె వాడేఆహారాలు తినడంవల్ల ఊబకాయాన్ని నివారించవచ్చని ఆయనసూచిస్తున్నారు.ప్రజారోగ్యం గురించి చర్చ లేవదీయడం ఆహ్వానించదగినదే. కొందరైనా అప్రమత్తమోతారు.లేకుంటేఏవో ఖరీదైన మందులకు భ్రమపడి ఏనుగులా ఉన్నవాడు,పీనుగులా తయారౌతాడండి కొన్నిఅనుభవాలుచెబుతున్నాయి. బేరియాట్రిక్ సర్జరీల సంగతి తెలిసిందే. ఈ రీత్యాఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించడంద్వారా ఊబకాయాన్ని నియంత్రించడం సాధ్యమేనన్న ఉద్దేశ్యం హ్వానించదగినదే!

చెడును విస్మరించి మంచిని సంస్కరించి సంరక్షించుకోవడం యోగ్యత లక్షణం.



స్వామి వివేకానంద

సమస్య చిన్నదైనా, పెద్దదైనా సకాలంలో చర్య తీసుకుంటే ఎందులోనూ అపజయం అనేది ఉండదు.



సిసి కార్ల్టన్

# ప్రజావాక్కు



## మూఢ నమ్మకాలు నశించాలి

ఈమధ్య ఓగృహానికి శంకుస్థాపనకువిచ్చేసిన ఓ సామాన్య గృహస్తుడు తన తల్లితోరాగా దానిని తనసమక్షంలో నిర్వహించడానికి తెలంగాణా రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావు గారు విచ్చేసారు. ప్రారంభోత్సవానికి కొబ్బరికాయ కొట్టడానికి ఆ సామాన్యుని భార్యను ఆదేశించగా ఆమె నిండు గర్భవతి కావడంవలన రాలేకపోయిందని చెప్పగా అక్కడే ఉన్నఅతని తల్లిని ఆపూజా కార్యక్రమానికి పిలువగా ఆమె తాను వితంతువని నిరాకరించింది. అప్పుడు మంత్రి వరేర్యులుకల్పించుకుని ఆమె చేతే కార్యక్రమం నిర్వహింపజేసారు.వితంతువులను అపశకునంగా ఏ సందర్భంలోనూ చూడకూడదని వారిని అందరిలాగే గౌరవంగా చూడాలని మూఢ విశ్వాసాలకు దూరంగా ఉండాలని మంత్రి గారు తెలియజేసారు. మూఢ నమ్మకాలు నశించాలి.

- డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

## వణికిస్తున్న టీబీ

ప్రపంచాన్ని ఇప్పటికీ వణికిస్తున్న ప్రాణాంతక అంటువ్యాధుల్లో క్షయ(టీబీ) ఒకటి. ప్రపంచ ఆరోగ్యసంస్థ తాజాగా విడుదల చేసినగ్లోబల్ ట్యూబర్క్యులోసిస్ రిపోర్ట్ 2025 ప్రకారం,2024లో ప్రపంచవ్యాప్తంగా1.07కోట్ల కేసులు, 12లక్షలకుపైగా మరణాలు నమోదయ్యాయి. ప్రపంచంలోని మొత్తం టీబీ కేసుల్లో నాలుగో వంతు భారత్‌లోనే ఉండటం అత్యంత ఆందోళనకరం. 2025నాటికి దేశాన్ని టీబీ రహితంగా మార్చాలన్న లక్ష్యం ఎందుకు ఇంకా దూరంలోనే ఉందనే ప్రశ్నసహజం.భారత్‌లో టీబీ నిర్మూలనకు ప్రధానఆటంకం వ్యాధి నిర్ధారణలో జాప్యం. లక్షణాలున్నా పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల అనేక కేసులు బయటపడకపోవడం, అంతరంగా వ్యాప్తి చెందుతోంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## మూడో ప్రపంచ యుద్ధం!

2030లోగారష్యా, నాటోకూటమితో యుద్ధానికి సన్నద్ధం కావాలని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టో హెచ్చరిక జారీచేశాడు.ఇరాన్,పాకిస్థాన్, స్వీడన్, ఐర్లాండ్ దేశాలను శత్రుదేశాలుగా గుర్తిస్తున్నామని ఇజ్రాయిల్ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహు ప్రకటించాడు. రష్యా నాటో మీద, ఇజ్రాయిల్ ఇరాన్ మీద, చైనా తైవాన్ మీద దాడి చేస్తేమూడో ప్రపంచ యుద్ధం జరిగే అవకాశం ఉంది.

- పుట్లూరి రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

## ఫ్యాషన్ ప్రపంచానికి జిల్లాల వెలుగు

తెలంగాణలోని చందూరు ప్రాంతం చారిత్రకమైన చేతి నేస్తాల్లో ప్రసిద్ధిపొందిన ప్రాంతం.అక్కడి వీవర్లు తరతరాలుగా వస్త్రోత్పత్తిని తమ వృత్తిగా కొనసాగిస్తూ, సంప్రదాయాన్ని సంరక్షించడమే కాకుండా కొత్త ధోరణులను స్వీకరించే సామర్థ్యాన్ని ప్రతిస్ఫూరింపజేస్తున్నారు. తాజాగా చందూరు వీవర్లు రూపొందించిన వినూత్న డిజైన్లు, ఆధునిక రంగుల సమన్వయం, ప్రత్యేకమైన మగ్గనిర్మాణం దేశవ్యాప్తంగా ఫ్యాషన్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవలి కాలంలో ప్రజలు చేతి నేస్తాలపై మళ్లీ ఆసక్తి చూపుతున్నారు. ఈ అవకాశాన్ని చందూరు వీవర్లు సద్వినియోగం చేసుకుంటూ సంప్రదాయ పట్టు, కాటన్ చీరలకు ఆధునిక శైలి జోడించారు. ముఖ్యంగా యువతను ఆకర్షించే విధంగా లైట్‌వెయిట్ ఫ్యాబ్రిక్స్, జ్యామితీయ నమూనాలు,సాఫ్ట్‌కలర్ కాంబినేషన్లు వినియోగించి ప్రత్యేకమైన వస్త్రాలు తయారు చేస్తున్నారు. వీరి చేతిపనిలో కనిపించే నైపుణ్యం, నూలుజాడల మధ్య ఉండే కచ్చితత్వం, రంగుల సమతుల్యత - ఇవన్నీ ప్రపంచ స్థాయి డిజైనర్లను కూడా ఆకర్షిస్తున్నాయి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## ఖంగు తింటున్న సర్పంచ్ అభ్యర్థులు

పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తున్న పాలకులను ప్రజలు ఎన్నుకుంటున్న ప్రజా సమస్యలు మాత్రం మారడం లేదు. ప్రతిఎన్నికల్లో ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ సర్పంచిగా ఎన్నికైన తర్వాత ఆ గ్రామంలో ప్రజలకుమౌలిక సదుపాయాలు కల్పనలో సర్పంచులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుతం గ్రామపంచాయతీ ఎన్నికలకుప్రభుత్వం సిగ్నల్ఇవ్వడంతో పోటీ చేసే అభ్యర్థులపై ఆయా గ్రామంలో ప్రజలు ఖంగు తింటున్నారు.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## వ్యవస్థలు బాగా పని చేయాలి

దేశంలోని ముఖ్యమైన వ్యవస్థలు సక్రమంగా పని చేయాలి. పోలీసు,చట్టాలు, చట్టసభలు, ఇతర రంగాల ఉద్యోగులు, పౌరులు బాగా పని చేయాలి. వ్యవస్థలను నియంత్రించి అణచివేసేది రాజకీయ శక్తులు కాబట్టి వ్యవస్థలుఅప్రమత్తంగా ఉంటే సరిపోతుంది. వ్యవస్థలు ఎవరి వత్తిళ్లకు లొంగకూడదు. ప్రజాసేవలో ఉన్న ప్రతి ఒక్క పౌరులు నిజాయితీగా పనిచేయాలి. అప్పుడే శాంతియుత స్వతంత్ర దేశంగా ఉంటుంది.

- డి చాంద్ బాషా, కర్నూలు

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# కులగణనపై ఇంత దుష్ప్రచారమెందుకు!

**బీసీలకు,ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కేటాయించే నిధులు, వనరుల పంపిణీ విషయంలో ఇచ్చేది జానడు.. ప్రచారం మాత్రం మూరెడు అన్నట్టు వుంటుంది. అంబానీ, ఆదానీ వంటి పారిశ్రామిక, వాణిజ్యవేత్తలకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీలతో పోల్చుకుంటే బడుగులకు కేటాయించే నిధులు నామమాత్రమే. ఉదాహర ణకి మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధిగ్యారంటీ పథకం కింద దేశవ్యాప్తంగా 27కోట్ల మందికి 2024-25 సంవత్సరానికి 86,000కోట్ల రూపాయలు కేటాయించగా, అదే సంవత్స రంలో ఎక్సైజ్,కస్టమ్స్ వంటి పన్నులకి సంబంధించి ఒక్క అంబానీకి చెందిన రిలయన్స్ సంస్థలు లక్షా 20వేల కోట్ల రూపాయల మేరకు మినహాయింపులు పొందాయి. అందు వల్ల అధికారంతోపాటు బడ్జెట్ కేటాయింపు,వనరులపంపిణీ జరిగినప్పుడు అది ప్రజాస్వామ్య దేశం అవుతుంది.నిజమైన ప్రజాస్వామ్యాన్ని కోరుకునే వారందరూ తప్పనసరిగా కుల గణనకు మద్దతుపలకాల్సినఅవసరం వుంది.**



అన్నవరపు బ్రహ్మయ్య

కులగణనకు ఆమోదం తెలిపిన కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇటీవల కొంతమంది వ్యక్తులు కులగణన వలస కులతత్వతం పెరుగుతుందనే వాదనలను ముందుకు తీసుకువస్తున్నారు. కులగణన కోరుకుంటున్న వారెవ్వరూ కులపునాదులపై జాతిని నిర్మించాలని కోరుకోవడం లేదు. 75 సంవత్సరాలుగా కొనసాగుతున్న రెండు మూడు కులాల పాలనా ఆధిపత్యాన్ని నివారించి, సమాజంలో అన్ని వర్గాలకు పాలనతోపాటు ప్రకృతివనరుల పంపిణీలో భాగస్వామ్యం కల్పించాలని కోరుకుంటున్నారు. నిజానికి స్వాతంత్ర్యం లభించిన వాటి నుంచి నేటి వరకు అగ్రవర్ణ పునాదులపైనే భారతదేశ పాలన కొనసాగుతోంది. దాదాపు ఏడున్నర దశాబ్దాలుగా మూడు నాలుగు కులాలే అధిపత్యం చెలాయిస్తున్నప్పటికీ గుర్తుకురాని కులతత్వం కేవలం కులగణన చేయడంవల్ల ప్రజలలో కులతత్వం పెరుగుతుందని ప్రచారం చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కులగణన చేయడం వల్ల 'ప్రజాస్వామ్యం పలుచన' అవుతుందని కొంతమంది మేధావులు వ్యాఖ్యానిస్తున్నారు. దేశ జనాభాలో కనీసం 10 శాతం కూడా లేని మూడు నాలుగు కులాలకు చెందినవారు, 90 శాతం ప్రజలకు అధికారం, వనరులు అందకుండా చేయడం 'చిక్కనైన ప్రజాస్వామ్యం' ఎలా అవుతుందో అర్థం కావడం లేదు. లెజిస్లేచర్ (చట్టసభలు), కార్యనిర్వాహణ (ఎగ్జిక్యూటివ్), న్యాయ (జుడిష్యరీ) వ్యవస్థలతో కూడినదే ప్రజాస్వామ్యం మొత్తం 543 లోక్‌సభ స్థానాలలో బీసీ వర్గాలకు చెందిన లోక్‌సభ సభ్యుల సంఖ్య 26శాతం దాటలేదు. 18వ లోక్‌సభ(ప్రస్తుత)లో ఒబీసీల సంఖ్య 140 నుంచి 145 మంది మాత్రమే ఇక సివిల్ సర్వీసులలో, వివిధ ప్రభుత్వశాఖలలో పనిచేసే ఉన్నత ఉద్యోగాలలో సమాజంలో 52 శాతం (మండల కమిషన్ నివేదిక ప్రకారం) కలిగిన బీసీ కులాల వాటా 20 శాతం మించలేదు. న్యాయవ్యవస్థకు వస్తే భారత దేశంలో వున్న మొత్తం 25 రాష్ట్ర హైకోర్టులలో 2018, జులైనాటికి మొత్తం జడ్జీల సంఖ్య 1125, వీరిలో ఒబీసీల సంఖ్య కేవలం 93మంది, ఎస్సీలు 25, ఎసిటి 17 మంది మాత్రమే. ఇక సుప్రీం కోర్టులో పనిచేస్తోన్న మొత్తం జడ్జీల సంఖ్య34, వీరిలో ఒబీసీ సామాజికవర్గానికి చెందినవారు కేవలంఒకరు మాత్రమే. ఈ విషయాలను ఇటీవల రాజ్యసభలో సిపిఎం సభ్యులు జాన్ బిటాస్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ప్రభుత్వ న్యాయశాఖ ప్రకటించింది. ప్రజాస్వామ్యంలో లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జుడిష్యరీలను మూడు స్తంభాలుగా, మీడియాను నాలుగో స్తంభంగా పేర్కొంటారు. ఇక మీడియా, వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో బడుగుల వాటా ఎంతో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కులగణన వల్ల ప్రజలలో కులాల దృష్టి పెరుగుతుందని వ్యాసంలో ప్రస్తావించారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటివరకు కులమే ప్రధాన పాత్ర వహించడం జగమెరిగిన సత్యం. వివిధ రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికలో కులం తొలి ప్రాధాన్యత. ఆ తర్వాత ప్రాధాన్యం ఆర్థిక వనరులు. వీటికి ఆయా పార్టీలు పెట్టిన ముద్దుపేరుగెలుపు గుర్రాలు. ఉదాహరణకి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 4 శాతం జనాభా కలిగిన కమ్మ సామాజిక వర్గం నుంచి 36 మంది శాసన సభ్యులు, 5 శాతం వున్న రెడ్డి సామాజిక వర్గం



నుంచి 32 మంది, 10 శాతం జనాభా కలిగిన కాపుల నుంచి 18 మంది శాసన సభ్యులు, 0.6 శాతం జనాభా కలిగిన క్షత్రియ సామాజిక వర్గంనుంచి ఏడుగురు,4 శాతం జనాభా కలిగిన వైశ్య, బ్రాహ్మణ వంటి ఇతర ఒసి కులాల నుంచి 4శాసన సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తుండగా ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగ రక్షణ వుండటం వల్ల వారి జనాభా నిష్పత్తి ప్రకారం 29మంది ఎస్సీలు, ఎడుగురు ఎస్టీ శాసన సభ్యులు వున్నారు. ఇక 52 శాతం జనాభా కలిగిన బీసీ కులాలకు సంబంధించి కేవలం 40 మంది శాసన సభ్యులు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ముఖ్యమైన రాజకీయ పార్టీలకు తమని లౌకిక పార్టీలని,బీసీల పార్టీలని చెప్పుకొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ తరపున కమ్మేతరులు, వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ తరపు రెడ్డేతరులు, ఒకవేళ జనసేన అధికారంలోకి వస్తే కాపేతర సామాజిక వర్గాలను ముఖ్యమంత్రులు కాగలరా? పాము ఎన్ని మెలికలు తిరిగినా పుట్టలోకి వెళ్లే సమయంలో సాఫీగానే వెళ్లినట్టుగా రాజకీయపార్టీ నేతల ఎన్నికలకు ముందు బీసీలకు అత్యంత ప్రాధాన్యత, బీసీలకు ప్రత్యేక బడ్జెట్టు అంటూ కబుర్లు చెప్పినా చివరకు వచ్చే సరికి మొత్తం జనాభాలో 10 శాతం కూడా లేని అధిపత్యాల కులాలదే ఆధిపత్యం అవుతుంది. అందువల్ల కులగణన వల్ల కొత్తగా ప్రజలలో కులాలపై దృష్టిపెరగడం అంటూ ఏమీవుండదు.స్వాతంత్ర్యం వచ్చి ఏడున్న దశాబ్దాలు దాటుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్లో కుమ్మరి, కమ్మరి, నాయీబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, మేదర, గంగిరెద్దుల వంటి అత్యంత వెనుకబడిన కులాలు ఇప్పటి వరకు చట్టసభల మెట్టుఎక్కలేదు. బండ, మొండి, కాటిపాల, పెరిక ముక్కుల, దాసరి, బుడబుక్కల, పిచ్చికుంట్ల, పాముల, దమ్మలి, ఉప్పర, గౌడజెట్టి, కాకిపడగల, అద్దపు సింగులు, గౌడజెట్టీలు వంటి దాదాపు 96కులాలకు అధికారం అంటే, ఏమిటో కూడా తెలియదు. ఊరిలో జీవించే ఈకులాల సంగతి ఎలావున్నప్పటికీ సంచారజీవనం,యాచన వృత్తి కలిగిన వారికి ఆధార కార్డులు,బియ్యం కార్డులు కూడ లేకుండా ఊరిబయట గుడిసెలలో జీవిస్తున్నారు. ఇటువంటి వారిని కనీసం పౌరులుగా గుర్తించాలన్న కులగణన చేయడం అనివార్యం.ఒబిసి కులాల కేటగిరీల డివిజన్కు సంబంధించి కేంద్రప్రభుత్వం నియమించిన జస్టిస్ రోహిణి కమీషన్ ఇటువంటి సంచార, విముక్తి కులాల గురించే ప్రధానం నివేదికలో ప్రస్తావించారు. కులగణనతోపాటు ఈ నివేదికను కూడా బహిర్గత పర్చాల్సిన అవసరం వుంది. కులగణన చేపడితే ఒక ప్రతి పది సంవత్సరాలకు కులగణన జరిగితే ఏవో ఘోరాలు జరిగిపోతాయనే భావనకూడా వ్యక్తంచేశారు. ప్రతి పది సంవత్సరాలకు కులగణన జరిగితే తమ జనాభా నిష్పత్తి కంటే అత్యధికంగా అధికారం అనుభవిస్తున్న వర్గాల నుంచి అధికారం చేజారిపోవడం మినహా ఏమీ జరగదు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నాటినుంచి నేటి వరకు ప్రతి 10ఏళ్లకు జనాభాగణనతో పాటు షెడ్యూల్‌కులాల,షెడ్యూల్ తెగల జనాభా గణన జరుగుతూనే వుంది. వారికి కేటాయించిన సీట్లు వారు పొందడం మినహా అదనంగా ఒక్క స్థానం కూడా పొందడం లేదు. అయినా బడుగువర్గాలకు చెందిన వారు అన్ని సీట్లు మాకే కావాలని కోరడం లేదు, "మేకెంతో మా కంత" అనే నినాదంతో తమ జనాభా నిష్పత్తి ప్రకారం తమకు చట్టసభలలో స్థానాలు కావాలని మాత్రమే కోరుతున్నారు. సంక్షేమం పేరిట బడుగులకు కేంద్ర ప్రభుత్వం వేల కోట్లరూపాయలు వృధాచేస్తోందనే భావనలో అధిపత్య కులాలకు చెందినవారు వుంటారు.బీసీలకు,ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కేటాయించే నిధులు, వనరుల పంపిణీ విషయంలో ఇచ్చేది జానడు.. ప్రచారం మాత్రం మూరెడు అన్నట్టు వుంటుంది. అంబానీ, ఆదానీ వంటి పారిశ్రామిక, వాణిజ్యవేత్తలకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీలతో పోల్చుకుంటే బడుగులకు కేటాయించే నిధులు నామమాత్రమే. ఉదాహరణకి మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధిగ్యారంటీ పథకం కింద దేశవ్యాప్తంగా 27కోట్ల మందికి 2024-25 సంవత్సరానికి 86,000కోట్ల రూపాయలు కేటాయించగా, అదే సంవత్సరంలో ఎక్సైజ్,కస్టమ్స్ వంటి పన్నులకి సంబంధించి ఒక్క అంబానీకి చెందిన రిలయన్స్ సంస్థలు లక్షా 20వేల కోట్ల రూపాయల మేరకు మినహాయింపులు పొందాయి. అందు వల్ల అధికారంతోపాటు బడ్జెట్ కేటాయింపు,వనరులపంపిణీ జరిగినప్పుడు అది ప్రజాస్వామ్య దేశం అవుతుంది.నిజమైన ప్రజాస్వామ్యాన్ని కోరుకునే వారందరూ తప్పనసరిగా కుల గణనకు మద్దతుపలకాల్సినఅవసరం వుంది. ●

# అభివృద్ధిని వెక్కిరిస్తున్న బాల కార్మిక వ్యవస్థలు

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

బానిసత్వ దురాచారం అనాదిగా మానవాళిని పట్టిపీడిస్తున్నది. డిజిటల్ వెలుగుల నీడన బలవంతపు వెట్టిచాకిరి చీకట్లు కమ్ముకున్నాయి. బానిసత్వం అమానవీయం, మానవ హక్కుల హననం. బానిసత్వం ప్రపంచ దేశాలన్నింటిలో విస్తరించింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50 మిలియన్ల అణగారిన వర్గాల ప్రజలు బలవంతంగా ఆధునిక బానిసత్వ సంకెళ్లలో బంధించబడి జీవితాలను కటిక చీకట్లలో గడుపుతున్నారు. వీరిలో 28 మిలియన్ల బలవంతపు శ్రమ, 22మిలియన్ల బలవంతపు వివాహాల వలయంలో చిక్కుకొని బతుకులు దుర్భరంగా గడుపుతున్నారు. ఒకవ్యక్తి కడు పేదరికాన్ని బలహీనతను ఆసరాగా చేసుకొని అక్రమంగా బలవంతంగా శ్రమకు నియమించుకోవడం, లైంగిక హింసకు గురి చేయడం, బాల్య వివాహాలు చేసుకోవడం, బాల కార్మికులు, యుద్ధ సంక్షోభాల్లో పిల్లల చేతుల్లో ఆయుధాలు పెట్టడం, వెట్టిచాకిరిని ప్రోత్సహించడం, పరిశ్రమల్లో చిట్టి చేతులను బంధించడం లాంటి దురాచారాలను బానిసత్వ రూపాలుగా చెప్పుకుంటున్నాం. అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం2025 ఇలాంటి అమానవీయ ఆధునిక బానిసత్వ దురాచారాన్ని రూపుమాపడానికి ఐరాస చొరవ తీసుకొని ప్రతి ఏటా 02 డిసెంబర్ రోజు'అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం (ఇంటర్నేషనల్ డే ఫర్ అబాలిషన్ ఆఫ్ స్లేవరీ)' పాటించడం 2016 నుంచి కొనసాగుతున్నది. అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం బానిసత్వం, బలవంతపు వివాహాలు జరగడం విచారకరం. అంతర్జాతీయ కార్మిక సంస్థ 2021 వివరాల ప్రకారం ప్రపంచ దేశాల్లో28 మిలియన్ల ప్రజలు బానిసత్వ చీకట్లలో మునిగి పోయారని, వీరిలో అధికంగా ఏసియా పసిఫిక్ దేశాలు, యూరోప్ సెంట్రల్ ఏసియా, ఆఫ్రికా, అమెరికా, అరబ్ దేశాల్లో బానిసత్వం విస్తరించుట గమనించారు. పరిశ్రమలు, వ్యవసాయం, గృహ పనులు, సేవా సంస్థల్లో బానిసత్వ కోరలు అధికంగా వ్యాపించి ఉన్నాయి. దక్షిణాషియా, ముఖ్యంగా భారత్, పాకిస్థాన్, నేపాల్‌లో పేదరికం అధికంగా ఉండడంతో బానిసత్వ దురాచారం వేళ్లూనుకొని ఉన్నది. భారత్‌లో 3కోట్లబానిసలు బతుకులు భారంగా ఈడ్చుతున్నారు. భారతంలో బానిసత్వ దురాచారం అనేక రూపాల్లో ఉన్నాయి. ప్రాచీన కాలంలో బానిసల నుదుటిపై కాల్చిన కడ్డీలతో శాశ్వతగుర్తులు కూడా వేసే విషసంస్కృతి అమలైంది. వినని వారిని కొరడాలతో కొట్టడం, చీకటి గదుల్లో బంధించి ఆహారం ఇవ్వకపోవడం కూడా జరిగేది.రుణబంధన వ్యవస్థ, వెట్టిచాకిరి, శ్రమ దోపిడీ,బలవంతపు పెళ్లిళ్ల ఆధునిక బానిసత్వ రూపాలుగా కొనసాగుతున్నాయి. బానిసత్వ దురాచారానికి పేదరికం, కులం,సామాజిక అసమానతలతో విడదీయరాని సంబంధం ఉంటుంది. ఇటుక బట్టీలో మాడుతున్న బాల్యాలు, బాల్య వివాహ సంకెళ్లు, బాణాసంచా తయారీ కేంద్రాల్లో విష విస్ఫోటక పదార్థాలతో పిల్లలు నలిగిపోవడం లాంటివని డిజిటల్ యుగంలో కూడా కొనసాగుతున్నాయి. చట్టాలు ఎన్ని ఉన్న బానిసత్వ దురాచారం రెచ్చిపోతూనే ఉన్నది. బానిసత్వ దురాచారం నేర సమానం,ఆక్షేపణీయం. అభివృద్ధి భాషణాలు ఒకవైపు, ఆకలికేకలు మరోవైపు విని పిస్తూనే ఉన్నాయి.బానిసత్వ దురాచారం జడలు విప్పుతూనే ఉన్నది. చట్టాలు కాగితాల్లో పదిలంగానే ఉన్నాయి. వంటింటిలో చిట్టి బానిస చేతులు బోళ్లు తోముతూనే,బట్టలు ఉతుకుతూనే ఉన్నాయి. బానిసత్వాన్ని బొందపెట్టని ప్రగతి నిరర్థకం.బానిసత్వాన్ని పోషిస్తున్న పౌరసమాజం మానవ విలువలను మంటగలుపుతున్నాయి. ●

# చర్చించి పరిష్కరించడమే ప్రజాస్వామ్య సూత్రం



రావులపాటి సీతారాంరావు

ప్రజాస్వామ్యంలో చర్చలు అత్యం త ప్రాధాన్యతను సంతరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేధావులే కాదు ఇంగితజ్ఞానం ఉన్న ప్రతి వ్యక్తీ నమ్ముతాడు. దురదృష్ట వశాత్తు ప్రస్తుతం డిబేట్లు అంటే చర్చలు అటు చట్టసభలలోనూ ఇటు టివీల్లాంటి దృశ్యసాధనాల్లోనూ నిరర్థకంగా తయారవుతున్నాయి. అర్థవంతమైన పరిష్కారాలు ప్రతిపాదించి వీక్షకులకు రోజువారీ సమస్యలపైనా, ప్రభుత్వాలూ, ప్రతిపక్షాలూ వ్యవహరించే తీరుపైనా నిర్ణ యాల ప్రభావాలపైనా సమసగ్రమైన విషయాలు అందించడానికి బదులు, గొడవలూ కొండొకచో పోట్లాటలుగంపగుత్తుగా ఇచ్చే వ్యవస్థలుగా మారాయి. సోషల్ మీడియా సరేసరి! వాళ్లు సబ్జెక్టుకు పెట్టే హెడ్డింగ్ కూడా చూపించే కార్యక్రమానికీ పొంతనలేకపోగా, అసలు లింక్ అనేదే లేకపోవటం హాస్యాస్పదంగా మారుతున్నది. కామెడీ కోసమే ఇలాంటివి చూసే పరిస్థితులు క్రమేపీ హద్దులు దాటుతున్నాయి. డైలాగ్, డిబేట్, డిస్కషన్ అన్నీ చర్చల్లో పాల్గొనేవారి చేతుల్లో చావుదెబ్బలు తింటున్నాయి. వాయిలెంట్ సినిమాల కంటే ఛానెళ్లు,గొప్పగొప్ప వ్యవస్థ ఛానెళ్లు కూడా తలా తోకా లేని, అర్థంపర్థం లేని, అవసరం లేని, కార్యక్రమాలు ప్రసారం చేస్తూ (సరదాగా చెప్పుకోవాలంటే) వీక్షకులకు మానసిక వ్యధను కలిగిస్తున్నారు.చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిన స్థితిని ఎవరన్నా చెప్పినా, హాస్యోక్తిగా కొట్టి పారేయటం తగదు. ప్రభుత్వాలు తప్పకచర్యలు తీసుకోక తప్పదు. శ్రుతిమించిన రాగం,అపస్వరాల విజృంభణతో నానాయాగీ చేస్తున్న మాటనిజం! ఈ మధ్య ఎవరైనా హేతుబద్ధంగా చర్చల్లో పాల్గొనటానికి ప్రయత్నిస్తే హాహాకారాలు చేసే ఎదుటి డిబేటర్ పరిహాసపూర్వకంగా నవ్వటమే కాదు, కాసేపటికి బాల్లే ఆపు!పిచ్చిమాటలు కొనసాగిస్తే. తిట్ల దండకంప్రారంభిస్తాడు. బుద్ధిమంతుడు నివ్వెరపోయి, తలతిరిగి మరోమాటలేకుండా తలొంచుకొని డిబేట్ అయ్యేంతవరకూ నోరువిప్పడు.యాంకర్ కూడా అతన్ని మురికికూపంలోకి లాగేప్రయత్నంచేయడు, యాంకర్ అప్పటికే అందులో నిండా మునిగి ఉన్నాడు కనుక. ఆ వ్యకినతరువాత ఏ ఛానెల్‌లోనూ డిబేట్లలోనూ కనపడలేదు! బుద్ధిజీవులు హమ్మయ్య ఊ అని ఊపిరిపీల్చుకున్నారు!అతని నిష్క్రమణ అతనికే మేలు చేస్తుంది కాబట్టి! అవసరాన్ని మించిన హైరానా ఎందుకోసం ఈ డిబేటర్లకూ, డిస్కషన్ దారులకు అని సామాన్యుడు తలపోస్తాడు కానీ తలపండిన వారికే తెలియదు అందులోని మర్మం! తెలిసిన ఒక డిబేటర్‌ను అసలు రహస్యమేమిటో తెలుసుకుందామని అడిగినప్పుడు నిజం చెప్పమంటారా? అబద్ధం చెప్పమంటారా? అని పాత సినిమా పాతాళాభైరవిలో కథానాయకుడిలా అడిగాడు, అడిగినవాడు మాట్లాడలేదు. ఎందుకైనా అతగాడి విరుపులకు, మెరుపులకూ వింత వింత శబ్దాలకు భయపడి నిశ్శబ్దాన్ని ఆశ్రయించి మౌనవ్రతాన్ని సాగించాడు. మౌనవ్రతాన్ని గర్వంగా స్వీకరించిన డిబేటర్ గొంతు సవరించుకొని ఆయన డిబేట్‌లో ధరించే వీరావతార రహస్యాన్ని సెలవిచ్చాడు. అఫెన్స్ బెస్ట్ డిఫెన్స్ ఎదుటి వాడు నా ప్రతిపక్ష పార్టీ వాడు, మొదట్లోనే మాటల్లో ఫెడీల్ మని మనం చరవకపోతే మనల్ని మరుక్షణమే చానబాదుతాడు. పాత రోజుల్లో డిబేట్లు ఊరేసిన మగాయాల్లాంటివి. ఎప్పుడో గాని మాగి రుచికెక్కవు! ఇప్పటి డిబేట్లు గుంటూరు మిరపకాయల్లాంటివి. నాలుక కొరకగానే రాలిపడిపోవాలి.మాటరాకుండా ప్రత్యర్థి గుడ్లు తేలేయ్యాలి. ఘాటు డిబేట్ రహస్యం అదే. హైపిచ్‌లో సందేశాన్ని ఇచ్చాడు. సీరియస్‌గా విషయం విశ్లేషణకు వస్తే సమాజాన్ని రెండుగా చీల్చేందుకు అన్ని వ్యవస్థలూ పని చేస్తున్నాయా అన్న సందేహం కలగక మానదు. మార్పు సహజం అని మంచి చెడులు ఆలోచించే వ్యక్తులు ఇంతకు మునుపు అనుకొనేవారు కానీ ప్రస్తుతం మార్పు స్వార్థంతో కూడుకున్నదిగా కనిపిస్తున్నది. వ్యక్తి స్వార్థం తాను పనిచేసే పార్టీ స్వార్థం ( రాజకీయాల్లో ఉంటే) ఉద్యోగంలో ఉంటే ఆ వ్యవస్థ స్వార్థంగా ప్రస్తుత మార్పు సూత్రాన్ని అన్వయించుకోక తప్పదు. అందుకనే ఇవ్వాళ చర్చల్లో పాల్గొనేవారు ఒకే రకమైన కోపాన్ని అసహనాన్ని తాను వ్యతిరేకించే పార్టీ మీదనో, వ్యక్తి మీదనో ప్రదర్శించినా, తాను పార్టీ మారితే అదే రకమైన వ్యతిరేకతను, అసహనాన్ని అదే మోతాదులో తన పాతపార్టీపైన కూడా ప్రదర్శించే నేర్పు ఉండాలి అని అతనూ అనుకుంటాడు. అతన్నికొత్తగా చేరుకున్న పార్టీ అనుకుంటున్నది. సీసాలు మారినా, సీసాల రంగు మారినా పాత రసాన్ని నింపటమే చేయాల్సిన కర్తవ్యం. ప్రస్తుత సమాజంలో నీవు అటో ఇటో ఉండక తప్పటం లేదు. మరోవిధంగా ఆలోచించే వారికి మరోమార్గంలేక మౌనంగా ఉండక తప్పటం లేదు. న్యూట్రల్‌గా ఉంటూ న్యూటాలిటీని సమర్థించ ప్రయత్నించటం అసాధారణ చర్యగా, ధైర్యంతో కూడుకున్నపనిగా శ్లాఘించకతప్పదు. అలాంటి వారికి సహకారం,సహాయం, దాదాపు దుర్లభం. కులం, మతం, ప్రాంతం, పార్టీ, సమర్థించుకోవటంవిధిగాపెట్టుకున్న ఈనవ సమాజంలో మంచి చెడుల బేరీజుకు విలువలేనట్లు కనిపిస్తున్నది. విలువల కంటే చర్చల్లో విరుపులు మెరుపులకే విలువనిస్తున్నారు. వాదనలు సమాజాన్ని చీల్చటానికే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. చెన్నై హైకోర్టు జడ్జిగా పనిచేస్తున్న జస్టీస్ ఆనంద్ వేంకటేష్ ఒక పేపర్‌లో సమాజంలో పడిపోతున్న గౌరవాన్ని ఓపెన్ డైలాగ్‌ను తిరిగి తెచ్చుకొనే విధంగా ప్రయత్నాలు చేయాలని రాయటం, అదీ ఉద్యోగంలో ఉంటే ఆ విలువైనమాటలు చెప్పటం చాలాసంతోషంతో పాటు, బాధ్యతను గుర్తుకు తెచ్చింది. వారే జే గార్ ఫీల్డ్ అనే ఫిలాసఫర్ హెచ్చరికను కూడా ఆవ్యాసంలో ప్రస్తావించారు. ఈ విధంగా సమాజం రెండుగా చీల్చటం మంచిది కాదని, అట్లాంటి చీలిక అన్నివైపులా ఆలోచనను పెంపొందించే ప్రక్రియను పూర్తిగా నాశనం చేసి, ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆహెచ్చరికను ఉటంకించారు. అలాంటి అరమరికల్లేని, వినయంతో కూడిన మాటలతో ప్రత్యర్థులను సమానస్థాయిలో తోటిమానవులుగా శత్రువులుగా కాకుండా చర్చల ద్వారా సంభాషణల ద్వారా సంబంధం ఏర్పరుచుకోగలుగుతే ఆ చీలికను పోగొట్టి సమాజాన్ని ఒకటిగా చేయొచ్చు అని జేగార్ ఫీల్డ్ అభిప్రాయపడ్డారు. వాదనల ద్వారా, ఆవేశకావేషాల ద్వారా సమాజానికి మేలు జరగదు.ప్రజాస్వామ్యంలో చర్చలూ, వాదనలు అవసరమే కానీ ఆవాదనలూ, ఆవేశాలూ,సమాజాన్ని నిలువునా చీల్చడానికి కానేకాదు. ఆ ఎరుక ప్రతివారికీ ముఖ్యంగా ప్రజాప్రతినిధులకూ,రాజకీయ నాయకులకూ ఉండకతప్పదు. 'నేను గౌరవ ప్రదంగా నా అంగీకారాన్ని తెల్పుతున్నాను' నేను నీతో విభేదించినా,నీ అభిప్రాయాన్ని గౌరవిస్తాను అన్న ఏకైక సిద్ధాంతం మీద ప్రజాస్వామ్యం ఆధారపడి ఉంది. ప్రజాస్వామ్య మనుగడనే దెబ్బతీసే వాదనలూ,చర్యలూ ఎందుకు? వ్యక్తి, వ్యవస్థల, పార్టీల స్వార్థానికా? కానేకాదు.ప్రజాప్రయోజనానికి అందరి అభిప్రాయాలవసరం.అభిప్రాయాలు వ్యక్తపర్చటానికే చర్చలూ!వానదలూఅవసరం.బంధాలు తెంపుకోటానికి కాదు. ●

2-12Pg5.qxd:2-12Pg5.qxd 1/1/02 6:43 AM Page 1



# శ్రీలంకను కుదిపేసిన 'దిత్వా'

## 334కు పెరిగిన మృతులు, 370 మంది గల్లంతు



**కొలంబో, డిసెంబరు 1:** దిత్వా తుఫాన్ శ్రీలంకను కుదిపేస్తున్నది. ఇళ్లు కూలిపోవడం, పట్టణాలు జలమయమవడం, కొండచరియలు విరిగిపడటంతో వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల రోడ్డు కొట్టుకుపోవడంతో జనజీవనం స్తంభించింది. శ్రీలంక విపత్తు నిర్వహణ కేంద్రం ఆదివారం సాయంత్రం 6 గంటలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం.. 334 మంది మరణించగా, 370 మంది ఆచూకీ గల్లంతయింది.
ఈ సంక్షోభ సమయంలో భారతదేశం 'ఆపరేషన్ సాగర్ బంధు' పేరుతో సహాయపడుతున్నది. జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డిఆర్‌ఎఫ్), భారత వాయుసేన ప్రజల ప్రాణాలను కాపాడుతున్నాయి. భారత ప్రభుత్వం శ్రీలంకకు 21 టన్నుల మానవతా సాయాన్ని అందజేసింది. విశాఖపట్నం నుంచి బయల్దేరిన ఐఎన్ఎస్ సుకన్య త్వరలోనే మరింత మానవతా సాయాన్ని అందించబోతున్నది. కాగా, దిత్వా తుఫాన్ తీవ్ర వాయుగుండంగా బలహీనపడిందని భారత వాతావరణ విభాగం తెలిపింది. తుఫాన్ కారణంగా తమిళనాడులో ముగ్గురు మృతి చెందారు.

**ఇండొనేసియాలో 442కు చేరిన మృతుల సంఖ్య**

**సుమత్ర:** సెనార్ తుఫాన్‌తో ఇండోనేసియా అతలాకులమైంది. ఆ తుఫాన్ వల్ల సుమారు 442 మంది మరణించారు. భారీ వరదలు పెను నష్టాన్ని కలిగించాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. థాయ్‌లాండ్, మలేసియాలో కూడా విధ్వంసం జరిగింది. థాయ్‌లో సుమారు 170 మంది మరణించారు. సైనార్ తుఫాన్‌తో దెబ్బతిన్న ఇండోనేసియాలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. సుమత్ర దీవుల్లో నష్టం భారీగా ఉన్నది. వేలాది మందికి ఆహారం అందడం లేదు. కొన్ని చోట్ల వరదల వల్ల బిడ్డింగ్, ఇళ్లు కొట్టుకుపోయాయి. ఫిలిప్పీన్స్, శ్రీలంకతో పాటు దక్షిణాసియా దేశాల్లో వచ్చిన తుఫాన్ల వల్ల ఈ నెలలోనే 900 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది.
కేవలం నార్త్ సుమత్ర దీవుల్లో వరదల వల్ల సుమారు 200 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 200 మంది గల్లంతయ్యారు. డ్యామేజ్ చాలా తీవ్రంగా ఉన్నట్లు శాటిలైట్ చిత్రాల ద్వారా తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్ కూడా అందడం లేదు. దీంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆహారం కోసం అలమటిస్తున్నారు. సైనార్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవ్ సుబియాంటో పర్యటిస్తున్నారు.



# బంగ్లా రైఫిల్స్ తిరుగుబాటు వెనుక మాజీ ప్రధాని హసీనా!

**ఢాకా, డిసెంబరు 1:** బంగ్లాదేశ్ అల్లర్ల కేసులో ఢాకాలోని ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరణశిక్ష వేసిన విషయం తెలిసిందే. కాగా 16 యేళ్ల క్రితం బంగ్లాదేశ్‌లో జరిగిన రైఫిల్స్ తిరుగుబాటు వెనుక హసీనా ఉన్నట్లు ఆ ఘటనపై దర్యాప్తు చేస్తున్న కమిషన్ తాజాగా ఆరోపించింది. నాడు హసీనానే స్వయంగా తిరుగుబాటుకు ఆదేశించారని విచారణ తేలినట్లు పేర్కొంది. 2009లో జరిగిన ఈ తిరుగుబాటు సమయంలో బంగ్లా ఆర్మీని బలహీనపర్చేందుకు భారత్ యత్నించిందని కమిషన్ ఆరోపించింది. దీనిపై ఆంగ్లపత్రిక ఎఎఫ్‌పి వెలువరించిన కథనాన్ని కమిషన్ ప్రస్తావించింది. హసీనా రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత.. 2009లో బంగ్లాలో జరిగిన రెండు రోజుల తిరుగుబాటులో అగ్రసైనిక అధికారులతో సహా 74 మంది మరణించారు. గతేడాది హసీనా స్వదేశాన్ని వీడిన తర్వాత అనంతరం ఏర్పాటైన యూనస్ ప్రభుత్వం బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటుపై దర్యాప్తునకు ఓ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ తిరుగుబాటుపై విచారణ చేసిన కమిషన్ తాజాగా తన నివేదికను విడుదల చేసింది. అందులో హసీనాపై ఆరోపణలు చేసింది. అప్పటి అవామీ లీగ్ ప్రభుత్వ నేతలు కూడా తిరుగుబాటులో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు పేర్కొంది. హసీనా ఆదేశాలతో మాజీ ఎంపి ఫజ్లే నూర్ తపోష్ దీనిని ముందుండి నడిపించినట్లు వెల్లడించింది. ఆ సమయంలో జరిగిన హత్యలకు హసీనానే కారణమని ఆరోపించింది.

**భారత్‌పై ఆరోపణలు:** రైఫిల్స్ తిరుగుబాటు సమయంలో హసీనాకు మద్దతుగా నిలిచిన భారత్.. బంగ్లాలో అస్థిరతను సృష్టించేందుకు ప్రయత్నించినట్లు కమిషన్ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆ సమయంలో 921మంది భారతీయులు ఢాకాకు వచ్చారని వారిలో 67మంది ఎక్కడ ఉన్నారో ఇప్పటికీ తెలియరాలేదని పేర్కొంది. వీటిపై భారత్ ఇంకా స్పందించలేదు. విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిన ప్రధాని పీఠంనుంచి దిగిపోయిన షేక్‌హసీనా గతేడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు వచ్చారు. నాటినుంచి ఆమె ఢిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివసిస్తున్నారు. ఆమె పలు కేసుల్లో దోషిగా ఉన్నందున తిరిగి బంగ్లాకు అప్పగించాలని ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం పలుమార్లు భారత్‌ను కోరింది.



# కేరళ సిఎంకు ఇడి షాక్

## 'ఫెమా' ఉల్లంఘన కేసు

**తిరువనంతపురం, డిసెంబరు 1:** కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ గట్టి షాకిచ్చింది. విజయన్‌తో పాటు ఆయన వ్యక్తిగత కార్యదర్శి అబ్రహం, ఆర్థిక శాఖ మాజీ మంత్రి థామస్ ఐజాక్ కు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. విదేశీ మారకపు నిర్వహణ చట్టం (ఫెమా) నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి ఈ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు సమీకరించే ప్రభుత్వ సంస్థ కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డ్ (కేఐఐఎఫ్‌బీ) 2019లో జారీ చేసిన మసాలా బాండ్‌ల వ్యవహారంలో ఈ నోటీసులు జారీ చేసింది. నిధుల సేకరణలో ఫెమా మార్గదర్శకాలను పాటించలేదన్న ఈడీ ఆరోపణల నేపథ్యంలో ఈ వ్యవహారంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేరళలోని మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి కేఐఎఫ్ బీ 2019 లో లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో సుమారు రూ.2,150 కోట్ల విలువైన మసాలా బాండ్ లను జారీ చేసింది. ఈ నిధుల సమీకరణ మరియు వాటి వినియోగంలో ఫెమా నిబంధనలను పాటించలేదని, ఆర్బీఐ మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరించిందనేది ప్రధాన ఆరోపణ. రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన కేఐఎఫ్‌బీ కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ మార్కెట్ల నుండి నేరుగా రుణాలు తీసుకోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 293(1)కి విరుద్ధమని కాగ్ తన నివేదికలో పేర్కొంది. అయితే, కేఐఎఫ్‌బీ తన కార్యకలాపాలు చట్టబద్ధంగా, ఆర్బీఐ మార్గదర్శకాలకు లోబడి ఉన్నాయని, ఈ అప్పులు రాష్ట్ర బడ్జెట్ పరిధిలోకి రావని వాదించింది.

# ప్రజాగళం వినిపించడం డ్రామానా?

### ప్రధాని మోడీ వ్యాఖ్యలపై ప్రియాంక గాంధీ ఆగ్రహం

### చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అని కౌంటర్

### ప్రధాని విమర్శలపై వ్యాఖ్యానించడానికి రాహుల్ నిరాకరణ



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** పార్లమెంట్ వెలుపల ప్రతిపక్షాలను ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. డ్రామాలు వద్దు అంటూ ప్రధాని చేసిన కామెంట్స్‌ను కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా గాంధీ తప్పుబట్టారు. ప్రజల సమస్యలను పార్లమెంటులో లేవనెత్తడం డ్రామా ఎలా అవుతుందంటూ ప్రశ్నించారు. ప్రజల సమస్యలపై చర్చ లేకపోతే పార్లమెంట్ ఎందుకని నిలదీశారు. ప్రజల సమస్యలపై చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అంటే అని కౌంటర్ ఇచ్చారు. పార్లమెంట్ వద్ద ప్రియాంక గాంధీ మాట్లాడుతూ, ప్రధాని మోడీ వ్యాఖ్యలను తప్పుపడుతూ, ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై చర్చించడమే పార్లమెంట్ పని అని దాన్ని నాటకం అనడం సరికాదని విమర్శించారు.
దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్), వాయు కాలుష్యం దేశవ్యాప్తంగా ఉన్న చాలా పెద్ద సమస్యలు ఉన్నాయని ప్రియాంకా గాంధీ వివరించారు. ఈ సమావేశాల్లో ఈ సమస్యల గురించి చర్చిద్దామని పేర్కొన్నారు. ఇది డ్రామా కాదని ముఖ్యమైన అంశాలను లేవనెత్తి మాట్లాడటం నాటకం కాదని తేల్చి చెప్పారు. ప్రజలకు సంబంధించిన అంశాలపై పార్లమెంటులో ప్రజాస్వామ్య బద్ధంగా చర్చించేందుకు అనుమతి ఇవ్వకపోవడమే నాటకమని ప్రియాంకా గాంధీ మండిపడ్డారు. ఇక ప్రధాని మోడీ విమర్శలపై వ్యాఖ్యానించడానికి లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నిరాకరించారు.

# పోటాపోటీ ఉచితాలు ఆర్థికవ్యవస్థకు ప్రమాదం

### ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** రాజకీయ పార్టీలు పోటాపోటీగా ప్రకటిస్తున్న ఉచిత పథకాల సంస్కృతిపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉచిత హామీలు ఎన్నికల్లో గెలిపించవచ్చేమో గానీ, దేశాన్ని మాత్రం నిర్మించలేవని ఆయన స్పష్టం చేశారు. ఒక ఆంగ్లపత్రికలో రాసిన వ్యాసంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు 'రేవ్‌డీ కల్చర్' (ఉచితాల సంస్కృతి)ని తీవ్రంగా విమర్శించిన ప్రధాని నరేంద్ర మోడీ సైతం ఇప్పుడు ఎన్నికల లాభాల కోసం అవే హామీలు ఇస్తున్నారని సుబ్బారావు ఎద్దేవా చేశారు. ఇది ఏదో ఒక పార్టీ వైఫల్యం కాదని, మొత్తం రాజకీయ వ్యవస్థలోనే పాతుకుపోయిన సమస్య అని ఆయన అభిప్రాయపడ్డారు. హామీలు నమ్మశక్యంగా లేనప్పుడు ప్రజలు వాటిని విశ్వసించడం మానేస్తారని పేర్కొన్నారు. ప్రతి ఉచిత పథకం ఒక రాజకీయ వైఫల్యానికి అంగీకారమేనని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించలేకపోతున్నాం, అందుకే ఈ తాయిలాలతో సర్దుకుపోవాలని నేతలు చెప్పడమే దీని అర్థమని వివరించారు. దేశంలో ఉద్యోగాల కల్పన, ఉత్పాదకత పెంపు వంటి కీలక అంశాలపై చర్చ జరగడం లేదని, వాటి స్థానంలో నగదు బదిలీ హామీలపై చర్చ జరుగుతోందని విశ్లేషించారు. ఈ ఉచితాల కోసం ప్రభుత్వాలు అప్పులు తీసుకురావడం మరింత ఆందోళన కలిగించే విషయమని, ఇది భవిష్యత్ తరాల పన్ను చెల్లింపుదారులపై భారం మోపడమేనని సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల ఆర్థిక దుస్సాహసాలను అడ్డుకోవాల్సిన ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనపడుతున్నాయని అన్నారు. పేదలకు వ్యతిరేకులుగా ముద్ర పడుతుందన్న భయంతో ఏ రాజకీయ పార్టీ కూడా ఉచితాలను విమర్శించే సాహసం చేయలేకపోతోందని పేర్కొన్నారు.

# అవినీతి కేసుల్లో క్షమాభిక్ష ప్రసాదించండి

### వారానికి మూడుసార్లు కోర్టుకు వెళ్లాల్సివస్తోంది

### ఇజ్రాయెల్ అధ్యక్షుడు హెర్జోగ్‌కు ప్రధాని నెతన్యాహు లేఖ



**టెల్అవీవ్, డిసెంబరు 1:** పలు అవినీతి కేసుల్లో ఐదేళ్లుగా అభియోగాలను, కోర్టు విచారణను ఎదుర్కొంటున్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తనకు క్షమాభిక్ష ప్రసాదించాలని దేశాధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అధికారికంగా లేఖ రాశారు. ప్రధాని కార్యాలయం ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు అధ్యక్ష కార్యాలయం దీనిని అసాధారణ అభ్యర్థనగా పేర్కొంది. ఇది అనేక చిక్కులతో ముడిపడి ఉందని తెలిపింది. తనపై సుదీర్ఘంగా సాగుతున్న విచారణను ముగించాలని అందులో నెతన్యాహు కోరారు. తనపై విచారణ దేశాన్ని విభజిస్తోందని ఓ వీడియో సందేశంలో ఆయన పేర్కొన్నారు. వారానికి మూడుసార్లు తాను న్యాయస్థానానికి హాజరుకావాల్సి వస్తోందని, దీని వల్ల దేశానికి నాయకత్వం వహించడం కష్టమవుతోందని తెలిపారు. 'నాపై విచారణ విషయంలో దేశం ముక్కలుగా విడిపోయింది. క్షమాభిక్ష ప్రసాదిస్తే దేశ ఐక్యత పునరుద్ధరణకు తోడ్పడుతాను. ఇజ్రాయెల్ చరిత్రలో హాజరైన ఏకైక ప్రధానమంత్రిగా నిలిచారు. సంపన్న రాజకీయ మద్దతుదారులకు ఆయన అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల ఇజ్రాయెల్ పర్యటనకు వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ నెతన్యాహుకు క్షమాభిక్ష ప్రసాదించాలని హెర్జోగ్‌ను కోరారు. క్షమాభిక్ష కావాలనుకునేవారు తనకు అధికారికంగా లేఖ పంపాల్సి ఉంటుందని ఆ సమయంలో హెర్జోగ్ స్పష్టం చేశారు. మోసం, నమ్మకద్రోహం, అవినీతి తదితర అభియోగాలతో మూడు కేసుల్లో నెతన్యాహు విచారణ ఎదుర్కొంటున్నారు. ఇజ్రాయెల్-పాలస్తీనా ఘర్షణకు ద్విదేశ పరిష్కారమే మార్గమని పోప్ లియో-14 తెలిపారు. రెండుపక్షాలకు ఈ పరిష్కారమే న్యాయం చేస్తుందని అభిప్రాయపడ్డారు.



# కరవడానికి మనుషులు పార్లమెంట్‌లోనే ఉన్నారు..

### కుక్కపిల్లతో వచ్చిన రేణుక కామెంట్స్ వైరల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి పార్లమెంట్ సమావేశాలకు ఒక కుక్కపిల్లతో రావడం తీవ్ర చర్చనీయాంశం అయింది. కరవడానికి మనుషులు పార్లమెంట్ లోపలే ఉన్నారు అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. శీతాకాల సమావేశాల్లో పాల్గొనేందుకు రేణుకా చౌదరి ఈ ఉదయం పార్లమెంట్‌కు వచ్చారు. ఆమె వెంట కారులో ఒక కుక్కపిల్ల ఉండటంతో అందరూ ఆశ్చర్యపోయారు. అయితే, దానిని వెంటనే తన కారులోనే ఇంటికి పంపించేశారు. ఈ విషయంపై మీడియా ప్రశ్నించగా, తాను పార్లమెంట్ కు వస్తుండగా దారిలో ప్రమాదానికి గురయ్యేలా ఉన్న ఆ కుక్కపిల్లను చూసి కాపాడానని తెలిపారు. ఒక జీవి ప్రాణాన్ని కాపాడితే తప్పేంటని, పార్లమెంట్‌కు కుక్కపిల్లను తీసుకురావొద్దని ఏదైనా చట్టం ఉందా అని ఆమె ప్రశ్నించారు. ఈ క్రమంలోనే ఆమె ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, కరవడానికి మనుషులు పార్లమెంట్ లోపలే ఉన్నారు, ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. దానితో ఎలాంటి సమస్య లేదా నేను ఒక జంతువును కాపాడితే అది పెద్ద చర్చ అవుతుందా అని వ్యాఖ్యానించారు. రేణుకా చౌదరి వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఇది పార్లమెంట్‌ను, ఎంపీలను అవమానించడమేనని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు. రేణుక తన సహచర ఎంపీలందరినీ కుక్కలతో పోల్చారని, కాంగ్రెస్ పార్టీ చర్చలు కాకుండా డ్రామాలు కోరుకుంటోందని చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగ సంస్థలపై గౌరవం లేదని, రేణుకా చౌదరి దేశానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఉజ్జయిని సామూహిక వివాహాల్లో పెళ్లిచేసుకున్న సిఎం కుమారుడు



**ఉజ్జయిని, డిసెంబరు 1:** మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తన కుమారుడి వివాహాన్ని అత్యంత నిరాడంబరంగా, సామాజిక బాధ్యతతో జరిపించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఉజ్జయినిలో జరిగిన ఒక సామూహిక వివాహ వేడుకలో మరో 21 జంటలతో పాటు తన చిన్న కుమారుడు అభిమన్యు యాదవ్ వివాహాన్ని ఆయన ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో అభిమన్యు డాక్టర్ ఇషిత మెడలో మూడు ముళ్లు వేశారు. సుమారు 25,000 మంది అతిథులు హాజరైన ఈ వేడుకను భారీ ఎత్తున ఏర్పాటు చేసినా, ఆడంబర ప్రదర్శనకు బదులుగా సామాజిక సమానత్వానికి పెద్దపీట వేశారు. వేర్వేరు సామాజిక, ఆర్థిక నేపథ్యాలకు చెందిన 22 జంటలు ఒకే వేదికపై ఒక్కటయ్యాయి. ఈ సందర్భంగా సీఎం మోహన్ యాదవ్ మాట్లాడుతూ "మా కుమారుడు అభిమన్యు, కోడలు ఇషితతో పాటు మరో 21 జంటలు ఈ పవిత్ర వేడుకలో ఒక్కటయ్యాయి. సనాతన సంస్కృతి, సామాజిక సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని తెలిపారు. యోగా గురు రాందేవ్ బాబా ఈ జంటలన్నింటికీ వేదమంత్రాల సాక్షిగా వివాహ క్రతువును జరిపించారు. ఇలాంటి గొప్ప ఆదర్శాన్ని ప్రదర్శించిన తొలి ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ అని ఆయన ప్రశంసించారు. ఈ చర్య దేశంలోని సంపన్న కుటుంబాలకు స్ఫూర్తినిస్తుందని, పెళ్లిళ్ల పేరిట జరిగే అనవసరపు ఖర్చులకు అడ్డుకట్ట వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకకు కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, దుర్గాదాస్ ఉయికే, అసెంబ్లీ స్పీకర్ నరేంద్ర సింగ్ తోమర్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

# గగనతలంలోనే లక్ష్యాన్ని ఛేదించిన 'కిజెలెల్మా'

### తుర్కియే అమ్ములపొదిలో అధునాతన అస్త్రం



**అంకారా, డిసెంబరు 1:** ప్రపంచ వైమానిక రంగంలో తుర్కియే సరికొత్త చరిత్ర సృష్టించింది. ఆ దేశానికి చెందిన మానవరహిత యుద్ధ విమానం 'కిజెలెల్మా' తొలిసారిగా గగనతలంలోని ఒక జెట్ టార్గెట్‌ను గాలి నుంచి గాలిలోకి ప్రయోగించే క్షిపణితో అత్యంత కచ్చితంగా ఛేదించింది. ఈ అరుదైన ఘనత సాధించిన ప్రపంచంలోనే మొట్టమొదటి మానవరహిత యుద్ధ విమానంగా కిజెలెల్మా రికార్డులకెక్కింది. నవంబర్ 30న సినోప్ ఫైరింగ్ ఏరియాలో ఈ కీలక పరీక్షను నిర్వహించారు. ఈ ప్రయోగంలో భాగంగా, కిజెలెల్మా యుద్ధ విమానం ఐదు ఎఫ్ 15 ఫైటర్ జెట్‌లతో కలిసి ప్రయాణించింది. రాడార్ నుంచి అందిన సమాచారంతో, తన రెక్క కింద అమర్చిన గోక్‌డోగన్ క్షిపణిని ప్రయోగించి, టార్గెట్ డ్రోన్‌ను విజయవంతంగా నాశనం చేసింది. ఈ ఆపరేషన్‌లో అసెల్సాన్ సంస్థకు చెందిన మురాద్ ఏసా రాడార్ కీలక పాత్ర పోషించింది. ఈ చారిత్రక విజయంపై టర్కీకి చెందిన ప్రముఖ ప్రైవేట్ రక్షణ రంగ సంస్థ, కిజెలెల్మా తయారీదారు అయిన బేకర్ హర్షం వ్యక్తం చేసింది. సంస్థ చైర్మన్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ అయిన సెల్యుక్ బేరక్తార్ మాట్లాడుతూ వైమానిక చరిత్రలో మేం ఒక కొత్త శకానికి నాంది పలికాం. ప్రపంచంలో తొలిసారిగా ఒక మానవరహిత యుద్ధవిమానం రాడార్ గైడెన్స్‌తో క్షిపణిని ప్రయోగించి, గగనతల లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించిందని తెలిపారు. బేకర్ సంస్థ తన ప్రతిష్ఠాత్మక మియస్ ప్రాజెక్టులో భాగంగా కిజెలెల్మాను అభివృద్ధి చేసింది. బేరక్తార్ టీబీ2 డ్రోన్లతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ సంస్థ, ఇప్పుడు కిజెలెల్మాతో మరో ముందడుగు వేసింది. శత్రు రాడార్లకు సులభంగా చిక్కని స్టెల్త్ టెక్నాలజీ, అత్యాధునిక సెన్సార్లు, విమాన వాహక నౌకల నుంచి టేకాఫ్ అయ్యేసామర్థ్యం దీని ప్రత్యేకతలు. భవిష్యత్తులో సూపర్‌సోనిక్ వేగంతో ప్రయాణించే కిజెలెల్మాబి, కిజెలెల్మాసి వేరియంట్లను కూడా తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# పార్లమెంటు సమావేశాలు కుదించడంపై విపక్షాలు సీరియస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదించడంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. సాధారణంగా ఈ సమావేశాలు 20రోజులు జరుగుతాయి. అయితే, ఈసారి 15 రోజుల పాటు మాత్రమే జరగనున్నాయి. నేటి నుంచి ఈ నెల 19 వరకు సమావేశాలు జరగనుండగా, ఇందులో నాలుగు రోజులు సెలవులు ఉన్నాయి. శీతాకాల సమావేశాలను కుదించడంపై శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) ఎంపీ ప్రియాంక చతుర్వేది విమర్శలు చేశారు. పార్లమెంట్ సమావేశాలను సజావుగా జరిపే ఉద్దేశం అధికార పక్షానికి ఉన్నట్లు కనిపించడం లేదని ప్రియాంక చతుర్వేది అన్నారు. అహంకారంతో ప్రతిచోట అధికారం నిలుపుకుంటామనే భావన వారిలో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ విధానాలను అనుసరించాల్సిన అవసరం లేదని వారి అభిప్రాయంగా కనిపిస్తోందన్నారు. కేవలం 15రోజులలో 13 బిల్లులు తీసుకురావాలని చూస్తున్నారని, అంటే వీటిపై సరైన చర్చ జరగాలని వారు కోరుకోవడం లేదని అన్నారు. నిరసనల మధ్య ఈ బిల్లులను ఆమోదించాలని చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుత్ కూడా శీతాకాల సమావేశాలను కుదించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పక్షం పార్లమెంటులో చర్చను అణచివేయాలని చూస్తోందని విమర్శించారు.

## సంక్షిప్తంగా..

### బెంగళూరు ట్రాఫిక్‌పై సమాజ్‌వాది ఎంపి సీరియస్



**బెంగళూరు, డిసెంబరు 1:** కర్ణాటక రాజధాని బెంగళూరు నగర రహదారులు, ట్రాఫిక్ జామ్‌లపై సమాజ్‌వాది పార్టీ ఎంపీ రాజీవ్ రాయ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నగర పోలీసులను యూజ్ లెస్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నగర ట్రాఫిక్ సమస్యపై సామాజిక మాధ్యమ వేదికగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దృష్టికి తీసుకువెళ్లారు. బెంగళూరు నగర ట్రాఫిక్ అత్యంత దారుణంగా ఉందని, ఇక్కడి పోలీసులు నిష్ప్రయోజకులని ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంటు సమావేశాల్లో పాల్గొనడానికి ఆది వారం తాను ఢిల్లీ బయలుదేరగా, గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోయినట్లు తెలిపారు. వాహనాల రద్దీని క్లియర్ చేయడానికి రహదారిపై ఒక్క పోలీసు కూడా కనిపించలేదని విమర్శించారు. విమానాశ్రయానికి సమయానికి చేరుకోవాలనే ఉద్దేశంతో బెంగళూరు పోలీసులను తాను సంప్రదించానని, కానీ వారు స్పందించలేదని ఆరోపించారు.

### భూకేటాయింపుల కేసుల్లో బంగ్లా మాజీ ప్రధానికి ఐదేళ్లు జైలు


**ఢాకా, డిసెంబరు 1:** బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు మరో అవినీతి కేసులో ఎదురుదెబ్బ తగిలింది. పూర్బాచల్ న్యూ టౌన్ ప్రాజెక్టులో భూముల కేటాయింపులో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఢాకాలోని ప్రత్యేక కోర్టు ఆమెకు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. సోమవారం ఈ సంచలన తీర్పును వెలువరించింది. ఇదే కేసులో హసీనా సోదరి షేక్ రెహానాకు ఏడేళ్లు, ఆమె మేనకోడలు, బ్రిటిష్ ఎంపీ తులిప్ సిద్ధిఖీకి రెండేళ్ల జైలు శిక్షను కోర్టు ఖరారు చేసింది. ఢాకా స్పెషల్ జడ్జి కోర్టు4 న్యాయమూర్తి ఎండీ రబియుల్ ఆలం ఈ తీర్పును ప్రకటించారు. నిందితులు ముగ్గురూ కోర్టుకు హాజరు కాలేదు. కేసులో మరో 14మంది నిందితులకు కూడా తలా ఐదేళ్ల జైలు శిక్ష పడింది. దోషులైన 17 మందికి లక్ష బంగ్లాదేశ్ టాకాల చొప్పున జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు.

### అతిపెద్ద నాటకాల రాయుడు మోడీయే: ఖర్గే, జైరామ్ ధ్వజం



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం వాడి వేడిగా ప్రారంభమయ్యాయి. తొలిరోజే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీరుపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై చర్చ జరపకుండా, ప్రధాని మరోసారి నాటకానికి తెరలేపారని ఆయన ఘాటుగా విమర్శించారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని చేసిన ప్రసంగాన్ని ఉద్దేశించి ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. గడచిన 11 ఏళ్లుగా కేంద్రప్రభుత్వం పార్లమెంటరీ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను నిరంతరం కాలరాస్తోంది. ఇందుకు సంబంధించిన ఘటనల జాబితా చాలాపెద్దదని ఖర్గే ఆరోపించారు. గత వర్షాకాల సమావేశాల్లోనే దాదాపు 12బిల్లులను హడావుడిగా ఆమోదించారని ఆయన గుర్తు చేశారు. కొన్ని బిల్లులను 15 నిమిషాలకన్నా తక్కువసమయంలో, మరికొన్నింటిని అసలు చర్చలేకుండానే పాస్ చేశారని విమర్శించారు.

### హైకమాండ్‌తో శశిథరూర్‌కు పెరిగిన అంతరం..



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్‌కు, పార్టీ హైకమాండ్ మధ్య విభేదాలు తారస్థాయికి చేరాయి. పార్టీ నిర్వహించిన రెండు కీలక సమావేశాలకు ఆయన వరుసగా గైర్హాజరు కావడంతో, ఆయన కాంగ్రెస్‌ను వీడతారనే ఊహాగానాలు తీవ్రమయ్యాయి. వచ్చే ఏడాది కేరళలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పరిణామాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు సోనియా గాంధీ నివాసంలో నిన్న సాయంత్రం జరిగిన ఉన్నతస్థాయి సమావేశానికి థరూర్ హాజరుకాలేదు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సహా ముఖ్య నేతలందరూ ఈ భేటీలో పాల్గొన్నారు. తాను కేరళలో వృద్ధాప్యంలో ఉన్న తల్లితో ఉన్నందున సమావేశానికి రాలేకపోయానని థరూర్ మీడియాకు తెలిపారు. అయితే, నవంబర్ 18న జరిగిన మరో కీలక సమావేశానికి కూడా ఆయన అనారోగ్యం కారణంగా హాజరుకాలేదు.




## ప్రభుత్వ విద్య, పరిశ్రమల భాగస్వామ్యం

# బలోపేతమే ఐఐటి లక్ష్యం

### రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ

శ్రీకాళహస్తి, డిసెంబరు 1 ప్రభాతవార్త: ప్రభుత్వ విద్య, పరిశ్రమల భాగస్వామ్య లను బలోపేతం చేయటానికి తిరుపతి ఐఐటి కృషి చేస్తుందని డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ వివరించారు. తిరుపతి ఐఐటిలో సోమవారం ప్రత్యేక ఇండియన్ లీన్ కన్స్ట్రక్షన్ సమావేశాలను ఏర్పాటు చేసారు. సోమవారం ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక, నిర్మాణ రంగంలో శరవేగంగా సాగుతుందన్నారు. నిర్మాణ రంగంలో ఆర్థిక భారాన్ని తగ్గించుకొనుటకు, నిర్మాణ రంగంలో సామర్థ్యాలను పెంచుకుంటూ వృధాలను తగ్గించుకొనుటకు మున్సిపల్ రంగంలో ప్రాజెక్టులను వేగవంతం చేయటానికి లీన్ పద్ధతులను అమలు చేయటానికి ప్రభుత్వం నిబద్ధతతో ఉందన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ మూడు రోజుల కార్యక్రమాల గురించి వివరిస్తూ విద్యా పరిశోధనలను పరిశ్రమ అవసరాలతో అనుసంధానించటం అనే లక్ష్యంతో తిరుపతి ఐఐటి ముందుకు వెళుతుందని వివరించారు. ఈ పరిశ్రమ దినోత్సవం పరిశ్రమకు విద్యావృత్తుల్ని ఉత్తమ పద్ధతులలోకి అనువదించటానికి భారత జాతి నిర్మాణ ప్రాజెక్టులకు బలమైన, స్థిరమైన భవిష్యత్తును నిర్మించటానికి నిబద్ధతతో పని చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, చైర్మన్ గోద్రేజ్ కన్స్ట్రక్షన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బిజినెస్ హెడ్ అనూప్ మాథ్యూ, ఐఎల్‌సిఐ కార్యదర్శి, జనరల్ క్రిష్ణరాజాలతో సమీక్షలు జరిగాయి. పలువురు వక్తలు మాట్లాడుతూ భారత దేశ మౌలిక సదుపాయాలను మార్చటంలో సామర్థ్యం, స్థిరత్వం, సాంకేతిక పురోగతిని ప్రోత్సహించటంలో 'లీన్ కన్స్ట్రక్షన్' పద్ధతులు కీలకంగా ఉంటాయన్నారు. ఈ విధానం విదేశాల నుంచి భారత దేశానికి 2008లో వచ్చిందని వివరించారు.

# సొంత ఖర్చులతోనే లోకేష్ పర్యటన

### ప్రభుత్వ విప్, గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు థామస్



చిత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: మంత్రి లోకేష్ తన పర్యటనలకు సంబంధించిన విమాన ప్రయాణ ఖర్చులను తన సొంత నిధుల నుండి చెల్లిస్తున్నారని ప్రభుత్వ విప్, చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరు శాసన సభ్యులు థామస్ తెలిపారు. కొంతమంది సమాచార హక్కు కార్యకర్తలు ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చారని థామస్ పేర్కొన్నారు. కానీ అబద్ధాల పునాదులపై ఏర్పడ్డ పత్రికలో లోకేష్ పర్యటనలపై అసత్య కథనాలు ప్రసారం చేస్తున్నారని తామస్ మండిపడ్డారు ఎప్పటికీ లోకేష్ పర్యటనలను వైసీపీ నేతలు వైసిపి మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తామస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లోకేష్ 77 సార్లు హైదరాబాద్కు విమానంలో వెళ్లారని ప్రభుత్వ సొమ్మును విమాన చార్జీలకు దుర్వినియోగం చేస్తున్నారని జగన్ పత్రికలో పేర్కొన్నారని, కానీ ప్రతి పర్యటనకు లోకేష్ తన సొంత సొమ్ము చెల్లిస్తున్నారని ఈ సందర్భంగా థామస్ గుర్తు చేశారు. చివరికి ప్రభుత్వ అధికారిక పర్యటనలకు తన సొంత సొమ్ము చెల్లిస్తున్నారని గంగాధర నెల్లూరు శాసనసభ్యులు తామస్ తెలిపారు. చివరికి ప్రభుత్వ అధికారిక పర్యటనలు పెట్టుబడుల సాధనకు వెళ్లిన పర్యటనలకు సైతం సొంత సొమ్మునే వెచ్చిస్తున్నారని చిన్నబాబు చిరుతిండి అని గతంలోనూ జగన్ పత్రిక తప్పుడు కథనాలు ప్రచారం చేస్తే విద్యాశాఖ మంత్రి లోకేష్ పరువు నష్టం కేసు వేశారని, అయినా వారి వక్రబుద్ధి మారలేదని థామస్ విమర్శించారు.




నూతన పూజామండపం పరిశీలిస్తున్న ఇఓ

## దుర్గమ్మ ఆలయం కనకదుర్గానగర్ టోల్ కాంట్రాక్టర్‌కు

# రూ.50వేల జరిమానా

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 1 ప్రభాతవార్త: శ్రీ దుర్గామల్లేశ్వరసా ్వమివార్ల దేవస్థానంకు వచ్చే దారి కనకదుర్గానగర్‌లో వున్న టోల ్ వసూలు కాంట్రాక్టర్‌పై ఇఓ వికె శీనా నాయక్ కొరడా ఝుళిపించారు. ఇటీవల టోల్ వసూల్ కాంట్రాక్టర్‌పై వచ్చిన పలు ఆరోపణల మేరకు ఇఓ కూలంకుశంగా పరిశీలన చేసి ఈ చర్యలు తీసుకున్నారు. టోల్ కాంట్రాక్టు పొందిన పివిఎల్ దేవి కి చెందిన విఎల్‌డీ ఎజెన్సీ వారు టెండర్ పాడుకున్న స్థలం కంటే ఎక్కువ స్థలాన్ని ఆక్రమించి టోల్ వసూలు చేస్తున్నట్లు పలు కథనాలపై ఇఓ చర్యలు చేపట్టారు. గతంలో వారు దేవస్థానానికి బకాయి పడ్డ రు.1,11,98,199 లు చెల్లించాలని పలుమార్లు ఆదేశాలిచ్చినప్పటికి చెల్లించలేదని, ప్రస్తుతం విధించిన రు.50వేలు, దేవస్థానానికి బకాయి పడ్డ రు.1,11,98,199 లు నోటీసు అందిన మూడు రోజుల్లో చెల్లించని పక్షంలో నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### నూతన పూజామండపంలో ఎసిల తరలింపు

ఇటీవల ప్రారంభించిన నూతన పూజా మండపంలోకి ఎసిలను సోమవారం మార్పు చేశారు. ఇకపై లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, అన్నప్రాసన వంటి సేవలు నూతన పూజా మందిరంలో అందుబాటులో వుంటాయని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. వేదాశీర్వచన కార్యక్రమాన్ని నిష్క్రమణ మార్గం వద్ద ఇఓ నేతృత్వంలో సోమవారం ఏర్పాటు చేశారు. వారం రోజులు ప్రయోగాత్మకంగా కొనసాగించి అనంతరం దీనిపై తుదినిర్ణయం తీసుకుంటామని ఇఓ తెలిపారు. దుర్గమ్మవారిని సినీ నటుడు నరేష్ దర్శించుకున్నారు.

# సొంతిల్లు, ఇంటి స్థలం కోసం దరఖాస్తులు

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం ఆవాస్ యోజన (గ్రామీణ్) ఎన్టీఆర్ పథకాన్ని అమలు చేస్తున్నాయి. సొంత స్థలం ఉన్న వారికి ఆర్థికసాయం, లేని వారికి 3 సెంట్ల స్థలంతో పాటు ఆర్థికసాయం అందిస్తున్నాయి. ఇందుకు సంబంధించి దరఖాస్తు గడువు డిసెంబర్ 2025తో ముగియనుంది. అర్హులైన వారు గ్రామ/మున్సిపల్ వార్డు సచివాలయాల్లో వివరాలు నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.

# ఆరోగ్యకర సమాజంతోనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధ్యం

- రాష్ట్రాన్ని 2030 నాటికి ఎయిడ్స్ రహిత లక్ష్యంగా తీర్చిదిద్దేందుకు కృషి
- వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్




విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రాన్ని 2030 నాటికి ఎయిడ్స్ రహిత లక్ష ్యంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నామని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. వరల్డ్ ఎయిడ్స్ నియంత్రణ దినో త్సవం సందర్భంగా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికీ ముఖ్యఅతిథిగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరై మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న కార్యక్రమాల వల్ల గతంలో ఉన్న 2.34 శాతం పాజిటివిటీ రేటు పది సంవత్సరాలు అయ్యేటప్పటికి 0.58 శాతానికి తగ్గిందన్నారు. పది సంవత్సరాల క్రితం 25 వేల కొత్త కేసులు నమోదు అయితే పది సంవత్సరాల్లో 13,000 కేసులకు తగ్గిపోయాయన్నారు. ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉంటూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంతో పోలిస్తే నేడు ఎయిడ్స్‌తో మరణిస్తున్న వారి సంఖ్య కూడా గణనీయంగా తగ్గిందన్నారు. పాజిటివిటీ రేటు 2.34 శాతం నుండి 0.58 శాతానికి తగ్గేలా కృషి చేసిన వైద్య ఆరోగ్య, ఏపీ సాక్స్ సిబ్బంది అందరికీ అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో 2030నాటికి ఎయిడ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ భారత్ నిర్మాణం చేయాలని లక్ష ్యంగా పెట్టుకున్నామన్నారు. మారుమూల ప్రాంతాలలో హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించే ప్రయత్నం చేస్తున్నామని, అవి పూర్తి ఉచితమన్నారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ హెచ్ఐవీ వ్యాధిపట్ల అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని, యువతలో కూడా వీటి పట్ల అవగాహన కల్పించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలియ జేశారు. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు మాట్లా డుతూ ఎయిడ్స్ అంటే ఒకప్పుడు భయానక పరిస్థితి ఉండేదని నేడు ఆ పరిస్థితులు మారుతూ వచ్చాయ న్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హెచ్ఐవి నివారణ, బాధితుల సంక్షేమానికి ప్రభుత్వాలు, సంస్థలు, ప్రజలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ ్మశ, రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ నీలకంఠా రెడ్డి, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సెకండరీ హెల్త్ డైరెక్టర్ కేబీఎన్ చక్రధర్ బాబు, పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డా. పద్మావతి, ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరం గోపరాజు, నెట్‌వర్క్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విధ్యార్థులు పాల్గొన్నారు.



# పేదల అభ్యున్నతే లక్ష్యం

### మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

సంగం (నెల్లూరు), డిసెంబరు 1 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పెద్ద ఎత్తున పెన్షన్లు పంపిణీ చేస్తుందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. సంగం మండలం గాంధీజనసంఘంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాటాడుతు ప్రళయం వచ్చినా సరే 1వ తేది పించన్లు అందించాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం అని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పించన్లు పంపిణికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ఆయన తెలిపారు. సంగం మండలంలోని గాంధీ జనసంఘం గ్రామంలో రాష్ట్రీయ గ్రామస్వరాజ్ పథకం ద్వారా పంచాయితీ భవన నిర్మాణాలకు పంచాయితీ భవన నిర్మాణాలకు 32 లక్షలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ నిర్మాణాలను స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. వీటిని త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంత రహదారుల రూపురేఖలు పూర్తిగా మారుతున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 15 కోట్లతో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మించేలా నిధులు మంజూరు చేశామన్నారు. కొన్ని పూర్తి అయ్యాయయని మరికొన్ని మొదలు కానున్నట్లు చెప్పారు. గాంధీజనసంఘంలో 15 లక్షలు రోడ్డు నిర్మాణాలకు మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే మరో 7 గ్రామాలో రాకపోకలకు ఇబ్బందు రాకుండా 27 కోట్లతో రహదారి నిర్మాణాలు పనులను డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ మంజూరు చేశారని చెప్పారు. సంగం మండలం వీర్లగుడిపాడు గ్రామానికి రాకపోకలు కల్పించేందుకు బీరాపేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి 25 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. రెండు సబ్‌స్టేషన్లు కూడా నూతనంగా మంజూరు అయినట్లు చెప్పారు. నియోజకర్గంలో 77 చిన్న ఆలయాలకు 5 లక్షలు చొప్పున మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజక్టు డైరక్టర్ నాగరాజకుమారి, ఆర్‌డిఒ పావని, తహసిల్దారు సోమ్లానాయక్, ఎంపిడిఒ షాలెట్, మండల పార్టీ అద్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, వెంగారెడ్డిపాళెం సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, గాంధీ జనసంఘం నాయకులు మానికల కృష్ణమూర్తి, సంగం సొసైటీ చైర్మన్ గుండ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్, సీనియర్ నాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి, నీటి సంఘం అద్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి, మెట్టు విజయ కృష్ణారెడ్డి, కాకు మధుసూదన్ యాదవ్, గునుపూటి గిరిబాబు, నీటి సంఘం అద్యక్షులు బాబు, సంగం సొసైటీ డైరక్టర్ జనార్దన్‌రెడ్డి, సూరాయపాళెం పవన్, ఇరిగేషన్ ఏఇ వినయ్, తదితరులు పాల్గొన్నారు.



# హామీలన్నీ అమలు

### మంత్రి పొంగూరు నారాయణ

నెల్లూరు, డిసెంబరు 1 ప్రభాతవార్త–వైద్యం: రాష్ట్రంలో ఒకే రోజులో 90 శాతం పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరంలోని 11డివిజన్లో తుఫాన్ సైతం లెక్కచేయకుండా ఉదయాన్నే పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి నారాయణ చేపట్టారు. జోరు వానలో సైతం కూడా ఇంటింటికి వెళ్లి పెన్షన్ అందజేస్తున్న నారాయణను లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెన్షన్ దారుల బాగోగులను మంత్రి నారాయణ అడిగి తెలుసుకున్నా. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. 68 లక్షల మందికి పెన్షన్లు అందజేస్తున్నట్లు, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే పెన్షన్ దారులకు పెన్షన్ పెంచడం జరిగిందని మరోసారి గుర్తు చేశారు. దాదాపు 34 వేల కోట్ల రూపాయలు పెన్షనును అందజేస్తున్నామని, ఇవ్వన్ని హామీలను కూడా ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. భారతదేశంలో కూడా ఎక్కడ ఇంత మొత్తంలో పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. ఆర్థిక పరిస్థితి భాగా లేకున్నా సీఎంకు ఉన్నటువంటి అపారమైన అనుభవంతో హామీలు అమలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 90శాతం పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, 67 లక్షల మందికి తల్లికి వందనం అమలు చేస్తున్నా మన్నారు. రైతులకు 20,000 అందించామని, మహిలలకు కూడా ఉచిత బస్సు అమలు చేశామని గుర్తు చేశారు. మేనిఫెస్టోలో చెప్పినవన్నీ వందకు వంద శాతం అమలు చేస్తామని కంఠాపదంగా చెప్పారు. అనంతరం నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మీడియాతో మాట్లాడారు. మంత్రి నారాయణ క్రమశిక్షణకు మారుపేరని జోరు వానలో సైతం లెక్కచేయకుండా సమయానికి వచ్చి పెన్షన్ పంపిణీ చేయడం అందులో మంత్రిగా నెల్లూరు నగర ఎమ్మెల్యే కావడం నియోజకవర్గ వాసుల అదృష్టమని పేర్కొన్నారు. స్కూల్స్ పార్కుల అభివృద్ధి కాలువల పూడికతీత పనులకు మంత్రి పెద్దపీట వేశారన్నారు. కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్న గొప్ప వ్యక్తి మంత్రి నారాయణ అని.. ఒక విజన్‌తో ప్రణాళిక బద్ధంగా నగరాభివృద్ధికి కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, డివిజన్ అధ్యక్షుడు గొడ్డేటి నాగేంద్ర, కోక్లస్టర్ ఆవుల శ్రీనివాసులు, 227 బూత్ ఇన్‌ఛార్జి ఏకుల నాగార్జున, గోతం బాలకృష్ణ, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులున్నా సమపాళ్లలో సంక్షేమం, అభివృద్ధి!

- రాయలసీమ ప్రాజెక్టులు, ఉత్తరాంధ్ర అభివృద్ధిపై సిఎం ప్రత్యేక దృష్టి
- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్
- ఉరవకొండ మండలం బూదగవిలో పింఛన్లు పంపిణీ

ఉరవకొండ, డిసెంబరు 1 ప్రభాతవార్త: రాష్ట్రం ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ప్రతిరోజూ దినదిన గండంగా సాగుతున్న పరిస్థితుల్లోనూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమాలను సమతూకాల్లో ముందుకు తీసుకెళుతున్నారని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం ఆయన ఉరవకొండ మండల పరిధిలోని బూదగవి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ముచ్చటించిన మంత్రి గ్రామంలో విస్తృతంగా పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులను మంజూరు చేసుకొని వాటిని పూర్తీ చేసుకోవడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టి పెట్టారన్నారు. ఇప్పటికే ఒకవైపు అమరావతి, పోలవరం తోపాటు అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందని, రాయలసీమ ప్రాజెక్టులు, ఇక్కడ వెనుకబడిన ప్రాంతాలు, ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంపై దృష్టి కేంద్రీకరిస్తున్నారన్నారు. సాధ్యమైనంత నిధులను సమీకరించుకొని అవసరమైన మేరకు కేంద్ర సాయాన్ని తీసుకొని ఎంతో కాలంగా ఎదురుచూపులకే మిలిగి పోయిన ప్రాజెక్టులను పూర్తీ చేయడానికి ప్రణాళికను రూపొందించుకోవడం జరుగుతోందన్నారు.



బూదగవిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్దిదారుకు పంపిణీ చేస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

### జెడ్పీహెచ్ఎస్ నూతన భవనాలు ప్రారంభించిన మంత్రి

గ్రామ పర్యటన సందర్భంగా రాష్ట్ర ఆరి ్ధక మంత్రి పయ్యావుల కేశవ్ ఆర్ఎంఎస్ఏ నిధులు 43.75 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన జెడ్పీ ఉన్నత పాఠశాల భవనాలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన శిలాఫలాన్ని ఆవిష్కరించారు. పాఠశాలలో కలియతిరిగి సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం పక్కనేగల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన మంత్రి విద్యార్థులతో కాసేపు ముచ్చటించి విద్యాభ్యాసం, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్ల పాఠశాలలు నిర్లక్ష్యానికి గురయ్యాయని ఇప్పుడు తమ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత నిస్తోందన్నారు. ఒక్కో విద్యార్థికి ఏడాదికి 90వేలు ఖర్చు చేస్తున్నామన్నారు. కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంపొందించుకుంటే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించవచ్చని, ప్రణాళిక బద్ధంగా చదివి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. అనంతరం ప్రసిద్ధ చెందిన సూర్యనారాయణస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి బి.విజయ్‌కుమార్, ఆలయ కమిటీ చైర్మెన్ ఛత్రగుడి చిరంజీవి, సభ్యులు మహేంద్రగౌడ్ తదితరులు మంత్రి పయ్యావుల కేశవ్‌ను సన్మానించి అర్చకులతో తీర్థప్రసాదాలు అందించారు.

### గత ప్రభుత్వంలో ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయి

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రాయలసీమలోని ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. ప్రాజెక్టులలో ఒక గంప మన్ను తవ్వలేదని, ఒక మీటరు కాలువ తీయలేదన్నారు. హంద్రీనీవా గాలేరు–నగరి, కొట్టుకుపోయిన ప్రాజెక్టులు, దెబ్బతిన్న శ్రీశైలం ప్రాజెక్టు రిపేర్లు సైతం చేయలేదన్నారు. గత ప్రభుత్వానికి భిన్నంగా రాయలసీమలో ప్రాజెక్టులను మళ్లీ పరుగులు పెట్టించే దిశగా ముందుకుపోవడం జరుగుతోందన్నారు. ఇప్పటికే హంద్రీనీవా వెడల్పును ఒక దశ పూర్తీ చేసామని, ఇందులో రెండవ దశలో లైనింగ్ అంతా పూర్తీ చేయడం జరిగిందన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు, కోస్తాంధ్రలో ఉన్న డ్రైనేజీలపై ప్రభుత్వం దృష్టి పెట్టబో తోందన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, తహశీల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో రవిప్రసాద్, డీఈఈ రమణారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో సతీష్‌కుమార్, ఎంఈవో ఈశ్వరప్ప, టీడీపీ నాయకులు ఎన్.విజయ భాస్కర్, మోపిడి గోవిందు, దేవినేని పురుషోత్తం, రేగటి నాగరాజు, కె.జె.కుళ్లాయప్ప, యర్రగుంట్ల వెంకటేష్, బోదపాటి గోవిందప్ప, ప్యారం కేశవానంద, గ్రామ మాజీ సర్పంచ్ సి.చిరంజీవి, జనసేన నాయకుడు గౌతమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భవితకు బంగారు బాటవేస్తాం

### మనోధైర్యంతో ఉండండి: జిల్లా కలెక్టర్



విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: తల్లిదండ్రులను కోల్పోయినంత మాత్రన మీరు అనాధులు కారని మేమందరం మీకు అండగా ఉండి భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తామని మనోధైర్యంతో ఉన్నత విద్యాను అభ్యసించి సమాజంలో ఉత్తమ పౌరులుగా జీవించేందుకు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ ్మశ అనాథ చిన్నారులకు భరోసా ఇచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బెంజ్ సర్కిల్ సమీపంలోని వాసవ్య మహిళా మండలి నందు సోమవారం అనాధ బాలలతో ఏర్పాటు చేసిన అల్పాహారం విందులో జిల్లా కల్కటర్ డా. జి.లక్ష్మీ ్మశ పాల్గొన్ని చిన్నారులతో మమేకమై అల్పాహారం స్వీకరించారు. చిన్నారులు తమ కుటుంబం గురించి చెప్పిన కొన్ని మాటలకు కలెక్టర్ చలించి పోయారు. బాలలతో ముచ్చటిస్తూ మీరు ఆనాధులు కారని మేమందరం మీకు తల్లిదండ్రులమని మీ అలానే పాలన చూడవలసిన భాధ్యత మాపై ఉందన్నారు. మనోధైర్యంతో ముందడుగు వేసి మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని అన్నత చదువులు చదివితే ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఎవరిపై ఆధారపడవలసిన అవసరం లేదని సమాజంలో అందరితో సమానంగా జీవించవచ్చునని చెబుతూ పిల్లలకు జీవితంపై భరోసా కల్పిస్తు మనోధైర్యాన్ని నింపారు. వాసవ్య మహిళ మండలి కార్యదర్శి డా. జి రష్మి మాట్లాడుతూ ఇప్పటి వరకు దాదాపు 3 వేలకు పైగా ఆనాధ పిల్లలను చేరదీసి వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి బారిన పడిన వారికి ఉచిత మందులను పౌష్టికాహారాన్ని అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డా. జి.సమరం, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డా. కీర్తి, మెడికల్ డైరెక్టర్ డా.పి.దీక్ష, గోర సైన్స్ సెంటర్ డైరెక్టర్ జి.నియంత, ఎమిక్యూర్ ఫార్మా లిమిటెడ్ ప్రతినిధి మల్లికార్జునరావు, వాసవ్య మహిళా మండలి ప్రతినిధులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు నుండి వెలుపలికి వచ్చిన ఏనుగు



### వైద్య పరీక్షల నిమిత్తం తిరుపతి జూకు తరలింపు

చిత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త: యాదమరి మండలం తెల్లరాళ్ళపల్లి పంచాయతీ గుడ్డివాని చెరువు బురద కుంటలో కూరుకు పోయిన ఏనుగును ఎట్టకేలకు సోమవారం అటవీశాఖ, పోలీసు అధికారులు వెలుపలికి తీసుకువచ్చారు. ఏనుగు కాళ్ళకు తీవ్రంగా గాయాలు వుండటంతో ఏనుగుకు ప్రథమ చికిత్స చేసిన అనంతరం దానిని మెరుగైన చికిత్స కోసం తిరుపతి జువాలజికల్ పార్కుకు తరలించారు. యాదమరి మండలం తెల్లరాళ్ళపల్లి పంచాయతీ గుడ్డివాని చెరువు పరిసర ప్రాంతాల్లో గత వారం రోజులుగా ఒక ఒంటరి ఏనుగు తిరుగుతుండేది. తమిళనాడు నుండి ఇక్కడికి వచ్చిన ఏనుగు కాళ్ళకు తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ క్రమంలో శనివారం అర్ధరాత్రి ఆ ఒంటరి ఏనుగు తెల్లరాళ్ళపల్లి పంచాయతీ పరిధిలో అటవీ ప్రాంతంలో వున్న గుడ్డివానిచెరువులోకి వెళ్ళి బురదలో చిక్కుకొంది. ఈ విషయంను ఆదివారం తెల్లవారుజాము గుర్తించిన స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు అటు తమిళనాడు రాష్ట్ర అటవీశాఖ అధికారులతో పాటు సిఎఫ్ఓ యశోద ఆధ్వర్యంలో జిల్లా అటవీశాఖ అధికారి శ్రీనివాసులు, ఎఫ్ఆర్ఓలు థామస్, పట్టాబిలు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ హరి, యాదమరి ఎస్ఐ ఈశ్వర్‌యాదవ్, ఇతర అధికారులు ఆధ్వర్యంలో చెరువు బురద కుంటలో చిక్కుకున్న ఏనుగును ఒడ్డుకు చేర్చడానికి ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజాము నుండి అటవీ, పోలీసు అధికారుల ప్రయత్నాలు ఫలితాలు ఇచ్చాయి. చెరువు ఊబిలో చిక్కిన ఏనుగును సురక్షితంగా సోమవారం బయటకు వచ్చింది. ఏనుగు బలంగా గాయపడి వుండటంతో ఏనుగు కాళ్ళకు ప్రథమచికిత్స చేసి తిరుపతి జువాలజిక్ పార్కుకు తరలించి అక్కడ చికిత్స చేయించాలని అటవీశాఖ అధికారులు నిర్ణయించారు. ఏనుగు సురక్షితంగా చెరువు నుండి బయటపడటంతో పలమనేరు నుండి వచ్చిన రెండు కుంకీ ఏనుగులు వెనుతిరిగి వెళ్ళాయి. చెరువు నుండి బయటపడ్డ ఏనుగును వాహనంతో తీసుకుని తిరుపతికి అటవీశాఖ అధికారులు తరలించారు.




## వారిలోనే హెచ్ఐవి కేసులు

### నాకో తాజా అధ్యయనంలో వెల్లడి

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: దేశంలో ఐటీ రంగానికి చెందిన వారిలో హెచ్ఐవీ కేసులు పెరిగిపోతున్నాయని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (నాకో) హెచ్చరించింది. అన్ని రాష్ట్రాల్లో ఐటీ రంగానికి చెందినవారిలో హెచ్ఐవీ సంక్రమణ శాతం పెరుగుతోందని న్యాకో తాజాగా హెచ్చరించింది. అన్ని రాష్ట్రాల ఎయిడ్స్ నియంత్రణ సొసైటీలు అప్రమత్తంగా ఉండాలని.. ఈ రంగానికి సంబంధించిన హెచ్ఐవీ పరీక్షల సంఖ్యను పెంచాలని సూచించింది. మత్తు ఇంజెక్షన్లు, రక్షణ లేని శృంగారం వల్ల వైరస్ వ్యాప్తి పెరుగుతోందని న్యాకో వర్గాలు చెప్పాయి. ఐటీ రంగంతోపాటు వ్యవసాయ కూలీల్లో మాత్రం స్వల్పంగా పెరుగుతోందని న్యాకో వెల్లడించింది. ఇక తెలంగాణలో గత ఏడాదితో పోల్చితే ఈసారి హెచ్ఐవీ సంక్రమణ రేటు 0.44 నుంచి 0.41కు తగ్గిందని తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (టీశాక్) వెల్లడించింది. 2030 నాటికి ఎయిడ్స్ ను ప్రజారోగ్య ముప్పు జాబితా నుంచి తొలగించే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపింది. అన్ని రాష్ట్రాల ఎయిడ్స్ నియంత్రణ సొసైటీలు టెస్టులు పెంచాలని న్యాకో సూచించింది. అయితే, ఎయిడ్స్ కేసుల్లో మహారాష్ట్ర (3,62,392), ఏపీ (2,75,528) టాప్‌లో ఉన్నాయి. హెచ్ఐవి ఒక వైరస్. ఇది శరీరం రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తుంది. చికిత్స చేయకుండా వదిలేస్తే ఇది ఎయిడ్స్ (అక్వైర్డ్ ఇమ్యునో డెఫిషియెన్సీ సిండ్రోమ్) గా మారుతుంది. బీ।జు, ఎయిడ్స్‌కు తేడాలు ఉన్నాయి. హెచ్ఐవి శరీరంలోని తెల్ల రక్త కణాలను (సీడీ 4 కణాలు) దాడిచేసే వైరస్. దీని వలన శరీరం వ్యాధులతో పోరాడే శక్తిని కోల్పోతుంది. ఎయిడ్స్ అనేది హెచ్ఐవి సంక్రమణ యొక్క చివరి దశ. రోగనిరోధక శక్తి తీవ్రంగా తగ్గిపోయి కొన్ని రకాల అంటువ్యాధులు లేదా క్యాన్సర్లు వచ్చినప్పుడు ఎయిడ్స్‌గా పరిగణించబడుతుంది. హెచ్ఐవీ ఉన్నంత మాత్రాన ఎయిడ్స్ ఉన్నట్లు కాదు. ఈ విషయాన్ని గమనించి తగిన మందులు వస్తే హెచ్ఐవి ఉన్న వ్యక్తులు దీర్ఘకాలం జీవించవచ్చు. హెచ్ఐవి ఉన్న తల్లిదండ్రుల నుంచి ముఖ్యంగా తల్లి పాలు తీసుకునే బిడ్డలకు ఈ వైరస్ రాకుండా జాగ్రత్త పడవచ్చు, సోమవారం రాష్ట్రమంతటా ఎయిడ్స్ నియంత్రణ దినోత్సవాలు జరిగాయి.

# అమరావతిలో శ్మశానవాటికలకేదీ స్థలం?

**• గ్రామాల వారీగా ఏర్పాటు చేయాలి • రాజధానికి భూములిచ్చిన రైతుల డిమాండ్**



విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగవంతం అవుతున్న సమయంలో సెంటిమెంట్ అంశం ముందుకొచ్చింది. ఇప్పుడున్న గ్రామాల్లో అంతిమ సంస్కారాలకు అవసరమైన శ్మశానవాటికలపై కొద్దికాలంగా చర్చ జరుగుతోంది. ఇటీవల ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో ఈ అంశాన్ని రైతులు ముందుకు తీసుకొచ్చారు. రాజధాని ఒకే నగరంగా మారుతున్న నేపథ్యంలో ఒకటి లేదా రెండుచోట్ల శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనికోసం ఇప్పటికే. శాఖమూరు పరిధిలో అధునాతన పద్ధతుల్లో శ్మశానవాటిక నిర్మించారు. అయితే రెండు రోజుల క్రితం సిఎం వద్ద జరిగిన సమావేశంలో రైతులు గ్రామాల వారీ శ్మశానవాటికలు కావాలని తెలిపారు. కొన్ని గ్రామాల్లో రహదారుల పనుల పేరుతో వాటికి వెళ్లే రహదారులు తవ్వేశారని, దీనివల్ల ఇబ్బంది అవుతోందని పేర్కొన్నారు. ఎంతటివారైనా చివరకు తన స్వగ్రామంలోనే అంతిమ సంస్కారాలు నిర్వహించాలని కోరుకుంటారని, కనుక ఆ విషయాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సీఎం స్పందించారు. వెంటనే గ్రామాల వారి ఎక్కడెక్కడ శ్మశానాలు ఏర్పాటు చేయాలి, అన్ని మతాలకూ ఒకేచోట పెట్టాలా లేక వేర్వేరుగా ఏర్పాటు చేయాలా అనే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. అలాగే గ్రామాల వారి ప్రజల అభిప్రాయం తీసుకుని నివేదిక తయారు చేయాలని, దీని ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. త్రిమెన్ కమిటీలోనూ ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. ప్రస్తుతం గ్రామాల వారీ ఉన్నాయని, తరువాత లేఅవుట్లు అభివృద్ధి చేస్తామని, వాటిల్లో వేర్వేరు గ్రామాల ప్రజలు ఉంటారని, అందువల్ల రాజధానిని యూనిట్గా తీసుకుని ఒకటి లేదా రెండుచోట్ల ఏర్పాటు చేస్తే అవసరమైతే మరొకటి పెట్టొచ్చని, గ్రామాల వారీ శ్మశానాలు అంటే సమస్య వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. అయినా రైతుల అభిప్రాయాలు తీసుకోవాలని సిఎం సూచించిన నేపథ్యంలో ఎమ్మెల్యే ఇచ్చే నివేదిక ఆధారంగా ఏం చేయాలనే అంశం పరిశీలిస్తామని చెబుతున్నారు.

**మూడు, నాలుగు గ్రామాలకు ఒకచోట ఏర్పాటు**

రైతులు మాత్రం నాలుగు గ్రామాలకు కలిపి హిందువులకు ఒకచోట ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిసింది. కృష్ణానది ఒడ్డున గ్రామాలకు రెండుచోట్ల ఏర్పాటు చేయాలని సూచించాలని నిర్ణయించారు. అలాగే తుళ్లూరులో ఇప్పటికే హిందూ శ్మశానవాటిక ఉంది. అక్కడే మరో మూడు గ్రామాలకూ కలిపి ఏర్పాటు చేయాలని సూచించినట్లు సమాచారం. శాఖమూరు పరిధిలో మోడల్ శ్మశానవాటిక కట్టిన నేపథ్యంలో మిగిలిన వాటిని కూడా అదే పద్ధతిలో నిర్మించాలని నిర్ణయించారు. పెనుమాక, ఎర్రబాలెం, ఉండవల్లి, నవులూరు గ్రామాలకు ఒకచోట, నిడమర్రు, నీరుకొండ, కురగల్లు, ఐనవోలుకు మరోచోట హిందూ శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు వచ్చినట్లు సమాచారం. అలాగే దళితులకు ఏ గ్రామానికి ఆ గ్రామం ఇవ్వాలని సూచించారు. వారి సంప్రదాయం ప్రకారం భూమి అవసరం ఎక్కువగా ఉంటుందని, అందువల్లే ప్రత్యేకంగా ఇవ్వాలని సీఎంకు చెప్పినట్లు తెలిసింది.

# టిడిపి సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### పార్టీ శ్రేణులకు మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపు



విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి: ప్రజలతో మమేకంపై ప్రతి టీడీపీ కార్యకర్తకు అవగాహన కల్పిస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. టీడీపీ పార్టీ ఆవిర్భవించి 40 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. టీడీపీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శుల శిక్షణా తరగతుల కార్యక్రమం చేపట్టామన్నారు. నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం, పార్టీ చరిత్ర ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడికి తెలియాలి. పార్టీ క్లిష్ట పరిస్థితులు ఎలా ఎదుర్కొందో అవగాహన కల్పించాం. పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంపై సూచనలు ఇచ్చాం. ప్రజా సమస్యలు గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నేటి నుంచి నాయకులకు శిక్షణ తరగతులు మొదలయ్యాయి. రెండు రోజుల పాటు 100 మంది పార్టీ మండలాధ్యక్షులకు శిక్షణ ఇస్తారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వీటిని లాంఛనంగా ప్రారంభించారు. మంత్రులు, సీనియర్ నాయకులు శిక్షణ తరగతులకు హాజరై నేతలతో మాట్లాడారు. ఈ శిక్షణ తరగతులు ద్వారా కొత్త తరం పార్టీ నాయకుల్ని తయారు చేయాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. శిక్షణ తీసుకున్న వారిలో 10 శాతం మందైనా స్వశక్తితో ఎదిగేలా ఉండేలా కార్యచర్యణ రూపొందించారు. సమస్య వచ్చినప్పుడు చర్చించటం కాకుండా సమస్య తలెత్తకుండా వ్యూహరచన ఎలా చేయాలో వీరికి దిశానిర్దేశం చేస్తారు. ప్రత్యర్థుల ఎత్తుగడల్ని ముందే పసిగట్టే విధంగా యంత్రాంగాన్ని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తెలుగుదేశం జాతీయ పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ భవన్‌లో మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో మంత్రి నిమ్మల పాల్గొన్నారు. నాయకత్వ లక్షణాలు ఎలా పెంపొందించుకోవాలి, ప్రజలతో ఎలా మమేకం కావాలో శిక్షణా తరగతుల్లో అవగాహన కల్పించారు. టీడీపీ ఆవిర్భవించి 40 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా పార్టీ చరిత్ర ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడికి తెలియాలని సూచించారు. పార్టీ క్లిష్ట పరిస్థితులు ఎలా ఎదుర్కొందో అవగాహన కల్పించారు. భవిష్యతులో పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలో నాయకులకు దిశానిర్దేశం చేసారు. అధికారం అనేది పదవుల కోసం కాదు, అధికారం ఉన్నా లేకున్నా ప్రజలకు పని చేయాలని చంద్రబాబు ఎప్పుడూ చెప్తూ ఉంటారని గుర్తు చేశారు. ప్రజా సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించి ప్రజల మన్ననలను ఏ విధంగా పొందాలో శిక్షణా తరగతుల్లో చెప్తున్నామని తెలిపారు.

## సీనియర్ ఐపీఎస్ పివి సునీల్ కుమార్‌పై డిఓపిటికి రఘురామ లేఖ

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: సస్పెన్షన్‌లో ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై డీవోపీటీ కార్యదర్శికి ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణమరాజు సోమవారం లేఖ రాశారు. ఈ లేఖలో కీలక అంశాలను ప్రస్తావించారు. ఇటీవల సునీల్ కుమార్ చేసిన వ్యాఖ్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి రఘురామ తీసుకెళ్లారు. కాపులు, దళితులు కలిస్తే రాజ్యాధికారం మనదేనని పీవీ సునీల్ కుమార్ చేసిన వ్యాఖ్యలను డీవోపీటీ దృష్టికి తీసుకువచ్చారు. కాపులు సీఎంగా, దళితులు డిప్యూటీ సీఎంగా ఉండవచ్చని సునీల్ కుమార్ వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. ఈ వ్యాఖ్యలు అఖిల భారత సర్వీసు రూల్స్‌కు విరుద్ధమని పేర్కొన్నారు. సునీల్ కుమార్ సస్పెన్షన్‌లో ఉన్నప్పటికీ ఆయనకు ఆల్ ఇండియా సర్వీస్ రూల్స్ ఎలా వర్తిస్తాయని ప్రశ్నించారు. రాజకీయంగా కులాలను రెచ్చగొట్టే విధంగా సునీల్ కుమార్ వ్యాఖ్యలు ఉన్నాయని ఫైర్ అయ్యారు. రాజ్యాంగ నిబంధనలకు, ఆల్ ఇండియా సర్వీస్ రూల్స్‌కు విరుద్ధంగా పీవీ సునీల్ కుమార్ వ్యాఖ్యలు ఉన్నాయని.. వీటిని వెంటనే డీవోపీటీ పరిశీలించాలని కోరారు. ఈ వ్యాఖ్యల విషయంలో సునీల్ కుమార్‌ను వెంటనే సర్వీస్ నుంచి తొలగించాలని రఘురామ కృష్ణమరాజు డిమాండ్ చేశారు.

## జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో ఆర్టీసీ ఉద్యోగ సంఘాలకు అవకాశం

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాత వార్త ప్రతినిధి: ఏపీలో కూటమి ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల కోసం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్చించేందుకు వీలుగా ఏర్పాటు చేసే జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ భేటీలకు ఇప్పటి వరకూ గుర్తింపు ఉన్న ఉద్యోగ సంఘాల్ని మాత్రమే ఆహ్వానించేవారు. దీంతో ఆర్టీసీలో గుర్తింపు కలిగిన సంఘంగా ఉన్నప్పటికీ ఎంప్లాయీస్ యూనియన్‌కు కానీ, మరో సంఘం ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్‌ను కానీ ఇందులో చోటు ఉండేది కాదు. ప్రజా రవాణాశాఖలో భాగంగా ఉన్న ఉద్యోగులతో కూడిన ఈ రెండు సంఘాలూ తమను జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో చేర్చాలని ప్రభుత్వాన్ని ఎప్పటి నుంచో కోరుతున్నాయి. తద్వారా రాష్ట్ర స్థాయిలో ఇతర ఉద్యోగ సంఘాలతో పాటు తమ వాణిని కూడా వినిపించేందుకు అవకాశం లభిస్తుందని చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇవాళ ఈ రెండు సంఘాలను కూడా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో చేరుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ ప్రజా రవాణాశాఖ ఉద్యోగులతో కూడిన ఎంప్లాయీస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రెండింటినీ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో చేరుస్తూ సాధారణ పరిపాలనాశాఖ ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ రెండు సంఘాలు ఇకపై జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలకు తమ ప్రతినిధుల్ని పంపేందుకు వీలు కలిగింది. దీంతో పాటు వారి సమస్యల్ని రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారుల దృష్టికి నేరుగా తీసుకెళ్లేందుకు అవకాశం కలగబోతోంది. ఏపీపీటీడీ ఎంప్లాయీస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసి యేషన్‌లకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో సభ్యత్వం కల్పించడం పట్ల నేతలు సంతోషం వ్యక్తం చేశారు. 2020లో ఆర్టీసీ విలీనంతో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో ఈయూ గుర్తింపు రద్దు కాగా.. కొత్తగా ఈ రెండు సంఘాలకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చింది. దీంతో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్యత్వం కోసం ఈయూ చేసిన విజ్ఞప్తికి ప్రభుత్వం స్పందించినట్లు నేతలు తెలిపారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# వడ్డీకాసులవాని హుండీ ఆదాయం రూ.112.44 కోట్లు



తిరుమల, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామిని నవంబర్ నెలలో 20.45 లక్షల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. భక్తుల సంఖ్యకు తగ్గట్లు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి 112.44కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలకు దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య నెలనెలా రెట్టింపవుతోంది. నవంబర్ నెలకు సంబంధించి 30రోజుల హుండీ ఆదాయం కూడా వంద కోట్లు దాటడం విశేషం. రోజుకు లక్షమంది వరకు భక్తులు కొండకు చేరుకుంటుండగా 70వేల మంది వరకు దర్శనం చేసుకోగలుగుతున్నారు. హిందూ భక్తులు తమ కష్టాల్లో, ఆపదల్లో ముడుపుగా కట్టిన మొక్కులు చెల్లించుకునేందుకు కానుకల రూపంలో హుండీలో నగదు, నగలు సమర్పిస్తున్నారు. నవంబర్ నెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే నవంబర్ 19వ తేదీ హుండీ ద్వారా రూ.4.75 కోట్లు, నవంబర్ 20వ తేదీ రూ.4.61 కోట్లు, 27న రూ.4.54 కోట్లు, 12వ తేదీ రూ.4.54 కోట్లు, 30న రూ.4.47 కోట్లు, 11న రూ.4.30 కోట్లు, 4న రూ.4.42 కోట్లు ఇలా వరుసగా 3.50 కోట్ల రూపాయలు దాటిన రోజులే ఎక్కువ. 30రోజులకు సంబంధించి 112.44 కోట్ల రూపాయలు మార్కును అధిగమించింది. పలు రకాలుగా తిరుమలకు చేరుకుని తమ ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 20,45,567 లక్షల మంది వరకు చేరింది. ఆలయం వెలుపల క్యూలైన్లు చేరినా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ పర్యవేక్షించి సకల సౌకర్యాలు కల్పించారు.

# పరకామణి కేసులో సూత్ర(పాత్ర)ధారి భూమనే

**• రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ వ్యవహారంలో స్థానిక డిఐజిపై చర్యలు**

**• రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు**



తిరుపతి, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి భక్తులు సమర్పించుకునే కానుకల లెక్కింపుపరకామణిలో చోరీకి సంబంధించి విచారణ జరుగుతున్న కేసులో సూత్రధారి, పాత్రదారి వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డియేనని తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్‌ల శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పరకామణి కేసులో అతి త్వరలో విచారణ నివేదిక ఇస్తారని, నిందితులెవరో తెలిసిపోతుందని ఆయన ఘాటైన వ్యాఖ్యలు చేశారు. దేవుని సొమ్మును దొంగతనం చేసిన వ్యక్తిని కాపాడేందుకు రాజీచేయడం చరిత్రలో వినలేని చూడలేని విషయమన్నారు. ఆ కేసులో భూమన కరుణాకర్‌రెడ్డి ఉండటంతోనే కేసు విచారణపై వ్యంగ్యంగా మాట్లాడుతున్నాడని విమర్శించారు. దేవుడిపై నమ్మకంలేని ఆయనకు పింక్ డైమండ్, గోశాలతోపాటు ఇతర అంశాలపై అబద్ధాలు ప్రచారం చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఘాటుగా స్పందించారు. పరకామణిలో చోరీచేసిన నిందితుడు నుండి ఆస్తుల బదలాయింపు కరుణాకర్‌రెడ్డికే జరిగిందని ఆరోపించారు. కల్తీ నెయ్యి కేసులోనూ తప్పు జరిగినట్లు విచారణలో అందరూ అంగీకరించారని, కానీ తప్పు మాత్రం ఒకరిపై ఒకరు నెట్టుకోవడం చూస్తే తప్పు చేసిన వారికి శిక్షతప్పదని అన్నారు. తిరుపతి జిల్లా రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ వ్యవహారంలో స్థానిక డిఐజి ఏమైనా తప్పుంటే చర్యలు తీసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

## ఇక ఆ కులం పేరు దొర వంస

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: కొన్ని సామాజిక వర్గాలకు ఉన్న కులం పేర్లు వారి భావోద్వేగాలను భంగపరిచేవిగా ఉంటున్నాయి. దొమ్మర విద్యచేసే వారిని ఆ వృత్తినే కులానికి చేర్చి ఆ పేరుతో పిలిచే వారు. దొర వంసగా మార్చుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల జాబితాలో ఉన్న దొమ్మర కులపేరును దొర వంసగా మార్చడానికి సంబంధించిన ఉత్తర్వులు జారీ అయ్యాయి. 1970లో జారీ చేసిన అప్పటి జీవో ప్రకారం దొమ్మర అనే వర్గం బీసీ- ఏ గ్రూప్‌లో ఉంది. కొంతమంది ప్రజలు దొమ్మర వర్గానికి చెందిన వారిని అవమానించేలా దూషణ పదాలు ఉపయోగిస్తూ, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. అందువల్ల ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి ఆ పేరును మార్చింది. కొత్తగా చేసిన సవరణ బీసీ ఏ జాబితాలో ఎస్ఐ నెంబర్.7 వద్ద ఇప్పుడు దొర వంసగా ఉంటుంది. కుల ధ్రువపత్రాలలో దొర వంస అని మాత్రమే రాయాలి.

## బిడ్డతో కలిసి దంపతుల ఆత్మహత్య

తిరుచానూరు, డిసెంబరు 1 ప్రభాతవార్త: దామినేడు ఇందిరమ్మ కాలనీలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. భార్యాభర్తల మధ్య తరచూ జరుగుతున్న ఘర్షణల కారణంగా వారు ఇరువురితోపాటు రెండున్నర సంవత్సరం బాలుడుతో కలిసి ఆత్మహత్య చేసుకున్న ఘటన తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దామినేడు ఇందిరమ్మ కాలనీలో చోటుచేసుకుంది. తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ సమాచారం మేరకు తమిళనాడులోని వేలూరు జిల్లా గుడియాతంకు చెందిన సత్య(35), అతని భార్య పుంగడి, కుమారుడు మనీ దామినేడు ఇందిరమ్మ ఇండ్లలోని 46వ బ్లాకు ఎస్2 నందు నివసిస్తున్నారు. గత ఐదునెలలుగా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరి ఇంటి ఎదురుగా మృతుడి అత్త లక్ష్మి కూడా నివాసం ఉంటున్నారు. వారు గత వారం క్రితం తిరుపతిలోని తన బంధువులు ఇంటికి వెళ్లి తన నివాసానికి తిరిగి వచ్చారు. అనంతరం ఎదురుగా ఉన్న తమ బంధువుల ఇంటిలో దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ భార్యాభర్తలు ఇరువురు తన కుమారుడితో కలిసి ఆత్మహత్య చేసుకుని ఉంటారని తెలిపారు. తరచూ భార్యాభర్తలు ఘర్షణలకు పాల్పడుతుంటారని ప్రాథమిక దర్యాప్తులో స్థానికుల ద్వారా తెలుసుకున్నాము అని అన్నారు. ఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణంగా తెలుస్తుందని తెలిపారు. మృతులను పోస్టుమార్టంకు తరలించి పూర్తి దర్యాప్తు చేపడతామని అన్నారు.

## ఉమ్మీద్ పోర్టల్లో నమోదుకు డిసెంబర్ 5 గడువు

### వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్

సచివాలయం, డిసెంబరు 1 ప్రభాత వార్త: ఉమ్మీద్ పోర్టల్ గడువు ఈనెల 5వ తేదీతో ముగియనుండడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మసీదులు, దర్గాలు, అషూర్‌ఖానాలు, ఖబర్‌స్థాన్‌లు సహా అన్ని వక్ఫ్ సంస్థల నిరా ్వహకులు అత్య వసర చర్యలు చేపట్టాలని ఏపి వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ విజ్ఞప్తి చేశారు. ఉమ్మీద్ పోర్టల్లో వక్ఫ్ సంస్థలన్నీ వివరాలు తప్పనిసరిగా డిసెంబర్ 5లోపు అప్‌లోడ్ చేయాలన్నారు. గడువు ముగిసిన తర్వాత అప్‌లోడ్ చేసేందుకు లీగల్, అడ్మినిస్ట్రేటివ్ సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. ఏ సంస్థ కూడా ఆలస్యం చేయకుండా వెంటనే అవసరమైన పత్రాలు సిద్ధం చేసి అప్‌లోడ్ చేయాలని సూచించారు. వక్ఫ్ ఆస్తుల భద్రత, పారదర్శకత కోసం ప్రతి సంస్థ బాధ్యతని నెరవేర్చాలని అన్నారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డు కార్యాలయం, జిల్లా ఇన స్పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్‌లు ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని, గడువు ముగుసు ్తన్నందునయుద్ధ ప్రాతిపదికన అందరికీ అందుబాటులో ఉంటారని, రాష్ట్ర వ్యాప్తంగా నమోదు ప్రక్రియలో అందరికీ పూర్తి సహాయం అందిస్తారని అబ్దుల్ అజీజ్ తెలిపారు.

# ఎపి సినిమాటోగ్రఫీలో నూతన శకం

**• గ్లోబల్ బ్రాండ్‌గా నిలుస్తోన్న తెలుగు సినిమాలు • రాష్ట్ర సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేష్**



విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: చలన చిత్రాల చిత్రీకరణకు అనువుగా, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు సినిమా పారిశ్రామిక రంగంలో ఒక కొత్త అధ్యాయాన్ని రచిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. ముంబయి జుహూ లోని జేడబ్ల్యూ మారియట్ హోటల్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ 2025లో రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కీలక ప్రసంగం చేశారు. ఏపీలో సమగ్రమైన కొత్త ఫిల్మ్ టూరిజం పాలసీని ఆవిష్కరించడానికి వేగంగా పని చేస్తున్నామని తెలిపారు. ఇది ప్రొడక్షన్ నుండి ఎగ్జిబిషన్ వరకు తెలుగు సినిమా పరిశ్రమను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ఒక విజనరీ డాక్యుమెంట్ అని అభివర్ణించారు. భారతదేశ మీడియా, ఎంటర్ టైన్‌మెంట్ రంగంలో పెట్టుబడులు పెడితే అవసరమైన ప్రోత్సాహం, భరోసా కల్పిస్తామని, కలిసి పనిచేద్దామని ఇన్వెస్టర్లకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. మంత్రి కందుల దుర్గేష్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ భారతదేశంలో తెలుగు సినీ పరిశ్రమ రెండవ అతిపెద్దదిగా నిలిచిందన్నారు. ఇది జాతీయ చలనచిత్ర పరిశ్రమకు దాదాపు 20శాతం వాటాను అందిస్తోందని స్పష్టం చేశారు. బాహుబలి, ఆర్ఆర్ఆర్, కల్కి 2898 ఏడీ, పుష్ప సిరీస్‌లు, సలార్, ఓజీ వంటి ప్రపంచ స్థాయి సినిమాలు కథా కథనం, విజువల్ ఎఫెక్ట్స్, నిర్మాణ నాణ్యతలో అద్భుతంగా ఉండి బాక్సాఫీస్ కలెక్షన్లలో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేసి తెలుగు సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచాయని, తెలుగు సినిమాను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చాయని తెలిపారు. తమిళ నాడు తర్వాత అత్యధికంగా ఏపీలో 1,103 స్క్రీన్లు ఉన్నాయని, ఈ రంగానికి తమ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి 2.4 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే స్వర్ణాంధ్ర విజన్ తమ లక్ష్యమని మంత్రి దుర్గేష్ తెలిపారు. గేమింగ్ వంటి రంగాలకు ఏపీని గ్లోబల్ హాబ్‌గా (ఆంధ్రా వ్యా) మార్చేందుకు భారీగా పెట్టుబడి పెడుతున్నామని వెల్లడించారు. సుందరమైన లోకేషన్లు, పరిశ్రమ ప్రతిభ, గ్లోబల్ హిట్స్ తమ వద్ద ఉన్నాయని, ఫిల్మ్ టూరిజంలో విస్తృతమైన అవకాశాలున్నట్లు తెలుపుతూ సినిమా రంగంలో ప్రపంచ స్థాయి స్టూడియోలు, డబ్బింగ్ మరియు పోస్ట్‌ప్రొడక్షన్ సౌకర్యాలు తదితర మౌలిక వసతులు కల్పించేందుకు పెట్టుబడులు పెట్టాలని ఇన్వెస్టర్లను కోరారు. కొత్త ఫిల్మ్ పాలసీ ఈ క్లిష్టమైన మౌలిక సదుపాయాల కల్పనకు రివార్డ్ ఇచ్చేలా ప్రత్యేకంగా రూపొందించబడిందని, స్టూడియోలు, సపోర్ట్ సర్వీసులలో పెట్టే పెట్టుబడులకు పోటీతత్వ ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు.

**త్వరలోనే నంది అవార్డులు, నంది నాటకోత్సవాల పనురుద్ధరణ**

భారతదేశ మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగ భవిష్యత్తు శక్తివంతంగా ఉందని, డిజిటల్‌గా, ప్రపంచవ్యాప్తంగా తమ రంగం విస్తరించి ఉందని ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఈ పరివర్తనలో ముందంజలో ఉండటానికి కృతనిశ్చయంతో ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ నేపథ్యంలో ఏపీని దేశంలోనే సినిమా షూటింగ్‌లకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా మారుస్తామని స్పష్టం చేశారు. ప్రొడక్షన్ నుండి ఎగ్జిబిషన్ వరకు పరిశ్రమను బలోపేతం చేసేందుకు సమగ్రమైన కొత్త ఫిల్మ్ టూరిజం పాలసీ త్వరలో ఆవిష్కరిస్తామని తెలిపారు. రాష్ట్ర కళాకారులు, సాంకేతిక నిపుణులను గౌరవించేందుకు ప్రతిష్టాత్మక నంది అవార్డులు, నంది నాటకోత్సవాలను త్వరలో పునరుద్ధరిస్తామని ప్రకటించారు.

## అమరావతి అసైన్డ్ భూముల కేసు హైకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అసైన్డ్ భూముల వ్యవహారంలో తమపై నమోదైన కేసును కొట్టివేయాలని సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ క్వాష్ పిటిషన్లను ఏపీ హైకోర్టులో వేశారు. ఈ పిటిషన్లపై ఇవాళ(సోమవారం) న్యాయస్థానంలో విచారణ జరిగింది. ఈ కేసులో ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తరపున పొన్నవోలు సుధాకర్ రెడ్డి హాజరు కావడంపై సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూథ్రా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, సిఐడి తరపున అడషనల్ అడ్వకేట్ జనరల్‌గా హాజరైన విషయాన్ని గుర్తు చేశారు లూథ్రా. ఇప్పుడు ఫిర్యాదుదారుడు తరపున హాజరుకావడం బార్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధమని వాదించారు లూథ్రా. అయితే, ఆళ్ల రామకృష్ణారెడ్డి తరపున తాను హాజరుకావడాన్ని సమర్థించుకున్నారు పొన్నవోలు సుధాకర్ రెడ్డి. ఫిర్యాదు దారుడు తరపున పొన్నవోలు హాజరు కావచ్చా..? లేదా అనే విషయం వచ్చే విచారణలో తెలుస్తామని స్పష్టం చేసింది హైకోర్టు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆళ్ల రామకృష్ణా రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పట్లో చంద్రబాబు, నారాయణలపై కేసు నమోదు చేశారు సీఐడీ అధికారులు. సీఐడీ నమోదు చేసిన కేసుపై గతంలో హైకోర్టు స్టే విధించింది.

## అమరావతి కరకట్టపై కొత్త బ్రిడ్జి

### రెండు లైన్లుగా ఏర్పాటుకు నిర్ణయం

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని నగరంలో ఉండవల్లి పరిధిలోని కొండవీటివాగు స్లూయిస్ వద్ద రెండు లైన్లతో వంతెన నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం రూ.55.58 కోట్లను కేటాయించింది. ఈ మేరకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ టెండర్లను ఆహ్వానించింది. 12 నెలల కాలపరిమితితో దీన్ని పూర్తి చేయాలని, మరో 12 నెలలు నిర్మాణ సంస్థ నిర్వహించాలని అందులో పేర్కొంది. ప్రస్తుతం కొండవీటివాగు వద్ద కరకట్టకు ఉన్న స్లూయిస్ వద్ద సింగిల్ లైను మాత్రమే ఉంది. ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ఉన్నతాధికారులందరూ నిత్యం ఈ వంతెన మీద నుంచే ప్రయాణించాల్సి వస్తోంది. సాయంత్రం సమయాల్లో ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు. దీంతో స్లూయిస్ వద్ద రెండు లైన్ల బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 201819లోనే ఇక్కడ వంతెన నిర్మించాలని నిర్ణయించినా అప్పట్లో ప్రభుత్వాలు మారడంతో ప్రాజెక్టు ముందుకు సాగలేదు. ఇప్పుడు కొత్తగా రెండు లైన్ల వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారు. ప్యాకేజీ నెంబరు 53లో భాగంగా రెగ్యులేటర్ వద్ద కొత్తగా కొండవీటివాగు, గుంటూరు ఛానెల్‌కు షిప్ లాక్, రెగ్యులేటర్ నిర్మించనున్నారు. కృష్ణా పశ్చిమ కెనాలు ఉన్నట్లు ఆధునిక రహదారి ఏర్పాటు చేయనున్నారు.

02-12pg10.qxdO/P:02-12pg10.qxd 1/1/02 7:10 AM Page 1



# వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ బౌలింగ్ కింగ్స్

## అత్యధిక వికెట్లు తీసిన టాప్ 5 బౌలర్లు

**న్యూఢిల్లీ:** ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మొదలైనప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో బౌలర్ల పాత్ర మరింత ముఖ్యమైంది. సుదీర్ఘ స్పెల్‌లు, మ్యాచ్ గమనాన్ని మార్చే బంతులు, కష్టమైన పరిస్థితుల్లో వికెట్లు తీయగల సామర్థ్యం, వీటితో కొందరు బౌలర్లు డబ్ల్యూటీసీ చరిత్రలోనే తమదైన ముద్ర వేశారు. ప్రస్తుతం డబ్ల్యూటీసీలో అత్యధిక వికెట్లు తీసిన టాప్5 జాబితాలో ముగ్గురు ఆస్ట్రేలియా, ఇద్దరు భారతీయ బౌలర్లు ఉన్నారు. డబ్ల్యూటీసీ చరిత్రలో అత్యధిక వికెట్లు (219) తీసిన బౌలర్‌గా ఆస్ట్రేలియా ఆఫ్‌స్పిన్నర్ నాథన్ లయన్ అగ్రస్థానంలో ఉన్నాడు. 2019 నుంచి అతను ఈ ఫీట్‌ను సాధించాడు. లయన్ బౌలింగ్‌లో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది అతని లైన్ లెంగ్త్, బ్యాట్స్‌మెన్‌లను తప్పు చేయడానికి ఉసిగొల్పే సామర్థ్యం. అతని బెస్ట్ స్పెల్ 8/64. అతను 13 సార్లు నాలుగు వికెట్లు, 10 సార్లు ఐదు వికెట్లు తీశాడు. అలాగే ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 215 వికెట్లతో లయన్‌కు చాలా దగ్గరగా ఉన్నాడు. అతని పేస్, స్వింగ్, బౌన్స్ ద్వారా కమిన్స్ డబ్ల్యూటిసిలో అనేక మ్యాచ్‌లు గెలిపించాడు. అతని అద్భుతమైన సగటు 22.13, బెస్ట్ స్పెల్ 6/28తో అతను ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన బౌలర్‌లలో ఒకడిగా నిలిచాడు. లెఫ్ట్ హ్యాండ్ పేసర్ మిచెల్ స్టార్క్ తన ఇన్‌స్వింగ్ యార్కర్లతో, యాంగిల్‌తో బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెడతాడు. స్టార్క్ ఇప్పటివరకు 201 వికెట్లు తీశాడు. అతని స్ట్రైక్ రేట్ (43.33) చూస్తే, అతను పాత బంతితో, కొత్త బంతితో కూడా క్రమం తప్పకుండా వికెట్లు తీయగల ప్రమాదకరమైన బౌలర్ అని అర్థమవుతుంది. ఇక టీమిండియా గ్రేట్ స్పిన్నర్ ఆర్. అశ్విన్ డబ్ల్యూటీసీలో 195 వికెట్లు తీశాడు. అతని బెస్ట్ బౌలింగ్ ఫిగర్ 7/71. అత్యంత తక్కువ బౌలింగ్ సగటు 21.49 కలిగి ఉన్న బౌలర్‌లలో అతను ఒకడు. స్పిన్, ఫ్లైట్, వేగంలో మార్పుల ద్వారా అశ్విన్ ఎల్లప్పుడూ బ్యాట్స్‌మెన్‌లకు పెద్ద సవాలు విసురుతాడు. మరో భారత్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఇప్పటివరకు 184 వికెట్లు తీసి టాప్5లో నిలిచాడు. అతని సగటు 18.90, స్ట్రైక్ రేట్ 40.53తో అతను ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన ఫాస్ట్ బౌలర్లలో ఒకడు అని నిరూపించాడు. బుమ్రా ప్రత్యేకమైన బౌలింగ్ యాక్షన్, రివర్స్ స్వింగ్‌తో ప్రపంచంలోని ప్రతి బ్యాట్స్‌మెన్ ఇబ్బంది పడతాడు.



సుల్తాన్ అజ్లాన్ షా కప్..

# భారత్ ఓటమి

### 0-1 తేడాతో బెల్జియం గెలుపు

**న్యూఢిల్లీ:** సుల్తాన్ అజ్లాన్ షా కప్-2025, బెల్జియం చేతిలో 0-1 తేడాతో భారత్ ఓడిపోయింది. దీంతో భారత్ జట్టు రజత పతకంతో సరిపెట్టుకుంది. మలేషియాలోని ఇపోలో జరిగిన ఉత్కంఠభరితమైన ఫైనల్లో భారత్‌ను చిత్తు చేసిన బెల్జియం సుల్తాన్ అజ్లాన్ షా కప్‌ను గెలుచుకుంది. 34వ నిమిషంలో థిబ్యూ స్టాక్‌బ్రోక్స్ చేసిన ఏకైక గోల్ కారణంగా భారత్ రజత పతకంతో సరిపెట్టుకోవలసి వచ్చింది. అంతకు ముందు కెనడాపై 14-3 తేడాతో భారీ విజయం సాధించిన తర్వాత ఈ మ్యాచ్‌లోకి అడుగుపెట్టిన భారత్, తమకు లభించిన మూడు పెనాల్టీ కార్నర్‌లను గోల్స్‌గా మార్చలేకపోయింది. ఈ టోర్నమెంట్‌లో జుగ్‌రాజ్ సింగ్, అమిత్ రోహిదాస్, సంజయ్ విజయం సాధించినప్పటికీ, వారు బెల్జియన్ రక్షణను ఓడించలేకపోయారు. ఈ టోర్నమెంట్‌లో భారత్ ఎదుర్కొన్న ఏకైక ఓటమి లీగ్ దశలో బెల్జియం చేతిలోనే జరిగింది. ప్రాథమిక దశలో బెల్జియం భారత్‌పై 3-2 తేడాతో విజయం సాధించింది. రెండు జట్ల మధ్య తీవ్రమైన మిడ్‌ఫీల్డ్ పోరాటాలు జరిగాయి. మొదటి అర్ధభాగం గోల్ లేకుండా ముగిసింది, కానీ రెండు జట్లు వ్యూహాత్మక ఆటను ప్రదర్శించాయి. బెల్జియం ప్రారంభంలో రెండు పిసిలు సంపాదించినప్పటికీ, భారతదేశం వారిని దూరంగా ఉంచడంలో బాగానే చేసింది. మ్యాచ్‌లో స్థిరపడటానికి భారతదేశం కొంత సమయం పట్టింది, ఆట అర్ధభాగంలో 0-0తో సమంగా ఉండటంతో, బెల్జియం తన జోరును మార్చుకుని భారత్‌పై ఒత్తిడి పెంచింది. భారత జట్టు మూడవ క్వార్టర్‌లో కూడా బెల్జియన్ డిఫెన్స్‌ను అధిగమించలేకపోయింది. 34వ నిమిషంలో స్టాక్‌బ్రోక్స్ గోల్ చేయడంతో భారతదేశం స్కోరును సమం చేయడానికి తీవ్రంగా ప్రయత్నించింది. కానీ బెల్జియం విజయాన్ని ముగించడంలో విజయవంతమైంది.

## ట్రయాంగిల్ సిరీస్‌లో.. సంయుక్త విజేతగా భారత్, అఫ్ఘానిస్థాన్

**న్యూఢిల్లీ:** అండర్ 19 ట్రైయాంగిల్ వన్డే టోర్నమెంట్‌లో భారత్, అఫ్గనిస్తాన్ జట్టు సంయుక్తంగా విజేతలుగా నిలిచాయి. ఈ రెండు జట్ల మధ్య జరగాల్సిన ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దిత్వా తుపాను ప్రభావంతో బెంగుళూరులో భారీ వర్షం కురియడంతో మ్యాచ్‌ను 31 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 79 పరుగులు చేసిన దశలో వెలుతురు లేమి, వర్షం కారణంగా మ్యాచ్‌ను నిలిపివేశారు. ఆ తర్వాత ఎంత సేపు ఎదురు చూసినా వర్షం తగ్గుముఖం పట్టకపోవడం, ఆట తిరిగి ప్రారంభించే పరిస్థితులు లేకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. తదుపరి రెండు జట్లు సంయుక్త ఛాంపియన్లుగా ప్రకటించారు. ఇక భారత్ బ్యాటర్లలో కనిష్క్ చౌహాన్ (28 నాటౌట్), అభిజ్ఞ కుందు (27) ఫర్వాలేదనిపించగా, కెప్టెన్ విహాన్ మల్హోత్రా (10), వన్ష్ అచార్య (2), వఫి (2), వినీత్ (0) విఫమయ్యారు. అఫ్గాన్ బౌలర్లలో అబ్దుల్ అజీజ్ 2 వికెట్లు పడగొట్టాడు.

ఆట



ఆసియా కప్ క్వాలిఫయర్స్..

## భారత్‌కు ఫైనల్ బెర్త్ కన్ఫమ్

### ఇరాన్‌పై గెలుపు

**న్యూఢిల్లీ:** ఎఫ్‌సి పురుషుల అండర్ 17 ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో ఇరాన్‌పై విజయంతో భారత్ ఆసియా కప్ ఫైనల్స్‌కు చేరుకుంది. అహ్మదాబాద్‌లో జరిగిన క్వాలిఫయర్స్‌లో ఇరాన్‌పై 2-1 తేడాతో విజయం సాధించి భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టు తమ స్థానాన్ని బుక్ చేసుకుంది. ఏడు పాయింట్లతో ఇరాన్ ఈ మ్యాచ్‌లో ఫేవరెట్‌గా అడుగుపెట్టి అజేయంగా నిలిచింది. అయితే జట్టు ముందుకు సాగడానికి ఒక డ్రా మాత్రమే అవసరం ఉంది. నాలుగు పాయింట్లతో ఉన్న భారత్‌కు విజయం తప్ప మరో అవకాశం లేదు. మొదట 45+1 నిమిషంలో ఫార్వర్డ్ ఆటగాడు డల్లాల్మున్ గాంగ్టే పెనాల్టీని గోల్‌గా మార్చడంతో స్కోరు సమమైంది. ఆ తర్వాత 52వ నిమిషంలో గున్లీబా వాంగ్ఖెరక్పామ్ విజేతను గోల్‌గా మార్చింది. మొదట 10వ నిమిషంలో కెప్టెన్ మహాన్ బెహెష్టి చేసిన లాంగ్ రేంజ్ ప్రయత్నాన్ని తప్పించారు. ఆట ముగిసే సమయానికి, ఎడమ వైపు నుండి వచ్చిన ఒక కార్నర్ ఇరానియన్ బాక్స్ లోపల గందరగోళానికి దారితీసింది. డిఫెండర్ అమీర్మహాన్ ఆఫ్రోజియాని లూపింగ్ బంతిని క్లియర్ చేయడంలో విఫలమయ్యాడు. భారత్ 2-1 ఆధిక్యంలో ఉంది. దీంతో ఇరాన్ ముందుకు దూసుకెళ్లి 64వ నిమిషంలో బెహెష్టి చేసిన ప్రమాదకరమైన ఫ్రీకిక్ సర్కార్ నుండి మరో విన్యాసపూరిత సేవ్ చేయడంతో భారత్ గెలుపు అనివార్యమైంది.



ప్రపంచ కప్‌లో..

## జపాన్ గెలుపు

### 4-8 తేడాతో భారత్ చిత్తు

**న్యూఢిల్లీ:** ఐటీటీఎఫ్ మిక్స్‌డ్ టీమ్ ప్రపంచ కప్‌లో జపాన్ చేతిలో భారత్ ఓడిపోయింది. ఐటీటీఎఫ్ మిక్స్‌డ్ టీమ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం ఉత్సాహభరితమైన ప్రదర్శనను అందించింది కానీ ఆదివారం జరిగిన రెండవ పూల్‌స్టేజ్ మ్యాచ్‌లో జపాన్ చేతిలో 4-8 తేడాతో చిత్తుగా పరాజయం చెందింది. మానికా బాత్రా-మానవ్ ఠక్కర్ టాప్ 10 ప్రపంచ ప్రత్యర్థులపై విజయాలు నమోదు చేశారు. మివా హారిమోటో-షున్సుకే టోగామి చేతిలో మిక్స్‌డ్ డబుల్స్ ఓపెనర్ యశస్విని ఘోర్పడే-ఆకాష్ పాల్ 0-3 తేడాతో ఓడిపోవడంతో జపాన్ ఆరంభంలో ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ వరుస గేమ్‌ల ఓటమితో భారత్ తీవ్ర ఒత్తిడిలోకి ఎదుర్కొంది. ఆ తర్వాత మానికా బాత్రా తన కెరీర్‌లో అత్యుత్తమ ఫలితాల్లో ఒకటిగా నిలిచింది. ప్రపంచ 8వ ర్యాంక్‌లో ఉన్న మిమా ఇటోను 2-1 (9-11, 11-8, 11-8)తో ఓడించింది. ఈ విజయం జపాన్ స్టార్‌పై ఆమె తొలి విజయాన్ని నమోదు చేసి మొత్తం టైను 1-1తో సమం చేసింది. ప్రపంచ 8వ ర్యాంకర్ సోరా మత్సుషిమాపై జరిగిన పురుషుల సింగిల్స్ రబ్బర్‌లో మానవ్ ఠక్కర్ అద్భుతమైన ప్రదర్శనతో భారత్‌కు రెండో విజయాన్ని అందించాడు. ఠక్కర్ 2-1 (11-9, 11-4, 6-11)తో విజయం సాధించి, టైలో భారత్‌ను తొలిసారిగా ఆధిక్యంలో నిలిపాడు. అయితే, మహిళల డబుల్స్ ద్వారా జపాన్ తిరిగి నియంత్రణ సాధించింది. హినా హయాటా మరియు మిమా ఇటోల జోడీ 3-0తో దియా చిటాలే మరియు యశస్విని ఘోర్పడేలను ఓడించి జపాన్ ఆధిక్యాన్ని పునరుద్ధరించింది. జపాన్ మిగిలిన రబ్బర్లను సమర్థవంతంగా ఓడించి 8-4 ఫలితాన్ని సాధించింది.

## రూ.10 తగ్గిన వాణిజ్య సిలిండర్‌ధర!

**న్యూఢిల్లీ,డిసెంబరు 1:** వినియోగదారులకు ప్రభుత్వ చమురు మార్కెటింగ్ సంస్థలు గుడ్ న్యూస్ చెప్పాయి. దేశ వ్యాప్తంగా మెట్రో నగరాల్లో ఎల్పీజీ వాణిజ్య సిలిండర్ ధరను తగ్గించాయి. 19 కిలోల వంట గ్యాస్ సిలిండర్ ధర రూ .10 తగ్గిస్తున్నట్లు సోమవారం ప్రకటించాయి. తగ్గిన ధరలు ముంబై, కోల్‌కతా, హైదరాబాద్, చెన్నై సహా దేశవ్యాప్తంగా నేటి నుంచి అమల్లోకి వస్తాయి.ప్రతి నెల 1వ తేదీన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ధరలను సవరిస్తుంటాయి. అందులో భాగంగా గానే తాజాగా సవరించిన ధరలు వెల్లడించాయితాజా తగ్గింపుతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల



కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,580గా ఉంది. గతంలో ఇది రూ.1,590గా ఉండేది. కోల్‌కతాలో రూ.1,694 నుంచి రూ.1,684కు తగ్గింది.ఇక ముంబైలో రూ.1,542గా ఉన్న ధర రూ.1,531.50కి దిగొచ్చింది. హైదరాబాద్‌లో కమర్షియల్ ఎల్‌పీజీ ధర రూ.1,746 నుంచి రూ. 1,736కు తగ్గింది. మరోవైపు, గృహ వినియోగం కోసం ఉపయోగించే 14. 2 కిలోల సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులేదు. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో వంట గ్యాస్ ధర రూ.850 నుంచి రూ.960 మధ్య ఉంది.

## మందగించిన పారిశ్రామిక ఉత్పత్తిసూచీ వృద్ధి

**న్యూఢిల్లీ, డిసెంబరు1:** భారత పారిశ్రామిక ఉత్పత్తిసూచీ అక్టోబరులో మందగించింది. 0.4శాతంమాత్రమే పెరిగింది. కేంద్ర అర్థగణాంకశాఖ విడుదలచేసిన వివరాలనుపరిశీలిస్తే పండుగ దినాలు, దసరా, దీపావళి, ఛాత్ పండుగల కారణంగా ఉత్పత్తి మందగించినట్లు తేలింది. సెప్టెంబరులో ఉన్న 4శాతం వృద్ధినుంచి వెనుకబడింది. 2024 అక్టోబరులో అయితే 3.5శాతం వృద్ధినమోదుచేస్తే ఆస్థాయికి కూడా గత అక్టోబరు నమోదుకాలేదు. మౌలిక వనరులు, నిర్మాణరంగ ఉత్పత్తులు 7.1శాతంగా పెరిగాయి. క్యాపిటల్ గూడ్స్ అంటే భారీ యంత్రసామగ్రి విభాగం



2.4శాతం, అంతర్ వస్తూత్పత్తి తయారీ రంగం 0.9శాతం పెరిగింది. ప్రాథమిక ఉత్పత్తులు 0.6శాతం తగ్గాయి. వినియోగరంగ ఉత్పత్తులు 0 .5శాతం, ఇతర నాన్ డ్యూరబుల్ ఉత్పత్తులు 4.4శాతం క్షీణించాయి. ఉత్పత్తిరంగంలో మెటల్స్, ఆటోమొబైల్స్ కొంత మద్దతిచ్చాయి. ఉత్పత్తిరంగం పరంగా మొత్తం 1.8శాం వృద్ధిని నమోదుచేసింది. ప్రాథమిక మెటల్స్ 6.6శాతం, కోక్, రిఫైండ్ పెట్రోలియం ఉత్పత్తులు 6.2శాతం, మోటారు వాహణాలు,ట్రైలర్లు, సెమీ ట్రైలర్లు 5.8శాతం ఉత్పత్తి నమోదుచేసింది. ఆటోమొబైల్‌పరంగా ఆటో విడిభాగాలు, ప్యాసింజర్‌కార్లు వాణిజ్యవాహనాల్లో వృద్ధినమోదయింది.

వాణిజ్యం




# జిఎస్టీ వసూళ్లు స్వల్పవృద్ధి మాత్రమే!

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** జీఎస్టీ వసూళ్లు నవంబరులోస్వల్పంగా0.7శాతంమాత్రమే పెరిగాయి. రూ.1,70, 276 కోట్లు వసూలయ్యాయి. గతనెలలో 1.52 లక్షలకోట్లు వసూళ్లు జరిగినట్లు కేంద్రం డేటా విడుదలచేసింది.అదే గత ఏడాది నవంబరులో 1,69,016కోట్లు వసూళ్లు జరిగాయి. ఇక నికరంగా చూస్తే జీఎస్టీ వసూళ్లు నవంబరులో ఈ ఏడాది 1,52,079 కోట్లు రాబట్టినట్లు కేంద్రం వెల్లడించింది. గతఏడాది ఇదేనెలలో రాబట్టిన నికరవసూళ్లతోపోలిస్తే 1.3శాతం పెరిగాయి. స్థూల దేశీయ రాబడులు రూ.1,24,300 కోట్లుగా ఉన్నాయి. దేశీ రాబడుల్లో 2.3శాతంగా క్షీణించింది. 2024 నవంబరులో రూ.1,27,281 కోట్లు వసూళ్లు జరిగాయి. దేశీయరాబడులు రూ.34, 843 కోట్లుసిజిఎస్‌టి, రూ.42,522 కోట్లు ఎస్జీఎస్టీ, రూ.46,934 కోట్లు ఐజిఎస్‌టి రాబడులున్నాయి. వీటికిభిన్నంగా దిగుమతులనుంచి వచ్చిన వసూళ్లు భారీ వ1ద్ధిని నమోదుచేసింది. స్థూల దిగుమతుల రాబడులు ఐజిఎస్టీ రూ.45,976 కోట్లుగా ఉనానయి. 10.2శాతం వృద్ధినమోదయింది. గత ఏడాది నవంబరులో 41,736 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. ఇక రీఫండ్స్ కూడా గతనెలలో 4.0శాతం తగ్గాయి. రూ.18,196 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాది ఇదేనెలలో 18,954 కోట్లుగా ఉన్న మొత్తం ఈసారి కట్టడి అయింది. నికర రాబడుల సంఖ్యాపరంగా దేశీయ రాబడి రూ.1,15,558 కోట్లుగా ఉన్నాయి. నికర ఎగుమతులు, దిగుమతుల రాబడులు రూ.36,521కోట్లుగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. రాష్ట్రాల వారీగాచూస్తే ఎస్జీఎస్టీ ముందస్తు సెటిల్మెంట్లు ఒకటిశాతం తగ్గాయి. అనేక రాష్ట్రాలు ప్రతికూల వృద్ధిని నమోదుచేయడంతో క్షీణించినట్లు తేలింది. మిజోరామ్ అతితక్కువగా మైనస్ 41% ఆ తర్వాతసిక్కిమ్ మైనస్ 35శాతం, జమ్ముకాశ్మీర్; ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో మైనస్ 15% చొప్పున ప్రతికూల వృద్ధినినమోదుచేసాయి. ఇక ఈశాన్యంలోని అరుణాచల్‌ప్రదేశ్‌లో 33శాతం, నాగాలాండ్‌లో 24శాతం, ఇతర ప్రాదేశిక ప్రాంతాల్లో 20శాతం చొప్పున వృద్ధిని నమోదుచేసినట్లు కేంద్రం వివరించింది.

### భారతీయుల వల్ల అమెరికాకు

## ఎంతో మేలు: ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, డిసెంబరు 1:** ప్రతిభావంతులైన భారతీయుల వల్ల అమెరికాకు ఎంతో మేలు జరిగిందని టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ప్రశంసించారు. జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహించిన 'పీపుల్ బై డబ్ల్యూటీఎఫ్' పాడ్‌కాస్ట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో, కొన్ని కంపెనీలు హెచ్1బీ వీసా విధానాన్ని దుర్వినియోగం చేశాయని, అందుకే అమెరికాలో కొన్ని వలస వ్యతిరేక విధానాలు వచ్చాయని అభిప్రాయపడ్డారు. హెచ్1బీ వీసా ప్రోగ్రామ్‌పై మస్క్ తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పారు. కొన్ని ఔట్‌సోర్సింగ్ కంపెనీలు హెచ్ 1బీ వీసా వ్యవస్థను తమకు అనుకూలంగా



మార్చుకున్నాయి (గేమ్డ్ ది సిస్టమ్). ఈ దుర్వినియోగాన్ని అరికట్టాలి. కానీ, అంతమాత్రాన హెచ్1బీ ప్రోగ్రామ్‌ను పూర్తిగా మూసివేయాలనే వాదన సరైంది కాదు. అలా చేస్తే దేశానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన వివరించారు. ప్రతిభావంతుల కొరత ఎప్పుడూ ఉంటుందని మస్క్ అన్నారు. కొందరు అనుకున్నట్లు వలసదారుల వల్ల స్థానికులు ఉద్యోగాలు కోల్పోతున్నారనేది ఎంతవరకు నిజమో నాకు తెలియదు. మా కంపెనీలలో క్లిష్టమైన పనులను పూర్తి చేయడానికి తగినంత మంది ప్రతిభావంతులు దొరకడమే కష్టంగా ఉంది. అందుకే, మరింత మంది ప్రతిభావంతులు వస్తే మంచిదేనని తెలిపారు. తమ కంపెనీలలో ప్రపంచంలోని అత్యుత్తమ టాలెంట్ ఉన్నవారికే ప్రాధాన్యం ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో, బైడెన్ ప్రభుత్వ వలస విధానాలను మస్క్ తప్పుబట్టారు. బైడెన్ హయాంలో సరిహద్దు నియంత్రణలు లేకపోవడంతో అక్రమ వలసలు భారీగా పెరిగాయి. సరిహద్దులు లేకపోతే అదొక దేశమే కాదని ఆయన విమర్శించారు. గతేడాది అమెరికా జారీ చేసిన హెచ్1బీ వీసాలలో 71 శాతం భారతీయులే పొందడం గమనార్హం.



## మార్కెట్లకు ఆర్‌బిఐ ఎంపిసి భయాలు

### రికార్డుస్థాయికి పెరిగి నష్టాల్లో ముగిసిన సూచీలు

**ముంబయి, డిసెంబరు 1:** భారత రిజర్వుబ్యాంకు మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశం జరగనున్న నేపథ్యంలో వారం ప్రారంభంలో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించారు. దీనికి తోడు హెవీవెయిట్ షేర్లలో లాభాల స్వీకరణ జరగడంతో సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్ప నష్టాలతో ముగిశాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైనప్పటికీ, ఆ జోరును చివరి వరకు కొనసాగించలేకపోయాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 64.77 పాయింట్ల నష్టంతో 85,641.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 27.20 పాయింట్లు కోల్పోయి 26,175.75 వద్ద ముగిసింది. రెండో త్రైమాసికం జీడీపీ వృద్ధి మెరుగ్గా నమోదు కావడం, రూపాయి విలువ బలహీనపడటంతో డిసెంబర్‌లో ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు తగ్గాయని విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో మార్కెట్లు ఒక రేంజ్‌కే పరిమితమయ్యాయని వారు పేర్కొన్నారు. దీనికి తోడు నవంబర్‌లో జీఎస్‌టీ వసూళ్లు ఆశించిన స్థాయిలో లేకపోవడం కూడా సెంటిమెంట్‌పై ప్రభావం చూపింది. అయితే, ఆటోమొబైల్ రంగం మాత్రం రాణించింది. నవంబర్‌లో బలమైన అమ్మకాలు, పెళ్లిళ్ల సీజన్ డిమాండ్ వంటివి ఈ రంగానికి కలిసొచ్చాయి. నిఫ్టీ ఆటో సూచీ 0.25 శాతం పెరిగింది. మరోవైపు, నిఫ్టీ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎఫ్‌ఎంసీజీ రంగాలు నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ ఐటీ సూచీ 0.39 శాతం లాభపడింది. ప్రధాన షేర్లలో బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నష్టపోయాయి. టాటా మోటార్స్, మారుతీ సుజుకీ, కోటక్ బ్యాంక్, అదానీ పోర్ట్స్ లాభపడ్డాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఫ్లాట్‌గా ముగియగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.25 శాతం లాభంతో సెషన్‌ను ముగించింది.

### ఇకపై అన్ని ఫోన్లలో 'సంచార్‌సాథీ'

## యాప్ తప్పనిసరి

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, మొబైల్ ఫోన్ల దొంగతనాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ఇకపై దేశంలో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో సంచార్ సాథీ అనే ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ యాప్‌ను తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేయాలని మొబైల్ తయారీ కంపెనీలను ఆదేశించింది. ముఖ్యంగా, ఈ యాప్‌ను వినియోగదారులు తమ ఫోన్ల నుంచి తొలగించడం (డిలీట్ చేయడం) సాధ్యం కాదు. ఈ మేరకు కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. సైబర్ మోసాలు, ఫోన్ చోరీలు, ఐఎంఈఐ నంబర్ల ట్యాంపరింగ్ వంటి సమస్యలను ఎదుర్కోవడానికి కేంద్రం ఈ ఏడాది జనవరిలో సంచార్ సాథీ పోర్టల్‌ను, యాప్‌ను ప్రారంభించింది. దీని ద్వారా పోయిన లేదా దొంగిలించబడిన ఫోన్లను సులభంగా ట్రాక్ చేయవచ్చు. ఇప్పటివరకు ఈ యాప్ సహాయంతో సుమారు 7 లక్షల చోరీ ఫోన్‌లను గుర్తించి బ్లాక్ చేశారు. ఈ యాప్ సైబర్ దాడుల నుంచి వినియోగదారు




లను హెచ్చరించడంతో పాటు, అనధికారిక యాక్సెస్‌ను కూడా నిరోధిస్తుంది. కొత్త ఆదేశాల ప్రకారం, 2025 డిసెంబర్ 1 నుంచి తయారయ్యే అన్ని స్మార్ట్‌ఫోన్‌లలో ఈ యాప్‌ను డిఫాల్ట్‌గా అందించాల్సి ఉంటుంది. ఇప్పటికే మార్కెట్‌లోకి వచ్చిన ఫోన్‌లకు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ద్వారా దీన్ని ఇన్‌స్టాల్ చేయాలని సూచించారు. ఈ మార్పులను అమలు చేయడానికి మొబైల్ కంపెనీలకు 90 రోజుల సమయం ఇచ్చారు. ప్రభుత్వ నిర్ణయంపై యాపిల్, శాంసంగ్, గూగుల్ వంటి టెక్ దిగ్గజాలు ఎలా స్పందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా యాపిల్ వంటి సంస్థలు తమ ఆపరేటింగ్ సిస్టమ్‌లో థర్డ్‌పార్టీ యాప్‌లను డిఫాల్ట్‌గా చేర్చడానికి ఇష్టపడవు. గతంలో ఇలాంటి ప్రతిపాదనలను వ్యతిరేకించిన దాఖలాలు ఉన్నాయి. ఈ యాప్ ద్వారా సైబర్ నేరాలు 20 నుంచి 30 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
మంగళవారం 2, డిసెంబర్ 2025


# డి.యర్రవరంలో ప్రగతి పవనాలు

**రూ.1.97 కోట్లతో పాఠశాల అభివృద్ధి పనులు -నాతవరం మండలం అభివృద్ధికి ఎన్ఆర్‌జి ఎస్ వర్కులకు రూ.150 కోట్లు: స్పీకర్ అయ్యన్నపాత్రుడు .. ఇంటింటికీ వెళ్లి పించన్ల పంపిణీ**






ఎస్సీ, ఎస్టీ గృహాల సోలరైజేషన్‌కు

## ఏపీఈపీడీసీఎల్ ఒప్పందం






స్థానిక ఎంవీపీ కాలనీలో మనవడితో కలిసి సోమవారం తన జన్మదినోత్సవం సందర్భంగా తన నివాసంలో కేక్‌ను కట్ చేస్తున్న భీమిలీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు (విశాఖపట్నం - ప్రభాతవార్త)

# హై..టెన్షన్..?

**విద్యుత్ తీగల కింద నిర్మాణాలకు అనుమతులు -ప్రజల ప్రాణాలతో చెలగాటం? -జోన్-6 టౌన్ ప్లానింగ్ తీరుపై అసహనం -స్థానికుల ఆగ్రహం**




గాజువాక,నవంబర్ 1,ప్రభాతవార్త

అధికారుల నిర్లక్ష్యం....అక్రమాలకు ఆస్కారం... ప్రాణాలను పణంగా పెట్టే నిర్మాణాలకు అనుమతులివ్వడం మరోసారి తీవ్ర విమర్శలకు గురైంది. జీవీఎంసీ గాజువాక జోన్-6 లో అత్యంత ప్రమాదకరంగా ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగల కిందే నిర్మాణాలు కొనసాగుతున్నాయి. పట్టణ ప్రణాళిక అధికారుల ఉదాసీనతకు. అవినీతి పరం పరకు..ప్రజల ప్రాణాలు ప్రమాదంలో చిక్కుకుంటున్నాయి. చివరకు గాలిలో కలిసిపోతున్నాయి. తాజాగా 70వ వార్డ్ శ్రీనివాసనగర్ రోడ్డులో నివసిస్తున్న ఆకాష్ అనే 5వ తరగతి చదువుతున్న బాలుడు ఆదివారం మధ్యాహ్నం ఇంటి మేడపైకి వెళ్లి గాలి పటం 10 వ పేజీలో

## విద్యుత్ ఘాతానికి గురై వైద్యం పొందుతూ బాలుడు మృతి



గాజువాక,నవంబర్ 1,ప్రభాతవార్త

మేడపై గాలి పటం ఎగురు వేస్తూ విద్యుత్ ఘాతానికి గురై తీవ్ర గాయాలు పాలైన బాలుడు హాస్పిటల్‌లో వైద్యం పొందుతూ సోమవారం మృతి చెందాడు. గాజువాక పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.... గాజువాక పోలీస్టేషన్ పరిధి జీవీఎంసీ 70వ వార్డ్ శ్రీనివాసనగర్ ప్రాంతంలో రాజస్థాన్ ప్రాంతానికి చెందిన సురేష్ కుమార్ ఆటోనగర్‌లో కార్మికుడుగా విధులు నిర్వహిస్తూ కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. ఆయనకుభార్యకియాదేవి తోపాటు ముగ్గురుపిల్లలు ఒక కుమార్తె, ఇద్దరు మగ పిల్లలు. మొదటి కుమారుడైన ఆకాష్ స్థానిక పాఠశాలలో 5వ తరగతి 10 వ పేజీలో

# కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభోత్సవం

**భారత్‌లో అతిపెద్ద క్యాంటీ లివర్ గ్లాస్ బ్రిడ్జి**






## ఎలమంచిలి ఎంపీపీగా రాజాన సూర్య చంద్ర శేషగిరిరావు బాధ్యతల స్వీకరణ

**ఎంపీపీని అభినందించిన ఎమ్మెల్యే సుందరపు**




## పెన్షన్లు పంపిణీ చేసిన గంటా




## క్షేత్ర స్థాయి పర్యటన చేసి అర్జీలను పరిష్కరించాలి

**పి జిఆర్.ఎస్.కు 276 అర్జీలు :కలెక్టర్ విజయ క్రిష్ణన్**



అనకాపల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త

ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సంబంధిత జిల్లా అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి నిర్ణిత సమయంలో అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, డీ.అర్వో వై.సత్యన్నారాయణ రావు లు అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన ప్రతి అర్జీలను నిర్ణిత సమయంలో నాణ్యమైన పరిస్కారం చూపాలని అధికారులుకు కలెక్టర్ సూచించారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ 10 వ పేజీలో

## దక్షిణ నియోజకవర్గ 'విజన్ యాక్షన్ ప్లాన్' కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




## వన్ హెల్త్ భావన ద్వారా ఆరోగ్యకర సమాజం




**గీతంలో సిసిఎంబి డైరెక్టర్ డా.వినయ్ కుమార్**

## ఎన్టీఆర్ భరోసా పించన్లను అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ




# కోలాహలంగా 'గంటా' పుట్టినరోజు వేడుకలు







విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త:

భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పుట్టిన రోజు వేడుకలు అభిమానుల కోలాహలం నడుమ సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తల సహా వివిధ రంగాలకు చెందిన వారు పెద్దఎత్తున ఎంవీపీ కాలనీలోని ఆయన నివాసానికి చేరుకుని అభినందనలు తెలియజేస్తూ.. పూలమాలలతో ముంచెత్తారు. భీమిలి నియోజకవర్గంలోని భీమిలి రూరల్, పద్మనాభం, ఆనందపురం మండలాలు, మధురవాడ, సింహాచలం, 10 వ పేజీలో

## కోలాహలంగా 'గంటా' పుట్టినరోజు వేడుకలు

9వ పేజీ తరువాయి ..



సాగర్ నగర్, తగరపువలస, కొమ్మాది తదితర ప్రాంతాలతో పాటు విశాఖ సిటి, అనకాపల్లి, చోడవరం, పాయకరావు పేట, యలమంచిలి, పెందుర్తి, నర్సీ పట్నం, మాడుగుల నియోజక వర్గాల నుంచి కూడా భారీగా వచ్చిన అభిమానులు, కార్యకర్తలు గంటాకు శుభాకాంక్షలు చెప్పడాని కి పోటీ పడ్డారు. రద్దీని నియంత్రించడానికి పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒక అభిమాని భారీ కేకు ను తీసుకురాగా.. తనకు అభినందనలు చెప్పడానికి వచ్చిన ఇద్దరు దివ్యాంగులతో కలిసి ఆ కేకు కట్ చేశారు. అలాగే మరో ఇద్దరు దివ్యాంగ విద్యార్థులు విషెస్ చెప్పగా.. వారితో ప్రత్యేకంగా ముచ్చ టించారు. అంతకు ముందు అశీలుమెట్ట సంపత్ వినాయగర్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. సింహాచలం దేవస్థానం.. శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి ఆలయ అర్చకులు వేద మంత్రోర్చనల మధ్య గంటా శ్రీనివాసరావును ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు. అలాగే వివిధ పీఠాలకు చెందిన పండితు లు ఆయనను ఆశీర్వదించారు. భీమిలి నియోజకవర్గం సహా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో గంటా శ్రీనివాసరావు పుట్టిన రోజు సందర్భంగా అన్నప్రసాద వితరణ చేశారు. వస్త్రాలను పంపిణీ చేశారు.



**గంటాకు విషెస్ చెప్పిన మంత్రి, మేయర్, ఎమ్మెల్యేలు,**

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు అనేకమంది ప్రముఖులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. గంటా మిత్రులు ఆదివారం రాత్రి వాల్తేరు క్లబ్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సభకు హాజరై అభినందించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, వెలగపూడి రామకృష్ణ బాబు, సీహెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్, పి. విష్ణుకుమార్ రాజు, సుందరపు విజయ్ కుమార్, వి. ఎం.ఆర్. డి.ఎ. చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, వరుణ్ గ్రూప్ అధినేత ప్రభు కిషోర్, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, డీసీఎంఎస్ ఛైర్మన్ బాలాజీ, ఉడా మాజీ చైర్మన్ ఎస్.ఎ. రెహ్మాన్, సీఎంఆర్ అధినేత ఎం.వెంకటరమణ, కంకటాల మల్లిక్, సన్ ఇంటర్నేషన్ ఎండీ జాస్తి శ్రీకాంత్, పి.సోమనాథ్, సెంచూరియన్ యూనివర్సిటీ వీసీ రాజు తదితరులు విషెస్ తెలిపారు.



**సేవ చేసి రుణం తీర్చుకుంటా**

ఇంతగా ప్రేమ కురిపిస్తున్న ప్రజలకు సేవ చేయడం ద్వారా వారి రుణం తీర్చుకుంటానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. పుట్టినరోజు సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు, శ్రేయోభిలాషులు చూపించిన ఆత్మీయతకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలోని ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సొంత కుటుంబ సభ్యుడిగా ఆదరించి బ్రహ్మరథం పట్టడం ప్రజాభిమానానికి నిదర్శనమని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం ద్వారా.. 92,401 ఓట్ల రీ సౌండ్ మెజారిటీ ఇచ్చిన భీమిలి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు.

## డి.యర్రవరంలో ప్రగతి పవనాలు

నర్సీపట్నం డిసెంబర్ 1, ప్రభాతవార్త:

నాతవరం మండలం డి. యర్రవరం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకా యల అయ్యన్నపాత్రుడు సోమవారం శ్రీకారం చుట్టారు. గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా అయ్యన్న పాత్రుడు వృద్ధులను, వితంతువులను ఇంటింటికీ వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ స్వయంగా పింఛన్లను అందజేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రూ. 1.97 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఇందులో భాగంగా నూతనంగా నిర్మించిన కె.జి.బి.వి టైప్-4 బాలికల వసతి గృహాన్ని, గ్రంథాలయాన్ని స్పీకర్ అయ్యన్న ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు, మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నేడు ప్రారంభించిన వసతి గృహంలో 100 మంది విద్యార్థినులకు సరిపడా అన్ని వసతులు కల్పించినట్లు తెలిపారు. గతంలో టీడీపీ హయాంలోనే ఈ గ్రామానికి హైస్కూల్ మంజూరు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. నూతనంగా ప్రారంభించిన గ్రంథాలయానికి అవసరమైన పుస్తకాలను తన సొంత నిధులతో సమకూరుస్తానని స్పీకర్ హామీ ఇచ్చారు. నాతవరం మండలంలో 167 అభివృద్ధి పనుల కోసం ఎన్ఆర్జిఎస్ వర్కులు ఇప్పటి వరకు రూ.150 కోట్లు వెచ్చించినట్లు ఆయన వెల్లడించారు. అలాగే రూ. 3.50 కోట్లతో నాతవరం నుండి తాండవ ప్రాజెక్టు వరకు చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామని అన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖపట్నం, డిసెంబర్1, ప్రభాతవార్త:

దక్షిణ నియోజకవర్గ పరిధిలో వున్న 31వ వార్డులో కనకల వీధి వద్ద ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా సోమవారం పలువురికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న సిఎం కి, డిప్యూటీ సిఎం ప్రజల హృదయాలలో నిలిచిపోయారని అన్నారు. కార్యక్రమంలో స్టేట్ ఆర్యవైశ్య డైరెక్టర్ రూప, ఏ పి డి పద్మావతి, కూటమి శ్రేణులు కొల్లి సింహాచలం, కూటమి వార్డు ఇన్చార్జి డాక్టర్ మర్రి వేముల శ్రీనివాస్, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన గంటా

విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త:

జీవీఎంసీ 8 వ వార్డు సాగర్ నగర్ కాలనీలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు సోమవారం పంపిణీ చేశారు. పెన్షన్లు సహా ఇతర ప్రభుత్వ పథకాలు క్రమం తప్పకుండా అందుతున్నాయా అని ఆరా తీశారు. రాష్ట్రానికి ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ.. పేద ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రతి నెల 1 వ తేదీన క్రమం తప్పకుండా పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కాలనీ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గంటా పుట్టిన రోజును పురస్కరించుకుని అక్షయ పాత్ర వారు అందించిన ఆహారాన్ని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, స్థానిక కార్పొరేటర్ లొడగల అప్పారావు, వార్డు అధ్యక్షుడు చెట్టుపల్లి సన్యాసిరావు, జనసేన అధ్యక్షుడు శాఖారి శ్రీనివాస్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, చెట్టుపల్లి గోపీ, ఎ.రాంబాబు, దొరబాబు, మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయి పర్యటన చేసి అర్జీలను పరిష్కరించాలి


9వ పేజీ తరువాయి ..

అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతి రోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, ఈ రోజు నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమం లో 276 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. పి జి ఆర్ ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు 1100 కాల్ చేసి తెలుసుకోవాలని,ఈ రోజు పి.జి.అర్.ఎస్. లో 239 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర్, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల భద్రత సహాయ సంచాలకులు గోపాల రాజా, జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు, జిల్లా రవాణా శాఖ అధికారి జి మనోహర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి, మెప్మా, గృహనిర్మాణం పథక సంచాలకులు, శచిదేవి, కె సరోజినీ, శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ నియోజకవర్గం 'విజన్ యాక్షన్ ప్లాన్' కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయాన్ని సోమవారం జీవీఎంసీ జోన్-4 కార్యాలయం మొదట అంతస్థులో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడానికి, జీవన ప్రమాణాన్ని పెంచడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విజన్ యాక్షన్ ప్లాన్ రూపొందించారని తెలిపారు. విజన్ యాక్షన్ ప్లాన్ ద్వారా పేదరికం లేని సమాజంతో పాటు ఉద్యోగ కల్పన నైపుణ్యంతో పలు అంశాలు క్రోడీకరించబడి ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో యాక్షన్ ప్లాన్ టీం, బిజెపి, టిడిపి, జనసేన రాష్ట్ర ,జిల్లా, వార్డు నేతలు, వివిధ హోదాలలో ఉన్న కూటమి నేతలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గంటా జన్మదినం సందర్బంగా స్వీట్లు పంపిణీ

ఆనందపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా ఆనందపురం నాయకులు, కార్యకర్తలు వేడుక నిర్వహించారు. దుర్గాదేవి ఆలయ చైర్మన్, ఆనందపురం పంచాయతీ టిడిపి అధ్యక్షుడు కొట్యాడ లక్ష్మణ మూర్తి, యూత్ ప్రెసిడెంట్ లంక నర్సింగరావులు ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, స్వీట్స్ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు స్టేషనరీ అందించారు. పాఠశాల ఎక్స్ అఫిషియో సభ్యులు కొట్యాడ సత్యమూర్తి, చందక సూరిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు శంకరరావు, భాస్కర్, మహేష్, ముత్యాలనాయుడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హై..టెన్షన్..?

9వ పేజీ తరువాయి ..

ఎగరేస్తున్నాడు. ఎగురుతున్న పటం గాలి వేగంతో పైన ఉన్న హైటెన్షన్ విద్యుత్ లైన్‌లో చిక్కుకుంది. చిన్నారి దానిని తీసే ప్రయత్నంలో ఒక్కసారిగా తీగలకు తాకిన గాలి పటం కారణంగా విద్యుత్ షాక్ తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు బాలుడిని సమీప ఆసుపత్రికి తరలించ గా అక్కడ చికిత్స పొందుతు సోమవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు కన్నీరు పర్వంతమయ్యారు.

**స్థానికులు ఆగ్రహం..**

"ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోరు చివరకు పిల్లాడే బలయ్యాడు".. "అతి ప్రమాదకరమైన హైటెన్షన్ తీగల కిందే ఇళ్లు కట్టేస్తున్నారు. ఫిర్యాదులను టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులు పట్టించుకోలేదని ఫలితం చిన్నారి ప్రాణం గాలిలో కలిసిపోయిందని వాపోతున్నారు. అనుమతులు నిబంధనలకు విరుద్ధంగా జారీ అవుతున్నాయి. భవనాలు సడలింపులు లేకుండా ఎత్తుకు ఎత్తుకు కట్టేస్తున్నారు. అధికారులు కాసుల బానిసలా మారిపోయారు అంటూ మండిపడుతున్నారు.

**నిబంధనలు స్పష్టం.....కానీ అమలు ఎక్కడ...?**

హైటెన్షన్ విద్యుత్ తీగల కింద భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదని, ప్రమాదకర దూరం తప్పనిసరిగా పాటించాలని టౌన్ ప్లానింగ్ నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయి. అయితే వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. "మొదటి అంతస్తు.. రెండో అంతస్తు మూడో అంతస్తు ఇష్టమొచ్చినట్లు నిర్మాణాలు చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆ అనుమతులు ఎవరు ఇచ్చారు?" అని ప్రశ్నిస్తున్నారు.

**టౌన్ ప్లానింగ్ జోన్-6 అధికారులపై అసహనం...?**

జోన్-6 టౌన్ ప్లానింగ్ కార్యాలయంపై ప్రజలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఏసీపీ వెంకటరావు సహా టీపీఓ, సచివాలయ సిబ్బంది కాసుల కోసం ఏ నిబంధనలనైనా తుంగలోకి తొక్కేస్తున్నారు. చెప్పే వాళ్లు లేరు. ఫిర్యాదు చేస్తే పట్టించుకోరని స్థానికులు ఆరోపిస్తున్నారు. "కాసులు ఇచ్చిన వాళ్లకు బిల్డింగ్ అనుమతి ఎన్ని అంతస్తులైనా ఓకే ఫైలు క్లియర్ కావడానికి రేట్ ఫిక్స్డ్" అంటూ అవినీతి దృశ్యాన్ని బయటపెడుతున్నారు.

**ప్రాణాలతో చలగాటమాడే అధికారులు.. ప్రజల్లో ఆందోళన..**

హైటెన్షన్ తీగల కిందే నిర్మాణాలు జరుగుతుండటంతో గత కొన్నేళ్లుగా ప్రమాదాలు తరచుగా జరుగుతున్నప్పటికీ జోన్-6 అధికారులు కనీసం స్పందించలేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనతో ప్రజల్లో భయం, ఆందోళన పెరిగింది.ప్రజా సంఘాలు తీవ్రంగా స్పందిస్తూ.. "ఇంకా ఎవరైనా చనిపోవాలా? ప్రాణాలు పోక తప్ప అధికారులు కదలరా?"

**అంటూ ప్రశ్నిస్తున్నారు...తక్షణ విచారణ-చర్యలు తీసుకోవాలని డిమాండ్....**

హైటెన్షన్ తీగల కింద నిర్మాణ అనుమతులకు ఇచ్చిన అక్రమ అనుమతులపై విచారణ, బాధ్యత వహించాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులపై కఠిన చర్యలు, పిల్లాడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం, అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు, ప్రమాద ప్రాంతాల్లో విద్యుత్ లైన్లకు రీ..అలైన్‌మెంట్ లేదా భద్రతా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జీవీఎంసీ ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని పరిస్థితిని సరిదిద్దాలని కోరుతున్నారు.

## విద్యుత్ ఘాతానికి గురై వైద్యం పొందుతూ బాలుడు మృతి

9వ పేజీ తరువాయి ..

చదువుతున్నాడు. ఆదివారం స్కూల్ సెలవు కావడంతో మధ్యాహ్నం 1 గంట సమయంలో తాను ఉంటున్న మేడమీద గాలిపటం ఎగురవేస్తున్నాడు. పైన హెచ్ టి లైన్ ఉండడం తో గాలి పటం విద్యుత్ లైన్‌కి తగిలి చిక్కుకుంది. దింతో గాలి పటం తీసే క్రమంలో విద్యుత్ ఘతానికి గురై తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో వైద్యానికి కెజిహెచ్‌కు తరలించగా వైద్యం పొందుతూ మృతి చెందాడు. దీంతో మృతునిని పోస్ట్ మార్టంకు తరలించి గాజువాక సిఐ పార్థసారథి పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు గాజువాక పోలీసులు తెలిపారు.

## కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభోత్సవం

విశాఖపట్నం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరానికి సందర్శకులు రాక మరింత పెరగడంతో సరికొత్త హంగులతో నగర స్వాగతం పలుకుతుంది. దీనిలో భాగంగా కైలాసగిరి కొండపై నూతనంగా ఏర్పాటు చేసిన 50 మీటర్లు పొడవు కలిగిన క్యాంటీ లివర్ గ్లాస్ బ్రిడ్జ్‌ను వివిఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ తో పాటు విశాఖ ఎంపీ శ్రీ భరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు చేతుల మీదుగా సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభించారు.ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ విశాఖను పర్యాటక రాజధానిగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అందమైన విశాఖలో కైలాస గిరి ప్రాంతం సందర్శకులకు ఎంతో కనువిందు చేసే ముఖ్యమైన ప్రదేశమని, ఈ కైలాసగిరి అందాలను రెట్టింపు చేసేలా సుమారు ఏడు కోట్ల రూపాయలతో సముద్రమట్టానికి సుమారు 1020 అడుగుల ఎత్తులో గ్లాస్ బ్రిడ్జ్ నిర్మించడం జరిగిందన్నారు. గాలిలో తేలియాడే అనుభూతినిచ్చే ఈ గ్లాస్ బ్రిడ్జి నుంచి చూస్తే విశాఖ సాగర తీర అందాలు అందరినీ మైమరిపిస్తాయని వ్యాఖ్యానించారు. వివిఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ మరో కొన్ని రోజుల్లో ఎత్తయిన త్రిశూల డమరుక ఆధ్యాత్మిక నిర్మాణ ప్రాజెక్టు పూర్తి చేసి సందర్శకులకు అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. విశాఖ పర్యాటక ప్రాంతానికి వన్నె తెచ్చే గ్లాస్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిస్తుందని మేయర్ పీలా శ్రీనివాసరావు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఎస్సీ, ఎస్టీ గృహాల సోలరైజేషన్‌కు..

విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ గృహాలపై రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటు కోసం ఏపీఈపీడీసీఎల్ సంస్థ సద్భవ్ ఫ్యూచర్ టెక్ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమం సోమవారం ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో జరిగింది. సంస్థ సీఎండి ఇమ్మడి పృథ్వీతేజ్, డైరెక్టర్ (ఆపరేషన్స్) టి.వి. సూర్యప్రకాశ్ సమక్షంలో సీజీఎం ఎల్. దైవప్రసాద్, సద్భవ్ ఫ్యూచర్ టెక్ లిమిటెడ్ డైరెక్టర్ భూపేంద్ర సింగ్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం కింద నర్సీపట్నం, పాలకొండ, పెద్దాపురం, రామచంద్రపురం, టెక్కలి, విజయనగరం రూరల్, తాడేపల్లిగూడెం డివిజన్లలోని 44,998 ఎస్ సీ %-% ఎస్ టి సర్వీసులకు మొత్తం 90 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులను వచ్చే 6 నెలల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది.

**పీఎం సూర్యఘర్ పథకం కింద ఉచితంగా సోలార్**

పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని సుమారు 2 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలపై ఉచితంగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి టెండర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తి అయ్యింది. ఈ పథకం కింద ప్రతి ఎస్ సీ/ఎస్ టి గృహ వినియోగదారుని ఇంటిమీద 200 చదరపు అడుగుల ప్రాంతంలో, 2 కిలోవాట్ల సామర్థ్యంతో రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు.

## వన్ హెల్త్ భావన ద్వారా ఆరోగ్యకర సమాజం

విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి "వన్ హెల్త్" భావన ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ప్రాధాన్యత అంశంగా ఉందని ప్రముఖ కేంద్రపరిశోధన సంస్థ సెంటర్ ఫర్ సెల్యులర్ మాలిక్యులర్ బయాలజి (సిసిఎమ్‌బి) డైరక్టర్ డాక్టర్ ఎన్.వినయ్‌కుమార్ పేర్కొన్నారు. గీతం డీమ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో సోమవారంన నిర్వహించిన సర్ జగదీష్ చంద్రబోస్ 167వ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మనుషుల ఆరోగ్యం, జంతువుల ఆరోగ్యం మరియు పర్యావరణ ఆరోగ్యం ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉంటాయని ఇందులో ఎవరి ఆరోగ్యం బాగోలేక పోయిన మిగిలిన వాటి పై దాని ప్రభావం ఉంటుందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ అనంతరామకృష్ణ అధ్యక్షత వహించి సర్ జగదీష్ చంద్రబోస్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, సైన్స్ కళాశాల అధ్యాపకులు, నగరంలో వివిద కళాశాలలకు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ శవానికి 'బొమ్మిడి' అంతిమ సంస్కారాలు



విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

నగర పరిధి విమాన్ నగర్ బస్ స్టాప్ వద్ద సోమవారం అపస్మారక స్థితి లో ఓ వ్యక్తి ఉండగా, స్థానికులు 108 కాల్ చెయ్యడం జరిగింది. అప్పటికే అతను మరణించినట్టు నిర్ధారించారు. గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం అంశాన్ని తెలుసుకున్న 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ స్పందించి, అతనికి జరగవలసిన అంతిమ సంస్కారాలు నిర్వహించారు. బొమ్మిడి రమణ అనాథుల పట్ల చూపే మానవతా విలువల్ని మరో సారి చూపించారు. రమణని ఆదర్శంగా తీసుకుని మరికొంత మంది ముందుకు రావాలని పలువురు కోరారు.



## గంటా జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కెఎన్ఆర్

గాజువాక,డిసెంబర్ 01,ప్రభాతవార్త

మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు సోమవారం భీమిలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో గాజువాక బీజేపీ ఇంచార్జ్, రాష్ట్ర బీజేపీ మీడియా పెనలిస్ట్ డాక్టర్ కర్ణంరెడ్డి నరసింగరావు పాల్గొని గంటాకు శాలువ వేసి పుష్పగుచ్ఛనిచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియజేసారు. ఆయనవెంట శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా బీజేపీ మాజీ కార్యదర్శి బొండా యల్లాజీరావు,టీడీపీ నాయకురాలు మజ్జి శ్యామల తదితరులు ఉన్నారు.

## 13వ వార్డులో పెన్షన్లు పంపిణీ



ఆరిలోవ, డిసెంబర్ 1, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలతోఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీలో భాగంగా 13వ వార్డు శ్రీ కృష్ణాపురం, ఆరిలోవలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు కలిసి పెన్షనర్లకు పెన్షన్ అందించారు. వార్డు ప్రధాన కార్యదర్శి తూరకపూడి బాలస్వామి, పార్టీ నాయకులు కరణం సంజీవరావు, కొండపల్లి పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీలో ఘనంగా 'విశాఖ ప్రగతి బంధు'

### గ్రేటర్ విశాఖగా జీవీఎంసీ లో 20 వసంతాల వేడుక

విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త:



విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్... గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ గా ఆవిర్భవించి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జీవీఎంసీలో 20 వసంతాల వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. విశాఖ నగర అభివృద్ధి దిశగా జీవీఎంసీకి సకాలంలో బాధ్యతతో ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను చెల్లించిన ఆస్తిపన్ను దారులను "విశాఖ ప్రగతి బంధు" పేరున అభినందించి ,ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించుకోవడం జరిగినదని, వారందరికీ జీవీఎంసీ తరపున ప్రత్యేక ధన్యవాదాలను విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో "విశాఖ ప్రగతి బంధు" అభినందన కార్యక్రమం నిర్వహించి సకాలంలో పన్నులను చెల్లించిన ఆస్తి పన్ను దారులకు సన్మానం నిర్వహించిన అనంతరం 20 వసంతాల వేడుకలు సందర్భంగా నగర డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, అదనపు కమిషనర్ డివి రమణమూర్తి, డిసిఆర్ శ్రీనివాసరావు, ఇతర అధికారులతో కలసి కేక్ ను కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. నగర మేయర్ మాట్లాడుతూ విశాఖపట్నం అభివృద్ధి దిశగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కు సహకరిస్తున్న ఆస్తి పన్ను చెల్లింపుదారులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 56వ వార్డు కార్పొరేటర్ శరగడం రాజశేఖర్, జివిఎంసి అధికారులు, కొరమోండల్, ఎస్సార్ స్టీల్, టెక్ మహీంద్ర సంస్థల ప్రతినిధులు, ఎ.పి.పెర్వాస్ కార్యదర్శి, జె.ఆర్.నగర్ నివాసిత సంక్షేమ సంఘం ప్రతినిధి డా.కె.ఎస్.ఆర్.మూర్తి, పరువురు సన్మాన గ్రహీతలు, ఎస్.ఆర్.యు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస రాజమణి, జివిఎంసి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ పిజిఆర్ఎస్‌కు 90 ఫిర్యాదులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీస్ కమిషనర్ నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 90 ఫిర్యాదులు అందాయి.. సోమవారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ లో సీపీ నిర్వహించిన కార్యక్రమంలో నగర సబ్-డివిజన్ ఏ.సి.పిలు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ ఫిర్యాదులు స్వీకరించారు. సిపి ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాది దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## వ్యర్థాల నిర్వహణకు ఏఐ ఆధారిత సర్క్యులర్ ఎకానమి

### గీతం సివిల్ ఇంజనీరింగ్ వర్క్‌షాప్‌లో నిపుణులు

విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త



దేశంలోని పట్టణాలలో వెలువడే వ్యర్థాలను నిర్మూలించడానికి, రక్షిత నీటిని సరఫరా చేయడానికి కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సర్క్యులర్ ఎకానమి నమూనా ఉపయోగపడగలదని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన "సుస్థిర అభివృద్ధిలో సర్క్యులర్ ఎకానమి" వర్క్‌షాప్‌లో నిపుణులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐఐటి ఖరగ్‌పూర్ పర్యావరణ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ బ్రిజేష్ కుమార్ దూబే మాట్లాడుతూ దేశంలోని పట్టణాల నుంచి వెలువడే వ్యర్థాలలో 60 శాతం ఆర్గానిక్ వ్యర్థాలు ఉన్నాయని తెలిపారు. సౌదీ అరేబియా నుంచి హాజరైన ప్రొఫెసర్ నబీసాబ్ ముబారక్ వ్యరాథలనుచి కొత్త ఉత్పత్తులను తయారు చేసి ఏవిధంగా ప్రయోజనం పొందవచ్చో వివరించార. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ పరిశోధకుడు డాక్టర్ గణేష్ కుమార్ నూతన ఇందన వనురుల పై జరుగుతున్న అధ్యయనాలను వివరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ డి.ముకుంద్, వర్క్‌షాప్ కన్వీనర్‌లు డాక్టర్ సుబాష్ చంద్ర, డాక్టర్ ఎస్.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## గంటాకు సినీప్రముఖుల విషెస్

విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త:

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ను సోమవారం హైదరాబాద్ లో పలువురు సినీ ప్రముఖులు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కె. రఘురామ కృష్ణంరాజు, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, సీనియర్ నటులు ఎం.మురళీమోహన్, సాయికుమార్, శ్రీకాంత్, అలీ, శివాజీరాజా, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తదితరులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే గంటాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన డా.ఈతలపాక సుజాత

విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త



మాజీ మంత్రివర్యులు, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకు ఎంవిపి కాలనీలో గల అయన నివాసంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డా. ఈతలపాక సుజాత పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో విస్తృత కంచరపాలెం అరుంధతి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఈతలపాక ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సంపత్ వినాయకుని దర్శించుకున్న గంట



విశాఖపట్నం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

జన్మదిన సందర్భంగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సంపత్ వినాయకుని దర్శించుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయన స్నేహితులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి ఆశీర్వాదం చేసే ప్రసాద్ అందజేశారు.


## రైతులకు అండగా ఉంటా - కర్రి సాయికృష్ణ

### ముసిలితల్లి సంఘం చేలకు విద్యుత్ దీపాల ఏర్పాటు

మునగపాక, డిసెంబర్ 1, ప్రభాతవార్త



రైతు సంక్షేమమే తన ధ్యేయమని, అన్ని వేళలా వారికి అందుబాటులో ఉంటానని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధికారి కర్రి సాయికృష్ణ రైతుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ఇటీవల రైతులు ఎదుర్కుంటున్న ప్రధాన సమస్యలపై ఆయన దృష్టి సారించారు. రైతులు, మహిళలు




రాత్రి వేళ చేలకు వెళ్లడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. మునగపాక లోని 12 మూల సంఘాల పరిధిలో సొంత నిధులతో వీధి దీపాలు ఏర్పాటు చేస్తానని గత నెల రైతు సంఘం సమావేశంలో ఆయన ప్రకటించిన విషయం మతెలిసిందే. ఈ హామీ ప్రకారం ఇప్పటికే ములబందగోడి మరియు పేటకట్టు చేల్లో విద్యుత్ దీపాల ఏర్పాటు పూర్తి అయింది. ఈ ప్రాంతాల్లో వీధిదీపాలు అందుబాటులోకి రావడంతో రైతులు మరియు మహిళలు సాయికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. పీఏసీఎస్ అధ్యక్షులు విల్లూరి నరసింగరావు, ముసిలితల్లి మూల సంఘం అధ్యక్షులు పెంటకోట ప్రకాష్ , రైతు సంఘం అధ్యక్షుడు ఆడారి మహేష్, సభ్యులు దాడి శివ, వేగి నాగేష్, ఆడారి లక్ష్మణరావు, సూరిశెట్టి అప్పలనాయుడు, ఆడారి పరశురాం, దాడి భీము నాయుడు , సూరిశెట్టి దుర్గనాయుడు , పెన్నాడ నర్సింగరావు మరియు ముసిలితల్లి మూల సంఘం రైతులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు అందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించండి

### -ఫెడరేషన్ వినతిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ హరేంద్ర ప్రసాద్

విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త



విశాఖ జిల్లాలో జర్నలిస్టులు అందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలని, తక్షణమే అందుకు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నేతలు జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ను కోరడం జరిగింది. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా కలెక్టర్ ను జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు విశాఖ జిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు పి నారాయణల ఆధ్వర్యంలో పలువురు యూనియన్ నేతలు జిల్లా కలెక్టర్ ను కలిసి అందుకు సంబంధించిన వినతిపత్రం సమర్పించారు. కేవలం తెల్ల రేషన్ కార్డు కలిగిన జర్నలిస్టులకు మాత్రమే హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించడం జరుగుతుందని కలెక్టర్‌కు వీరు వివరించారు. వీలైనంత త్వరలో ఆయా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ స్పష్టం చేసినట్లు గంట్ల శ్రీను బాబు తెలిపారు. జిల్లా కలెక్టర్ ని కలిసిన వారిలో విశాఖ జిల్లా ఫెడరేషన్ కార్యదర్శి జి .శ్రీనివాసరావు బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఈరోతి ఈశ్వర రావు కార్యదర్శి కే మదన్ ..ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ సాంబశివరావు ఇతర ప్రతినిధులు బి ఆనంద్. చిన్న మధ్య తరహాపత్రికల సంఘం ప్రతినిధి బొబ్బర ప్రసాద్ సీనియర్ జర్నలిస్టు జి.కృష్ణమూర్తి పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



ఎలమంచిలి, డిసెంబర్ 01, ప్రభాతవార్త

పట్టణంలోని సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. గ్రామంలోని లబ్ధిదారులకు గృహాలకు స్వయంగా వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. సామాజిక పింఛన్లు పంపిణీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతినెలా ఒకటో తేదీనే సూర్యోదయానికి ముందే అవ్వదాతలు వితంతువులు దివ్యాంగులకు గడప వద్దకే వెళ్లి పింఛన్లను అందిస్తున్నామని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని అన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా పెన్షన్లను అందుకున్న గ్రామస్తులు వృద్ధులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇత్తం శెట్టి సన్యాసినాయుడు, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్ ,మాజీ వైస్ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గుర్రాల శేఖర్, కొటారు నరేష్, లంక రాజు , సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇన్చార్జి ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన రాజాన శేషు...

### అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ...

ఎలమంచిలి డిసెంబర్ 01 ప్రభాతవార్త



పట్టణంలోనే ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీపీగా రాజాన సూర్యచంద్ర శేషగిరిరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. వైస్ ఎంపీపీగా ఉన్న శేషు ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇన్చార్జి ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు.ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ఉత్తరాంధ్ర జనసేన పార్టీ వ్యవహారాలు ఇంచార్జ్ సుందరపు వెంకట సతీష్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నాయకులు మండల పరిధిలో ఉన్న నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కర్రి ఝాన్సీ, పిట్టా శ్రీనివాసరావు,ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గంధం శివ, పాల్గొన్నారు.

### ఎలమంచిలి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న

## ఈ డిసెంబర్ నెలలో అభివృద్ధిలో భాగంగా పలు శంకుస్థాపనలు...

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..



ఎలమంచిలి డిసెంబర్ 01 ప్రభాతవార్త

స్థానిక ఎండిఓ కార్యాలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని పూర్తిస్థాయిలో రైతు బజార్ ఏర్పాటు చేయడానికి ఈ నెలలోనే శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. ఎలమంచిలి పట్టణం రాష్ట్రంలోనే హాకీ పేరుగాంచిన పట్టణమని, దీనిని దృష్టిలో ఉంచుకొని హాకీ కోసం పూర్తిస్థాయిలో క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అక్కడ తాత్కాలికంగా ఉన్న కోర్టు భవనాలను వారికి ప్రస్తుతం కేటాయించిన భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయని వాటిని పూర్తిచేసి కోర్టు భవనాలలోకి పంపించిన తర్వాత గ్రౌండ్ పూర్తిస్థాయిలో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఎలమంచిలి నియోజకవర్గంలోని హెల్త్ పార్క్ సుమారు 50 ఎకరాలలో ఏర్పాటు చేసేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నానని, దీనిని కూడా డిసెంబర్ నెలలోనే శంకుస్థాపన చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. హెల్త్ పార్కులోని పేరుగాంచిన హాస్పటల్ అన్ని అక్కడే ఏర్పాటు చేసే విధంగా ఆసుపత్రి వారితో స్వయంగా మాట్లాడుతున్నామని వారు కూడా సుముకుత వ్యక్తం చేశారని అన్నారు. రైల్వే బ్రిడ్జి నిర్మాణం కోసం ప్లాన్ రూపొందించారని దీనిని కూడా డిసెంబర్ నెలలో ప్రారంభించి 2026 కి పూర్తి అయ్యేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పట్టణంలోని జలజీవన్ మిషన్ ద్వారా మంచినీటిని ప్రతి ఇంటికి వచ్చే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాతీయ రహదారి ప్రధానంగా కొక్కిరాపల్లి జంక్షన్ మర్రిబంద, రేగుపాలెం, పురుషోత్తపురం ,పోతిరెడ్డి పాలెం జంక్షన్ వద్ద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయని వీటిపై ఎన్ హెచ్ ఐ అధికారులతో సంప్రదింపులు జరిపామని, ఈ మధ్యకాలంలో జాతీయ రహదారి ఆరు లైన్లుగా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నారని దీనిలో భాగంగా ఈ గ్రామాలను కలుపుతూ బైపాస్ ను ఏర్పాటు చేయవలసిందిగా కోరానని, వారు కూడా దానికి సానుకూలంగా స్పందించారని అన్నారు. పట్టణానికి ప్రధానంగా రైల్వే స్టేషన్ అభివృద్ధి చేస్తున్నారని గుర్తు చేశారు. ఎలమంచిలి నియోజకవర్గ అన్ని విధాల అభివృద్ధి చేయడమే తనకు ప్రధాన కర్తవ్యం అని అన్నారు. నేడు బాధ్యతలు చేపట్టిన ఎంపీపీ రాజాన శేషు కు శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు లాక్ పీరియడ్ ఏర్పాటు చేసిందని , ఇప్పటివరకు ఉన్న ఎంపీపీ బోదుపు గోవిందు అవిశ్వాస తీర్మానం ఎదుర్కొని ఓడిపోయారని. ప్రస్తుతం ఎంపీపీగా రాజాన శేషు బాధ్యతలు చేపట్టారని మండలం మరింత అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోని రాందాసు, నూకన్న దొర, పిట్టా శ్రీనివాసరావు, దిన్ బాబు నాయకులు పాల్గొన్నారు.

## 40 లక్షల వ్యయంతో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

ఎలమంచిలి, డిసెంబర్ 01 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని రామారాయుడుపాలెం రోడ్డులోని 40 లక్షల రూపాయల వ్యయంతో కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారానికి వచ్చినప్పుడు ఇక్కడ గెడ్డ పరిస్థితిని సమీక్షించాలని గ్రామస్తులు మాట్లాడినప్పుడు వర్షాలు పడినప్పుడు గెడ్డ వలన ఇబ్బందులు పడడమే కాకుండా ప్రాణాలు కూడా పోతున్నాయని వాపోయారన్నారు. గ్రామస్తుల ఆవేదన అర్థం చేసుకొని మనసులో పెట్టుకున్నాను అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తున్న తరుణంలో అధికారులతో చర్చించి, ఉన్నతాధికారులు ఈ గెడ్డ పరిస్థితిని తెలియపరిచి తక్షణమే సీసీ కల్వర్టు నిర్మించి గ్రామస్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణాన్ని అందించాలని ఉద్దేశంతో ఈ కల్వర్టు నిర్మాణానికి నిధులు విడుదల చేయించుకున్నామని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఏ కలవర్టు డ్రైనేజీలు రోడ్డు అవసరమో తాను పర్యటించినప్పుడు ప్రతిదీ పరిశీలిస్తున్నానన్నారు. ఒక్కొక్కటిగా అన్ని మౌలిక సదుపాయాలను మెరుగుపరచి దేశం గర్వించే విధంగా నియోజకవర్గ మోడల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజాసేవకే కోరుతూ ప్రజాజీవన విధానాన్ని అభివృద్ధి పరచడంతో ముందుంటున్నాము. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు గొర్లె బాబూరావు, మండల టీడీపీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కరణం రవికుమార్..

ఎలమంచిలి, డిసెంబర్ 01, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రవరం 11వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కర్ణం రవికుమార్, ఈ సందర్భంగా ప్రతి నెల ఒకటో తారీఖున తెల్లవారుజామునే గడప వద్దకు వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాళ్లకే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో చెరువు భూమిని నిషేధిత జాబితాలో చేర్చాలి..

### యువకులు ఆమరణ నిరాహార దీక్ష...



ఎలమంచిలి, డిసెంబర్ 01, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపల్లిలోని సర్వే నెంబర్ 286లో చెరువు భూమిని నిషేధిత జాబితాలో చేర్చి అక్రమ దారులు చెర నుండి కాపాడాలన్న డిమాండ్ తో పెద్ద పెల్లికి చెందిన యువకులు పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం సమీపంలోని ఆమరణ నిరాహారదీక్షకు దిగారు. గతంలో 22ఎ జాబితాలో ఉన్న భూమిని కొద్ది నెలల క్రితం అధికారులు మార్చారని, దీనివలన ఆ భూమిలోనే మూడు గ్రామాల ప్రజలు క్రీడాస్థలముగా వాడుకుంటున్నారని, ఎవరైనా యువకులు పోటీల్లో పాల్గొనేందుకు వెల్లాలంటే ఇక్కడే శిక్షణ తీసుకుని వెళ్తున్నారని అన్నారు. మూడు గ్రామాలైన పెద్దపల్లి, మంత్రిపాలెం, గొల్లలపాలెం గ్రామాలలో గల యువకులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ భూమిని కాపాడేందుకు తాము ఈ ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థుల విజ్ఞాన యాత్ర స్పందన

(నక్కపల్లి, ప్రభాతవార్త)



నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఎక్స్పోజర్ విజిట్లో భాగంగా రీజనల్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ అనకాపల్లిని సోమవారం సందర్శించారు. పరిశోధన కేంద్రంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని స్వయంగా పరిశీలించి చీఫ్ సైంటిస్ట్ ఉమామహేశ్వరావు ద్వారా సమగ్ర విషయ అవగాహన చేసుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు భవిష్యత్తులో చాలా ఉపయోగపడుతాయని యూనియన్ రిసోర్స్ పర్సన్ ఇందిర తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.విజయ, ఉపాధ్యాయులు టి.వి. రమణ, డి. శ్రీనివాసరావు, పి. శ్రీనివాస్, ఎం. సత్యనారాయణ పాల్గొన్నారు.

## కలెక్టర్ గారూ...మా పంచాయతీ కనిపించడం లేదు !!



అనకాపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త

కలెక్టర్ గారూ....మా పంచాయతీ ప్రభుత్వ రికార్డుల్లో తప్ప భౌతికంగా కనిపించడం లేదు.... దీనిపై విచారణ జరిపాలంటూ రాంబిల్లి మండలం, అప్పరాయుడుపాలెం గ్రామస్తులు నానేపల్లి సన్యాసిరావు, ఉరిటి శివాజీ ఈ మేరకు సోమవారం కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 2020లో మా గ్రామం అధికారికంగా ఏర్పడినప్పటికీ గ్రామ పంచాయతీ కార్యాలయం లేదు, పంచాయతీ కార్యదర్శి నియామకం లేదు, కనీసం పంచాయతీ కార్యాలయం పేరుతో బోర్డు కూడా లేదని అన్నారు. అప్పరాయుడుపాలెం గ్రామ పంచాయతీ ప్రాథమిక స్థాపన, నిర్వహణ పట్ల రాంబిల్లి అధికారుల నిర్లక్ష్యం కారణమని ఆరోపించారు. అప్పరాయుడుపాలెం పంచదార్ల పంచాయతీ నుండి విభజించబడిందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ 13-01-2020 తేదీన ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేసిందని అన్నారు. 2020 సంవత్సరం నుండి అప్పరాయుడుపాలెం ప్రత్యేక పంచాయతీగా రికార్డులలో పరిగణించబడుతోంది, ప్రత్యేక గ్రామ పంచాయతీ బ్యాంక్ ఖాతా అచ్యుతాపురంలోని యూనియన్ బ్యాంక్లో 04-12-2021 తెరవబడిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు 15వ ఆర్థిక సంఘం కింద గ్రాంట్లతో సహా ఈ బ్యాంక్ ఖాతాకు జమ చేయబడ్డాయని, 2020-21 ఆర్థిక సంవత్సరం నుండి అప్పరాయుడుపాలెం పంచాయతీ కోసం ఆడిట్-నివేదికలు తయారు చేయబడ్డాయని అన్నారు. పైన చెప్పిన ఈ అధికారిక చర్యలు కాగితంపై ఉన్నప్పటికీ, పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని అన్నారు. పంచాయతీ ఏర్పాటు కానీ, పూర్తి స్థాయి కార్యదర్శి నియామకం చేపట్టలేదని, కనీసం పంచాయతీ పేరుతో బోర్డు కూడా ఏర్పాటు చేయకపోవడం అత్యంత దయనీయమని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరిస్తూ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంలో, పంచాయతీ కార్యదర్శి నియామకంలో పంచాయతీ నేమ్ బోర్డ్ను ఏర్పాటు చేయడంలో తీవ్రమైన పరిపాలనా నిర్లక్ష్యం వహించినందుకు రాంబిల్లి ఎం.పి.డి.ఓ. పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## జాతీయస్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక

మాకవరపాలెం డిసెంబర్ 1 ప్రభాతవార్త



మాకవరపాలెం హైస్కూల్ నుంచి జాతీయస్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపికయినట్లు హైస్కూల్ పీడీ రవి తెలిపారు. ఈమెరకు సోమవారం ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది జనవరిలో ఢిల్లీలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికయిన విద్యార్థులను హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు నారాయణరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కృష్ణదేవిపేట ఎస్సైగా రుషికేశ్వరరావు

గొలుగొండ డిసెంబర్ 1,ప్రభాత వార్త

కృష్ణదేవిపేట ఎస్సైగా వి.రుషికేశ్వరరావు సోమవారం బాధ్యత స్వీకరించారు. ఈయన గతంలో అల్లూరి జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్సైగా పనిచేసే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇక్కడ బాధ్యత స్వీకరించారు. గతంలో పనిచేసిన వై తారకేశ్వరరావు నాతవరం ఎస్సైగా బదిలీ వెళ్లారు. రెండు నెలలుగా ఎస్సై పోస్ట్ ఖాళీగా ఉండడంతో పోలీసులు అధికారులు ఎట్టకేలకు ఇక్కడ పోస్ట్ భర్తీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రుషికేశ్వరరావు మాట్లాడుతూ శాంతిభద్రత పరిరక్షణకై కృషి చేస్తానని అన్నారు. అలాగే గంజాయి, సారా ఇతర అసాంఘిక కార్యక్రమం జరగకుండా కట్టుదిట్టమైన నిఘా పెడతామని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు.

## నక్కపల్లి రెవిన్యూ డివిజన్ వద్దు

### అనకాపల్లి రెవెన్యూ డివిజన్ ముద్దు -జిల్లా కలెక్టర్ను కలిసిన వైసీపీ నేతలు

అనకాపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త



ఎలమంచిలి నియోజకవర్గంను అనకాపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోనే ఉంచాలని, నక్కపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో విలీనం చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామంటూ వైసీపీ నేతలు ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ను కలిసి వినతిపత్రం అందజేశారు. వైసీపీ జిల్లా సమన్వయ కర్త బొడ్డేడ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు కలెక్టర్ ను కలిసి తమ అసమ్మతిని తెలిపారు. ఈ సందర్భంగా బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా గతంలో ఏ విధంగా అయితే యలమంచిలి నియోజకవర్గాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో కొనసాగించారో... అదేవిధంగా కొనసాగించాలని, నక్కపల్లి రెవిన్యూ డివిజన్లో కలపడం అనాలోచిత చర్య అని అన్నారు. కొందరు తమ వ్యక్తిగత స్వార్థాలు కోసం నక్కపల్లిలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 84వ వార్డు అభివృద్ధికి ఐదు కోట్లు మంజూరు



అనకాపల్లి, డిసెంబర్ 1, ప్రభాత వార్త :

84వ వార్డులో కార్పొరేటర్ చినతల్లి ప్రతిపాదించిన పనులకు 5 కోట్లు నిధులు మంజూరు చేసిన జీవీఎంసీ ప్రధాన కమిషనర్ కేతన్ గార్గే ను వార్డ్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు కమిషనర్ ని కలుసుకొని నిధులు మంజూరు చేసినందుకు అభినందనలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు. 84 వ వార్డులో రింగ్ రోడ్డు కాలువల విస్తరణకు 2 కోట్లు నిధులు, కొప్పాక కళ్యాణ మండప%శీ% నకు 2 కోట్లు ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ఐదు ప్రాంతాల్లో 20 లక్షలు చొప్పున ఒక కోటి మంజూరు చేశారని, వాటిలో కోట్ని వీధిలో 20 లక్షలు, రఘురామ్ కాలనీలో 20 లక్షలు, కొప్పాక 20 లక్షలు, కొత్తూరు నర్సింగరావుపేట 20 లక్షలు, సిరసపల్లిలో 20 లక్షలు కార్పొరేటర్ చినతల్లి ప్రతిపాదించిన పనులకు నిధులు మంజూరుకు కృషిచేసిన శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. 5 కోట్ల మంజూరు చేసిన పనులకు టెండర్లు పిలవడానికి ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు చేపడుతారని అన్నారు.

## వివాహం అయిన ఆడపిల్లలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించాలి

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలో వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్లో భాగంగా ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్కీ కేటాయించిన భూములు, తమ్మయ్యపేట గ్రామంలో తొలగించే ఇల్లులకు సంబంధించిన విషయంలో ఆర్ అండ్ బి అధికారులు ఇంటి కొలతలు అశాస్త్రీయం కొలవడం జరిగిందని, దీని కారణంగా ఇంటి నష్టపరిహారం తక్కువగా అంచనా వేశారని, ఆ కారణంగానే ఇల్లు కోల్పోతున్న నిర్వాసితులకు తీవ్రంగా నష్టపోతున్నారని,దీనితో పాటు ఏపిఐఐసి అధికారులు పక్షపాత ధోరణితో నిబంధనలకి విరుద్ధంగా సర్వే చేసారని, తమ్మయ్యపేట గ్రామానికి చెందిన నిర్వాసితులు ఆరోపిస్తూ సోమవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. వీరుతో పాటు గా వివాహం అయిన ఆడ పిల్లలకు, ప్యాకేజీకి అర్హత కలిగిన వారుకి మొదటి విడతలోనే ప్యాకేజీ, ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ నరసింహమూర్తి కి వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ సమస్యలు వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తానని తెలిపారు. వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు,చందనాడ ఎం పిటిసి గంటా తిరుపతిరావు, రైతు నాయకులు తళ్ళ భార్గవ్, గోవిందరావు, చిన్ని, రోహిణి రాణి,గోపమ్మ, ఈశ్వరమ్మ,దార బాబు, చంటమ్మ,రమణ, వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం



చోడవరం, డిసెంబర్ 1, ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో" సోమవారం ప్రపంచఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ఈ నిర్వహించిన ఎయిడ్స్ నివారణ ర్యాలీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి బారిన పడుతున్న వారు ఎక్కువ మంది యువత అని అనకాపల్లి జిల్లాలో నెలకు 100 కేసులు పైన నమోదు అవుతున్నట్టు ఆరోగ్య శాఖ వారు ధృవీకరిస్తున్నా రన్నారు. ఎయిడ్స్ వ్యాధి తగ్గ ముఖం పట్టినను యువత అ జాగ్రత్తగా లేని యెడల వారి జీవితం నాశనం అవుతుందని తెలియజేశారు. ఎయిడ్స్ కార్యక్రమ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వము,పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమాలను ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ ఐ.వి సత్యవతి,జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రత్న భారతి ,డి మాల్యాద్రి,బిచ్చమ్మ, సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి, సీనియర్ అధ్యాపకులు హెచ్ సుదీర్, వి అప్పలనాయుడు,డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ రాధాకృష్ణ ,శ్రీ వెంకటేష్, డాక్టర్ వాసు రాజు, డాక్టర్ లక్ష్మి మంగమ్మ,డాక్టర్ జ్యోతి,డాక్టర్ సూర్యవతి, డాక్టర్ సంధ్య శ్రీ ,పొలిటికల్ సైన్స్ సరస్వతి,రామలక్ష్మి కోమల కామర్స్ శ్రీనివాసరావు, కెమిస్ట్రీ సంతోష్,కంప్యూటర్స్ హేమ గణేష్ ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు

## ఈనెల 5న మెగా పేరెంట్స్ డే



చోడవరం డిసెంబర్ 1, ప్రభాతవార్త

డిసెంబర్ 5న చోడవరం ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహిస్తున్నట్టు గర్ల్స్ స్కూల్ చైర్మన్ గుమ్మాల సత్య సత్తిబాబు హెచ్ఎం రామిరెడ్డి సి ఆర్ పి కెవీఎంఎల్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు సోమవారం స్థానిక ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజుకి ఆహ్వానం అందించారు.ఈ సమావేశానికి తల్లి దండ్రులు విధిగా హాజరు కావాలని కోరారు.

## గంటా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకల్లో "తోట నగేష్"



(విశాఖపట్నం, ప్రభాతవార్త)

మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకల్లో భాగంగా జనసేన రాష్ట్ర నాయకులు, మాజీ గ్రంథాల చైర్మన్ తోట నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావుకు తోట నగేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చైర్మన్ కొయ్య ప్రసాద్ రెడ్డి ఉన్నారు.

## చోడవరంలో గీతా జయంతి వేడుకలు

చోడవరం, నవంబర్ 1, ప్రభాతవార్త:



చోడవరం పట్టణంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వారి అమ్మవారి ఆలయంలో సోమవారం గీతా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పూసర్ల సీత, కలగర్ల అనిత ఆధ్వర్యంలో 108 మంది వాసవి మహిళా మండలి మహిళలు చే గీత జయంతి సందర్భంగా గీతా పారాయణం నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎం శ్రీకాంత్ పారాయణ అనంతరం వారికి ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు అందించారు.

## చోడవరంలో ఎయిడ్స్ దినోత్సవ వేడుకలు



చోడవరం,డిసెంబర్ 1, ప్రభాతవార్త

ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భముగా సోమవారం చోడవరం సి హేచ సి, ఐ సి టి సి ఆధ్వర్యములో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక శాసన సభ్యులు కేఎస్ఎన్ఎస్.రాజు జెండా ఊపి ప్రారంభించారు. ఎయిడ్స్ పైన నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా జరిగిన స్థానిక కళాశాలల విద్యార్థులు, వైద్యులు, సిబ్బంది తో ఆసుపత్రి నుండి కొత్తూరు జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, కొత్తూరు జంక్షన్లో మానవహారం నిర్వహించి, ప్రజలకు, ఎయిడ్స్ వ్యాధి పైన అవగాహన కల్పించారు. స్థానిక హాస్పిటల్ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు , హాస్పిటల్ డైరెక్టర్ పప్పు శ్రీను, డైరెక్టర్ బొబ్బిలి ఈశ్వరరావు, గాలిబోయిన పార్వతి దేముడు, సర్పంచ్ బండి నుకలమ్మ, నాయకులు సకురు కోటేశ్వరరావు, ఎలక మల్లి బాబు, డాక్టర్లు నాగభూషణం,విష్ణు ప్రియ, రవి కుమారు, హిమ బిందు, రేష్మ, లాబ్ టెక్నీషియన్లు మీసాల శంకర రావు,ఆర్ రమేష్ నాయుడు, ఐ సి టి సి కౌన్సిలర్ ఏం శ్రీనివాస్ రావు, సిబ్బంది, విద్యార్థులు, ఆశ వర్కర్ లు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ కార్యక్రమాల్లో "కొప్పిశెట్టి"

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



మండలంలోని నక్కపల్లి పట్నం తో పాటు వివిధ గ్రామాల్లో డిసెంబర్ నెలలో గాను ఎంపీడీవో చైతన్య ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మంగా పంపిణీ చేపట్టిన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ పాల్గొన్నారు. ఆయన చేతులమీదుగా నక్కపల్లి పట్టణంలో పింఛన్లు అందజేశారు. పెద్ద తీనార్ల గ్రామంలో ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొబ్బరి చెట్టు వెంకటేష్ మాట్లాడుతూ ఇల్లు నిర్మించుకోవడానికి స్థలముండి లేక పునాది స్థాయిలో ఉన్నవాటిని సర్వే ద్వారా గుర్తించడం జరుగుతుందని చెప్పారు. ఎల్ఎల్ నిర్మాణం జరిగిన ఇల్లును కూడా సర్వే చేయాలని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో అధికారులకు ఆదేశించడం జరిగిందని చెప్పారు. నవంబర్ 30 తేదీతో సర్వే ముగిసిందని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి రాష్ట్ర హెూంమంత్రి అనిత తీసుకెళ్లడం వలన డిసెంబర్ 14వ తేదీ వరకు సమయం ఇచ్చారని వెంకటేష్ చెప్పారు. అర్హత కలిగిన వారందరూ గ్రామాల్లో ఉండే ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు అధికారులకు సహకరించి సర్వే పూర్తి చేయాలని వెంకటేష్ కోరారు. ఈ పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కే .చలపతిరావు తో పాటు కార్యదర్శులు పి వి పి రాజశేఖర్ ,సత్యం, నర్సింగరావు, టిడిపి నాయకులు, అడ్దూరి లోవరాజు, కొప్పిశెట్టి వీరబాబు, చైర్మన్ శ్రీను, పచ్చిపులుసు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

గొలుగొండ డిసెంబర్ 1,ప్రభాత వార్త

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య అధికారి డాక్టర్ శ్యాంకూమార్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్వి, మలేరియా సూపర్వైజర్ మరియు వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## విజయవంతంగా కొనసాగుతున్న అయ్యప్ప స్వామి దీక్ష పయనం..

### సంతోషం వ్యక్తం చేస్తున్న స్వాములు!



నక్కపల్లి ,ప్రభాతవార్త)

నియోజకవర్గం కోటవురట్ల పట్టణానికి చెందిన గురు స్వామి దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష ముగింపు అనంతరం 12 రోజులపాటు దీక్ష పరులు వివిధ పుణ్యక్షేత్రాలు దర్శించుకుని శబరిమలకు చేరుకునే యాత్ర విజయవంతంగా కొనసాగుతుంది. ప్రత్యేక బస్సులు వీరి యాత్ర పుణ్యక్షేత్రాలను దర్శించుకుని కేరళలోని చోటానిక్కర్ అమ్మా భగవతి, అమ్మవారి కోవిల, పూర్వ కాలం నుండి ఉన్న కోనేరు, అమ్మవారి పూర్వ కాలం మూల విరాట్ అమ్మవారి దర్శనం, శతబ్ది కాలం నాటి రావి చెట్టు ప్రదక్షణతో పాటు శ్రీ అయ్యప్ప స్వామి వారి టెంపుల్, కేరళశబరిమల లో శ్రీ స్వామి అయ్యప్ప వారి దర్శనం చాలా ఆనందం గా కొనసాగుతుందని గురుస్వామి సీతారామరాజు" ప్రభాతవార్త"కు తెలిపారు. అన్నదాన మండపం నందు పవిత్రమైన ఇరుముడి ఇప్పడం అందజేసి ఇది పూర్వ జన్మ సుకృతం గా భావించడంతోపాటు 27 సంవత్సరాలుగా కన్య స్వాములను తీసుకెళ్లే సందర్భంలో ఈ సంవత్సరం మరింత ఆనందాన్ని కలిగించిందని ఆయన తెలిపారు.

## పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



చోడవరం, నవంబర్ 1, ప్రభాతవార్త

చోడవరం పంచాయతీలో గల ఐదు సచివాలయాల పరిధిలో కోటవీధి, గండికోలనీ,శివాలయం వీధి, ద్వారకా నగర్ తదితర ప్రాంతాలలో శనివారం స్థానిక ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు చేతులమీదగా పెన్షన్స్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో కూటమి ప్రభుత్వం ఎన్ని బడిదుడుకులు ఎదురైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వాటిని లబ్ధిదారులు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. అలాగే కొత్తగా వచ్చిన స్పౌస్ పెన్షన్లు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లోఎండిఓ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు గూనూరు మల్లునాయుడు , గూనూరు పెదబాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్న, టిడిపి యువసేన సకురు కోటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది క్రాంతి, వార్డ్ మెంబర్ టి శ్రీనివాస్, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, బాలిబోఈన దేవుడు, విస్సు, పార్ధు, మోల్లు రాజు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నిర్మూలన అవగాహన ర్యాలీ!



(నక్కపల్లి, ప్రభాతవార్త)

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నక్కపల్లి సిహెచ్ సి ఆధ్వర్యంలో సోమవారం ఎయిడ్స్ నిర్మూలన అవ గాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీని టిడిపి పాయ కరావుపేట నియోజకవర్గం కన్వీనర్ వెంకటేష్ ప్రారంభిం చారు. ఈ ర్యాలీలో పలువురు వైద్యులతో పాటు ఆస్పత్రికి చెందిన వైద్య సిబ్బంది ఇమామ్ తో పాటు పలువురున్నారు.

## పాసింజర్ల కోసం రోడ్డుకు అడ్డంగా ఆటోలను నిలిపితే చర్యలు తప్పదు..పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న



పాయకరావుపేట డిసెంబర్ 1, ప్రభాతవార్త :

పాసింజర్ల కోసం రోడ్డుకు అడ్డంగా ఆటోలను నిలిపితే చర్యలు తప్పవని స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అప్పన్న హెచ్చరించారు. పట్టణంలో విపరీతంగా పెరిగిపోతున్న ట్రాఫిక్ రద్దీ నివారణ చర్యల్లో భాగంగా ట్రాఫిక్ నియమ నిబంధనలపై సోమవారం ఆయన పట్టణంలో గల ఆటో స్టాండ్ వద్ద డ్రైవర్లకు డ్రైవింగ్కు సంబంధించి విధివిధానాలు, సూచనలు సలహాలను అందజేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ హౌస్ అధికారి అప్పన్న మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరూ విధి నిర్వహణ (డ్రైవింగ్) సమయంలో విధిగా యూనిఫాం షర్ట్ వేసుకోవాలని సూచించారు. ఆఫ్ నిక్కర్లు,షాట్లుతో ఎట్టి పరిస్థితులలోనూ ఆటో డ్రైవ్ చేయరాదన్నారు. మైనర్లకు ఆటో ఇవ్వవద్దని,ఫ్రంట్ సీటుపై రెండు వైపులా ప్రయాణికులను ఎక్కించురాదని ఆదేశించారు.ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద బస్సులకు అడ్డంగా ఆటోలు నిలిపినట్లైతే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వై జంక్షన్ వద్ద గల హైవే సిగ్నల్ పాయింట్ వద్ద ఎట్టి పరిస్థితులలోనూ నిబంధనలకు విరుద్ధంగా ఆటోను తప్పించరాదని, పాఠశాల పిల్లలను తీసుకొచ్చేప్పుడు వారి పట్ల మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు.పాసింజర్ల కోసం రోడ్డుపై అడ్డంగా ఆటోలను నిలిపుతూ ట్రాఫిక్కు అంతరాయం కలిగించరాదని విజ్ఞప్తి చేశారు. మెయిన్ రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకూడదని, నిబంధనలకు విరుద్ధంగా ఆటోలో నడిపితే అటువంటి వారిపై చర్యలు తప్పవని పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న హెచ్చరించారు. స్థానిక పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## పేదల పక్షం టీడీపి ప్రభుత్వం

మోతుగూడెం, డిసెంబరు 1, ప్రభాతవార్త

ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ పేదల పక్షాన నిలిచే ప్ర భుత్వం అని టీడీపీ మోతుగూడెం అధ్యక్షులు ఎంపీటీసీ వేగి నాగేశ్వం రావు అన్నారు. సోమవారం చింతూరు మండలం మోతుగూడెం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో టీడీపి ప్రభుత్వం పేదల పక్షపాతి అని ఇది మంచి ప్రభుత్వం అని ఈ ప్రభుత్వం ఏర్పాటయ్యాకే సంక్షేమ పథకాలతో నిరుపేదలకు లబ్ది చేకూరుతుందన్నారు. పేదల ఆత్మగౌరవం సాధికారత ఆర్థిక భద్రతే టీడీపీ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మడివి ఊలయ్యా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలో పెన్షన్ల పంపిణీకి ఇప్పటివరకు 50,763 కోట్లు ఖర్చు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

**తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు**

ఏటపాక, డిసెంబర్ 1, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఇప్పటివరకు పెన్షన్ల పంపిణీ కోసం 50,763 కోట్లు ఖర్చు చేశామని, దేశ చరిత్రలో ఏ రాష్ట్రం కూడా ఈ తరహాలో సామాజిక పెన్షన్ ఇవ్వడంలేదని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు అన్నారు. సోమవారం పెన్షన్ల పంపిణీలో యూనిట్ ఇంచార్జ్ బాచినేని మల్లేశ్వరరావుతో కలిసి తోటపల్లి గ్రామంలో లబ్ధిదారులకు పెన్షన్ లు అందజేశారు. గ్రామ కమిటీ అధ్యక్షులు దుద్దుకూరి సతీష్, బూత్ కన్వీనర్లు దుద్దుకూరు నగేష్, వల్లభనేని రమేష్, బండారు సత్యం పాల్గొన్నారు.

## ఎయిడ్స్ మహమ్మారిపై అవగాహన అవసరం

హుకుంపేట, డిసెంబరు 1,ప్రభాతవార్త



ఎయిడ్స్ మహమ్మారిని పారద్రోలాలంటే ప్రజలలో అవగాహన మరింత అవసరమని ఉప్ప వైద్య అధికారి రేఖ పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ1988వ సంవత్సరం డిసెంబర్ 1నుండి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమం కార్యక్రమం నిర్వహిస్తున్నామని హెచ్ఐవి మరియు ఎయిడ్స్, సంక్రామణ వ్యాప్తి వల్ల ఏర్పడే వ్యాధి కాదని ఈ ఎయిడ్స్ మహమ్మారిని పారద్రోలాలంటే ప్రజలను అవగాహన ఎంతో అవసరం అన్నారు. వైద్య సిబ్బంది మహేష్, సావిత్రి, కళాశాల సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన కూటమి నాయకులు

హుకుంపేట, డిసెంబరు 1, ప్రభాతవార్త



హుకుంపేట మండలం సంతారిపంచాయతీ, పాతకోట పంచాయితీలో ఉన్న పింఛన్దారులకు సచివాలయ సిబ్బందితో పాటు కూటమి నాయకులు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశం పార్టీ మండల అధ్యక్షులు శతక బుజ్జిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు గూర్చి ప్రజలకు వివరించారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి అభ్యర్థులను గెలిపించుకుంటే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేస్తుందని తెలిపారు.క్లస్టర్ ఇన్చార్జి కూడా నూకరాజు పార్టీ సుమన్ ఏఎంసీ డైరెక్టర్ చిట్టిబాబు బాకూరు సర్పంచ్ వెంకటరమణ రాజు సంతరి బూతు ఇన్చార్జి టీ నూకరాజు, పిసా నియోజకవర్గ అధ్యక్షులు జన్ని వెంకటరమణ, చొప్పలి శంకర్రావు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలి..

రంపచోడవరం, డిసెంబర్ 1, ప్రభాతవార్త



ఏజెన్సీలోని ప్రతి అంగన్వాడి కేంద్రంలో బాల బాలికలకు ఆటపాటలతో చదువుపై ఆసక్తి కనబరిచే విధంగా చదువు చెప్పాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రంపచోడవరం గ్రామంలోని ఎస్ టి కాలనీ అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి కేంద్రంలో బాల బాలికలకు ఆటపాటలతో ఏ బి సి డి లు అక్షరాల ద్వారా చదువుపై దృష్టి పెట్టే విధంగా అంగన్వాడి టీచర్లు చదువు చెప్పాలని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ వారి వెంట తహసిల్దార్ పి. బాలాజీ,సర్పంచ్ యం. బోజ్జయ్య,డి ఎల్ డి ఓ కే కోటేశ్వరరావు, సిడిపిఓ కే.ఉమా, ఎంపీడీవో ప్రసాద్,డిప్యూటీ ఎంపీడీవో వై.రాజు, ఏవో.జయంతి, పంచాయతీ కార్యదర్శి కామరాజు, ఫణి, హెచ్ఎం శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## పింఛనే పేదలకు అండ..

**పెన్షన్ దారుల పెద్దకొడుకు చంద్రబాబే.. సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమంలో టీడీపీ డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్, పాంగి పాండురంగస్వామి**

ముంచంగిపుట్టు,డిసెంబర్ 1,ప్రభాతవార్త



పింఛనే పేదలకు అండ అని, పింఛనుదారుల పెద్దకొడుకు చంద్రబాబు అని పాడేరు టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు.అల్లూరి జిల్లా ముంచింగిపుట్టు మండలం దారేల పంచాయతీ దారేల మాలిపుట్ గ్రామాలలో సోమవారం సర్పంచ్ పాండురంగస్వామి పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పెన్షన్ విధానాన్ని టిడిపి ప్రభుత్వ హయాంలోని మొదలైందని వృద్ధులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు పెన్షన్ ఇచ్చి నాటి నుండి నేటి వరకు పేదలకు ఆదుకున్నది చంద్రబాబు నాయుడు అని పింఛనుదారులకు చంద్రబాబునాయుడే పెద్ద కొడుకు అని లబ్ధిదారులకు ఒకటవ తేదీనే పెన్షన్ ఇవ్వడం అది కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి పంచాయితీ టిడిపి అధ్యక్షులు కవిత్య గోపాలం సునదోర్ లక్ష్మణ్ సచివాలయ సిబ్బంది వరలక్ష్మి పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి : కలెక్టర్ దినేష్ కుమార్

రంపచోడవరం, డిసెంబర్ 1, ప్రభాతవార్త



ఏజెన్సీలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఒకటికి రెండుసార్లు ఉపాధ్యాయులు విద్యను బోధించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం రంపచోడవరం గ్రామంలోని ఎస్టీ కాలనీ ఎంపీపీ పాఠశాలను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొఖ్వాల్ పరిశీలించారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నది ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది అడిగితెలుసుకొని వివిధ రకాలైన విషయాలను ఆయన పరిశీలించారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పక్కాగా అమలు చేయాలని ఆయన అన్నారు. డిఎల్డి ఓ కోటేశ్వరరావు, తహసిల్దార్ పి.బాలాజీ సర్పంచ్ ఎం.బొజ్జయ్య, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో వై.రాజు, ఏవో జయంతి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, సిడిపిఓ కే ఉమ, ప్రధానోపాధ్యాయులు పి. మంజుల, పాల్గొన్నారు.

## సామాజిక పెన్షన్లతో పేదలకు ఆర్థిక భరోసా..

**ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య)**

ముంచంగిపుట్టు, డిసెంబర్ 1, ప్రభాతవార్త



పేదలకు సామాజిక పెన్షన్లు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని టిడిపి మండల పార్టీ అధ్యక్షురాలు కిలో సన్యాసమ్మ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంతో పాటు, కించాయి పుట్టు, సుజన కోట పంచాయితీలో ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి ఆమె పాల్గొని ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు దశాబ్దాల క్రితమే పేదలకు ఆర్థికంగా ఆదుకోవాలని లక్ష్యంతో పింఛను పథకం 200 రూపాయలతో ప్రారంభించారని, ఆ తర్వాత పింఛన్లను 200 నుంచి 2000 కు, 3000 రూపాయల నుండి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్లీ వృద్ధులకు 4000 రూపాయలు, వికలాంగులకు 6000 పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేనని ఆమె పేర్కొన్నారు.పింఛన్ ద్వారా వృద్ధులు వికలాంగులకు ఆర్థికంగా వారి జీవనశైలి మెరుగుపడుతుందన్నారు ప్రతి ఒక్క పేదవాడు ఆనందంగా ఉండటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కూనవరం, కూటూరు పిహెచ్సి ఆధ్వర్యంలో ర్యాలీలు

కూనవరం, డిసెంబర్ 1, ప్రభాతవార్త



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండలం లోని ఆరోగ్య కేంద్రాలైన కూనవరం, కూటూరులలో సోమవారం అవగాహన ర్యాలీలను నిర్వహించారు. కూన వరంలో నిర్వహించిన ర్యాలీలో డాక్టర్ రాజీవ్ పాల్గొ న్నారు. ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదన్నారు. దీనిని నివారించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా సురక్షితం కాని లైంగిక సంబంధాల వలన వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు. తల్లికి హెచ్ఐవి వచ్చినప్పుడు బిడ్డకు రాకుండా చూడటానికి మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ర్యాలీలో డాక్టర్ శ్రీనివాసమూర్తి పాల్గొని ప్రసంగించారు. సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా ఫించన్లు సద్వినియోగం చేసుకోవాలి : జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు

పాడేరు,డిసెంబర్1, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో భాగంగా పాడేరు మండలం కిండంగి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేసారు.కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతికోసం కృషి చేస్తుందని వీటిని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బొర్రా నాగరాజు పిలుపు నిచ్చారు. పంచాయితీ సెక్రటరీ అమృత గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్బంగా అవగాహన కార్యక్రమం

పాడేరు,డిసెంబర్1,ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధి పాడేరు ఐటిడిఎ కాఫీ హౌస్‌లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్బంగా అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా లెప్రోసి ఎయిడ్స్, టీ.బీ అధికారి డా.ఎం.కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా లెప్రోసి ఎయిడ్స్, టీ.బీ అధికారి డా.ఎం.కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్ఐవి/ఎయిడ్స్ బాధితులు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. హెచ్.ఐ.వి (హ్యూమన్ ఇమ్యునో డెఫిషియెన్సీ వైరస్) అనేది మానవ రోగనిరోధక శక్తిని దెబ్బతీసే ఒక వైరస్. ఈ వైరస్ సోకిన తర్వాత, రోగ నిరోధక వ్యవస్థ బాగా బలహీనపడి, శరీరంలో అనేక రకాల ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులు పెరగడానికి దారితీస్తుందని తెలియజేసారు. ఈ పరిస్థితే ఎయిడ్స్-అక్వైర్డ్ ఇమ్యునో డెఫిషియెన్సీ సిండ్రోమ్)గా పిలవబడుతుంది. హెచ్.ఐ.వి సోకిన తర్వాత లక్షణాలు వెంటనే కనిపించకపోవచ్చు. సాధారణంగా ఈ వ్యాధి మూడు దశలలో పురోగమిస్తుందని తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ దశలో హెచ్.ఐ.వి సోకిన 2-4 వారాలలో ఈ దశ ప్రారంభమవుతుందని తీవ్రమైన జ్వరం, గొంతు నొప్పి, తలనొప్పి, శరీరంపై దద్దుర్లు గ్రంథులు ఉబ్బడం (ముఖ్యంగా మెడ, చంకలు, గజ్జలలో), కండరాలు, కీళ్ల నొప్పులు, అతిసారం, వికారం ఉంటాయని అన్నారు. హెచ్ఐవి బాధిత చిన్నారులతో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి, కలిసి భోజనంలో పాల్గొన్నారు. జిల్లా లెప్రోసి ఎయిడ్స్, టీబీ అధికారి నిర్వహించిన కమ్యూనిటీ లంచ్ కార్యక్రమానికి ఎబిసిడీ, స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి బారిన పడిన రోగులకు దుప్పట్లు టవలు అందించారు. జిల్లా గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.హేమలత మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వారు భయపడాల్సిన అవసరం లేదని, వైద్యుల సూచనల ప్రకారం మందులు క్రమం తప్పకుండా తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు. జిల్లా లెప్రోసి ఎయిడ్స్, టీబీ అధికారి డా.కిరణ్ కుమార్ హెచ్ఐవి సంబంధిత పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, ఏవైనా సమస్యలు ఎదురైనా వెంటనే అధికారులను సంప్రదించాలని సూచించారు.

## ఎయిడ్స్ అంటు వ్యాధి కాదు.. అంటించుకొనే వ్యాధి : డా.పావని

రాజవొమ్మంగి, డిసెంబరు 1, ప్రభాతవార్త



ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని అంటించుకొనే వ్యాధి అని జడ్డంగి పి.హెచ్.సి డా.పావని అన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జడ్డంగి గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. మూడు రోడ్ల జంక్షన్ వద్ద మానవహారాన్ని నిర్వహించారు. చేయి చేయి కలుపుదాం.. ఎయిడ్స్ వ్యాధిని అరికడదాం, ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించలేము.. నివారణ ఒక్కటే మార్గం, ఎయిడ్స్‌పై అవగాహన కల్పిద్దాం.. ప్రాణాలను కాపాడుదాం అంటూ నినాదాలు చేశారు. డా.పావని, ఆయుర్వేద వైద్యాధికారిణి డా. ప్రమీల, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, మాజీ సొసైటీ చైర్మన్ గణజాల తాతారావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, యం.పి.హెచ్.ఇ.ఓ గొడుగు నాగవాసు, హెచ్.విలు నీలాద్రి లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ కంచెం శ్యామ్యూల్, సింగిరెడ్డి పద్ధరాజు, లక్ష్మీ, నూకరత్నం, రమ్య, కుమారి, ఆశ వర్కర్స్, వైద్యసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. రాజవొమ్మంగిలో డా. సుష్మ ఆధ్వరంలో వైద్యసిబ్బంది ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. సి.హెచ్.ఓ.పద్మావతి, హెచ్. వి.లక్ష్మమ్మ రమాబాయి సూపర్ వైజర్ సుధాకర్, హెల్త్ అసిస్టెంట్స్ అధికారి సత్యనారాయణ, షేక్ అబ్దుల్ గఫూర్, గుడాల శీనివాస్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## చెట్టు నుండి జారిపడి గిరిజన యువకుడుకి తీవ్రగాయాలు

రాజవొమ్మంగి, నవంబరు 01, ప్రభాతవార్త



లోదొడ్డి పంచాయితీ పాత పూదేడు గ్రామానికి చెందిన వంతల చిన్నబ్బాయి (26)సం. అనే గిరిజన యువకుడు సోమవారం మధ్యా హ్నం చెట్టునుండి జారి పడి తీవ్ర గాయాలు అయ్యాయి. మేకల మేత కోసం చెట్టు ఎక్కి నరికే సందర్భంలో ఆకస్మాత్తుగా పడిపోవడం జరిగిం దని సర్పంచ్ లోతా రామారావు తెలిపారు. గాయాలు అయిన చిన్నబ్బా యిని జడ్డంగి పి.హెచ్.సికి తరలించారు. వైద్యాధికారిణి డా.పావని, స్టాఫ్ నర్స్ నాగలక్ష్మి ప్రాథమిక చికిత్స చేశారు. అత్యవసర వైద్య సేవలకు రాజమండ్రి రిఫర్ చేశారు. ఐ.టి.డి.ఏ అంబులెన్సులో రాజమండ్రి తరలించారు.

## ప్రాథమిక విద్యార్థుల సామర్థ్యంపై ఆన్‌లైన్ పరీక్షలు

రాజవొమ్మంగి, డిసెంబరు 01, ప్రభాతవార్త



జడ్డంగి ప్రాథమిక పాఠశాల, గిరిజన సంక్షేమ బాలికొన్నత పాఠశాలల్లో ఒకటో తరగతి నుండి ఐదో తరగతి వరకూ విద్యార్థులు విద్యా ప్రమాణాల సామర్థ్యంపై సోమవారం ఆన్‌లైన్ పరీక్షలను నిర్వహించడం జరిగిందని సిఆర్పీ విష్ణువర్ధన్ తెలిపారు. తెలుగు, ఇంగ్లిష్, లెక్కలులో అక్షరాలను గుర్తించడం, సరళ, ద్విత్వ, సంయుక్త, అంకెలు, కూడికలు, తీసివేత, ఇలా అన్ని అంశాలపై ఆన్‌లైన్ పరీక్షలు జరిగాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శైలజ, సిఆర్పీ విష్ణువర్ధన్, డైట్ స్టూడెంట్ వై. మౌనిక తేజస్విని, ఉపాధ్యాయులు కె. సతీష్, ఎన్. ఆర్. చైతన్య,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టిఏ అల్లూరి జిల్లా నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా సింహాచలం, ఏం పాలు

అరకులోయ, డిసెంబర్ 1, ప్రభాతవార్త





నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అల్లూరి జిల్లా నూతన అధ్యక్షులుగా బోయపల్లి సింహాచలం, ప్రధాన కార్యదర్శిగా మాండ్యకేది పౌలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నూతన కమిటీకి ఎన్నికల అధికారిగా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు తుంపాల వెంకటరమణ వ్యవహరించారు. నూతన కమిటీలో అధ్యక్ష కార్యదర్శులతో పాటు గౌరవ అధ్యక్షులుగా మాదల బుజ్జి బాబును ఎన్నుకోగా, అసోసియేట్ అధ్యక్షులుగా ఆళ్ల నాయుడు, మూసియా సత్తిబాబు, సంతారి నీలకంఠం రాజులను అలాగే ఉపాధ్యక్షులుగా బంటు అప్పలస్వామి, వలస నాయిని కొండలరావు, సీదారి గిరి, నందొలి నాగమణిని, అదనపు ప్రధాన కార్యదర్శులుగా ప్రధాని అర్జున్, అర్జీ జార్జేశ్వరరావు, శెట్టి పరమేశ్వరరావు, పెటేలి శ్రావణిలను, కార్యదర్శులుగా కె.సుబ్బారావు, కూడా ఈశ్వరరావు, సీసా నీలంబరం, ఎస్.ఆమనిలను ఎన్నుకున్నారు. అదేవిధంగా కమిటీ సంయుక్త కార్యదర్శులుగా జన్మి బుల్లీ,గొల్లూరి తులసి దాస్, లకే గంగన్న దొర లను కోశాధికారిగా పెండిలి రాంబాబు ఎంపికయ్యారు. కాగా నూతనంగా ఎంపికైన ఎన్టిఏ జిల్లా నాయకులను సోమవారం తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర అభినందించారు. విద్యా ప్రగతికి విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి నూతన కమిటీ కృషి చేయాలని ఈ సందర్భంగా చైర్మన్ దొన్ను దొర అన్నారు. నూతన అధ్యక్షులు సింహాచలం మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర నాయకత్వం దృష్టికి, జిల్లా అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, అదేవిధంగా సంఘం బలోపేతానికి ముందుకు సాగుతానని స్పష్టం చేశారు.

## గిరి కైలాస క్షేత్రంలో గీతా జయంతి

పాడేరు,డిసెంబర్1 ప్రభాతవార్త:



గీతా జయంతి పురస్కరించుకొని గిరి కైలాస క్షేత్రంలో భగవద్గీత పఠనం పోటీలను నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులు ముందుగా గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి భగవద్గీతలో ఉన్న ప్రశాంత జీవన రహస్యమే గీతాసారము. యుద్ధభూమిలో శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి మధ్య జరిగిన సంభాసనే భగవద్గీత అయితే నేటి సమాజానికి భగవద్గీత ఒక జీవన మార్గం ఎలా అవుతుంది. అనే ఆధ్యాత్మిక రహస్యాలను వివరించారు. ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, ప్రధాన అర్చకులు ఉప్పల సీతారామశాస్త్రి, సిద్ధ నాతి కొండలరావు, మహిళా ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులు కొట్టగుల్లి రమాదేవి, కిముడు కాత్యాయని, కుమారి, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, మోదమాప ప్రిన్సిపల్ నాగమణి, జయలక్ష్మి, మూర్తి, రమేష్ కుమార్, పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఉపాధిహామీ వేతనదారులకు వంద రోజులు పని కల్పించాలి: ఏ.పి.ఓ శ్రీనివాస్

రాజవొమ్మంగి, డిసెంబరు 01, ప్రభాతవార్త



ఉపాధిహామీ వేతనదారులకు వంద రోజులు పనిని కల్పించాలని రాజవొమ్మంగి ఉపాధి హామీ ఏ.పి.ఓ శ్రీనివాస్ క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. సోమవారం ఉపాధిహామీ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్స్, టి.ఏలతో వారాంతపు ప్రగతిపై సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఏ.పి.ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ వేతనదారుల సంఖ్యను పెంచాలన్నారు. జాబ్ కార్డులకు ఇ.కె.వై.సి లింకు పూర్తి కావాలన్నారు. భువన యాప్ లో పని ప్రదేశ ఫోటోలు ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేయాలని అన్నారు. ఉద్యాన పంటల సాగు బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఏ.పి.ఓ శ్రీనివాస్, జె. ఇ శ్రీనివాస్ రెడ్డి, టి.ఏలు అర్జున్ రెడ్డి, పార్వతి, తులసి తేజస్వని, రాజబాబు, లోవకుమారి, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.



## హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ..

పాడేరు,డిసెంబర్1,ప్రభాతవార్త:

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు ఎన్.ఎస్.ఎస్. యూనిట్లు కలిసి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం 2025 సందర్భంగా కళాశాల నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద హ్యూమన్ చెయిన్ ఏర్పాటు చేసి, హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహనపై ప్రజల్లో సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమం ఈ సంవత్సర థీమ్ ఆధారంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.వి. చిట్టబ్బాయి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ పెయింటింగ్, పోస్టర్ ప్రెజెంటేషన్, రంగోలి, డిబేట్ పోటీల్లో మొదటి, రెండో, మూడవ బహుమతులు సాధించిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమ అధికారి డా. వి. రమేష్ బాబు మాట్లాడుతు ఎన్ ఎస్ ఎస్ అంటే సేవ మరియు సామాజిక బాధ్యత. ఈరోజు నిర్వహించిన ర్యాలీ, హ్యూమన్ చెయిన్ ద్వారా మన విద్యార్థులు హెచ్ ఐ వి ఎయిడ్స్ అవగాహన ప్రచారంలో తమ నిబద్ధతను చూపించారని కొనియాడారు. మరో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి డా.పి. జనకి రావు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నివారణలో అవగాహన, ముందస్తు జాగ్రత్తలు కీలకమన్నారు. మరో ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమ అధికారి జి. గౌరి శంకర్ మాట్లాడుతూ హెచ్ ఐ వి ఎయిడ్స్ వ్యాప్తిని నిరోధించటానికి విద్యార్థులంతా కృషి చెయ్యాలని చెప్పారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డౌనూరు, యు.చీడిపాలెం, మర్రిపాలెంలలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీలు

కొయ్యూరు, డిసెంబర్1, ప్రభాతవార్త



సోమవారం మండలంలోని డౌనూరు, యు. చీడిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ డే సందర్భంగా ర్యాలీలు నిర్వహించి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. యు.చీడిపాలెం, డౌనూరు పీహెచ్సీల వైద్యాధికారులు, సిబ్బంది స్థానికులకు ఎయిడ్స్ మహమ్మారిపై అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. అలాగే మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్రం విభాగం, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.కె.సుధ ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదనీ, అంటించుకొనే వ్యాధి అనీ, కావున విద్యార్థినులంతా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని కోరారు. వైస్ ప్రిన్సిపల్ డా. వి.కే.టీ మహాలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా.బి.కృష్ణ, పి.మంగమ్మ, అధ్యాపకులు బి.కుమారి, శ్రీవిద్య, పుష్ప,డా.శ్రీనివాసరావు, శేఖర్, సౌమిత్రి, రమణమ్మ పాల్గొన్నారు.



## గిరి కైలాస క్షేత్రంలో గీతా జయంతి

పాడేరు,డిసెంబర్1, ప్రభాతవార్త

గీతా జయంతి పురస్కరించుకొని గిరి కైలాస క్షేత్రంలో భగవద్గీత పఠనం పోటీలను నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులు. ముందుగా గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి భగవద్గీతలో ఉన్న ప్రశాంత జీవన రహస్యమే గీతాసారము. యుద్ధభూమిలో శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి మధ్య జరిగిన సంభాసనే భగవద్గీత అయితే నేటి సమాజానికి భగవద్గీత ఒక జీవన మార్గం ఎలా అవుతుంది. అనే ఆధ్యాత్మిక రహస్యాలను వివరించారు. ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, ప్రధాన అర్చకులు ఉప్పల సీతారామశాస్త్రి, సిద్ధ నాతి కొండలరావు,మహిళా ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులు కొట్టగుల్లి రమాదేవి,కిముడు కాత్యాయని, కుమారి, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి , మోదమాప ప్రిన్సిపల్ నాగమణి, జయలక్ష్మి, మూర్తి, రమేష్ కుమార్, వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాడేలి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

పాడేరు,డిసెంబర్1, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో భాగంగా కాడేలి పంచాయితీ సెక్రటరి చిన్నితో కలిసి పాడేరు పిఏసిఎస్ చైర్మన్ దప్పోడి వెంకటరమణ (బుజ్జి)బూత్ కన్వీనర్ డి కళ్యాణ్ పింఛను పంపిణీ చేసారు.

## రహదారుల సమస్యలపై పి.ఓకు వినతులు.. జనసేన యువజన అధ్యక్షులు కె.లోకేష్

రాజవొమ్మంగి, డిసెంబరు 01, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయితీలో రహదారుల సమస్యలను పరిష్కరించాలని సోమవారం ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి స్మరణ్‌రాజ్ వినతిపత్రం ఇవ్వడం జరిగిందని మండల జనసేన యువజన అధ్యక్షులు కొచ్చా లోకేష్ తెలిపారు. చికిలింత నుండి పెదగర్రంగి గ్రామం, దుర్గానగర్ నుండి మద్దిబంధల గ్రామం మీదుగా వనకరాయి రోడ్డు వరకూ రహదారి, లోతావారివీధి నుండి వనకరాయి మీదుగా జడ్డంగి గ్రామాలను కలిపే రహదారులు సమస్యలను పరిష్కరించాలని అర్జీని ఇచ్చినట్లు లోకేష్ వివరించారు. రహదారుల పరిస్థితిని పరిశీలించాలని గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఇఇ శ్రీనివాసరావుకు పి.ఓ ఆదేశించారని లోకేష్ తెలిపారు.

## పేద ప్రజల సంక్షేమం కోసమే సూపర్ సిక్స్ పథకాలు : రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

అనంతగిరి, డిసెంబర్ 1 ప్రభాతవార్త



పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వము సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తుందని ఇందులో భాగంగానే ఒకటో తారీఖునే పెన్షన్ పంపిణీ చేస్తుందని రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. మండలంలో గల కొండిబ పంచాయతీ డముకు గ్రామంలో సోమవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర జిసిసి చైర్మన్ , అరకు పార్లమెంట్ అధ్యక్షుడు కిడారీ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము పేద బడుగు బలహీన వర్గాల కొరకు సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో భాగంగానే ఒకటో తేదీనే పెన్షన్ పంపిణీ చేయడంతో అవ్వ తాతలు ముఖంలో వెలుగులు చూస్తున్నామన్నారు. తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర. మాజీ మండల అధ్యక్షుడు బుజ్జిబాబు .మాజీ మండల కార్యదర్శి ఆనంద్ తెలుగుదేశం పార్టీ నాయకులు బిడ్డ లక్ష్మణరావు, దొన్ను నిర్మల, శ్యాము, సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో ఆనందోత్సాహాలతో ప్రజలు

**సంక్షేమంతో కూటమి పాలనను ఆదరిస్తున్న ప్రజలు.. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాటి చలపతిరావు బాచినేని శ్రీకాంత్**

ఎటపాక, డిసెంబర్ 1, ప్రభాతవార్త



మండల పరిధిలో ఎటపాక గ్రామం లో రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి సూచనల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. అరకు పార్లమెంట్ కార్యదర్శి పాటి చలపతిరావు, ఐటిడిపి అధ్యక్షులు బాచినేని శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతినెల ఒకటో తారీఖున మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నెలలో మొదటి తారీఖున ఒక్కొక్క రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటూ తమ కేడర్ను కూడా ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలందరికీ చేరువై పెన్షన్లు పంపిణీ చేస్తున్నారన్నారు. పెన్షన్ ఇస్తున్న మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, అన్నారు.సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ సక్కుబాయి, సర్వేయర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ చేసిన కొట్టగుల్లి సుబ్బారావు

పాడేరు,డిసెంబర్1,ప్రభాతవార్త:



పాడేరు మేజర్ పంచాయతీ పిఎంఆర్సి కాలనీ, గుడివాడ గడ్డి కాలనీ,బక్కలపనుకు గ్రామాల్లో తెలుగుదేశం చేపట్టినటువంటి ప్రతి నెల ఒకటో తారీకు ఎన్టీఆర్ పెన్షన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు చేతుల మీదుగా ప్రారంభించడ మైనది గిరిజనులకు అభివృద్ధి చేసిందంటే తెలుగుదేశం పార్టీ వల్లే అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రమేష్, ఎంపీటీసీ ఉషారాణి , సచివాలయం ఉద్యోగస్తులు పెన్షన్ దారులు అలాగే గ్రామస్తులు పాల్గొన్నారు.



## వేగవంతంగా పింఛన్లు పంపిణీ కార్యక్రమం

రాజవొమ్మంగి, డిసెంబరు 01, ప్రభాతవార్త

మండలంలో సోమవారం పింఛన్లు పంపిణీ వేగవంతంగా జరిగిందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వర రావు తెలిపారు. ఆరుగంటలు వరకూ 6,308 మంది లబ్ధిదారుల్లో 5,808 మందికి పింఛను సొమ్ములను అందించి 92.07శాతం నమోదు జరిగిందన్నారు. అమినాబాద్, వాతంగి, గడుఓకుర్తి పంచాయితీల్లో 99 శాతం పంపిణీ జరిగిందన్నారు.

## లారీ కిందకు దూసుకుపోయిన బైక్.. తీవ్రగాయాల పాలైన యువకుడు

కొయ్యూరు డిసెంబర్ 1ప్రభాతవార్త



ఎదురుగా వస్తున్న లారీ కిందకు బైకు దూసుకుపోవడంతో యువకుడు తీవ్ర గాయాల పాలైన సంఘటన ఇది. రాజవొమ్మంగి మండలం, తాళ్లపాలెం గ్రామానికి చెందిన లోతా రవీంద్ర(29) అనే యువకుడు సోమవారం ఉదయం దుశ్చర్తి లో ఉన్న తన భార్యను స్వగ్రామం తీసుకొచ్చేందుకు పల్సర్ బైక్ పై వెళ్తూ, మండలంలోని కాకరపాడు పెట్రోల్ బంక్ దగ్గరలో కొయ్యూరు నుండి ఎదురుగా వస్తున్న లారీ క్రిందకు దూసుకుపోవడంతో ఒక చేయి, కాలు వద్ద తీవ్ర గాయాలవడంతో చూపరులు రాజేంద్రపాలెం పిహెస్సి కి తీసుకువచ్చి, ప్రథమ చికిత్స చేయించగా, అనంతరం వైద్య సిబ్బంది 108 వాహనంపై నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious Years



## వైభవంగా గీతా జయంతి మహోత్సవం

గరివిడి డిసెంబర్,1 ప్రభాత వార్త

స్థానిక బ్రహ్మ విద్యా కుటీరం లో మోక్షాన్వేషి వాకాడ జయలక్ష్మి సౌజన్యంతో వాకాడ కుటుంబం ఆధ్వర్యంలో గీతా జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. పుణ్యగిరి స్వామి నిత్యతృప్తానంద సరస్వతి ,బ్రహ్మ విద్యా కుటీరం (హైదరాబాద్) స్వామి శాంతానంద సరస్వతి , గుడియా పీఠం స్వామి(వెస్ట్ బెంగాల్) స్వామి వామన మహరాజ్ ,స్వామి ప్రకాశానంద సరస్వతి (రిశీకేశ్) స్వామీ జీలు గీత బోధన చేశారు. భగవద్గీత ప్రతీఒక్కరు చదవాలని వారు కోరారు.గీతా జయంతి మహోత్సవం లో గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీను, ఎంపీపీ ప్రతినిధి మీసాల విశ్వేశ్వర రావు, వాకాడ గోపి, ఉప్పు శ్రీనివాసరావు, దాక్టర్ బొత్స అనూష, పి.కుమార్, బమ్మిడి కార్తీక్ తదితర భక్త జనావళి పెక్కు సంఖ్యలో పాల్గొన్నారు. వాకాడ కుటుంబీకులు ఆధ్వర్యంలో 22 వ సారి గీత జయంతి వేడుకలు స్థానికంగా నిర్వహించడం పట్ల పలువురు ఆ కుటుంబీకులను అభినందించారు. నిర్వాహకులు మధ్యాహ్నం అన్న ప్రసాదాన్ని భక్తులకు అందించారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ అవగాహన ర్యాలీ

కొత్తవలస, డిసెంబర్,1 ప్రభాత వార్త



సుఖ వ్యాధి పై అవగాహన కలిగి వుండలిని వైద్యాధికారి డా .సింహాద్రి నాయుడు అన్నారు. పి. హెచ్. సి.వియ్యంపేట లో సిబ్బంది, జెడ్పీ. హై స్కూల్ విద్యార్థులతో ఎయిడ్స్ పై అవగాహాన ర్యాలీ నిర్వహించినట్ తెలిపారు. 2025 థీమ్ తో ర్యాలీ నిర్వహించారు. హెచ్. ఐ. వి., ఎయిడ్స్ నివారణ, చికిత్స, మరియు అవగాహాపెంచడం, అసమానతలను అంతంచేయడం, హెచ్. ఐ. వి. తో జీవిస్తున్న వారినీ వివక్ష లేకుండా ఆదరించడం,2030 నాటికి ఎయిడ్స్ అంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. పి. హెచ్. ఎన్,జగదాంబ, హెచ్. వి. పద్మావతి, హెచ్. ఎస్. ఈశ్వరరావు, యు. డి. సి. సురేష్, ఈశ్వరరావు, ఫార్మసీ ఆఫీసర్ ఆశ జ్యోతి,హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, పి. డి. చంద్రశేఖర్, ఏ. ఎన్. ఎమ్స్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## రైతన్నలకు అండగా కూటమి యంత్రాంగం సిద్ధం.. ఎమ్మెల్యే కళా వెంకటరావు..

చీపురుపల్లి డిసెంబర్1 ప్రభాతవార్త



దిత్వా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. సోమవారం నాడు కళా వెంకట్రావు ఒక ప్రకటన విడుదల చేశారు. దిత్వా తుఫాను నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చేతికి అంది వచ్చిన వరి పంట నాశనం కాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే సూచించారు.ఇప్పటికే కోయడానికి సిద్ధంగా ఉన్న వరిని, తుఫాను ప్రభావం పూర్తిగా తగ్గే వరకు కోయకుండా ఉండటం శ్రేయస్కరం అని అన్నారు.రైతన్నా, అధైర్యపడకు! ఈ గండం నుంచి గట్టెక్కడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులుగా తాను ఎల్లప్పుడూ రైతులకు తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు.. నష్టం జరిగితే, పూర్తి స్థాయిలో అంచనా వేయించి, మీకు తగిన పరిహారం అందేలా చూసే బాధ్యత తనపై ఉందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అంతా కలిసి దిత్వ తుఫాను ధైర్యంగా ఎదుర్కొందామని ఆయన కోరారు.

## పేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా.. ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజు..

చీపురుపల్లి డిసెంబర్1, ప్రభాతవార్త.



నిరుపేదలకు వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం అండగా నిలుస్తుందని చీపురుపల్లి శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు అన్నారు. సోమవారం చీపురుపల్లి పట్టణ పరిధిలోని నాలుగో సచివాలయం పరిధిలో పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను శతశాతం నెరవేరుస్తూ ప్రజా మన్ననలు పొందుతుందన్నారు. రాష్ట్రంలో శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎస్ శంకర్రావు, రౌతు కనకరాజు చిలుకూరు శేఖర్, , శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాలతో కూటమి కళ్ళు తెరిపించాలి.. వైసీపీ నాయకుల ధ్వజం..

చీపురుపల్లి డిసెంబర్ 1 ప్రభాతవర్త..



ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయానికి ప్రజల నుండి సేకరిస్తున్న కోటి సంతకాలతో కలు తెరిపించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. సోమవారం నాడు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తనయురాలు బొత్స అనూష సారాధ్యంలో చీపురుపల్లి పట్టణంలోని ఆదిత్య జూనియర్ కళాశాల, శ్రీనివాస కళాశాలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం,జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు,యువజన విభాగం అధ్యక్షులు బెల్లాన వంశీ,మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుదారాణిశ్రీనివాస్, రాష్ట్ర వైస్సార్సీపీ కార్యదర్శి దన్నాన జనార్దన్, నియోజకవర్గం వాలంటీర్ విభాగ అధ్యక్షులు బెల్లాన త్రినాథరావు, వైస్సార్సీపీ నాయకులు పతివాడ రాజారావు, నియోజకవర్గం మేధావుల విభాగ అధ్యక్షులు యమ్ ఎస్ ఎస్ రాజు మాస్టర్, ఇప్పిలి గోవింద్, పొందూరి వాసు, కోసిరెడ్డి రమణ, గవిడి సురేష్, కర్రోతు రమణ, ఇప్పిలి కృష్ణ, కర్రున అదే, కర్రోతు ప్రసాద్, మజ్జిచుట్టి శ్రీను, ఇప్పిలి తిరుపతి, అఖిల్, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ ప్రభాత్, ఎంపీటీసీలు, వార్డు మెంబర్స్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బీజేపీ కిషన్ మోర్చా అధ్యక్షులుగా రామకోటి..

శృంగవరపుకోట,డిసెంబర్1,ప్రభాతవార్త..



జిల్లా బీజేపీ కిషన్ మోర్చా అధ్యక్షులుగా ఎల్.రామకోటి నియమితులయ్యారు. ఎస్.కోట మండలం శివరామరాజుపేట గ్రామానికి చెందిన లోకల్ రామకోటి బీజేపీ పార్టీలో గత ఎన్నికల ముందు పార్టీలో చేరి నియోజకవర్గంలో పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు తీవ్రంగా కృషి చేశారు.పార్టీని బలోపేతానికి ఆయన ఎనలేని కృషి చేశారు.బీజేపీ పార్టీ ఆయనను గుర్తించి సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్ వర్మ చేతుల మీదగా రామకోటికి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్.కోట బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు సీహెచ్ అర్జీ ప్రసాద్,ఎస్.కోట మండలం బీజేపీ పార్టీ అధ్యక్షుడు మరియా శ్రీను,పలువురు బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

పార్వతీపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త :



ప్రతి నెల ఒకటో తారీఖున ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సామాజిక పింఛన్ల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ నాగ స్వామి ఇంటికి వెళ్లి అమ్మా బాగున్నారా, అయ్యా బాగున్నారా ఇదిగో మీ పింఛన్ అంటూ ఇంటింటికీ వెళ్లి పింఛను పంపిణీ చేశారు. సోమవారం సామాజిక పింఛన్ల కార్యక్రమం సీతానగరం మండలం సూరంపేటలో జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తాను భాగస్వామి అవ్వడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. జిల్లా కలెక్టర్ అవ్వా తాతలకు, వితంతువులకు, దివ్యాంగులు ఇంటింటికీ వెళ్లి స్వయంగా పింఛన్లను పంపిణీ చేసి, వారితో మమేకమై బాగోగులు అడిగి తెలుసుకున్నారు. రీజినల్ పిడి ఎం.సుధారాణి, పలువురు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా

కొత్తవలస, డిసెంబర్1, ప్రభాతవార్త



వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అండగా నిలుస్తుందని కొత్తవలస మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల శ్రీను అన్నారు. సోమవారం కొత్తవలస ,వలు గ్రామ సచివాలయం పరిధిలో పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను శతశాతం నెరవేరుస్తూ ప్రజా మన్ననలు పొందుతుందన్నారు. రాష్ట్రంలో శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, సర్పంచ్ వద్దల స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చలికాలంలో పశువుల సంరక్షణపై దృష్టి సారించాలి :పశు వైద్యాధికారిణి గాయత్రి

వేపాడ, డిసెంబర్ 1, ప్రభాతవార్త:



రైతులు చలికాలంలో పశువుల ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించినప్పుడే పాల దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని మండల పశువైద్యాధికారిణి డాక్టర్ కోరాడ గాయత్రి తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పశువుల పాకలు , షెడ్లు గాలి చొరబడకుండా, వెచ్చగా ఉండేలా చూసుకోవాలన్నారు. చలిగాలులు నేరుగా తగలకుండా గోనె సంచులు , ఇతరత్రా వాటితో కప్పి ఉంచాలి. నేలపై ఎండుగడ్డి లేదా తాటాకులను పరచి పశువులకు వెచ్చదనాన్ని అందించాలని సూచించారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

కొమరాడ,డిసెంబర్ 1, ప్రభాత వార్త



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మరియు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వై నాగేశ్వరరావు ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహనా సదస్సు మరియు ర్యాలీని ఎన్ ఎస్ ఎస్ పి ఓ ఎస్ భాస్కరరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం :రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

దత్తిరాజేరు డిసెంబర్ 1(ప్రభాతవార్త)



ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి చేసి,నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అహర్నిశలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివిధ కంపెనీలు పెట్టేందుకు యువనాయకులతో ఒప్పందాలు చేసుకున్నారని రాష్ట్ర చిన్న సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమలు సెర్ప్ ప్రవాస భారతీయుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పెదమానాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీకి ఆయన సోమవారం ప్రారంభించారు ఇంటింటికి వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందజేశారు గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. డిఆర్డిఏ పిడి శ్రీనివాసపానీ మండల ప్రత్యేక అధికారి డి విమల రాణి ఎంపీడీవో కిషోర్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ క్లస్టర్ ఇంచార్జీలు పెద్దింటి మోహన్ మిత్తి రెడ్డి ఈశ్వరరావు బోడ సింగి సత్యనారాయణ సర్పంచ్ గుడి వాడ సుందరమ్మ మహిళా అధ్యక్షురాలుగొట్టెల మంగమ్మ గంట వెంకటలక్ష్మి రామ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు

## ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు సహకరించాలి :పి హెచ్ సి వైద్యాధికారి వేణు

వేపాడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త



వేపాడ పి హెచ్ సి పరిధిలో ప్రతి ఒక్కరు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు సహకరించాలని వైద్యాధికారి డాక్టర్ వేణు కోరారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం ర్యాలీ తో పాటు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌనాన్ని వీడి హెచ్ఐవి ఎయిడ్స్ పై చర్చించాలని సూచించారు. ఎయిడ్స్ గురించి తెలుసుకొని సమాజాన్ని కాపాడుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అంజలీదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆదుకుంటాయి - చింతల రామకృష్ణ

రామభద్రపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త



నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ఆదుకుంటుందని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు రామభద్రపురం మేజర్ పంచాయతీలో సోమవారం పింఛన్ల పంపిణీ చేశారు ఆయన మాట్లాడుతూ వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పింఛన్లను ప్రభుత్వం అందించి ఆదుకుంటుందని ఆయన అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నారని అన్నారు.

## గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారిగా రవి బాధ్యతలు

దత్తిరాజేరు డిసెంబర్ 1(ప్రభాతవార్త



మండలంలోని గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారిగా బి రవి సోమవారం బాధ్యతలు చేపట్టారు ఆయన పూసపాటిరేగ మండలంలో సీనియర్ సహాయకులుగా పనిచేస్తూ ప్రమోషన్ పై దత్తిరాజేరు మండలానికి ప్రత్యేక అధికారిగా రావడం జరిగిందన్నారు ఆయనకు మండల సిబ్బంది స్వాగతం పలికి ఏ.వో శివాజీ ఆయన్ని శాలువా కప్పి సన్మానించారు ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగస్తులు అందరూ సమయపాలన పాటించి ఉదయం 10 గంటలకు సచివాలయం కు వచ్చి ఫేస్ యాప్ మూమెంట్ బిట్ లో సంతకం చేసి ఫీల్డ్ కి వెళ్ళాలి అన్నారు మళ్లీ సాయంత్రం ఐదు గంటలకు సంతకం పెట్టాలన్నారు అలాగే చేయని యెడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు అన్ని సచివాలయాలు తనిఖీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవి శేఖర్

నెల్లిమర్ల, డిసెంబర్ 1, ప్రభాతవార్త



నెల్లిమర్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామని టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖపట్నం నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవి శేఖర్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనందకుమార్ తో కలిసి ఆయన సోమవారం సందర్శించారు. ప్రిన్సిపాల్ రేఖతోను, అధ్యాపకులతోను మాట్లాడారు. విద్యార్థులకు రవి శేఖర్ ఆనంద్ కుమార్ బహుమతులను పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రేఖ తోపాటు టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు,పార్టీ నాయకుడు అవనాపు సత్య నారాయణ,మండల తెలుగు యువత అధ్యక్షుడు సంధి శ్రీనివాసరావు, టిడిపి ఎస్ సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న,కళాశాల అధ్యాపకులు కర్రోతు శ్రీనివాస్, జైపాల్, అప్పారావు, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన ఏర్పరుచుకోవాలి : మెజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్‌కుమార్

గజపతినగరం, డిసెంబర్ 1(ప్రభాతవార్త)



సమాజంలో ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన ఏర్పరుచుకోవాలని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. విజయ రాజ్ కుమార్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణలో సోమవారం న్యాయ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అంతకుముందు స్థానిక కోర్టు నుండి జాతీయ రహదారి మీదుగా న్యాయ అవగాహన పై ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చట్టాలపై అవగాహన కలిగి ఉండడం వల్ల అన్యాయాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గండి విద్యాసాగర్, తెర్లిపోతుల జగదీష్ సాయి శేఖర్, శీరవాను, బోండపల్లి ఎస్ఐ యు .మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఎన్జీవో కురుపాం యూనిట్ అధ్యక్షులుగా ప్రకాష్‌రావు

అభినందించిన జిల్లా అధ్యక్షులు జివిఆర్ఎస్ కిషోర్ తదితరులు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి ప్రకాష్‌రావు

గరుగుబిల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ మరియు గెజిటెడ్ అధికారుల సంఘం కురుపాం తాలూకా యూనిట్ అధ్యక్షులుగా రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ ఆఫీసర్గా పనిచేస్తున్న ఎన్ ప్రకాష్ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కురుపాం ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ మరియు గెజిటెడ్ అధికారుల సంఘం ఎన్నికల అధికారులుగా జొన్నాడ విక్టర్, అసిస్టెంట్ ఎలక్షన్ అధికారిగా ఎస్ దుర్గా ప్రసాద్ లు వ్యవహరించారు. ఆయితే కురుపాం తాలూకా యూనిట్ ఎన్నికల ప్రక్రియలో భాగముగా సుమారు 520 మంది ఉద్యోగులు సభ్యులుగా ఉన్నారు. సభ్యులందరి ఏకాభిప్రా యంతో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని ఎన్నికల అధికారులు జొన్నాడ విక్టర్, దుర్గాప్రసాద్ లు ప్రకటించారు. ఈమేరకు అధ్యక్షులుగా ఎన్ ప్రకాష్ రావు (మెడికల్ డిపార్ట్మెంట్), కార్యదర్శిగా ఏ వెంకట నాయుడు (పంచాయతీ కార్యదర్శి), కోశాధికారిగా ఏ సాంబశివరావు (జగిరేషన్ శాఖ), అసోసియేట్ ప్రెసిడెంట్ గా గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యుడిసిగా పని చేస్తున్న బి. సంతోష్ గుణకర్రావు (మెడికల్ డిపార్ట్మెంట్), ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్ కళ్యాణి (సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్), వైస్ ప్రెసిడెంట్లు ఏమురలి కృష్ణ (మెడికల్ డిపార్ట్మెంట్), పైడిన్నారాయణ (పంచాయతీరాజ్ శాఖ), వి ఎల్ ప్రకాష్ (పంచాయ తీరాజ్ శాఖ),యు శోభారాణి (హాస్టల్ వెల్ఫేర్), కృష్ణ (ఇంజనీరింగ్ అసిస్టెంట్), జాయింట్ సెక్రటరీగా డి అనిల్ ప్రేమ్ కుమార్ (అగ్రికల్చర్), పి మహేంద్ర (రెవిన్యూ శాఖ), ఏ సావిత్రి (జి ఎస్ డబ్ల్యు ఎస్), టి రూప (సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్) తది తరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నాన్ గెజిటెడ్ మరియు గెజిటెడ్ అధి కారుల సంఘం కురుపాం తాలూకా యూని ట్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎన్ ప్రకాష్ రావును జిల్లా అధ్యక్షులు జి వి ఆర్ ఎస్ కిషోర్ అభినందించారు. అనంతరం నాన్ గెజిటెడ్ మరియు గెజిటెడ్ అధికారుల సంఘం కురుపాం తాలూకా యూనిట్ అధ్యక్షులు ఎన్ ప్రకాష్ రావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికిచేయడు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిపట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తిరుమల దేవి

నెల్లిమర్ల డిసెంబరు 1,ప్రభాతవార్త



ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, అపోహ లు, అపోహలు వ్యవహరించాలని ఇక్కడ సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు డాక్టర్ తిరుమల దేవి అన్నారు. నెల్లిమర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎయిడ్స్ ర్యాలీ సోమవారం జరిగింది. ఈ ర్యాలీని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తిరుమల దేవి లాంఛనంగా ప్రారంభించారు. ఆసుపత్రి నుండి ప్లేకార్డ్ లతో బ్యానరు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు ఎయిడ్స్ ర్యాలీలో నగర పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఏఎన్ఎం లు గాని, ఆశ వర్కర్లు గాని ఆశావర్కర్లు పాల్గొన్నారు. వారికి ఆసుపత్రి సిబ్బంది ఎయిడ్స్ సమాచారాలు అవగాహన తెలియజేసారు.

## జనసేన పార్టీని బలోపేతం చేయాలి : ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

ఉత్సాహంగా జనసేన కార్తీక వన సమారాధన

నెల్లిమర్ల, డిసెంబర్ 1 , ప్రభాతవార్త



జనసేన పార్టీ పటిష్టత కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పిలుపునిచ్చారు. నెల్లిమర్లకు సమీపంలోని అలవి శాఖ నగరవనం పార్కులో నెల్లిమర్ల నియోజక వర్గ జనసేన పార్టీ కార్తీక వన సమారాధన కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, లోకం ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ నాయకులు కార్య కర్తలు ముందుకు వెళ్లాలని అన్నారు. పార్టీ నాయకుడు లోకం ప్రసాద్ తో పాటు పార్టీ నాయకులు దనమల్ల వెంకటరమణ, అవనాపు విక్రమ్,కరుమజ్జి గోవిందరావు, కోట్ల రఘు, రవ్వా నని, అంబల్ల అప్పలనాయుడు, వద్ద గోవిందరావు, ఎం. ఎం. నాయుడు, పతివాడ గోవిందరావు,తుమ్ము వెంకటరమణ, జనా ప్రసాద్, గంటా సతీష్, అప్పికొండ రవికుమార్, బంటుపల్లి వాసుదేవరావు, పాలు శ్రీను, బాలా అప్పలరాజు మాత మురళీమోహన్, అవనాపు మురళీకృష్ణ పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## పేద ప్రజలను ఆదుకోవడమే కూటమి లక్ష్యం..ఎమ్మెల్యే కోళ్ల..

శృంగవరపుకోట,డిసెంబర్1,ప్రభాతవార్త..



పేద ప్రజలను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. సోమవారం మండలంలోని ఎస్.కోట బర్మా కాలనీ అలాగే మండల పరిధిలో ఉన్న కాపుసోం పురం,భవానీ నగర్ గ్రామాల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కోళ్ల పాల్గొని మాట్లాడుతూ అన్ని వర్గాల వారిని సమానంగా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అధికారం రాష్ట్రంలో ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని అమె పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ, పీఏసీఎస్ ఛైర్మన్ జీఎస్ నాయుడు,మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు డి.అచ్చెన్నాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ ఇందుకూరి శ్రీనువాజు,టీడీపీ నాయకులు సూరప్పారావు, సాయిరాం పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై ప్రజలకుఅవగాహన ర్యాలీ

దత్తిరాజేరు డిసెంబర్ 1(ప్రభాతవార్త



మండల పరిధిలోగల కే కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ప్రజలకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం జరిగిందని ప్రాథమిక వైద్యాధికారి రఘు అన్నారు సోమవారం ర్యాలీతోపాటు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ఎయిడ్స్ బాధపడేవారు చికిత్స ద్వారా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట నాయుడు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## గ్రీన్ అంబాసిడర్ల బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలి..

గజపతినగరం, డిసెంబర్ 1 (ప్రభాతవార్త)



గ్రీన్ అంబాసిడర్ల బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్లు సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. లక్ష్మి మాట్లాడుతూ, పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. హెల్త్ అలవెన్స్ క్రింద 4000 రూపాయలు జీవో ని అమలు చేయాలన్నారు. జిల్లాల వారిగా పరిశీలిస్తే మూడు నెలలు, బంగారమ్మపేట లో ఐదు నెలలు, కాలం రాజుపేటలో మూడు నెలలు , రామన్నపేట ఐదు నెలల గ్రీన్ అంబాసిడర్లు జీతాలు చెల్లించాల్సి ఉందన్నారు. నెలల తరబడి జీతాలు చెల్లించకపోతే వారి జీవన ఉపాధి ఎలా? అని ప్రశ్నించారు. అనంతరం ఎంపీడీవో వి. కళ్యాణికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు కే. రాము, కే .అప్పారావు, దినకరు, అప్పలస్వామి, సన్యాసి, ఆదినారాయణ, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేపాడ వాసవి క్లబ్ వితరణ

వేపాడ, డిసెంబర్1, ప్రభాతవార్త



మృతుని కుటుంబానికి వేపాడ వాసవి క్లబ్ ద్వారా సహాయ సహకారాలు అందించడంతో కుటుంబీకులు హర్షం వ్యక్తం చేస్తూ, వారి సేవా గుణానికి కృతజ్ఞతలు తెలియజేశారు.వేపాడ మండలం ఆకుల సీతంపేట గ్రామానికి చెందిన ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన కొంచెం అమ్మాజీ ఇటీవల స్వర్గస్థులైనారు ఈ సందర్భంలో వేపాడ వాసవి క్లబ్ సభ్యులు ముందుకు వచ్చి ఎంతో ఉదారతతో ఆ కుటుంబానికి 7,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన కొత్త గుప్తా ఒక రైస్ బ్యాగ్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు దుడ్డి శ్రీనివాసరావు, కొంచెం శ్రీరామ్మూర్తి, కొత్త గుప్తా, శ్రీనాథ్, నాగరాజు, మాదేటి శ్రీను, వి.సంపత్ కుమార్ పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

మక్కువ డిసెంబర్ 1 (ప్రభాతవార్త):



మక్కువ గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో హెచ్ఐవి ఎయిడ్స్ గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ఎల్ శివాజీ నాయుడు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ గురించి విద్యార్థుల తో మాట్లాడుతూ ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని , ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని అలాగే ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మక్కువ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మంజుల వీణ, వైద్య సిబ్బంది కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ వద్దు బ్రో రాష్ట్రమంత్రి జిల్లాఎస్పీ సైకిల్ యాత్ర

సాలూరు డిసెంబర్1 (ప్రభాతవార్త



నేటి యువత దేశానికి వెన్నుముకని అలాంటి వారు డ్రగ్స్ కు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని రాష్ట్రమంత్రి సంధ్యారాణి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి అభిప్రాయం సైకిల్ యాత్రను చేపట్టి యువతకు ఉత్తేజపరిచారు.సోమవారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో అభ్యుదయం సైకిల్ యాత్ర మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. అలాగే రాజీ అర్బన్ కాంప్లెక్స్ నుండి ప్రారంభమై డీలక్స్ సెంటర్ వరకు కొనసాగింది.అలాగే శివాలయం రోడ్ లో ఉన్న కల్యాణ మండపంలో సభను ఏర్పాటు చేయగా మంత్రి మాట్లాడుతూ అమ్మకి చెప్పి పిల్లవాని చేయండి అంటూ అమ్మమైనా గురించి పలు విషయాలు వివరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పై దృష్టి సారించాలన్నారు స్పష్టం చేశారు. డీఎస్పీ రాంబాబు,సీఐ అప్పలనా యుడు ఇంకా ఎస్సైలు,అలాగే టిడిపి టౌన్ ప్రెసిడెంట్ చిట్టి, చంద్ర,యుగంధర్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ఎన్టీఆర్ భరోసా కింద పింఛన్ల పంపిణీ

పాచిపెంట, డిసెంబర్1 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన అప్పటినుండి ప్రతినెల 1వ తేదీ తెల్లవారి ఏడు గంటల నుండి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా కింద మంజూరైన పింఛన్లను సచివాలయం సిబ్బంది ప్రభుత్వ నిధులు తెలుగుదేశం కార్యకర్తలు పింఛన్లపంపిణీ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. మండలంలో మండల టిడిపి అధ్యక్షులు జి యుగంధర్ చేతుల మీదుగా పాంచాలి గ్రామంలో పింఛన్ల లబ్ధిదారులకు సోమవారం ఉదయం అందజే శారు. సాలూరు ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ మా తుమారు గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాచిపెంటలో ఏఎంసీ డైరెక్టర్ పూసర్ల నర్సింగరావు స్థానిక గొట్ల వీధిలో పింఛన్లు అర్హులైన వృద్ధులు అందజేశారు. కొత్తవలస మిరతి వలస గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు టి కె పోలు నాయుడు నీలి సంఘం అధ్యక్షులు మతల బలరాం చేతుల మీదుగా వృద్ధులకు పింఛన్ల అందజేశారు. మండలంలో వివిధ గ్రామాల్లో తెల్లవారి నుండి సచివాలయాల సిబ్బందితో పింఛన్ పంపిణీ చేశారు.

## గ్రీన్ అంబాసిడర్ కార్మికులను ఆదుకోవాలి

కొమరాడ,డిసెంబర్ 1, ప్రభాతవార్త



మండలంలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్ కార్మికులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం కొమరాడలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు కొల్లి సాంబమూర్తి మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్ కార్మికులు ఉదయం లేవగానే ఆరు గంటల నుండి పనిచేస్తూ కనీస వేతనం లేదు పనిచేసేటప్పుడు కార్మికులకు రక్షణ కల్పించే పరికరాలు లేవన్నారు. వెంటనే కనిపిస్తే ఐడి కార్డు ఇవ్వాలన్నారు. ప్రావిడెంట్ ఫండ్ అమలు చేయాలన్నారు ,గ్రీన్ అంబాసిడర్ ల కార్మికులకు పదివేల రూపాయల వేతనం అమలు చేయాలన్నారు.

## గొల్లాం గ్రామంలో వాగు ఆక్రమణను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

అక్కువరపు, కోట డిసెంబర్ 1 (ప్రభాత వార్త)



మండలంలోని గొల్లాం గ్రామంలో ఆర్ ఓ ఆర్ రోడ్డు ప్రక్కన సర్వే నెంబర్ 99 లో గల ప్రభుత్వ వాగు పోరంబోకు స్థలంను గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తూ ట్రాక్టర్లతో మట్టి డంప్ చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంబంధిత రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా తహసీల్దార్ కె శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులు వచ్చి ఆ డంపు చేసిన మట్టిని తొలగించవలసిందిగా ఆక్రమణదారులకు తెలియజేసి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడ గ్రామస్తులు మాట్లాడుతూ ఆక్రమణ దారులు మళ్లీ మట్టిని తొలగించక పోగా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై ఆర్ ఐ మాట్లాడుతూ ఆక్రమణదారులు మళ్లీ అక్కడ నుండి ప్రయత్నం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంట పొలాలకు నీరందించే వాగును ఆక్రమించి మట్టి వేయడం సరికాదని గ్రామస్తులు తెలిపారు. ఆ వాగును మట్టితో కప్పేందుకు ఆక్రమణ చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకుని వాగును రక్షించాలని వారు కోరారు. రైతులకు వాగు ఎంతో ఉపయోగకరమని ఆక్రమణ జరిగితే పంట పొలాలకు నీరు అందక నష్టపోయే ప్రమాదం ఉందని అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన మాణిక్యపురం విద్యార్థులు



కవిటి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మాణిక్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతికి చెందిన విద్యార్థులు పత్రి వాసుదేవ్, జీతా నాయక్, జయశ్రీ దోలాయ్, అండర్ 17 బేస్ బాల్ క్రీడలో నవంబర్ 27, 29 తేదీలలో ఆళ్లగడ్డ, నంద్యాల జిల్లా వేదికగా జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఇదే టోర్నమెంట్‌లో బాలుర విభాగంలో పాల్గొని ఎలమంచి కార్తీక్, పత్రి వాసుదేవ్, కాళిదాసు సాహూ రజిత పతకాన్ని సాధించారు. మరియు అథ్లెటిక్స్ విభాగంలో సమీరా బిసాయి అండర్ 16 (జిల్లాస్థాయి ఖేలో ఇండియా అస్మిత లీగ్) జావెలిన్ త్రో లో స్వర్ణ పతకం సాధించారని ప్రధానోపాధ్యాయులు మజ్జి వైకుంఠరావు తెలిపారు. ఏర్పాటు చేసిన అభినందన సభలో కవిటి మండల విద్యాశాఖ అధికారి ధనుంజయమజ్జి పాల్గొని క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో గ్రామస్థులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్ మహంతి, మర్రిపాటి తోటారావులను అభినందించారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ద్విచక్ర వాహనాలు అడ్డగోలుగా పెడితే భారీ మూల్యం

రాజాం, డిసెంబర్ 1 ప్రభాతవార్త




రాజాం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ద్విచక్ర వాహనాలు పార్కింగ్ ప్రదేశాలలో తప్ప మరెక్కడైనా అడ్డగోలుగా పెట్టిన వారికి వంద రూపాయలు అపరాధ రుసుం విధిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఆర్టీసీ కాంప్లెక్స్‌లో వాహనాలకు భద్రత కల్పించాలని ఆర్టీసీ అధికారులకు తెలియపర్చగా స్పందించి వాహనాలు పార్కింగ్ చేయుటకు కొంత స్థలాన్ని సమకూర్చారు. వాహనదారులు పార్కింగ్ ప్రదేశంలో పెట్టాలి తప్ప మరెక్కడైనా పెడితే 100 రూపాయలు అపరాధ రుసుం చెల్లించవల్సిందే. కాంప్లెక్స్ ఆవరణలో అడ్డగోలుగా పెట్టిన వాహనాలకు నిర్వాహకులు తాళాలు వేసే పరిస్థితి ఏర్పడింది. ఈ విధంగా వాహనదారులు ఈ విషయాన్ని గుర్తించి తమ వాహనాలను పార్కింగ్ ప్రదేశాలలో తప్ప ఎక్కడ నిలపరాదని అధికారులు తెలిపారు.


## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వాసాల రమేష్‌రెడ్డి



కంచిలి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఐటీడీపి కంచిలి మండలం అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి సోమవారం కొల్లూరు పంచాయతీ కర్తలి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇవ్వడం జరిగింది. అలాగే ప్రజల కళ్ళల్లో ఆనందం కనిపించిందని మరెన్నో పథకాలు ప్రజలకి అందుతున్నాయని, అలాగే పండగ నుండి రేషన్‌తో పాటు గోధుమ పిండి కూడా ప్రభుత్వం ఇస్తుందని ఇలా సంక్షేమమే కాకుండ అభివృద్ధి కూడా జరుగుతుందని, బైరిపురం జంక్షన్ నుండి ఘాటీ వరకు డబల్ లైన్ హైవే నిర్మాణం కోసం రూ.23 కోట్లు మంజూరయ్యాయని, కొల్లూరు పంచాయతీలో కూడా చాలా పనులు అయ్యాయని అలాగే పల్లి గ్రామంకి సంబంధించి సుమారు కోటి రూపాయలు రోడ్డు కోసం మంజూరయ్యావని, పండగ తరవాత ప్రారంభమవుతాయని కూటమి ప్రభుత్వంలో ప్రజలు అందరు సంతోషంగా వున్నారని ఐటీడీపి కంచిలి మండలం అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి చెప్పారు.

## ఈ నెల 5న భామినిలో మెగా పేరెంట్స్ సమావేశానికి సీఎం



సీతంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 5న భామిని మోడల్ పాఠశాలలో నిర్వహించే మెగా పేరెంట్స్ సమావేశానికి హాజరు కానున్నారు. దీనికి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గంలో సీఎం పర్యటన చేయనున్నదంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం దీనికి సంబంధించి జిల్లా స్థాయి అధికారులు సీఎం కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లులో నిమగ్నమయ్యారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతుంది : మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, డిసెంబర్ 1 ప్రభాతవార్త:



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థుల ఉన్నత విద్యకు గండం ఏర్పడిందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చంద్రబాబు సర్కార్ చెలగాటం ఆడుతోందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్రంగా విమర్శించారు. సోమవారం ఓ ప్రకటన ద్వారా ఈ వాఖ్యలు చేశారు. చంద్రబాబు ప్రభుత్వం షెడ్యూల్ ప్రకారం ఫీజు చెల్లింపులను అడ్డుకున్నందువల్ల కాలేజీల ఒత్తిళ్లు తట్టుకోలేక తల్లిదండ్రులు అప్పులు చేసి ఫీజులు కట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆమె అన్నారు. ఫీజులు కట్టలేదనే సాకుతో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు సైతం విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వని దయనీయ పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని, ఎన్నికల సమయంలో కాలేజీల ఖాతాల్లోనే ఆరు నెలలకు ఒకసారి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తామని నమ్మబలికిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొండి చేయి చూపిందని ఎద్దేవా చేశారు. పాక్షికంగా ఫీజుల విడుదలతో విద్యార్థుల చదువులకు పెను ఆటంకాలు ఏర్పడ్డాయని, గత ఏడాదిన్నరకు పైగా చంద్రబాబు సర్కార్ కుయుక్తులు పన్నుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులను అటకెక్కించిందన్నారు. ఇప్పటి వరకు చెల్లించాల్సిన ఎనిమిది క్వార్టర్ల ఫీజుల డబ్బులు రూ.5,600 కోట్లు, హాస్టల్ మెయింటెనెన్స్ కింద విద్యార్థులకు ఇవ్వాల్సిన మరో రూ.2,200 కోట్లు కలిపి మొత్తం రూ.7,800 కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయన్నారు. నిధులను తొక్కిపెట్టి అరకొరగా పాక్షిక చెల్లింపులు చేస్తూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రభుత్వం తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నత విద్యలో పూర్తి ఫీజురీయింబర్స్మెంట్ అమలు చేసి చరిత్ర సృష్టించారని, జగనన్న పాలనలో పిల్లల చదువులకు పూర్తి భరోసా కల్పిస్తూ, క్రమం తప్పకుండా త్రైమాసికం వారీగా తల్లుల ఖాతాల్లోనే నిధులు జమ చేయడం జరిగిందని, కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ పిల్లల చదువులకు ఆటంకం లేకుండా సంపూర్ణ భరోసా కల్పించి ఐదేళ్ల పాటు అండగా నిలిచారని, త్రైమాసికం వారీగా నిధుల విడుదలకు చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు తక్షణమే విడుదల చేయాలని రెడ్డి శాంతి డిమాండ్ చేశారు.

## వెన్నెలవలసలో ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



సరుబుజ్జిలి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మండలంలోని వెన్నెలవలస గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఇంటింటికీ పెన్షన్ పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఆమదాలవలస ఎమ్మెల్యే మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు ఇంటి వద్దకే వెళ్ళి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని, అర్హులందరికీ న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు, విడో మహిళలకి అనేక వర్గాలకు ప్రభుత్వం చేయూతనిస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం అన్ని వేలలు అండగా ఉంటుందని, ఎవరు నిరాశ చెందవద్దని ఎమ్మెల్యే రవికుమార్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మరుసటి రోజు నుండే వృద్ధులుకి రూ.4000, వికలాంగులకు రూ.6000, శాశ్వత వికలాంగులకు రూ.15000 రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, డిసిసిబి చైర్మన్ శివాల సూర్యం, నందివాడ గోవిందరావు, అంబాల రాంబాబు, స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ గ్రామంలో పెన్షన్ అందుకున్న వృద్ధులు, మహిళలు ఎమ్మెల్యే, కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు.

## ఎయిడ్స్ అంటువ్యాధి కాదు... అంటించుకునే వ్యాధి




కోటబొమ్మాళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని, సక్రమమైన జీవనాన్ని సాగిస్తే ఎయిడ్స్ రాదని స్థానిక సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పొన్నాడ గణేష్ అన్నారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాసంఘం అధ్యక్షురాలు రోషిణి ఆదేశాలు మేరకు న్యాయవాదులు సంఘం అధ్యక్షులు లఖినేని శ్రీనివాస్ సోమవారం జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి వద్ద న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా న్యాయ సహాయం అందించబడుతుందని అమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్డు సిబ్బంది, అసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ భూతాన్ని తరిమికొట్టాలి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త




ఎయిడ్స్ భూతాన్ని తరిమి కొట్టాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఐసీటీసీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్లు అనూష, గౌతమి, నీలిమ, శిల్ప, ప్రాజెక్ట్ మేనేజర్ మాధవరావు, కౌన్సిలర్ రాజశేఖర్, భవానీ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి బస్టాండ్‌లో మానవహారం చేపట్టారు. జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ క ఆర్యక్రమంలో సెక్రటరీ జోహార్‌ఖాన్, ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, మేనేజర్ ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం నరేంద్రనాథ్‌పట్నాయక్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, పాపారావు, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ సంతోష్‌కుమార్, గెస్ట్ ప్రతినిధి రవి, వలంటీర్‌లు మదన్, వసంత, విజయ్, సాయిప్రియ, నాగేశ్వరి, జ్యోతి, కోకిల తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లవలసలో తగ్గుముఖం పట్టని డయేరియా

**అదనంగా మరో మూడు కేసులు నమోదు ..టెక్కలి ఆసుపత్రిలో చికిత్సలు..డెప్యూటీ డి ఎం హెచ్ ఓ సందర్శన**



సంతబొమ్మాళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం తాళ్లవలస గ్రామంలో గత రెండు రోజులుగా ప్రబలిన డయేరియా వ్యాధి ఇంకా తగ్గుముఖం పట్టలేదు. సోమవారం అదనంగా మరో మూడు కేసులు నమోదయ్యాయి. ఈ వ్యాధి బారిన పడిన ముగ్గురు బాధితులను టెక్కలి ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. ఈ గ్రామంలో డయేరియా వ్యాధి ప్రబలి ఒక వ్యక్తి చనిపోగా మరి కొంతమంది టెక్కలి, శ్రీకాకుళం ఆస్పత్రిలలో చికిత్సలు పొందుతున్న విషయం తెలిసిందే. తాజాగా మార్పు అఖిల 16ఏళ్ళ బాలికతో పాటు వల్లభ తిరుపతిరావు, గొల్లపల్లి జగన్నాధంలు వ్యాధి బారిన పడగా వీరు టెక్కలి ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. ఇదిలా ఉండగా టెక్కలి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మేరీ కేథరిన్, జిల్లా అంటువ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ సుజాత కలసి సోమవారం గ్రామాన్ని సందర్శించారు. ముందుగా వ్యాధి పరిస్థితిని వైద్య సిబ్బందికి అడిగారు. అనంతరం గ్రామంలో వ్యాధి బారిన పడి ముందు రోజు మృతి చెందిన మార్పు చిన్నారావు కుటుంబ సభ్యులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ వ్యాధి బారిన పడి ప్రస్తుతం చికిత్సలు పొందుతున్న వారు కుటుంబ సభ్యులు నుంచి కూడా వివరాలు సేకరించారు. అనంతరం టెక్కలి ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న రోగులను పరామర్శించి వ్యాధి పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అయితే వ్యాధి ప్రబలడానికి కారణాలను వైద్యులు, అధికారులు ఇంకా గుర్తించలేదు. దండుగోపాలపురం పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ విశ్వనాధ్ గంగాధర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు.

## గంజాయి తరలిస్తున్న ఉత్తరప్రదేశ్ యువకుడు అరెస్ట్



ఇచ్ఛాపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

స్థానిక ఎం.తోటూరు ఎల్‌సి గేట్ వద్ద 2.70 కిలోల గంజాయి తరలిస్తున్న ఉత్తరప్రదేశ్ కాన్పూర్ నగర్ బంద్ గ్రామానికి చెందిన బదాన్‌సింగ్ అనే యువకుడిని రూరల్ ఎస్సై ఆర్.జనార్ధనరావు అరెస్ట్ చేసినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు చెప్పారు. తూముల కుంట చెక్ పోస్టు వద్ద స్టీల్ కంపెనీలో పని చేసే బదాన్‌సింగ్ గంజాయి వ్యాపారం చేసే అనూప్ అనే వ్యక్తితో పరిచయమై ఆర్థిక ఇబ్బందులు గురించి చెప్పగా ఒరిస్సా అబేర్ సబర్ అనే వ్యక్తి గంజాయి ఇస్తే తరలించేందుకు 10వేల రూపాయలకు అంగీకారం కుదర్చగా రైల్వేస్టేషన్ సమీపంలో అరెస్ట్ చేసినట్లు చెప్పారు.

## రైతులు అప్రమత్తంగా ఉండండి



వీరఘట్టం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ద్విత్వ సైక్లోన్ కారణంగా మంగళవారం వర్ష సూచన ఉన్నందున రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు సౌజన్య రైతులకు విన్నవించారు. ఈ సందర్భంగా మండలంలోని యు వెంకంపేట, హుస్సేన్‌పురం తదితర గ్రామాలలో పర్యటించి రైతులను అప్రమత్తం చేశారు. కోతలు కోయకుండా ఉండాలని మరియు కోత కోసిన పంట ఓవుల మీద ఉంచకుండా చిన్న చిన్న కుప్పలుగా పెట్టి బరకాలని కప్పాలని సూచించారు. తడిచిన ఓవులపై ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలని రైతులకు సూచించారు.ఆమె స్వయంగా గ్రూపుల ద్వారా ప్రజా ప్రతినిధుల ద్వారా ఈ తుఫాన్ హెచ్చరికలు రైతులకు చేరవేసే విధంగా సహకారాన్ని అందిస్తున్నారు.

## 'వరల్డ్ ఎయిడ్స్ డే' అవగాహన సదస్సును నిర్వహించిన సీతయ్య ఫౌండేషన్

కంచిలి, డిసెంబర్ 1 ప్రభాతవార్త




ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డబ్ల్యుహెచ్ఓ సూచన మేరకు 'అంతరాయాన్ని అధిగమించడం' అనే థీమ్‌తో సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమం ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన ఎయిడ్స్ డే అవగాహన సదస్సులో పాల్గొన్న మహిళలు, పురుషులకు విలువైన సూచనలు, సలహాలు అందిస్తూ ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించిన మాణిక్యపురం పీహెచ్‌సీ వైద్యులు డా. భాస్కరరావు మహంతి గారికి మరియు వైద్య సిబ్బంది సీహెచ్ఓ పైల పుష్పలత మరియు సహచర వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు నీలవేణి, తులసి, సునీతలకు సీతయ్య ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ కన్సల్టెన్సీ లండ సురేష్, సహచర సభ్యులు సానా గణేష్ సీతయ్య ఫౌండేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## డయేరియా రోగులను పరామర్శించిన తిలక్



టెక్కలి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం తాళ్లవలస గ్రామంలో డయేరియా వ్యాధి ప్రబలి టెక్కలి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడుతూ డయేరియా వ్యాధి ప్రబలడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందజేయాలని తిలక్ కోరారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి జడ్పిటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కురమాన బాలకృష్ణారావు, అధికార ప్రతినిధి సత్తారు సత్యం, చిన్ని జోగారావు యాదవ్, బడ్డ రాజేష్, కర్ణిక జీవన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం విక్రయాలు షురూ

**ధాన్యం రవాణాకు జీపీఎస్ వాహనం తప్పనిసరి.. ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు ప్రత్యేక మార్గదర్శకాలు ..కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



శ్రీకాకుళం, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రతి రైతు సేవా కేంద్రాన్ని (ఆర్ఎస్‌కే) ధాన్యం కొనుగోలు కేంద్రంగా గుర్తించి, ప్రభుత్వం ద్వారా నేరుగా ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ ప్రకటన ప్రకారం రైతులు తాము పండించిన ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి, ముఖ్యంగా తేమ శాతం 17 శాతానికి మించకుండా ఆరబెట్టుకుని, తమకు దగ్గరలోని రైతు సేవా కేంద్రాలలో విక్రయించి పూర్తి మద్దతు ధర పొందవచ్చని సూచించారు. రైతులు తమకు అనువైన తేదీన, సమయాన ధాన్యం అమ్ముకునేందుకు వీలుగా, రైతు సేవా కేంద్రంలోగానీ లేదా వాట్సాప్ ద్వారా గానీ షెడ్యూల్ చేసుకుని కూపన్ పొందవచ్చు. తమ ధాన్యాన్ని ఏ మిల్లుకు పంపించాలో రైతులే సొంతంగా నిర్ణయించుకునే స్వేచ్ఛను ప్రభుత్వం కల్పించింది. రవాణా రైతు ఏర్పాటు చేసుకున్నప్పటికీ, మిల్లు మండలంలో ఎంత దూరమైనా సరే, రవాణా ఖర్చు నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాలోకి ప్రభుత్వం జమ చేస్తుంది. పారదర్శకత కోసం జీపీఎస్ ట్రాకింగ్ తప్పనిసరి ధాన్యం రవాణాలో అవకతవకలు జరగకుండా పూర్తి పారదర్శకత కోసం కొత్త విధానాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ధాన్యం కళ్లం నుండి మిల్లుకు చేరే వరకు ప్రతి వాహనాన్ని జీపీఎస్ పరికరం ద్వారా ప్రభుత్వం ట్రాక్ చేస్తుంది. ప్రతి ఆర్ఎస్‌కే వద్ద జీపీఎస్ పరికరం అమర్చబడిన వాహనాలు అందుబాటులో ఉంచబడతాయి. రైతులు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రం ద్వారా జీపీఎస్ వాహనాలలోనే ధాన్యాన్ని తరలించాలి. జీపీఎస్ లేని వాహనంలో తరలించడం అనుమతించబడదు. ప్రతి మిల్లు వద్ద జిల్లా యంత్రాంగం ఒక కస్టోడియన్ ఆఫీసర్ (సీఎస్‌డీటీ/ఆర్ఐ/వీఆర్వో) ను నియమించింది. మిల్లు వద్ద ధాన్యాన్ని దింపించడం, మిల్లర్లు ధాన్యం ముట్టినట్టు అక్నాలెడ్జ్ చేయించడం, రసీదు తీసుకోవడం ఈ అధికారి బాధ్యత. ఎఫ్.టి.ఓ, మిల్లు అక్నాలెడ్జ్‌మెంట్ రెండూ పూర్తయిన తర్వాతనే రైతు ఖాతాలో డబ్బు జమ అవుతుంది. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్లు ధాన్యం అమ్మకంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పరిష్కరించడం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1967 మరియు జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 9963479141 లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే, ఆర్ఎస్‌కే వద్ద ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి కూడా తమ అభిప్రాయం లేదా సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు.

## లబ్ధిదారులకు అండగా కూటమి ప్రభుత్వం : ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

రణస్థలం, డిసెంబర్ 1 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని ఇప్పటికే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండలంలోని తెప్పలవలస గ్రామంలో సోమవారం ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు పింఛన్ డబ్బులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లబ్ధిదారులకు అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఈశ్వరరావు, కూటమి నాయకులు పిషిణి జగన్నాధం నాయుడు, పిన్నింటి వెంకట భానోజీనాయుడు, మండపాక కనకరావు, నడుపూరి శ్రీను, మాత అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

పాతపట్నం, డిసెంబర్ 1 ప్రభాతవార్త:



మండలంలోని రొంపివలస, రొమదళ గ్రామాల్లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొన్నారు. పింఛన్‌దారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఇంటి వద్దకే చేరుతాయని, ఒకటో తారీఖు సెలవు దినాలు అయితే ముందు రోజే పెన్షన్ పంపిణీ చేసిన ఘనత దేశ చరిత్రలోనే ఒక్క చంద్రబాబు నాయుడికే చెందుతుందని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## అర్జీదారులు సంతృప్తి పొందేలా ప్రజా ఫిర్యాదులు పరిష్కరించాలి..జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి

శ్రీకాకుళం, డిసెంబరు 1 ప్రభాతవార్త:



అర్జీదారులు సంతృప్తి పొందేలా ప్రజా ఫిర్యాదులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వర రెడ్డి అధికారులను సూచించారు. ప్రజా ఫిర్యాదులు స్వీకరణ, పరిష్కారం కార్యక్రమంలో వచ్చే ప్రజా ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తూ త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు న్యాయం చేయాలని, జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి 61 మంది నుంచి ఫిర్యాదులు జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదుదారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియపరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. ఈ క్రమంలో ముందుగా జిల్లా ఎస్పీ స్వయంగా వృద్దులు వికలాంగుల అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. పిర్యాదులు వివరాలు మొత్తం 61 స్వీకరించగా అందులో కుటుంబ సమస్యలు, మోసపూరితమైన, ఆస్తి తగాదాల, సివిల్ ఇతరత్రా అంశాలపై స్వీకరించారు.

## అచ్యుతాపురం వైద్యాధికారికి అవార్డు



జలుమూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ వైద్య సేవలు అందించిన జలుమూరు మండలం అచ్యుతాపురం వైద్యాధికారిణి పూజారి సుజాతకు జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ బెస్ట్ మెడికల్ ఆఫీసర్ ఎంపిక చేశారు. ఆమెకు ప్రశంసాపత్రంను అందజేశారు. అదేవిధంగా ఇంతకుముందు కూడా రెండో కోవిడ్ లో వ్యాక్సినేషన్ వేయడంలో జిల్లాలో ప్రథమ స్థానం సాధించినందుకు అలాగే అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి కే.అనిత, అడిషనల్ డి ఎం హెచ్ ఓ తాడేల శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు. అచ్చుతాపురం పీహెచ్సీ సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు.

## ఆయువు పెంచి...భరోసా ఇచ్చి...ఆత్మీయ పెన్నిధి... సీఎం సహాయనిధి

**-35 మంది లబ్ధిదారులకు రూ.26,86,327 లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి**



కోటబొమ్మాళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

ఆపద సమయాలలో బాధిత వర్గాలలో గొప్ప భరోసా నింపుతూ, వారికి సంబంధించిన ఆరోగ్య సమస్యల పరిష్కారార్థం మానవతా దృక్పథంలో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) ఎంతగానో ఆదుకుంటుందని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారని చెప్పారు. 35 మంది లబ్ధిదారులకు రూ.26,86,327 లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎంఆర్ఎఫ్ ఫండ్ ఎందరో నిరుపేదల జీవితాలలో కొత్త వెలుగులు నింపిందని, ముఖ్యంగా ప్రాణాపాయ సమయంలో ఎందరినో ఆదుకుని వారికి తిరిగి కొత్త జీవితం ప్రసాదించిందని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లు పేదలకు వైద్యాన్ని దూరం చేసిందన్నారు. పేదలకు ఆధునిక వైద్యం అందించడంలో సీఎంఆర్ఎఫ్ దోహదపడిందని, ముఖ్యంగా కొన్ని విపత్కర సమయాలలో పేదలకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న 'కలమట'

కొత్తూరు, డిసెంబరు 1 ప్రభాతవార్త:



కొత్తూరు మండలం మాతల గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాకుళం పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలమట వెంకటరమణమూర్తి తమ చేతుల మీదుగా వృద్ధులకు మరియు ఇతర లబ్ధిదారులకు పింఛన్ మొత్తాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, వికలాంగులతో పాటు ఇతర నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే టీడీపీ కూటమి ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన ఈ భరోసా పథకం ఎంతో మంది నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిందని, ఈ పింఛన్ మొత్తాన్ని పెంచి పేద ప్రజలకు మరింత మేలు చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నారని ఆయన తెలిపారు. పింఛన్ల పంపిణీ సమయంలో లబ్ధిదారులు కలమట వెంకటరమణ మూర్తికు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## దేవనాపురంలో పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జయకృష్ణ



సీతంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త

దేవనాపురంలో స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ఒకటో తేదీనే పెన్షన్లు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో మధ్యాహ్న భోజన కార్యక్రమం పాల్గొని విద్యార్థులతో భోజనం చేశారు. పెన్షన్లు పక్కాగా అమలు చేయాలని సచివాలయ సిబ్బంది ప్రతి గ్రామానికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బీబీ మిశ్రా. ఇమరక పవన్ మాజీ సర్పంచ్ సవర భాస్కరరావు. చంద్రరావు. సవర తోట ముఖలింగం తేజావతి మాజీ ఎంపీపీ ఏ.లక్ష్మయ్య పాఠశాల హెచ్‌ఎం పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గీతా జయంతి వేడుకలు



కంచిలి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:

గీతా జయంతి వేడుకలు ఘనంగా హరే రామ, హరే కృష్ణ భక్తులు జరుపుకున్నారు. సోమవారం గీతా జయంతి సందర్భంగా రాధాకృష్ణ మందిరంలో రాధాకృష్ణ మూర్తులకు భక్తులు పూజలు చేశారు. అనంతరం శ్రీకృష్ణుడు అర్జునుడికి బోధిస్తున్న గీతా సారాంశం చిత్రపటాన్ని రాధాకృష్ణ మందిరం నుంచి కంచిలి గ్రామంలో భజన చేస్తూ ఊరేగించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచమంతా హిందూ దేవతలు, మతం వైపు ఆకర్షితులవుతున్నారని భక్తి పారవశ్యంలో మునుగుతూ హిందూ దేవతలను కొలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హరే రామ హరే కృష్ణ భక్తులు, ఇష్కాన్ నుంచి వచ్చిన మోహన్ ప్రభుజీ, పరిక్షిత్తు ప్రభుజీ, గోవింద్ ప్రభుజీ, మూర్తి ప్రభుజీ శ్రీకాంత్ ప్రభుజీ,సుదర్శన్ ప్రభుజీ తదితరులు పాల్గొన్నారు.



**జలుమూరు డిప్యూటీ ఎంపీడీవోగా వి.వి.నర్సింహమూర్తి పదోన్నతిపై బాధ్యతలు చేపట్టినట్లు ఎంపీడీవో బంట్రోతు చిన్నమ్మడు పేర్కొన్నారు. ఈయన డీపీఓ కార్యాలయంలో పనిచేసి పదోన్నతిపై బాధ్యతలు చేపట్టారు. ప్రభాతవార్త-జలుమూరు**

2-12P8exHMNWJQE- ff-2.qxd:2-12P8exHMNWJQE- ff-2.qxd 1/1/02 7:08 AM Page 1



# తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయండి



## హడ్కో ఛైర్మన్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి..

### ప్రతిష్టాత్మక ప్రాజెక్టులపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 1:** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హడ్కో ఛైర్మన్,మేజింగ్ డైరెక్టర్ సంజయ్ కులశ్రేష్ఠను కోరారు. సోమవారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో జూబ్లీహిల్స్ నివాసంలో సంజయ్ కులశ్రేష్ఠ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్ల నిర్మాణాలకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని సీఎం హడ్కో ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి బెంగళూర్, అమరావతి మీదుగా చెన్నై వరకు గ్రీన్ ఫీల్డ్ రహదారులు, బందరు పోర్ట్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి, బుల్లెట్ ట్రైన్ నిర్మాణాలపై ముఖ్యమంత్రి... హడ్కో ఛైర్మన్‌ల మధ్య చర్చ సాగింది. గతంలో అత్యధిక వడ్డీ రేటుతో ఇచ్చిన రుణాలకు సంబంధించి రుణ పునర్వ్యవస్థీకరణ (లోన్ రీకన్‌స్ట్రక్షన్) అంశాన్ని సీఎం హడ్కో ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై హడ్కో ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. సానుకూల వృద్ధి రేటుతో ఉన్న తెలంగాణలో ప్రాజెక్టులకు తక్కువ వడ్డీరేటుతో దీర్ఘ కాల రుణాలు ఇవ్వాలని సీఎం కోరారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటికే రుణాలు మంజూరు చేశామని హడ్కో ఛైర్మన్ సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేశారు. మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రుణాలు వేగంగా మంజూరు చేయాలని సీఎం కోరగా ఛైర్మన్ కులశ్రేష్ఠ సానుకూలంగా స్పందించారు. ఈ నెల 8, 9వ తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకావాలని హడ్కో ఛైర్మన్‌ను సీఎం ఆహ్వానించారు. సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి కే.ఎస్.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్, హడ్కో రీజినల్ చీఫ్ పి.సుభాష్ రెడ్డి, హడ్కో జాయింట్ జనరల్ మేనేజర్లు ఆశీష్ గుండాల, సయ్యద్ రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## ఖాళీగా ఉన్న 384 ప్రభుత్వ గ్రేడ్2 హాస్టల్ అధికారుల పోస్టులను భర్తీ చేయాలి

**విజయవాడ, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ హాస్టళ్ళలో ఖాళీగా ఉన్న 384 గ్రేడ్ 2 హాస్టల్ అధికారుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కోరారు. సోమవారం అమరావతి వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆ మేరకు విజ్ఞాపన పత్రం సమర్పించారు. రాష్ట్రంలో మొత్తం 1,110 ప్రభుత్వ బీసీ హాస్టళ్ళలో బాలురకు 743 బాలికలకు 367 హాస్టళ్లు అర కొర వసతులతో వున్నాయని, ప్రభుత్వ భవనాలలో నిర్వహిస్తున్న 660 వసతి గృహాలతో పాటు, అద్దె భవనాల్లో ఉన్న 450 బీసీ హాస్టళ్ల ను కూడా అన్ని మౌలిక వసతులతో శాశ్వత ప్రభుత్వ భవనాల్ని నిర్మించాలన్నారు. ఖాళీగా వున్న బీసీ సంక్షేమ వసతి గృహాల్లో 384 వసతి గృహ సంక్షేమ అధికారి(గ్రేడ్ 2) పోస్టులు ఖాళీగా ఉండడంతో, సర్వీసులో ఉన్న సంక్షేమాధికారులకే ఈ 384 హాస్టళ్ళ అదనపు బాధ్యతలు అప్పగించారని, ఒకే వ్యక్తి రెండు హాస్టళ్ళ బాధ్యతలు నిర్వహించిన చోట్లనే, ఇటీవల పలు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నాయని, వెంటనే 384 వసతి గృహాల్లో గత ప్రభుత్వం వసతి గృహాలకు అధికారులను నియమించాలన్నారు.

గత ప్రభుత్వం నూతన మెనూ ప్రకటించిందే గానీ అందుకు అవసరమైన సరకులను ఏ రేటుకు కొనుగోలు చేయాలో స్పష్టతనీయ లేదన్నారు. ప్రస్తుత పెరిగిను మార్కెట్ రేట్లకు అనుగుణంగా డైట్ కాస్మోటిక్ చార్జీలను సవరించి ప్రభుత్వమే నిత్యావసరసరకులను సరఫరా చేయాలన్నారు. అప్పుడే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అంది, విద్యార్జనలో ప్రతిభ చూపగలిగి, సమాజాభివృద్ధికి దోహదపడగలరని శంకరరావు విజ్ఞప్తి చేశారు.

## గ్లోబల్ సమ్మిట్‌లో వివిధ సంస్థలచే ఎంఒయులు

### సదస్సుపై ప్రజాభవన్‌లో వార్‌రూమ్ ఏర్పాటు

### నిర్వహణ ఏర్పాట్లపై సిఎస్ విడియో కాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 1:** ఈనెల 8, 9 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, సబ్యసాచి ఘోష్, సంజయ్ కుమార్, సి.ఎం. ఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ, ఈ సమ్మిట్ లో పాల్గొనే ప్రముఖులకు, దేశ, విదేశీ అతిథులకు ఆహ్వానాలు పంపించడం జరుగుతోందని, ఈ సమ్మిట్‌కు హాజరయ్యే వారికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లను చేయాలని అన్నారు. ఈ సమ్మిట్ ఏర్పాట్లపై ప్రత్యేకంగా ప్రజాభవన్ లో వార్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో నిర్వహిచే అతిపెద్ద సమ్మిట్ లో రాష్ట్రానికి చెందిన అన్నిశాఖలు తమ పురోగతిని షో కేస్ చేయాలన్నారు. ప్రధానంగా ప్లీనరీ, ముఖ్యమంత్రి చే వన్ టు వన్ సమావేశాలు, వివిధ సంస్థలచే ఎం.ఓ.యూ. లనే ప్రధాన అంశాలుంటాయని తెలిపారు. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో పెద్ద ఎత్తున ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉన్నాయని పేర్కొన్నారు. డిసెంబర్ 13 తేదీ వరకు ఈ సమ్మిట్ కొనసాగుతుందని, 13 న ఉప్పల్ స్టేడియంలో ఫుట్‌బాల్ మ్యాచ్‌తో ముగుస్తుందని వెల్లడించారు.

## యాసంగికి అనువుగా వేరుశనగ

### రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచన

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** యాసంగికి వేరుశనగ సాగు అనువుగా ఉంటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. అంతేకాకుండా వేరుశనగ సాగు చేస్తే మంచి లాభాలు ఉంటాయని అన్నారు. మంచి రకాలను ఎంపిక చేసుకోవడం ద్వారా దిగుబడులు పెరుగుతాయ న్నారు. కృషి విజ్ఞాన కేంద్రంలో వేరుశనగ సాగుకు అవసరమైన విత్తనాలు తయారుచేశారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం వివిధ ప్రాంతాల్లో పర్యటించి ఈ వంగడాలపై రైతులకు అవగాహన కల్పించారు. వరికి ప్రత్నామ్నాయ పంటగా రబీలో వేరుశనగ పంటను రైతులకు సిఫారసు చేశారు. కేవీకే రూపొందించిన వేరు శనగ విత్తనాల రకాలపై శాస్త్రవేత్తలు పలు సూచనలు చేశారు. తెలంగాణ లో వేరుశనగను సుమారు 1.3 లక్షల హెక్టార్లలో రైతులు సాగు చేస్తున్నారు. ఇందులో దాదాపు 70శాతం వరకు మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, గద్వాల్, వనపర్తి, నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లోనే సాగు చేస్తున్నారు. యాసంగిలో వేరుశనగ పంటను ఉత్తర తెలంగాణలో అక్టోబర్ రెండో పక్షంలోపు, దక్షిణ తెలంగాణలో నవంబర్ రెండో పక్షం వరకు విత్తుకోవచ్చని శాస్త్రవేత్తలు వివరించారు. అధిక దిగుబడి సాధించాలంటే అనువైన రకాల ఎంపిక చేయాలి. రకాలను ఎంపిక చేసుకునేటప్పుడు రైతులు తమ ప్రాంతానికి అనువైన చీడ పీడలను తట్టుకునే రకాలను ఎంపిక చేసుకోవాలి. తద్వారా పంట దిగుబడి అధికంగా వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. కాగా కృషి విజ్ఞాన కేంద్రంలో తొలిసారిగా రెండేళ్ల కిందట నూనె గింజలు సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు చేశారు. రెండేళ్లుగా అందులో తయారు చేసిన కదిరి లేపాక్షి (కే 1812) వెరైటీ వంగడాలను పరిచయం చేశారు. తొలి దశలో పది హెక్టార్ల విస్తీర్ణంలో ఈ వంగడాలను విత్తి రైతులకు పరిచయం చేశారు.



## పోలింగ్ బూత్ నుంచి సంస్థాగత నిర్మాణం బలోపేతం కావాలి

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** పోలింగ్ బూత్ నుంచి మొదలు కొని గ్రామం, మండలం, అసెంబ్లీ నియోజకవర్గం వరకు అన్ని స్థాయిలలో సంస్థాగతంగా పార్టీ నిర్మాణం బలోపేతం చేయాలని దీని కోసం డిసిసి అధ్యక్షులు నిత్యం కార్యకర్తలలో ఉండాలని టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొని రావడానికి తెలంగాణ శ్రేణులు కష్టపడి ప్రజల్లో పనిచేయాలని కోరారు. పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయి వరకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ప్రజావసరాలను గుర్తించి వాటి వారి అందుబాటులోకి తీసుకొని రావడానికి ప్రతి ఒక్కరు దృష్టిసారించాలని అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ విధానం అని ఆయన వివరించారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన కాటేపల్లి నగేష్ రెడ్డి ముఖ్య అతిథుల ఆశిస్సులు స్వీకరించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా బొబ్బిలి రామకృష్ణ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులకు పిసిసి చీఫ్ అభినందనలు తెలిపారు.

## తక్కువ రేట్లకే భూములు ధారాదత్తం, 7న నిరసన దీక్ష

### హిల్ట్ పాలసీపై గవర్నర్‌కు బిజెపి నేతల ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 1:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన హిల్ట్ పాలసీని వ్యతిరేకిస్తూ సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను బీజేపీ నేతలు కలిశారు. సర్కార్ తీసుకొచ్చిన హిల్ట్ పాలసీపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. హిల్ట్ పాలసీని వ్యతిరేకిస్తూ గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇండస్ట్రియల్‌కు కేటాయించిన భూములను హిల్ట్ పేరుతో రియల్ ఎస్టేట్‌గా మారుస్తూ కోట్ల రూపాయలు అవకతవకలకు తెర లేపుతున్నారని ఆరోపించారు. మార్కెట్ వాల్యూ కన్నా తక్కువ రేట్లకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. 6 లక్షల 30 వేల కోట్ల విలువైన 9,292 వేల ఎకరాల భూములను కేవలం 5 వేల కోట్లకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందా..? పరిపాలన చేస్తుందా.. అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది

కాబట్టే ఇండస్ట్రియల్ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టి లబ్ధి పొందుతున్నారని వ్యాఖ్యలు చేశారు. హిల్ట్‌కు వ్యతిరేకంగా ఈనెల 7న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా చేపట్టబోతున్నామని ప్రకటించారు. హిల్ట్ పాలసీపై ప్రభుత్వంతో చర్చిస్తానని గవర్నర్ హామీ ఇచ్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావు వెల్లడించారు.

హిల్ట్‌పై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని.. ప్రభుత్వ వైఫల్యాను వ్యతిరేకంగా 7న నిరసన దీక్ష చేపట్టబోతున్నామని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రకటించారు.

కాగా.. రామచందర్ రావుతో పాటు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, జీహెచ్ ఎంసీ ఫ్లోర్ లీడర్ ఇతర నేతలు గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## రిజర్వేషన్‌ల సాధనకు ఢిల్లీలో ఎఐసిసి కార్యాలయం ఎదుట ధర్నా



బిసిల ఆత్మగౌరవ పోరాట ప్రదర్శనలో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో మధుసూదనాచారి, రిషి అరుణ్‌కుమార్, కృష్ణమోహనరావు తదితరులు

### 'బిసిల ఆత్మగౌరవ పోరాట ప్రదర్శన'లో ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 1, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది బిసిలు సోమవారం నగరంలో పెద్ద ఎత్తున 'బిసిల ఆత్మగౌరవ పోరాట ప్రదర్శన' నిర్వహించారు. ఈ ప్రదర్శన ఇందిరాపార్కు నుంచి ప్రారంభమై ట్యాంక్ బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ప్రదర్శనలో పాల్గొన్న బిసిలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రిజర్వేషన్‌ల సాధన కోసం ఎఐసిసి కార్యాలయం ఎదుట ధర్నా చేపడతా మని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు అన్యాయం చేస్తూనే తామే రోల్ మోడల్ అని చెప్పుకోవడం సిగ్గు చేటని విమర్శించారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే అఖిల పక్ష ప్రతినిధి బృందాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళి ప్రధాని నరేంద్రమోడీతో చర్చించాలని, తప్పులు ప్రభుత్వం వద్ద పెట్టుకుని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడం బట్టను కాల్చిమీదా వేయడం కాదా? అని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ఎన్నికలను వాయిదా వేసి, జివొ నెంబరు 46ను రద్దు చేసి జివొ నెంబరు 9 ప్రకారం 42 శాతం రిజర్వేషన్‌ల ప్రకారం ఎన్నికలను నిర్వహించాలని, 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేసే బాధ్యత పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీదేనని ఆయన చెప్పారు. రాష్ట్ర శాసన మండలిలో బిఆర్ఎస్ ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, బిసి సంక్షేమ సంఘం జాతీయ కో-ఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ రిషి అరుణ్‌కుమార్ బిసి కమిషన్ మాజీ ఛైర మ్‌న్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బిసి కుల విద్యార్థి, యువజన, మహిళా, సంఘాల నాయ కులు, మేధావులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఈ బిసిల ఆత్మగౌరవ పోరాట ప్రదర్శనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ప్రదర్శనకు బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజీ, విద్యార్థి నాయకుడు మోడీ రాందేవ్ నాయకత్వం వహించారు.

## రాష్ట్రాన్ని 2030 నాటికి ఎయిడ్స్ రహిత లక్ష్యంగా తీర్చిదిద్దేందుకు కృషి

### - 42 వేల మంది హెచ్‌ఐవీ బాధితులకు పెన్షన్లు

**విజయవాడ,డిసెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని 2030 నాటికి ఎయిడ్స్ రహిత లక్ష్యంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నామని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. వరల్డ్ ఎయిడ్స్ నియంత్రణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రం లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరై మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న కార్యక్రమాల వల్ల గతంలో ఉన్న 2.34 శాతం పాజిటివిటీ రేటు పది సంవత్సరాలు అయ్యేటప్పటికి 0.58 శాతానికి తగ్గిందన్నారు. పది సంవత్సరాల క్రితం 25 వేల కొత్త కేసులు నమోదు అయితే పది సంవత్సరాల్లో 13,000 కేసులకు తగ్గిపోయాయన్నారు. ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉంటూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో అవగాహన కలిగించడం కారణంగా హెచ్ఐవి పాజిటివిటీ రేటు 0.10 శాతం నుండి 0.04 శాతం కు తగ్గిందన్నారు.ప్రభుత్వాలు చేపట్టిన అవగాహన కార్యక్రమాలు కారణంగా పాజిటివిటీ రేటు తగ్గించగలిగామన్నారు. రూ. 35 వేల నుంచి రూ. 40 వేల ఖరీదు చేసే యాంటీ రెట్రో వైరల్ థెరపీ మందుల్ని ఉచితంగా 59 ఏఆర్టీ సెంటర్ల ద్వారా అందించడం జరుగుతుందన్నారు. పాజిటివిటీ నిర్ధారణకు కన్ఫర్మేటరీ సెంటర్లకు వెళ్ళడానికి ప్రజలకు సోషల్ స్టిగ్మా వల్ల ముందుకు రాని కారణంగా వారి ఇళ్ళ దగ్గరికే వెళ్ళడానికి లేదా సుదూర ప్రాంతాల్లో చేరడానికి వీలులేని అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజల్లో అవగాహన కల్పించి అక్కడ పరీక్షలు చేయడం కోసం 15 మొబైల్ ఐసిటిసిలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో తీసుకురాగలిగామన్నారు. అయినా దేశంలో రాష్ట్రం రెండో స్థానంలో ఉండటం దురదృష్టకరమన్నారు. గతంతో పోలిస్తే నేడు ఎయిడ్స్ తో మరణిస్తున్న వారి సంఖ్య కూడా ఘణనీయంగా తగ్గిందన్నారు. పాజిటివిటీ రేటు 2.34 శాతం నుండి 0.58 శాతానికి తగ్గేలా కృషి చేసిన వైద్య ఆరోగ్య, ఏపీ సాక్స్ సిబ్బంది అందరికీ అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంధ సంస్థల సహకారంతో 2030 నాటికి ఎయిడ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ భారత్ నిర్మాణం చేయాలనేది ఒక లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 25 సంవత్సరాల క్రితం ఆనాడు హెచ్ఐవి సోకిందంటే ఒక డిప్రెషన్ కు లోనై జీవితం ఇక అయిపోయిందనే భావంతో ఉండేవారన్నారు. నేడు ధైర్యంగా నిలబడి ఆరోగ్యవంతంగా ఉండడమే కాకుండా ప్రజల్లో విశ్వాసం నింపి హెచ్ఐవి సోకిన వారిలో ఆత్మస్థైర్యం నింపేవిధంగా అనేక మంది పని చేస్తున్నారు.. అలాంటి వారిలో నెట్ వర్క్ కమ్యునిటీ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ లాంటివారిని ఉదాహరించవచ్చన్నారు. హెచ్ఐవి అంటే ప్రాణాలు పోతాయి అనే భావన ఇవాళ లేదని, ఎందుకంటే తాను గుంటూరులో మొదటిసారి ఏఆర్టీ సెంటర్ 2004 సంవత్సరంలో ఏర్పాటు చేసినప్పుడు మొట్టమొదటగా ఎవరైతే రిజిస్టర్ చేసుకున్నారో వారు ఇంకా జీవించి ఉన్నారన్నారు. ఎయిడ్స్ సోకడం వల్ల ప్రాణాలు పోవట్లేదు కదా అనే నిరక్ష్యం పనికిరాదని ఆ నిరక్ష్యం ఖరీదు ప్రాణం కాకూడదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని ముఖ్యంగా యువత గుర్తించుకోవాలన్నారు. కొంతమంది ఏ తప్పిదం లేకపోయినా రమణ లాంటి చిన్నారుల పరిస్థితి వర్ణనాతీతం అన్నారు. గత ఏడాది కొత్తగా నమోదైన ఎయిడ్స్ కేసుల్లో విచిత్రంగా ఐటీ ఉద్యోగస్థులు ఉండటం ఆందోళకర విషయమని అన్నారు. నేడు ఐటీ ఉద్యోగస్థులలో కూడా కేసులు పెరుగుతున్నాయంటే రెండో వైపు దీని తీవ్రతను కూడా గుర్తించాల్సి ఉందన్నారు. అయినప్పటికీ ఆందోళన చెందాల్సిన, ప్రాణం పోతుందని భయపడాల్సిన అవసరం నేడు లేదన్నారు. సేఫ్ సెక్స్ మీద ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, కళాశాలల్లో అవగాహన కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించాలని, తల్లితండ్రులు ఇళ్ళల్లో తమ పిల్లలకి సేఫ్ సెక్స్ గురించి ఎయిడ్స్ వ్యాప్తి పై ఖచ్చితంగా అవగాహన ఏర్పరచాలన్నారు. పాఠశాలల్లో ఎయిడ్స్ సోకిన విద్యార్థులు ఎవరన్నా ఉంటే వారి పట్ల వివక్ష చూపరాదని అది కూడా అన్ని రోగాల లాగా డయాబెటిస్, హైపర్టెన్షన్ లాంటి ఒక రోగంలా ఉంటుందన్నారు. మారుమూల ప్రాంతాలలో కూడా హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించే ప్రయత్నం చేస్తున్నామని, అవి పూర్తి ఉచితమన్నారు. దాదాపు 42 వేల మంది హెచ్ఐవీ వ్యాదిగ్రస్తులకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఇవాళ పెన్షన్లు అందిస్తుందని, త్వరలో మిగిలిన అర్హులైన వారికి కూడా పెన్షన్లు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ హెచ్ఐవీ వ్యాధిపట్ల అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని, యువతలో కూడా వీటి పట్ల అవగాహన కల్పించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలియజేశారు. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఎయిడ్స్ అంటే ఒకప్పుడు భయానక పరిస్థితి ఉండేదని నేడు ఆ పరిస్థితులు మారుతూ వచ్చాయన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హెచ్ఐవి నివారణ, బాధితుల సంక్షేమానికి ప్రభుత్వాలు, సంస్థలు, ప్రజలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## వ్యవసాయ ఆవిష్కరణలు, మహిళా సాధికారతపై దృష్టి

### వ్యవసాయ ఆర్థిక పరిశోధన సంఘం 33వ వార్షిక సమావేశం

### పాల్గొన్న నీతిఆయోగ్ సభ్యుడు రమేష్‌చంద్, ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాఠక్

**హైదరాబాద్ (అత్తాపూర్) డిసెంబరు 1, ప్రభాతవార్త :** వ్యవసాయ వ్యాపారంలో ఆవిష్కరణలు మార్పుకు దారితీస్తాయని మరి అభివృద్ధిని సాధిస్తుందని అందుకే ఒకదానికి ఒకటి బలోపేతం చేసుకోవడం ముఖ్యమని పలువురు అతిథులు పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్ నార్మ్‌లో దేశంలోని వ్యవసాయ ఆర్థిక పరిశోధన సంఘం (ఎరా) 33వ వార్షిక సమావేశం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి అతిథులుగా నీతి ఆయోగ్ సభ్యుడు రమేష్ చంద్, ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాఠక్ హాజరయ్యారు. ముందుగా నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్‌లాల్ సభను స్వాగతించారు. స్వర్ణోత్సవ వేడుకల సందర్భం లో నార్మ్‌లో పురోగతిని వివరించారు. ఈ సంవత్సరం సదస్సు థీమ్ 'వ్యవసాయ వ్యాపారంలో ఆవిష్కరణలు, మహిళలను సాధికారపరచడం, వాతావరణాన్ని తట్టుకునే వ్యవసాయం చేయడంపై దృష్టిపెట్టినట్లు పేర్కొన్నారు.

అనంతరం నీతి ఆయోగ్ రమేష్ చంద్ మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలు తమ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించడానికి మార్కెట్‌ను పొందాలని ఇది వారి ఆర్థిక సాధికారతకు దారితీస్తుందని మొత్తం శ్రామిక శక్తిలో మహిళలు 34 శాతం వాటాను కలిగి ఉన్నారని వ్యవసాయ సంబంధిత కార్యకలా పాలలో మహిళల భాగస్వామ్య 12 శాతానికి పెరిగిందని దేశంలో మగవారితో పోలిస్తే మహిళల సహకారం, ఉత్పాదకత ఎక్కువగా ఉందని అన్నారు. ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాఠక్ మాట్లాడుతూ... వ్యవసాయఆహార వ్యవస్థల మొత్తం పరిధిలో ఆవిష్కరణలకు ఉన్న అపారమైన పరిధిని ఆయన వివరించారు.



సమావేశంలో బుక్‌ను ఆవిష్కరిస్తున్న నీతి ఆయోగ్ రమేష్ చంద్, ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాఠక్

వ్యవసాయంలో మహిళల పాత్రను మెరుగుపరచడంలో సవాళ్లు అలాగే వాతావరణ మార్పులను ఎదుర్కోవడం వంటివి పర్యావరణం, సహకారాలు భాగస్వామ్యాలను, పెట్టుబడులను పెంచడం ద్వారా వ్యవసాయంలో ఆవిష్కరణలను ప్రోత్సహిం చవచ్చని ఆయన నొక్కి చెప్పారు. ఎరా కార్యదర్శి డాక్టర్ అంజని కుమార్, ఎరా అధ్యక్షుడు డాక్టర్ జోషిలు మాట్లాడుతూ... వ్యవసాయ వ్యాపారం అటువంటి మార్పుకు సాధనం.

లోటు, దిగుమతి ఆధారపడటం నుండి స్వయం సమృద్ధి, ఎగుమతి ఆధారిత వ్యవ సాయంగా భారతీయ వ్యవసాయం విజయ వంతంగా మారడాన్ని ఆయన ప్రశంసించారు. పిజెటిఎయు సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రి-సిస్టమ్స్ వ్యవస్థాపక డైరెక్టర్ డా.మొహంతి, ప్రపంచ మార్పులకు అనుగుణంగా మారుతున్న భారతీయ వ్యవ సాయ పరిస్థితిలో ముం దంజలో ఉండ టానికి తమను తాము తిరిగి ఆవిష్క రించుకో వాలని కోరారు.

నాబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డా.సూద్ మాట్లాడుతూ... మహిళా సాధికారత కోసం ఎస్‌హెచ్‌జి ద్వారా మైక్రో ఫైనాన్స్, వ్యవసాయం, గ్రామీణ, వ్యవ సాయ స్టార్టప్‌లలో సాంకేతిక స్వీకరణ కోసం ఆవిష్కరణలను ప్రోత్సహించడం వంటి నాబార్డ్ ద్వారా నిధులు సమకూర్చబడిన కార్యక్రమాల గురించి వివరించారు.

## జ్యుయెలరీ షాపులో చోరీ కేసు ఛేదించిన పోలీసులు

### 15 కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం

### ముగ్గురు నిందితుల అరెస్ట్, పరారీలో మరో ముగ్గురు

**హైదరాబాద్ (దుండిగల్), డిసెంబరు 1, ప్రభాతవార్త:** జ్యుయెలరీ షాపులో చొరబడి వెండి ఆభరణాలు అపహరించిన కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద దొంగలించబడిన వెండి ఆభర ణాలు, చోరీకి ఉపయోగించిన వాహనం, గుణపం స్వాధీనం చేసుకొని రిమాండ్ తరలించగా ప్రధాన సూత్రదారితో పాటు మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మేడ్చల్ అడిషినల్ డిసిపి పురుషోత్తం వెల్లడించారు. దుండిగల్ మున్సిపాలిటీ, భౌరంపేట పరిధిలోని సోమేశ్వర జ్యూయలరీ షాపులో గతనెల 7న గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి 15కేజీల వెండి ఆభరణాలు అపహరించారు. దుకాణం యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఏసిపి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తును వేగవంతం చేశారు. వారికి లభించిన ఆధారాలతో చర్లపల్లిలో నివాసం ఉంటున్న కాలురామ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోని విచారించారు. రాజస్థాన్‌లోని అజ్మీర్ ప్రాంతానికి చెందిన పాత నేరస్థుడు నాథురామ్ అదే ప్రాంతానికి చెందిన చేతన్ ప్రకాశ్, సిరాజుద్దీన్, మహేందర్, జైతరన్‌గోవింద్‌లతో కలిసి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. కాలురామ్ వద్ద 3.5కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. మిగిలిన నిందితులను పోలీసులు రాజస్థాన్‌కు వెళ్ళి మూడు రోజులు పాటు శ్రమించి మరో ఇద్దరు నిందితులు చేతన్‌ప్రకాశ్, సిరాజుద్దీన్ అదుపులోకి తీసుకోగా నాథురామ్, మహేందర్, జైతరన్‌గోవింద్‌లు పరారైయ్యారు. అదుపులోకి తీసుకున్న నిందితులను విచారించగా ఆభరణాలు బెంగుళూర్ లోని జ్యూయలరీ షాపులో విక్రయించి నట్లు తెలిపారు. దీంతో సదరు ప్రాంతానికి వెళ్లి విక్రయిం చిన 11.5కేజీల ఆభరణాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో చోరీకి గురైన మొత్తం 15కేజీల వెండి ఆభరణాలు వెనక్కి తీసుకురావడంలో పోలీసులు తీవ్రంగా శ్రమించారు. ఈకేసును త్వరితంగా ఛేధించడంలో కీలకంగా పనిచేసిన ఏసిపి శంకర్‌రెడ్డి, సిసిఎస్ ఏసిపి నాగేశ్వరరావు, దుండిగల్ సిఐ సతీష్, డిఐ బాల్‌రెడ్డి, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ దాలినాయుడు, క్రైమ్ టీమ్ ఎస్సై ఈశ్వర్, శంకర్, హెడ్ కానిస్టెబుల్ రజనికాంత్, కాని స్టేబుల్స్ బాల్‌రెడ్డి, హరిష్, లచ్చయ్యలను ప్రత్యేకంగా అభినందించడంతో పాటు రివార్డు కోసం ఉన్నతాధికారులను పంపనున్నట్లు తెలిపారు. అదే విధంగా కొత్తగా వచ్చిన వ్యక్తులకు గదులు, కమర్షియల్ షెటర్స్ అద్దెకు ఇచ్చేందు ముందు అన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు.





వివరాలు వెల్లడిస్తున్న అడిషినల్ డిసిపి పురుషోత్తం

2-12 pg 9.qxd:2-12 pg 9.qxd 1/1/02 6:51 AM Page 1



## సౌందర్య సంరక్షణకూ 'తులసి'



మచ్చలేని సౌందర్యాన్ని సొంతం చేసుకోవడానికి మార్కెట్లో లభించే వివిధ సౌందర్య ఉత్పత్తులే కాదు. సహజసిద్ధమైన పదార్థాలు కూడా ఉపయోగపడతాయి. మన ఇంట్లో ఉండే తులసి ఆకులు కూడా ఇదే కోవకు చెందుతాయి అంటున్నారు నిపుణులు.

**మొటిమలకు...** తులసి ఆకులను నీటిలో ఉడికించి చల్లార్చి ఆ ద్రావనాన్ని టోనర్‌గా కూడా వాడుకోవచ్చు. దీనివల్ల మొటిమలు తగ్గడమే కాదు. ముఖం కాంతివంతంగా మారుతుంది.

తులసి పొడిని రోజ్‌వాటర్‌తో కలిపి ముఖానికి పట్టిస్తే చర్మ రంధ్రాలు తెరుచుకొని మొటిమలు, ఇతర చర్మ సంబంధిత సమస్యలు క్రమంగా తగ్గుముఖం పడతాయి. తులసి ఆకుల రసానికి పుదీనా ఆకుల రసం కలిపి ముఖానికి పట్టిస్తే మొటిమల నుంచి ఉపశమనం కలుగుతుంది.

**నల్లమచ్చలుంటే..** ముఖంపై నల్ల మచ్చలను నివారించడంలో తులసి బాగా పని చేస్తుంది. తులసి ఆకుల రసానికి అంతే మోతాదులో నిమ్మరసం కలిపి ముఖానికి పట్టించాలి. అరగంట తర్వాత చల్లని నీటితో కడగాలి. ఇలా క్రమం తప్పకుండా రోజుకోసారి చేయడం వల్ల ముఖంపై ఉన్న నల్లమచ్చలు తగ్గడంతో పాటు చర్మం కాంతివంతంగా మారుతుంది.

## వంటింట్లో ఈ చిట్కాలు

ఇంట్లో మనం ఎక్కువ సమయం గడిపేది, అధికంగా శ్రమించేది వంటగదిలోనే. అయితే వంట చేసే క్రమంలో తరచూ కొన్ని రకాల ఇబ్బందులు ఎదురవుతుంటాయి. అవేంటి? వాటిని ఎలా అధిగమించాలో తెలుసుకుందాం..

గుడ్డు పెంకులు సులభంగా రావాలంటే.. సాధారణంగా కోడిగుడ్లను నేరుగా చల్లటి నీళ్లలో వేసి ఉడకబెడుతుంటాం. కానీ, ఇలా చేయడం వల్ల కొన్నిసార్లు గుడ్డు పెంకు తీయడం కష్టమవుతుంది. అందుకే నీళ్లు కాస్త వేడయ్యాక వాటిలో గుడ్లు వేసి ఉడకబెడితే.. పెంకులు సులభంగా వస్తాయంటున్నారు నిపుణులు. కావాలనుకుంటే ఈ వేడి నీటిలో కాస్త వెనిగర్ లేదా బేకింగ్ సోడా కలిపితే మరింత మంచి ఫలితం ఉంటుందంటున్నారు.

**ఆకుకూరలు తాజాగా...** ఆకుకూరలు తాజాగా ఉంటేనే రుచికరంగా ఉంటుంది. అయితే వీటిని గది ఉష్ణోగ్రత వద్ద ఉంచితే త్వరగా వాడిపోతుంటాయి. ప్రత్యేకించి కొన్ని ఆకుకూరలు ఫ్రిజ్‌లో పెట్టినా తాజాదనం కోల్పోతాయి.



ఇలా జరగకుండా ఆకుకూరలను కట్ చేసి ఐస్‌క్యూబ్ ట్రేలో వేసి నీళ్లు పోసి ఫ్రిజ్‌లో పెట్టాలి. ఇలా చేయడం వల్ల అవి తాజాగా ఉండడంతో పాటు అందులోని పోషకాలు తరిగిపోకుండా కూడా జాగ్రత్తపడచ్చట.

**నట్స్ ....** నట్స్‌లో ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. అయితే కొన్ని రకాల నట్స్‌పై పెంకు లాంటి పదార్థం ఉంటుంది. ఈ క్రమంలో అవి గట్టిగానే ఉన్నాయి కదా అని కొంతమంది వాటిని గది ఉష్ణోగ్రత వద్దే ఉంచుతారు. దీనికి బదులుగా వాటిని ఫ్రిజ్‌లో పెడితే ఎక్కువ రోజులు తాజాగా ఉండడంతో పాటు అందులోని పోషకాలు తరిగిపోకుండా జాగ్రత్తపడచ్చు.

**ఉల్లి తరిగేటప్పుడు ....** ఉల్లిపాయలు తరుగుతుంటే కళ్లలో నీళ్లు రావడం సహజమే! ఇలా జరగకుండా ఉండాలంటే. కట్ చేయడానికి అరగంట ముందు వాటిని ఫ్రిజ్‌లో పెట్టాలి. ఆ తర్వాత సులభంగా కట్ చేయచ్చు.

## పాడి రైతులకు అండగా వెటర్నరీ అధికారి

**పాడి రైతులకు అండగా ఉన్నందుకే అవార్డు ఆమె ఫార్మసీ రంగంలో రాణించాలనుకున్నారు. కానీ, ఆర్థిక పరిస్థితులు.. వెటర్నరీ వైపు నడిపించాయి. అయితేనేం, అందులోనూ అద్భుతాలు చేస్తున్నారు. ముఖ్యంగా పశువులకు కృత్రిమ గర్భధారణ పద్ధతులను చురుగ్గా అమలు చేస్తున్నందుకే నంద్యాల జిల్లా చింతకుంట జూనియర్ వెటర్నరీ అధికారిణి అనురాధను 'జాతీయ గోపాలరత్న అవార్డు' వరించింది. ఈ సందర్భంగా ఆమెను గూర్చి తెలుసుకుందాం..**





నా స్వస్థలం నంద్యాల. నాన్న సుబ్బరాయుడు రజక వృత్తి చేస్తూ నన్ను చదివించారు. అమ్మ లక్ష్మీదేవి గృహిణి. ఇంటర్ బైపిసి గ్రూపు తీసుకుని 75 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాను. తరవాత ఫార్మసీ కోర్సులో చేరాను. ఈ రంగంలో రాణించాలనేది నా లక్ష్యం. కానీ, కుటుంబ ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో ఉద్యోగం చేయాలని నిర్ణయించు కున్నా. ఆ సమయంలో వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు పడానడయి. దీంతో పార్మసీని వదిలి ఆ పరీక్షకు సన్నద్ధమవ్వడం మొదలుపెట్టా. 2004వ సంవత్సరంలో నిర్వహించిన ఈ పరీక్ష కోసం 350 మంది పోటీపడ్డారు. ఎంపికైన ఆరుగురిలో నేనొకదాన్ని. శిక్షణ అనంతరం 2006లో బండి ఆత్మకూరులో తొలి పోస్టింగు 2013లో లైవ్ స్టాక్ అసిస్టెంట్ 2019లో జూనియర్ పశువైద్య అధికారిణిగా పదోన్నతి పొందాను. తర్వాత కొన్నాళ్లు గోపవరంలో విధులు నిర్వర్తించా. ఆ సమయంలోనే దేశంలో పశుసంపదను పెంచ దానికి కేంద్రం 'సెక్స్ సోర్టెడ్ సెమెన్ కృత్రిమ గర్భధారణ' (ట్రిపుల్ ఎస్ఎఐ) విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇది పాడి రైతులకు ఆర్థికంగా మేలు చేస్తుందనే ఆలోచనతో పశువులకు పెద్ద ఎత్తున కృత్రిమ గర్భధారణలు చేయించా. దీనివల్ల 2024-25వ సంవత్స రంలో 345 వరకు మేలుజాతి పెయ్య దూడలు జన్మించాయి. ఆ కృషికే జాతీయ గోపాలరత్న అవార్డు'కు ఎంపికయ్యా. దేశం మొత్తమ్మీద అన్ని కేటగిరీ లకు కలిపి మొత్తం 2,081 మంది పోటీపడగా మూడు కేటగిరీల్లో కేవలం 9 మందికి అవార్డు ను ఇచ్చారు. వారిలో నేను జాతీయ స్థాయిలో మూడో స్థానంలో నిలిచి ఈ అవార్డును అందుకున్నాను.

**కష్టపడి ఒప్పించా..** ట్రిపుల్ ఎస్ఎఐ విధానానికి రైతులను ఒప్పించడం కొద్ది కాలం కిందటి వరకూ కష్టంగానే ఉండేది. ఆ అధునాతన విధానంలో గేదెలకు కృత్రిమ గర్భధారణ చేయడానికి అయ్యే ఖర్చు ఎక్కువే అయినా వెంటనే ఫలితం వస్తుందన్న గ్యారంటీ ఏమీ లేదు. ఈ నేపథ్యంలో రైతులపై ఒకింత ఆర్థికభారం పడుతుండడంతో వారు వెనకాడేవారు. అయినా సరే, ఓపిగ్గా వారికి నచ్చజెప్పేదాన్ని క్రమంగా వారిలో మార్పు వచ్చింది. ఈ ప్రయత్నా నికే ఈ ఏడాది స్వాతంత్ర్యదినోత్సవం రోజున నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా చేతుల మీదు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నా. రాష్ట్రస్థాయిలో అత్యధిక చూలు శాతం సాధించి 2023లో ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ చేతుల మీదుగా అవార్డునీ అందుకున్నా.

## గుమ్మానికి మామిడాకులెందుకు?



మామిడి, రావి, జువ్వి, మర్రి, ఉత్తరేణి- ఆకులను పంచపల్లవాలంటారు. వీటిని శుభకార్యాల్లో ఉపయోగిస్తారు. తోరణాలుగా మాత్రం మామిడాకులనే వినియోగిస్తారు. పండుగలు, వేడుకలు, వివాహాది సమయాల్లో గుమ్మానికి మామిడాలను కట్టడం శుభసూచకంగా భావిస్తారు. యజ్ఞ యాగాదుల్లో మామిడాకులకు కట్టడం శుభసూచకంగా భావిస్తారు. యజ్ఞ యాగాదుల్లో మామిడాకులతో కూడిన ధ్వజారోహణం చేయడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. పూజా కళశం లోనూ మామిడాకులను ఉపయోగిస్తాం. రామాయణ, భారతాల్లో ప్రస్తావించిన దాన్ని బట్టి మామిడి ప్రేమ, సంపద, సంతానాభి వృద్ధికి సంకేతం. మామిడా కుల్లోంచి విడుదలయ్యే ప్రాణ వాయువు వాతావరణాన్ని స్వచ్ఛంగా ఉంచుతుంది. ఎక్కువమంది గుమిగూడినప్పుడు ఎదురయ్యే మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. గుమ్మాలకు మామిడాకులను తోరణాలుగా కట్టడం వల్ల పరిసరాల్లోని గాలి పరిశుభ్రమై ప్రాణవాయువు శాతం పెరుగుతుంది. మామిడాకుల్లో లక్ష్మీదేవి కొలువై ఉండటాన ఆర్థిక సమస్యలు తలెత్తవు. వాకిట్లో అలంకరించిన మామిడి తోరణం వల్ల దుష్టశక్తులు నశించి సానుకూల శక్తి పెరుగుతుంది. తద్వారా మనసు ప్రశాంతంగా ఉంటుందని పెద్ద చెబుతారు.

## బెస్ట్ ఫ్రెండ్ దూరమైందా?



ప్రాణానికి ప్రాణంగా కలిసి బతికిన, మన అనుకున్న వాళ్లే ఒక్కోసారి దూరమె పోతుంటారు. ఇలాంటి పరిస్థితిని తట్టుకోవడం కష్టమే! బ్రేకప్.. ప్రేమికుల మధ్యే కాదు.. ఒక్కోసారి ప్రాణ స్నేహితుల మధ్యా సహజమే..! మరి ఇలాంటి పరిస్థితులలో ఆ బాధ నుంచి ఎలా బయటపడాలి? తెలుసుకుందాం..

**రియలైజ్ అవ్వాలి!....** ఎంతసేపూ బాధపడుతూ కూర్చుంటే స్నేహబంధం విడిపోవడానికి అసలు కారణమేంటో గుర్తించలేం. కాబట్టి ఇద్దరూ విడిపోవడానికి తప్పు మీదా? లేదంటే మీ స్నేహితురాలిదా? అన్న విషయం ముందుగా తెలుసుకోవాలి. ఈ క్రమంలో ఒకవేళ తప్పు మీవైపు ఉంటే.. వెళ్లి క్షమాపణ కోరి.. బంధాన్ని తిరిగి నిలబెట్టుకోవడం ఓ పద్ధతి! లేదు.. తప్పు తన వైపు ఉంది.. అయినా మీ నుంచి విడిపోదామనే కోరుకుంటే మాత్రం మీరు బతిమాలాల్సిన పని లేదంటున్నారు నిపుణులు. ఈ విషయాన్ని గ్రహించి.. తప్పు తన వైపు పెట్టుకొని నన్నే దోషిని చేస్తున్నప్పుడు నేనెందుకు తన గురించి ఆలోచించాలి. అని మీ మనసుకు చెప్పుకోండి ఇలా అసలు విషయం గ్రహించిన మరుక్షణం నుంచి మీలో మార్పు మొదలవడం మీరు గుర్తించచ్చు. ఈ మార్పే మీ బాధను దూరం చేసి సంతోషాన్ని దగ్గర చేస్తుంది.

**వాటి డిలీట్ చేయండి!** ఎంత వద్దనుకున్నా ఒక్కోసారి చేదు జ్ఞాపకాలన్నీ గుర్తుకు రావడం సహజం. ఇలాంటప్పుడు చాలామంది చేసే పని.. ఆ జ్ఞాపకాల తాలూకు ఫొటోలు, వీడియోలు చూడడం, సందేశాలు చదవడం.. నిజానికి దీనివల్ల బాధ రెట్టింపవడం తప్ప మరే ప్రయోజనం లేదు. అందుకే వాటిని ఇంకా అట్టే పెట్టుకోకుండా తొలగించడం వల్ల కొంతవరకు ప్రయోజనం ఉంటుంది. అలాగే ఇలా మనసుకు బాధ కలిగినప్పుడు ఒంటరిగా ఉండకుండా మీ ఇంట్లో వాళ్లతో మీ బాధను పంచుకోవడం, వాళ్లతో కాస్త సమయం గడపడం వల్ల.. మరింత కుంగిపోకుండా జాగ్రత్తపడచ్చు. తద్వారా ఆ బాధను త్వరగా మర్చిపోయే అవకాశాలూ ఎక్కువే.

## వర్చువల్ వర్కవుట్స్ ట్రెండ్ !



ఫిట్‌నెస్ ట్రెండ్‌గా మారిన కొత్తల్లో.. వ్యాయామం చేస్తున్న ఏ అమ్మాయిని చూసినా చెవిలో ఇయర్‌ఫోన్స్ ఉండేవి. పరుగు, ప్లాంక్స్, లెగ్‌ప్రెస్, పుల్‌డౌన్.. వంటివి ఏం చేసినా పాటలు వినాల్సిందే. తర్వాత యోగ ట్రెండ్ అయినప్పుడేమో టివిలూ, ఫోన్లూ వ్యాయామశైలిలో భాగం చేశారు. వాటిని చూస్తూ యోగ ఆసనాల్ని అనుసరించేవారు. అలానే ఇప్పుడు 'వర్చువల్ వర్కవుట్స్' ట్రెండ్ అవుతున్నాయి. దీనిలో విఆర్ గాగుల్స్ (హెడ్‌సెట్)ను ధరిస్తారు. మనకు కావాల్సిన జిమ్ రొటీన్ ప్లే చేసుకుని, వ్యాయామం మొదలుపెడితే సరి. బాక్సింగ్, డాన్స్, సైక్లింగ్, పరుగడు వంటి అన్నింటికీ తగినట్లుగా వాతావరణమూ మారుతుంది. స్క్రీన్‌లో 3డి ఎఫెక్ట్ ఉంటుంది. దాంతో ఇంట్లోనే ఉన్నా.. జిమ్, ఆరుబయట వాతావరణాన్ని తలపిస్తుంది. పైగా, దశల వారీగా మనం చేయాల్సినవన్నీ వీడియోలో చూపిస్తూ ఉంటుంది. దాన్ని ఫాలో అయిపోతే సరి. వేలకువేలు జిమ్‌లకు ధారపోసి.. ఒక రోజు వెళ్లి ఇంకొక రోజు వెళ్లక డబ్బులు వృథా చేసే బదులు, ఈ పద్ధతి పాటిస్తే మేలు అంటున్నారు ఇప్పటి అమ్మాయిలు మీకూ అలాగే అనిపిస్తే ప్రయతిననంచి చూడండి మరి!

## బాలకృష్ణతో నటించడం నా అదృష్టం



'అఖండ 2 తాండవం'. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

**ఈ చిత్రంలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?** చాలా ఎక్సైటింగ్ గా ఉంది. దాదాపు పదేళ్ళ తర్వాత మళ్లీ నేను థియేటర్స్‌కి వస్తున్నాను. ఈ చిత్రంలో జనని అనే క్యారెక్టర్ లో కనిపిస్తాను. తను చాలా స్వీట్, కేరింగ్. తనకి అఖండ బ్లెస్సింగ్స్ ఉంటాయి.

**బజరంగీ భాయిజాన్ తర్వాత ఈ మధ్యకాలంలో ఏవైనా క్యారెక్టర్స్ వచ్చాయా?**

చాలా పాత్రలు వచ్చాయి. అయితే నేను ఒక మంచి పాత్ర కోసం ఎదురు చూశాను. అలాంటి సమయంలో అఖండ2 అవకాశం వచ్చింది. లెజెండరీ నందమూరి బాలకృష్ణ గారితో నటించడం ఒక గొప్ప అవకాశం.

**మీరు బాలకృష్ణ గారి సినిమాలు చూశారా?**

నేను బాలకృష్ణ గారి సినిమాలు చూశాను. భగవత్ కేసరి, వీరసింహారెడ్డి, డాకు మహారాజ్, అఖండ ఎలా ఎన్నో సినిమాలు చూశాను.

**బాలకృష్ణ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

బాలకృష్ణ గారు వెరీ కూల్. ఒక లెజెండరీ యాక్టర్ తో కలిసి నటించడం అంటే మొదట చాలా నెర్వస్ ఫీల్ అయ్యాను.

**తెలుగు ఇండస్ట్రీకి రావడం ఎలా అనిపించింది?**


చాలా ఆనందంగా ఉంది. నా రెండో సినిమానే తెలుగు సినిమా కావడం, ఒక లెజెండరీ యాక్టర్‌తో నటించడం అద్భుతమైన అనుభూతి.

**బోయపాటి గారితో పనిచేయడం ఎలా అనిపించింది?**

బోయపాటి గారు ఎంతో కేర్ తీసుకున్నారు. షూటింగ్ చేస్తున్నప్పుడు నెర్వస్ గా ఫీల్ అయితే నువ్వు తప్పకుండా చేయగలవని ఎంతో ప్రోత్సహించేవారు.

తెర

## చిరు, వెంకీల మాస్ డ్యాన్స్



మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ లపై 'మన శంకరవరప్రసాద్ గారు' కోసం అదిరిపోయే మాస్ డ్యాన్స్ సాంగ్ షూటింగ్ ప్రారంభం మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. చార్ట్ బస్టర్ ఫస్ట్ సింగిల్ మీసాల పిల్ల 72 మిలియన్లకు పైగా వ్యూస్ ని సంపాదించి ఎప్పటికే ఈ చిత్రం హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ స్క్రీన్ షేర్ చేసుకోవడం ఫ్యాన్స్ ని విశేషంగా అలరించ నుంది. హైదరాబాద్ లో వేసిన భారీ సెట్‌లో చిరంజీవి, వెంకటేష్‌లపై స్టైలిష్ డ్యాన్స్ సాంగ్ షూటింగ్‌ని మేకర్స్ ప్రారంభించారు. తొలిసారిగా, చిరంజీవి, వెంకటేష్ ఒక ఉత్సాహ భరితమైన, గ్రాండ్ సెలబ్రేషన్ నంబర్ లో కలిసి అలరిస్తున్నారు.

## వివాహ బంధంలోకి సమంత



ప్రముఖ నటి సమంత రూత్‌ప్రభు, చలనచిత్ర నిర్మాత, దర్శకుడు రాజ్‌నిడిమోరు సోమవారం ఉదయం కోయం బత్తూరులోని ఈశా యోగ కేంద్రంలో ఉన్న లింగ భైరవి దేవి సన్నిధిలో పవిత్ర మైన 'భూతశుద్ధి వివాహం' ద్వారా ఒక్కట య్యారు. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో జరిగిన ఈ వేడుకను అనాదిగా వస్తున్న యోగ సంప్రదాయం ప్రకారం నిర్వహించారు. ఆలోచనలు, భావోద్వేగాలు లేదా భౌతికతకు అతీతంగా, దంపతుల మధ్య లోతైన బంధాన్ని ఏర్పరచడానికి రూపొందించిన విశిష్టమైన ప్రక్రియే ఈ 'భూతశుద్ధి వివాహం' లింగ భైరవి ఆలయాల్లో లేదా ఎంపిక చేసిన ప్రదేశాల్లో నిర్వహించే ఈ వివాహ క్రతువు, వధూవరుల దేహాల్లోని పంచభూతాలను శుద్ధిచేస్తుంది. వారి దాంపత్య ప్రయాణంలో సామరస్యం, శ్రేయస్సు, ఆధ్యాత్మికత వెల్లి విరిసేలా దేవి అనుగ్రహాన్ని ప్రసాదిస్తుంది.

## 'యుఫోరియా' గ్రాండ్ రిలీజ్

బ్లాక్ బస్టర్ ఫిల్మ్ మేకర్ గుణ శేఖర్ రూపొందిస్తోన్న లేటెస్ట్ మూవీ 'యుఫోరియా' శ్రీమతి రాగిణి గుణ సమర్పణలో గుణ హ్యాండ్ మేడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నీలిమ గుణ, యుక్తా గుణ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. నూతన నటీనటులతో గుణ శేఖర్ నేటి యూత్‌కి, ఫ్యామిలీ ఆడియెన్స్‌కి కనెక్ట్ అయ్యేలా వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. టీజర్‌ను గమనిస్తే.. నేటి యూత్ డ్రగ్స్ మహమ్మారి వల్ల ఎలా పెడదారులు పడుతుందనే విషయాన్ని చూపిస్తూనే తల్లిదండ్రుల పెంపకం ఎలా ఉండాలనే విషయాన్ని భూమిక పాత్రతో పరిచయం చేశారు. టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. యుఫోరియా చిత్రాన్ని ముందుగా ఈ ఏడాది క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25న విడుదల చేయాలని మేకర్స్ భావించారు. అయితే అనుకోకుండా చాలా సినిమాలు అదే రోజున రిలీజ్ అవుతున్నాయి. బాక్సాఫీస్ దగ్గర ఈ క్లాష్‌ను తగ్గించటానికి యుఫోరియా సినిమాను ఫిబ్రవరి 6, 2026న విడుదల చేయటానికి మేకర్స్ నిర్ణయించుకుని అధికారికంగా ప్రక టించారు. వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రాబోతున్న యుఫోరియాలో గుణ శేఖర్ అసలేం చూపించబోతున్నారో చూడటానికి అందరూ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ స్పందిస్తూ క్రిస్మస్ 2025న అనుకోకుండా చాలా సినిమాలు రిలీజ్‌లకు సిద్ధమయ్యాయి. ఈ బాక్సాఫీస్ రద్దీని తగ్గించటానికి, యుఫోరియా వంటి సినిమాకు మంచి రిలీజ్ డేట్ అవసరమని భావించాం.



## 'దండోరా'లవ్ సాంగ్



ఓ అబ్బాయి అమ్మాయిని ప్రేమించటం కష్టం కాకపోవచ్చు.. కానీ ఆ అమ్మాయి నుంచి ప్రేమ సిగ్నల్ అందుకోవాలంటే మాత్రం నానా తిప్పలు పడాల్సిందే. ఐ లవ్ యు చెప్పిన తర్వాత ప్రేయసి ఏమంటుందోనని పడే టెన్షన్ మామూలుగా ఉండదు. ఇలాంటి సమయంలో ప్రేమికుడికి ప్రేయసి ఓకే చెప్పేస్తే.. ఎలా ఉంటుంది.. అతని మనసు ఎలా ఊయల ఊగుతుంది. ఇద్దరు కలిసి ఎవరికీ తెలియకుండా కళ్లతో మాట్లాడుకునే మాటలు, సైగలు చూడచక్కగా ఉంటాయి. ఇంతకీ ప్రేమికులు పయనం ఎలా ఉంటుందో తెలుసుకోవా లంటే మాత్రం "దండోరా' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. వైవిధ్యమైన చిత్రం కలర్ ఫొటో, బ్లాక్‌బస్టర్ మూవీ 'బెదురులంక 2012 చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్ మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొంది స్తోన్న తాజా చిత్రం 'దండోర్రా. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మోనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు పాత్ర ధారులు. మురళీ కాంత్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రం డిసెంబర్ 25న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. రీసెంట్‌గా విడుదలైన టీజర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. హ్యూమర్ టచ్‌తో పాటు మంచి సోషల్ మెసేజ్ ఉన్న సినిమాను మేకర్స్ మన ముందుకు తీసుకురాబోతున్నారనే విషయం తెలిసింది. ఇలా ఇప్పటికే డిఫరెంట్ ప్రమోషనల్ కంటెంట్‌తో ఆడియెన్స్‌ను అలరించిన 'దండోరా' నుంచి లేటెస్ట్‌గా 'పిల్లా..' అనే లిరికల్ వీడియో సాంగ్ రిలీజైంది.

## రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలుగు టెలివిజన్ కొత్త కార్యవర్గం



రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలుగు టెలివిజన్ సర్వసభ్య సమావేశం 30-11-25 న ఫిలిం ఛాంబర్ లో ఘనంగా జరిగింది. డాక్టర్ ఎం. వినోద్ బాల ప్రధాన ఎన్నికల అధికారిగా, ఎన్నికల కమిటీ నూతన కార్యవర్గానికి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించి... 27- 11 -25న నామినేషన్ల ఉపసంహారణ తరువాత అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలిచినట్లు ప్రకటించారు. ఎన్నికైన నూతన కమిటీ.... బుర్రా సాయి మాధవ్, అంజన్ మేగోటి సమక్షంలో సర్వసభ్య సమావేశంలో ప్రమాణస్వీకారం చేసింది. ఫిలిం ఛాంబర్ లో పెద్ద సంఖ్యలో హాజరైన సభ్యుల సమక్షంలో పలు అంశాలపై చర్చించారు. సంస్థ అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలపై ప్రధాన కార్యదర్శి నివేదికను జి. శ్రీ శశాంక సభ్యులకు వెల్లడించారు. అతిథులు శివ నాగేశ్వరరావు, కాదంబరి కిరణ్ కుమార్... ఏకగ్రీవంగా ఎన్నికైన సర్వశ్రీ కొమ్మనాపల్లి గణపతి రావు (అధ్యక్షులు), జి. శ్రీ శశాంక (ప్రధాన కార్యదర్శి), వై నరేంద్ర కుమార్ (కోశాధికారి), గోవర్ధన్ రెడ్డి (ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్)ఖి బి.వి.రామారావు (వైస్ ప్రెసిడెంట్), ఎం. ఫణి కుమార్ (జాయింట్ సెక్రెటరీ), ఇతర ఈసీ మెంబర్స్‌ని అభినందించారు. అనంతరం ఇటీవల స్వర్గస్తులైన ప్రముఖ కవి రచయిత "అందెశ్రీ"కి సభ రెండు నిమిషాల మోనం పాటించి శ్రద్ధాంజలి ఘటించింది!!